
రామాయణం

# ఆధ్యాత్మ రామాయణము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# అధ్యాత్మ రామాయణము

(శ్రీ రామతత్త్వార్థబోధిని)

# విషయసూచిక


| | |
|---|---|
| మనవి | 1 |
| ఆంజనేయ స్తుతి | 3 |
| శ్రీరామాష్టోత్తర శతనామ స్తోత్రము | 5 |
| అధ్యాత్మరామాయణ మాహాత్మ్యము | 6 |
| **బాలకాండ** | |
| శ్రీరామతత్త్వరహస్యము | 11 |
| కౌసల్యాకృత స్తోత్రము | 1[illegible] |
| అహల్యాకృత స్తోత్రము | 21 |
| పరశురామకృత స్తోత్రము | 28 |
| **అయోధ్యాకాండ** | |
| రామ నారద సంవాదము | 32 |
| రామగీత | 36 |
| వామదేవుని బోధ | 41 |
| లక్ష్మణోపదేశము | 42 |
| వాల్మీకి కథ | 44 |
| భరతునికి వసిష్ఠోపదేశము | 45 |
| కైకేయీ పరితాపము | 48 |
| **అరణ్యకాండ** | |
| సుతీక్ష్ణకృతస్తోత్రము | 52 |
| అగస్త్యకృతస్తోత్రము | 54 |
| శ్రీరామగీత | 58 |
| జటాయుకృతస్తోత్రము | 65 |
| కబంధకృతస్తోత్రము | 69 |
| శబరికి చేసిన ఉపదేశము | 74 |
| **కిష్కింధాకాండ** | |
| సుగ్రీవకృతస్తోత్రము | 77 |
| శ్రీరాముడు తారకు చేసిన తత్త్వోపదేశము | 81 |
| శ్రీరామచంద్ర పూజా విధానము | 84 |

స్వయంప్రభకృతస్తోత్రము 87
చంద్రముడు చేసిన పిండోత్పత్తి విధానము 91

## సుందరకాండ 97

రావణునికి ఆంజనేయ హితోపదేశము 100

## యుద్ధకాండ 104

విభీషణబోధ 106
విభీషణకృతస్తవము 107
సముద్రుని శరణాగతి 109
శుకుడు రావణునికి చేసిన హితోపదేశము 110
కాలనేమి రావణునికి చేసిన హితోపదేశము 114
నారదకృతస్తోత్రము 119
మండోదరీ రావణ సంవాదము 124
రావణుని వైకుంఠప్రాప్తి 128
లక్ష్మణుడు విభీషణుని ఓదార్చుట 129
సర్వదేవతాస్తోత్రము 133
బ్రహ్మకృతరామస్తోత్రము 134
ఇంద్రకృతరామస్తోత్రము 138
భరద్వాజకృతరామ స్తోత్రము 141
శివకృతరామ స్తోత్రము 145

## ఉత్తరకాండ 149

అగస్త్యోపదేశము 154
సనత్కుమారుడు వర్ణించిన రామస్వరూపము 158
శ్రీరామ గీతోపదేశము 163
వాల్మీకి శుకునికి చేసిన ఉపదేశము 184
శ్రీరాముడు కౌసల్యకు బోధించిన సంసారతరణోపాయము 189
అభిప్రాయములు 199

* * *

శ్రీరామ

# మనవి

అధ్యాత్మరామాయణం పురాణోత్తమం వ్యాస భగవానుడు రచించిన బ్రహ్మాండ పురాణాంతర్గతం దీనిని రామోపనిషత్తని కూడ పండితులు పేర్కొంటారు వాల్మీకి రామాయణానికి తరువాత ప్రసిద్ధి కెక్కిన రామాయణ మిది ఒక్కటే

ఇది ఉమామహేశ్వరుల సంవాద రూపమైన శ్రీరామతత్త్వ రహస్యాన్ని బ్రహ్మనారదునికి చెప్పిన సంహిత ఇందు సీతారామతత్త్వం ప్రధాన విషయం ద్వైత, విశిష్టాద్వైత, అద్వైత తత్త్వముల ఐక్యత సాధింపబడినది కథచాలా సంక్షిప్తం దశరథరాముని మాయావేషాన్ని తొలిగించి, శుద్ధ బ్రహ్మపరాత్పరుడుగా, ఆత్మ రాముడుగా సాక్షాత్క రింపజేయు వేదాంత గ్రంథమిది-

ఈ ఆధ్యాత్మ విష్కరణ వివిధ స్తోత్రముల ద్వారా చేయబడినది బ్రహ్మ రుద్ర ఇంద్రాది దేవతలు, అగస్త్యుడు భరద్వాజుడు, వాల్మీకి వంటి మహర్షులు స్తుతించుట సహజము కానీ రావణుడు, మారీచుడు, కుంభ కర్ణుడు, వంటి పాపాత్ములు, మందర కైక, తార, మండోదరి వంటి భోగాసక్తులు కూడా తుదకు రామ సాక్షాత్కారము నొంది, పశ్చాత్తాపంతో కుమిలి ప్రార్థించుట, స్తోత్రరూపముగ తత్త్వసారాన్ని గానముచేయుట మనకు అదర్శప్రాయము ప్రతి ఒక్కరూ ప్రత్యేకమైన రీతిలో తమ ప్రకృతి కనుగుణంగా సగుణునిగా, నిర్గుణునిగా శ్రీరామ చంద్రుని స్తుతించారు తుదకు వారు చెప్పించి ఒకే సత్యము అది

"అంతారామమయం ఈ జగమంతా రామమయం"

రామాయణమంటే రాముడేగమ్యం, గమనము కూడా రాముడే అందరూ చేరేది అక్కడికే మహర్షి సుతీక్ష్ణుడు మహామాయావి మారీచుడు రామబ్రహ్మ మందే ఐక్యమయ్యేదరు. పరబ్రహ్మము

ప్రతి వ్యక్తి దేహమునందు ప్రత్యగాత్మరూపమున యున్నది ఆస్థితి అధ్యాత్మము రామస్యఅయనం రామాయణం ఆప్రత్యగాత్మ పర మాత్మలో లీనమగుట అధ్యాత్మరామాయణం

వేదముల, ఉపనిషత్తుల బ్రహ్మసూత్రముల, యోగసూత్రముల నారదభక్తిసూత్రముల, సర్వశాస్త్రముల సారమందు చక్కగా బోధింప బడినది

ఇది కలియుగంలోని మానవులు తరించడానికి జగజ్జనని జగదీశ్వ రుని అడిగి తెలుసుకొని మన కందించిన మోక్షోపాయము శ్రీరామగీత, రామహృదయం, మొదలగు స్తోత్ర పఠనము భోగ మోక్ష దాయకము

నమస్కారములు
పవని వేణుగోపాల్



# ఆంజనేయస్తుతి :

శ్రుణుదేవి ప్రవక్ష్యామి స్తోత్రం సర్వభయాపహమ్
సర్వకామప్రదం నృణాం హనూమత్స్తోత్రముత్తమమ్ 1
తప్తకాంచన సంకాశం నానారత్న విభూషితమ్
ఉద్యద్బాలార్క వదనం త్రిణేత్రం కుండలోజ్జ్వలమ్ 2
మౌంజీకౌపీన సంయుక్తం హేమయజ్ఞోపవీతినమ్
పింగళాక్షం మహాకాయంటంక శైలేంద్ర ధారిణమ్ 3
శిఖానిక్షిప్త వాలాగ్రం మేరు శైలాగ్ర సంస్థితమ్
మూర్తిత్రయాత్మకం పీనం మహావీరం మహాహనుమ్ 4
హనూమంతం వాయుపుత్రం నమామి బ్రహ్మచారిణమ్
త్రిమూర్త్యాత్మకస్థం జపాకుసుమ సన్నిభమ్ 5
పూజితం సర్వదేవైశ్చ రాక్షసాన్తం నమామ్యహమ్
అ చలద్యుతి సంకాశం సర్వాలంకార భూషితమ్ 6
షడక్షర స్థితందేవం నమామి కపి నాయ కమ్
తప్త స్వర్ణమయందేవం హరిద్రాభం సురార్చితమ్ 7
సుందరం సాబ్జనయనం త్రిణేత్రం తంనమామ్యహమ్
అష్టాక్ష రాదిపం దేవం హీరవర్ణ సముజ్జ్వలమ్ 8
నమామి జనతా వంద్యం లంకా ప్రాసాద భంజనమ్
అతసీ పుష్ప సంకాశం దశవర్ణాత్మకం విభుమ్ 9
జటాధరం చతుర్బాహుం నమామి కపినాయకమ్
ద్వాదశాక్షర మంత్రస్యనాయకం కుంతధారిణమ్ 10
అంకుశంచ దధానంచ కపి వీరం నమామ్యహమ్
త్రయోదశాక్షరయుతం సీతాదుఃఖ నివారణమ్ 11
పీతవర్ణంల సత్కాయం భజే సుగ్రీవ మంత్రిణమ్
మాలా మంత్రాత్మకం దేవం చిత్ర వర్ణం చతుర్భుజమ్ 12

పాశాంకుశాభయకరం ధృతటంకం నమామ్యహమ్
సురాసుర గణై స్సర్వైస్సం స్తుతం ప్రణమామ్యహమ్ 13
ఏవంధ్యాయేన్నరో నిత్యం సర్వపాపైః ప్రముచ్యతే
ప్రయాతి చింతితం కార్యం శీఘ్రమేవ నసంశయః 14
అష్టమ్యాంవా చతుర్దశ్యామర్కవారే విశేషతః
సంధ్యాం పూజాం ప్రకుర్వీత ద్వాదశ్యాంచ విశేషతః 15
అర్కమూలేన కుర్వీత హనుమత్ప్రతిమాంసుధీః
పూజయేత్తత్ర విద్వాన్యో రక్త వస్త్రేణ వేష్టయేత్ 16
బ్రాహ్మణా న్భోజయేత్పశ్చా తత్త్రుప్త్యై సర్వకామదామ్
యఃకరోతినరోభక్త్యా పూజాం హనుమతస్సుధీః 17
నశస్త్ర భయమాప్నోతి భయం వాప్యన్తరిక్షజమ్
అక్షాది రాక్షస హరం దశకంఠ దర్ప నిర్మూలనమ్ 18
రఘువరాంఘ్రి సరోజభక్తం, సీతావిషహ్యఘన
దుఃఖనివారకంతంవాయోస్సుతం గళితభాను
మహంనమామి 19
మాంపశ్య పశ్య హనుమన్ నిజదృష్టిపాతైః
మాం రక్షరక్ష పరితో రిపు దుఃఖ పుంజాత్ 20
వశ్యంకురు త్రిజగతీం వసుధాధి పానాం మేదేహిదేహి
మహతీం వసుదాం శ్రియంచ,-ఆపద్భ్యో రక్ష సర్వత్ర
ఆంజనేయనమోస్తుతే బంధనం చేదయాఽజ్ఞ్రసం
కపివీరనమోస్తుతే ఉచ్చాటయ రిపూంత్సర్వాన్మోహనం
కురుభూభుజామ్ విద్వేషిణో మారయత్వం త్రిమూర్త్యా
త్మక సర్వదా. సంజీవ పర్వతోద్ధార మనోదుఃఖం నివారయ
ఘోరాను పద్రవాన్ సర్వాన్నాశయాక్షాసురాన్తక
ఏవం స్తుత్వా హనూమంతం నరశ్శ్రద్ధా సమన్వితః
పుత్ర పౌత్రాది సహిత స్సర్వ సౌఖ్యమవాప్నుయాత్
ఇత్యుమా సంహితాయాం ఆంజనేయస్తోత్రం సంపూర్ణమ్

# 5

## శ్రీరామాష్టోత్తర శతనామ స్తోత్రమ్

శ్రీ రామో రామ భద్రశ్చ రామచన్ద్రశ్చ శాశ్వతః
రాజీవలోచన శ్శ్రీమాన్ రాజేంద్రో రఘుపుఙ్గవః 1
జానకీ వల్లభో జైత్రో జితామిత్రో జనార్దనః
విశ్వామిత్ర ప్రియో దాన్త శ్శరణ త్రాణ తత్పరః 2
వాలి ప్రమథనో వాగ్మీ సత్య వాక్సత్య విక్రమః
సత్య వ్రతో వ్రతధర స్సదాహనుమదా శ్రయః 3
కౌసలేయః ఖరధ్వంసీ విరాధ వధ పండితః
విభీషణ పరిత్రాతా హరకోదణ్డ ఖణ్డనః 4
సప్తతాళ ప్రభేత్తాచ దశగ్రీవ శిరోహరః
జామదగ్న్య మహాదర్ప దళనస్తాటకాన్తకః 5
వేదాన్తసారో వేదాత్మా భవరోగస్య భేషజమ్
దూషణత్రి శిరోహన్తా, త్రిమూర్తి స్త్రి గుణాత్మకః 6
త్రివిక్రమ స్త్రి లోకాత్మ పుణ్య చారిత్ర కీర్తన
త్రిలోక రక్షకో ధన్వీ దణ్డ కారణ్యవర్తనః 7
అహల్యా శాపశమనః పితృ భక్తో వరప్రదః
జితేన్ద్రియోజిత క్రోధోజితా మిత్రో జగద్గురుః 8
ఋక్షవానర సంఘాతీ చిత్ర కూట సమా శ్రయః
జయన్త త్రాణవరదః సుమిత్రా పుత్ర సేవితః 9
సర్వదేవాది దేవశ్చ మృతవానర జీవనః
మాయామారీచ హన్తాచ మహదేవో మహాభుజః 10
సర్వదేవస్తుత స్సౌమ్యో బ్రహ్మణ్యోమునిసంస్తుతః
మహాయోగి మహోదారః సుగ్రీవేప్సిత రాజ్యదః 11
సర్వపుణ్యాధిక ఫల స్స్మృత సర్వాఘనాశనః
ఆది పురుషః పరమ పురుషో మహాపూరుష ఏవచ 12

పుణ్యోదయో దయా సారః పురాణ పురుషోత్తమః
స్మిత వక్త్రో మితభాషీ పూర్వభాషీ చ రాఘవః 13
అనంత గుణ గంభీరో ధీరోదాత్త గుణోత్తమః
మాయామానుష చారిత్రో మహాదేవాది పూజితః 14
సేతు కృజ్జిత వారాశిః సర్వతీర్థ మయోహరిః
శ్యామాఙ్గ స్సుందర శ్శూరః పీతవాసా ధనుర్ధరః 15
సర్వ యజ్ఞాధిపోయజ్వా జరామరణ వర్జితః
శివలిఙ్గ ప్రతిష్ఠాతా సర్వాపగుణ వర్జితః 16
పరమాత్మా పరం బ్రహ్మ సచ్చిదానంద విగ్రహః
పరం జ్యోతిః పరంధామ పరాకాశః పరాత్పరః 17
పరేశః పారగః పారః సర్వదేవాత్మకః పరః 18

ఇతి శ్రీ రామష్టోత్తర శత నామ స్తోత్రం సమాప్తం

## అధ్యాత్మ రామాయణ మాహాత్మ్యము

అప్రమేయ త్రయాతీత నిర్మల జ్ఞానమూర్తయే
మనోగిరాం విదూరాయ దక్షిణామూర్తయేనమః।
సూత ఉవాచ॥
కదాచిన్నారదో యోగీ పరాను గ్రహవాంఛయా పర్యటన్ సకలాన్
లోకాన్ సత్యలోకముపాగమత్ –

పూర్వము సూతుడు నైమిశారణ్యంలోని ఋషులకు ఈ విధముగా చెప్పుచున్నాడు – యోగి పుంగవుడైన నారదుడు లోక హితార్థము సత్యలోకమునకు పోయెను అక్కడ మార్కండేయాది మహర్షులు, వేదములు పరివేష్టించి యుండగా బ్రహ్మదేవుడు బాలసూర్యుని వలె ప్రకాశించుచున్నాడు నారదుడు బ్రహ్మకు నమస్కరించాడు బ్రహ్మ

దేవుడు నారదునిస్తోత్రముతో సంతుష్టిచెంది 'నారదా' నీవడుగ దలచి నదానిని అడుగుము, చెపుతాను అని అన్నారు, అపుడు నారదుడు ''దేవా! పూర్వము శుభా శుభ కర్మలను గూర్చినాకు తెలియ జేసి యుంటిరి ఇక వినవలసినది నాకు ఒక్కటే యున్నది అది అతిరహస్య మైనది నా యందు మీకు అనుగ్రహమున్నచో దానిని నాకు తెలియ జేయుడు ''ప్రాప్తే కలియుగే ఘోరే నరాః పుణ్యవర్జితాః దురాచారరతా స్సర్వేసత్య వార్తాపరాఙ్ముఖాః పరాపవాద నిరతాః పరద్రవ్యాభిలాషిణః పరస్త్రీ సక్తమనసః పరహింసా పరాయణాః , దేహాత్మ దృష్టయో మూఢా నాస్తికాం పశుబుద్ధయః మాతా పితృకృత ద్వేషాస్త్రీస్వ దేవాః కామ కింకరాః విప్రాలోభ గ్రహ గ్రస్తా వేద విక్రయ జీవినః ధనార్జనార్థ నాంది మభ్యస్తు విద్యామద విమోహితాః త్యక్తస్వజాతి కర్మాణః ప్రాయశః పరవంచకా క్షత్రియాశ్చతదావైశ్యాస్స్వధర్మత్యాగ శీలినఃతద్వ చ్ఛూద్రాశ్చయే కేచిద్బ్రాహ్మణాచార తత్పరాః స్త్రియశ్చ ప్రాయశోభ్రష్టా భర్త్రవజ్ఞాన నిర్భయాః శ్వశురద్రోహ కారిణ్యో భవిష్యంతి నసంశయః' ఏతేషాం నష్టబుద్ధీనాం పరలోకః కథం భవేత్ ఇతి చింతాకులం చిత్తం బాధతే మమసంతతమ్, లఘూపాయేన యేనైషాం పరలోక గతిర్భవేత్ (భయంకరమగు కలిగియుగమందు నరులు పుణ్యకార్యాలనుచేయరు దుష్కర్మలను చేతురు అసత్యాలను చెప్పెదరు ఇతరులను నిందిస్తారు ఇతరుల ధనాన్ని ఆశిస్తారు దేహమే ఆత్మ అనే భావనలో ఉంటారు, అమూఢులు కామాసక్తులై, తల్లిదండ్రులనుద్వేషిస్తారు వర్ణాశ్రమ దర్మా లను పాటించరు స్త్రీలు భర్తలను గౌరవించరు వీరికి పరమ సుఖమెట్లు కలుగును? అని నామనస్సు చింతిస్తూ ఉంది, వారుసర్వజ్ఞులు, జనులకు ఇహ పరసుఖములు కలిగించునట్టి సులభోపాయమును చెప్పుడు) అని నారదుడు అడుగగా బ్రహ్మదేవు డిట్లుచెప్పెను —

నారదా! నీవు సర్వజనులకు శ్రేయమైన దానిని అడిగితివి దానిని నీకు చెప్పెదను వినుము. పూర్వము పార్వతీదేవి తాను సర్వజ్ఞురాలైనను

తన భక్తులకు మేలు కలిగించాలని పరమేశ్వరుని వినయంతో ప్రశ్నించి శ్రీరామ తత్త్వము తెలపీయమని ప్రార్థించింది పరమేశ్వరుడు అంత పరమరహస్యమైన అధ్యాత్మ రామాయణమును తత్త్వ శాస్త్రమును తన ప్రియురాలగు పార్వతీ దేవికి వివరించెను జగజ్జననియగు పార్వతి అది మొదలు అధ్యాత్మ రామాయణమును రేయింబవళ్లు ధ్యానించుచూ ఆత్మా నందము ననుభవించుచున్నది, నారదా! ఆ యధ్యాత్మ రామాయణము జనుల భాగ్యవశమున ఎప్పుడు భూలోకమున ప్రచారము నొందునో అపుడు జనులు దానిని పఠించిన యెడల సద్గతి బొందగలరు

అధ్యాత్మ రామాయణము ఎక్కడ చదవడం వినడం జరుగుతుందో అక్కడ కలిపురుషుడు నిలువలేక భయపడి పారిపోవును అపుడు వేదాంత సిద్ధాంతము సర్వజనులకు స్పష్టముగా గోచరమగుట చేత శాస్త్రవివాదములు నశించును, అద్వితీయ సచ్చిదానంద లక్షణ మగు శ్రీరామతత్త్వము జనులకు సుబోధము కాగలదు నారదా! అధ్యాత్మ రామాయణమును వినుట, చదువుట మొదలగువాని ఫలమును నిశ్శేషముగా చెప్పుటకు నాకు శక్తిలేదు అయిననూ నాకు శివుడు చెప్పిన విధముగా అధ్యాత్మ రామాయణ మాహాత్మ్యమును నాశక్తి కొలది కొంచెము నీకు చెప్పెదను సావధానముగా వినుము

లోకమందెవడు అధ్యాత్మరామాయణమును భక్తితో పఠించునో అతని పాపములన్నియు వెంటనే నశించును ఎవడు ఇతర వ్యవహారములందు బుద్ధినుంచక ప్రతి నిత్యము యథాశక్తితో అధ్యాత్మ రామాయణమును, ఇతరులకు చెప్పునో అతడు జీవన్ముక్తుడగును దీనిని భక్తితో పూజించిన ఎడల అతనికి అశ్వమేధయాగము చేసినంత ఫలముగల్గును ఎవడు అధ్యాత్మ రామాయణమును తనదగ్గర వుంచుకొని నమస్కరించునో అతనికి సమస్త దేవతలను పూజించిన ఫలముగల్గును, దీనిని వ్రాసి రామభక్తులకు యిచ్చిన వారికి లోకమున వేదాధ్యయనము చేతను శాస్త్రవ్యాఖ్యానము చేతను గలుగు ఫలము కలుగగలదు

వైష్ణవోత్తము డవగు నారదా! ఏకాదశీ దినమందు వుపవసించి సభలో అద్యాత్మ రామాయణమున కర్థము చెప్పిన రామభక్తునకు అక్షరము నకు లక్ష ప్రకారము గాయత్రీమంత్ర పురశ్చర్య చేసినంత ఫలము కలుగును శ్రీ రామ నవమి నాడు వుపవసించి రాత్రి జాగరణ జేసి సమాహిత మనస్కుడై అద్యాత్మ రామాయణమును పఠించిన వానికి లేక విన్నవానికి, కురుక్షేత్రాది పుణ్యతీర్థము లందు సూర్యగ్రహణమున స్నానము చేసి వ్యాసులవంటి మహనీయులకు తన ఎత్తు ధనము నిచ్చిన వాని కెంత ఫలము గల్గునో అంత ఫలము గల్గును ఇందుకు సందేహము లేదు

అధ్యాత్మ రామాయణము నందలి శ్రీ రామ హృదయమును పఠించుచూ, తులసికి గానీ, అశ్వత్థ వృక్షమునకు గానీ ప్రదక్షిణలు సల్పు వానికి బ్రహ్మ హత్యాపాపము కూడా నశించును " శ్రీరామ గీతా మాహాత్మ్యం కృత్స్నం జానాతి శంకరః, తదర్థం గిరిజావేత్తి తదర్థం వేద్మ్యహంమునే తత్తే కించిత్ ప్రవక్ష్యామి కృత్స్నం వక్తుం నశక్యతే " మరియు అద్యాత్మరామాయణ మందలి శ్రీరామ గీత యొక్క ప్రభావము పూర్ణముగా ఎరిగిన వాడు శివుడు ఒక్కడె దానిలో సగము మాత్రమే పార్వతీ దేవికి తెలుసును దానిలో సగం మాత్రమే నాకు తెలియును నారదా! అట్టి శ్రీరామ గీత మహాపాపములను సైతము నశింపజేయ గలదు శ్రీరాముడు భక్తులపైగల ప్రేమచే సముద్రము వంటి ఉపనిషత్తులను మదించి అమృతము వంటి ఆ గీతను పుట్టింపజేసి, లక్ష్మణునికిచ్చెను దానిని అభ్యసించిన మనుష్యుడు జీవన్ముక్తుడగును పూర్వము పరశురాముడు కార్తవీర్యుని వధింపగోరి ఈశ్వరుని వద్ద ధనుర్విద్య నభ్యసించునపుడు పార్వతీ దేవి ద్వారా, అద్యాత్మ రామాయణ మును పఠింపుచూ శీఘ్రముగా నారాయణాంశమును పొందెను

ఇట్టి మహాశక్తి సమన్వితమైన ఈ గ్రంథ రాజమును, తన్మాహాత్మ్యమును శ్రద్ధతో పఠించినను వినినను, అతడు దేవతలకు పూజ్యుడై విష్ణులోకమును పొందును

ఇత్యార్షే శ్రీ బ్రహ్మాండ పురాణే, ఉత్తర ఖండే, అద్యాత్మ రామాయణ మాహాత్మ్యం సమాప్తం

శ్రీ రామచంద్ర పరబ్రహ్మణే నమః

# అధ్యాత్మ రామాయణము

యః పృథ్వీభరవారణాయ దివిజై స్సంప్రార్థిత శ్చిన్మయః సంజాతః పృథివీ తలే రవికులే మాయామానుష్యోఽవ్యయః నిశ్చక్రం హత రాక్షసః పునరగాద్బ్రహ్మత్వమాద్యం స్థిరామ్ కీర్తిం పాపహరాం విధాయజగతాంతం జానకీశం భజే. దేవతలచే ప్రార్థింపబడి భూభారమును తొలగించుటకై, తాను చిద్రూపుడును, అవ్యయుడును అయినప్పటికి, మాయచేత మనుష్యా కారముదరించి భూలోకమున సూర్యవంశంలో జన్మించి రాక్షసుల సంహరించి లోకమున సర్వపాపములను హరించునట్టి కీర్తిని నెలకొల్పి మరల బ్రహ్మ స్వరూపమును పొందినట్టి జానకీ పతిని భజించెదను విశ్వోద్భవ స్థితిలయాదిషు హేతుమేకం। మాయాశ్రయం విగత మాయామచింత్యమూర్తిమ్। ఆనంద సాంద్రమమలం నిజబోధ రూపం। సీతాపతిం విదితతత్త్వమహం నమామి – శ్రీరామ చంద్రుడు సృష్టిస్థితిలయములకు కారణ మైనవాడు అద్వితీయుడు మాయకు ఆశ్రయమైనవాడు కాని మాయాతీతుడు అచింత్యమూర్తి ఆనందఘనుడు నిష్కలుడు జ్ఞాన స్వరూపుడు తత్త్వజ్ఞుడగు సీతా పతిని నమస్కరించుచున్నాను –

పఠంతియే నిత్యమనన్యచేతస శ్శృణ్వంతివాఽఽ ధ్యాత్మిక సంజ్ఞితం శుభమ్। రామాయణం సర్వపురాణ సమ్మతం నిర్ధూతపాపా హరిమేవ యాంతితే॥ అధ్యాత్మ రామాయణమేవ నిత్యం పఠేద్యదీచ్ఛే ద్భవ బంధ ముక్తిం, గవాం సహస్రాయుత కోటి దానాత్ఫలం లభేద్యశ్శృణు యాత్స నిత్యం॥ పురారి గిరి సంభూతా శ్రీరామార్ణవ సంగీతా అధ్యాత్మ రామ గంగేయం పునాతి భువన త్రయమ్ – (సర్వపురాణ సమ్మతమైన అధ్యాత్మ రామాయణమును నిత్యము నిష్టతోచదివిననూ,) వినిననూ సర్వపాపములు పోయిన వాడై శ్రీహరినిచేరు కొనును దీనిని వినినవాడు సంసార బంధము నుండి విడువబడి కోటాను కోట్ల గోదాన ఫలమును పొందును ఈ అధ్యాత్మ రామయణమనే గంగానది కైలాస

గిరిలో పుట్టి శ్రీరామ సాగరంలో కలిసి త్రిభువనములను పావనము చేయు చున్నది

## బా ల కాం డ

పూర్వ మొకానొకప్పుడు కైలాస పర్వతమున మణిమయ సింహాసనము పై ఆసీనుడైయున్న పరమేశ్వరుని భక్తితో నమస్కరించి పార్వతిదేవి తనకు శ్రీరామతత్త్వమును వివరముగా తెలుపుమని వేడుకొనగా అపుడా చంద్రమౌళి దేవికి బోధించెను –

## శ్రీరామతత్త్వరహస్యం

శ్రీ మహాదేవ ఉవాచ

దన్యాసి బక్తాసి పరాత్మ న స్త్వం।
యద్విజ్ఞాతు మిచ్ఛాతీవ రామ తత్త్వమ్
పురానకేనాప్యభిచోది తోహం।
వక్తుం రహస్యంపరముం నిగూఢమ్ 16
త్వయాద్య భక్త్యా పరిబోధితో హం।
వక్ష్యే నమస్కృత్య రఘూత్తమం తే
రామః పరాత్మా ప్రకృతే రనాది
రా నంద ఏకః పురుషోత్తమోహి 17
స్వమాయయా కృత్స్న మిదంహి సృష్ట్వా। నభోవదంతర్బహిరాస్థితోహియః
సర్వాంతరస్థోపి నిగూఢ ఆత్మా స్వమాయయా సృష్టమిదం విచష్టే 18
జగంతి నిత్యం పరితో భ్రమంతి। యత్సన్నిధౌ చుంబకలోహవద్ధి
ఏతన్నజానంతి విమూఢచిత్తా।స్స్వాఽవిద్యయా సంవృత మానసాయే 19

స్వాజ్ఞానమధ్యాత్మని శుద్ధ బుద్ధౌ స్వారోపయంతీహ నిరస్తమాయే
సంసారమేనాను పతంతి తస్మై. పుత్రాదిసక్తాః పురుకర్మయుక్తాః 20
జానంతి నైవం హృదయే స్థితం వై చామీకరం కంఠగతం
యథాజ్ఞా యథాఽప్రకాశో విద్యతే రవౌ జ్యోతి స్వభావే
పరమేశ్వరే తథా విశుద్ధ విజ్ఞాన ఘనే రఘూత్తమే ఽవిద్యా
కథం స్యాత్పరతః పరమాత్మని 21

యథాహి చాక్ష్ణా భ్రమతా గృహాదికం। వినష్టదృష్టేర్భ్రమతీవ దృశ్య
తే తద్వదేవ దేహేంద్రియ కర్తురాత్మనః। కృతం పరేఽధ్యస్య జనో
విముహ్యతి 22

నాహో న రాత్రి స్సవితుర్యదా భవేత్ప్రకాశరూపాఽవ్యభిచారతః
క్వచిత్ జ్ఞానం తదాఽజ్ఞానమిదం ద్వయం హరే రామే
కథం స్థాస్యతి శుద్ధచిద్ఘనే 23
తస్మాత్పరానందమయే రఘూత్తమే విజ్ఞానరూపే హి న విద్యతే
తమః
అజ్ఞాన సాక్షిన్యరవింద లోచనే మాయాశ్రయత్వాన్నహి మోహ
కారణమ్ 24

అత్రతే కథయిష్యామి రహస్యమపి దుర్లభమ్
సీతారామ మరుత్సూను సంవాదం మోక్షసాధనమ్ 25
పురా, రామాయణే రామో రావణం దేవకంటకమ్
హత్వారణే రణశ్లాఘీ సపుత్ర బలవాహనమ్ 26
సీతాయాసహ సుగ్రీవ లక్ష్మణాభ్యాం సమన్వితః
అయోధ్యాగమద్రామో హనూమత్ ప్రముఖైర్వృతః 27
అభిషిక్తః పరివృతో వసిష్ఠాద్యైర్మహాత్మభిః
సింహాసనే సమాసీనం కోటి సూర్యసమప్రభః 28
దృష్ట్వాతదాహనూమంతం ప్రాంజలిం పురతస్థితమ్
కృత కార్యం నిరాకాంక్షం జ్ఞానాపేక్షం మహామతిమ్ 29

రామస్సీతా మువాచేదం బ్రూహితత్త్వం హనూమతే
నిష్కల్మషోఽయంజ్ఞానస్యపాత్రం నౌనిత్యభక్తిమాన్ 30
తథేతిజానకీ ప్రాహ తత్త్వం రామస్య నిశ్చితమ్
హనూమతే ప్రపన్నాయ సీతాలోకమోహినీ 31
రామంవిద్ధి పరం బ్రహ్మ సచ్చిదానంద మద్వయమ్
సర్వోపాధివినిర్ముక్తం సత్తామాత్రమగోచరం 32
ఆనందం నిర్మలం శాంతం నిర్వికారం నిరంజనమ్
సర్వవ్యాపిన మాత్మానం స్వప్రకాశమకల్మషమ్ 33
మాంవిద్ధిమూల ప్రకృతిం సర్గస్థిత్యంతకారిణీమ్
తస్య సన్నిధిమాత్రేణ సృజామీదమతంద్రితా 34
తత్సాన్నిధ్యాన్మయాసృష్టం తస్మిన్నారోప్యతేఽబుధైః
అయోధ్యానగరేజన్మ రఘువంశేతి నిర్మలే 35
విశ్వామిత్ర సహాయత్వంమఖ సంరక్షణం తతః
అహల్యాశాపశమనం చాపభంగో మహేశితుః 36
మత్పాణిగ్రహణం పశ్చాత్ భార్గవస్యమదక్షయః
అయోధ్యా నగరేవాసోమయాద్వాదశ వార్షికః 37
దండకారణ్యగమనం విరాధవధ ఏవచ
మాయామారీచ మరణం మాయాసీతాహృతిస్తదా 38
జటాయుషోమోక్షలాభః కబంధస్యతథైవచ
శబర్యాః పూజనం పశ్చాత్ సుగ్రీవేణ సమాగమః 39
వాలినశ్చవధః పశ్చాత్ సీతాన్వేషణమేవచ
సేతుబంధశ్చజలధౌలంకాయాశ్చ నిరోధనమ్ 40
రావణస్యవధోయుద్ధే సపుత్రస్యదురాత్మనః
విభీషణేరాజ్యదానం పుష్పకేనమయాసహ 41
అయోధ్యాగమనం పశ్చాద్రాజ్యే రామాభిషేచనమ్
ఏవమాదీని కర్మాణిమయైవాచరితాన్యపి 42
ఆరోపయంతి రామేఽస్మిన్ నిర్వికారేఽఖిలాత్మని
రామోనగచ్ఛతి నతిష్ఠతి నానుశోచత్యాకాంక్షతే

త్యజితొ నంరొతికించిత్ ఆనందమూర్తి రచలః
పరిణామహీనోమాయాగుణాననుగతోహి తదావిభాతిః 43

(తా , 16 నుంచి 44 వరకు) ,— పార్వతీ నీవు ధన్యురాలవు రామ తత్త్వాన్ని తెలుసుకోగోరుచున్నావు పరమనిగూఢమైన, రహస్యమైన దీనిని నీకుపదేశించుచున్నాను ఇంతకుముందెవ్వరూ దీనిని అడుగలేదు నీ విపుడు భక్తితో అడిగితివి కావున రామునికి నమస్కరించి నీకురామ తత్త్వమును తెలిపెదను శ్రీరాముడు ప్రకృతి కంటె విలక్షణుడైన పర మాత్మ అతడు అద్యంత రహితుడు పరమానంద స్వరూపుడు అద్వితీయుడు పురుషోత్తముడు అతడు తన మాయచే ఈ ప్రపంచాన్నంతా సృష్టించి ఆకాశం వలె ప్రపంచం లోపలా, బైటా వ్యాపించియున్నాడు అంతటనూ ఉన్నప్పటికినీ నిగూఢంగా ఉన్నాడు రాముని చుట్టూ, సమిపమందూలోకములు సూదంటురాయి సమీపములోని ఇనుము వలె తిరుగుచున్నవి అయిననూ అవిద్యచేత కప్పబడిన మూఢ చిత్తులు తెలిసికొనలేకున్నారు పుత్రాదిసక్తులై, అదిక కర్మలతో కూడిన వారై, సంసారమునే వెంబడించిపోవుచుండు ఈ అజ్ఞానులు, శుద్ధ, బుద్ధుడు మాయాతీతుడైన రాముని యందు ఆరోపించుచున్నారు జనులు తమ మెడలో యుండే బంగారు దండను చూడనట్లు తమ తమ హృదయాకాశమున ఎల్లప్పుడూ వెలిగే రాముని ఎరుగరు ఎట్లయితే జ్యోతిస్వరూపుడైన సూర్యునియందు చీకటి లేదో అట్లే పరమేశ్వరుడు ఉత్తముడైన రామునియందు శుద్ధ విజ్ఞానము ఘనీభూతమై యుండగా అజ్ఞానమెట్లుండును ? కన్నులు తిరిగే వానికి ఇండ్లూ మున్నగునవి తిరుగుచున్నట్లు కనబడునట్లే అట్లే దేహేంద్రి యాదులు చేయు పనులను పరమాత్మయందు ఆరోపించి మోహితులగుచున్నారు సూర్యునిలో వెలుతురు తప్ప చీకటి వెలుగులుండనట్లు శుద్ధ చిదానంద మనుడైన రామునియందు జ్ఞానాజ్ఞానములుండవు అందువల్ల పరానంద

మయుడు, విజ్ఞానరూపుడు అరవిందలోచనుడైన రఘుశ్రేష్ఠుని యందు అజ్ఞానము లేదుకదా !

ఈ విషయమున సీతయు రాముడును హనుమంతునకుపదేశించిన పరమరహస్యమును నీకు చెప్పెదను అది మోక్షసాధనము పూర్వం రామాయణమున పణనేర్పరైన రాముడు దేవకంటకుడైన రావణుని వాని కొడుకులను సైన్యమును చంపి సీతా లక్ష్మణ, సుగ్రీవ హనుమ దాదులతో కూడి అయోధ్యకు చేరెను రాముడు పట్టాభిషిక్తుడై మహాత్ము లగు వసిష్టాదులు పరివేష్టించియుండగా సింహాసన మందు కోటి సూర ప్రభలతో ప్రకాశించుచుండెను తనముందు చేతులు జోడించి నిష్కా మంగా సర్వకార్యములను నెరవేర్చినవాడును మోక్షార్థియు, గొప్ప బుద్ధిమంతుడైన హనుమనుచూచి ' ఇతడు మన యొక్క నిత్యభక్తుడు జ్ఞానమునకు తగినవాడు నిష్కల్మషుడు ఇతనికి తత్త్వము చెప్పుము" అని శ్రీరామ చంద్రుడు సీతాదేవికి చెప్పెను లోకమోహినియగు సీతాదేవి అట్లే అని రామతత్త్వాన్ని (రామహృదయాన్ని) ఇట్లు చెప్పినది రాముడు ప్రకృతి కన్నవేరైన పరబ్రహ్మము సచ్చిదానందుడు అవ్యయుడు సమస్త ఉపాధులు లేనివాడు సత్తామాత్రుడు అగోచరుడు అని తెలుసుకో భూమాస్వరూపుడైన ఆనందుడు నిర్మలుడు శాంతుడు నిర్వికారుడు, నిరంజనుడు సర్వవ్యాప్తి ఆత్మస్వరూపుడు స్వప్రకాశుడు అకల్మషుడు సృష్టి స్థితిలయముల కావించుమూల ప్రకృతిగా నన్ను తెలుసుకో రాముని సన్నిధి చేతనే నేను సునాయాసముగ ఈ ప్రపంచ మును సృష్టించుచున్నాను, రాముని సాన్నిధ్యము వలన నేను సృజించు చున్నాను కానీ ఈ కార్యమును రామునిపై పామరులు ఆరోపించు చున్నారు అయోధ్యా నగరంలో అతి నిర్మలమైన రఘువంశమం దు రాముడు జన్మించాడు విశ్వామిత్రుని సహాయము, యాగసంరక్షణ

అహల్యా శాప విమోచనం శివధనుర్భంగము అటుపిమ్మట నా పాణి గ్రహణము పరశురాముని గర్వభంగము అయోధ్యలో నాతో పంద్రెం డేండ్లు వసించుట, దండకారణ్యమునకు పోవుట విరాదవధ, మాయా మారీచుని సంహారము, మాయా సీతను పోగొట్టుకొనుట, జటాయువు కబంధులకు మోక్షమొసగుట శబరియొక్క పూజలందుకొనుట' తర్వాత సుగ్రీవునితో స్నేహము, వాలిని వధించుట, తర్వాత సీతాన్వేష ణము, సేతు నిర్మాణము, లంకా నగర ముట్టడి దురాత్ముడైన రావణుని, వాని పుత్రులను, సైన్యమును, యుద్ధమందు సంహరించుట విభీషణునికి రాజ్యదానము, నాతోకూడి పుష్పకము మీద అయోధ్యను చేరుటయు, రాజ్యమందు రామపట్టాభిషేకం మొదలగు ఈ కర్మలన్నియు నాచే చేయబడినవి కానీ సకలస్వరూపుడును నిర్వికారుడునగు రాముని యందారోపించుచున్నారు, రాముడు నడిచేవాడు కాదు, ఒకచోట నిల బడి వుండే వాడూ కాదు దుఃఖము లేనివాడు దేనినీ కోరడు దేనినీ విడువడు దేనినీ చేయడు ఆనంద మూర్తి నిశ్చలుడు నిర్వికారుడు — అని సీతాదేవి హనుమంతునికి బోధించెను అని పరమశివుడు దేవికిచెప్పి మరలా ఇలా కొనసాగించాడు -

తతోరామ స్స్వయం ప్రాహ, హనూమంత ముపస్థితమ్।
శృణుతత్త్వం ప్రవక్ష్యామి హ్యాత్మానాత్మ పరాత్మనామ్॥ 44
ఆకాశస్యయధా బేదస్త్రి విదో దృశతే మహాన్
జలాశయే మహాకాశస్తదవచ్ఛిన్న ఏవహి॥
ప్రతిబింబాఖ్యమపరం త్రివిధం దృశ్యతే నభః 45
బుద్ధ్యవచ్ఛిన్న చైతన్యమేకంపూర్ణ మథాపరమ్।
ఆబాసస్త్వ పరం బింబ భూతమేవం త్రిదాచితిః 46
సాభాస బుద్ధేః కర్తృత్వమ విచ్ఛిన్నేఽవికారిణీ
సాక్షిణ్యారోప్యతే భ్రాంత్యా జీవత్త్వంచ తదాఽబుద్ధైః 47

అభాసస్తు మృషాబుద్ధి రవిద్యా కార్యముచ్యతే।
అవిచ్ఛిన్నంతు తద్బ్రహ్మ విచ్ఛేదస్తు వికల్పతః॥ 48
అవిచ్ఛిన్న స్య పూర్ణేన ఏకత్వం ప్రతిపాద్యతే।
తాత్త్వమస్యాది వాక్యైశ్చ సాభాస స్యాహమస్తథా। 49
ఐక్యజ్ఞానం యదోత్పన్నం మహావాక్యేన చాత్మనోః
తదాఽ విద్యా స్వకార్యైశ్చ నశ్యత్యేవన సంశయః॥ 50
ఏతద్విజ్ఞాయ మద్భక్తో మద్భావా యోపపద్యతే।
మద్భక్తివిముఖానాంహి శాస్త్రగర్తే షుముహ్యతామ్॥ 51
నజ్ఞానం నచమోక్షస్స్యాత్తే షాంజన్మ శతైరపి।
ఇదం రహస్యహృదయంమమాత్మనో మయైవ సాక్షాత్ కదితం
తవానఘ। మద్భక్తి హీనాయ శరాయ నత్వయా దాతవ్య
మైంద్రాదపి రాజ్యతోదికయ్॥ 52

(శ్లో 44 నుండి 52 వరకు తాత్పర్యము) ,—

దేవి! రాముడే తనదగ్గఁ నున్న హనుమంతుని కిట్లు పదేశించెను ఆ త్మయొక్కయు అనాత్మయొక్కయు, (ఆత్మతుల్యుడైన జీవుని యొక్కయు) పరిశుద్ధ చైతన్యము యొక్కయు స్వరూపమును చెప్పెను. ఎట్లు ఆకాశమునకు మూడు విధములగు గొప్ప భేదము చూడబడుచున్నవో, అట్లు బ్రహ్మము మూడు విధములగు భేదములుగా కనపడు చున్నది తటాకమునందు ఆకాశమును ఆతటాకమునందు వ్యాపించియున్న ఆకాశము, దానియందు ప్రతి బింబించిన ఆకాశము (రెండవది) మూడవదియగు మహాకాశము, తటాకమందును, బైట, సర్వ వ్యాపకమైనది (తటాకాఽవచ్ఛిన్న ఆకాశము తటాక ప్రతిబింబా కాశము మహాకాశము) మాయావచ్ఛిన్నమైన సమస్త భూత వ్యాపక మైన ఈశ్వరుడు (1) పరిపూర్ణ త్రిపాద్విభూతి (2) జీవుడు (3) = ఈ ప్రకారముగా బుద్ధి యందు వ్యాపించియుండు చైతన్యము (1) సర్వబుద్ధి సమష్టియే మాయ కావున మాయా పచ్ఛిన్నమైన ఈశ్వరుడు (2) చైతన్య ప్రతి బింబముతో కూడిన అంతః కరణము యొక్క కర్తృ

ము పామరుల చేత, మేరలేనివాడును, వికారములు లేనివాడును, సాక్షియైన చిన్మాత్రమునందు ఆరోపించబడు చున్నది అటులే జీవభావము కూడ ఆరోపింప బడుచున్నది ఆభాసుడు(ఆత్మ ప్రతిబింబమైన జీవుడు) మిద్యాజ్ఞానము = భ్రమ అజ్ఞాన కార్యముగా చెప్పబడుచున్నది ఆ బ్రహ్మము బేదము లేనిది బేదమైతేనో వుపాది వలన కలుగుచున్నది అట్లు (కల్పిత మైన) బేదముకల జీవరూపుడైన "అహం" శబ్ద వాచ్యునికి పరిపూర్ణ చైతన్యముతో ఐక్యము తత్త్వమస్యాది వాక్యములచే చెప్పబడుచున్నది మహావాక్య విచారము వలన జీవాత్మ, పరమాత్మల అబేదము తెలిసినంతనే అవిద్య యొక్క సర్వకార్యములు నశించును నా బక్తుడు ఈవిషయమును తెలునుకొని మద్భావాయా నేనగుట కొరకు యోగ్యుడగును నాయందలి భక్తికి విముఖులైనవారు శాస్త్రములనబడె గొతులలో పడి మోహాన్ని పొందెదరు ఆఅజ్ఞానులకు నూరుజన్మ లెత్తి నా జ్ఞానం కలుగబోదు, ముక్తికూడ లేదు అనమా! హనుమా! ఇపుడు నాచె చెప్పబడినది రహస్యమైనది — హృదయం = అంతరంగ అబిప్రాయం నీకు సాక్షాత్తుగ నాచే చెప్పబడినది వంచకుడికీ, బక్తిహీనుడికీ, చెప్ప వలదు ఇది ఇంద్రపదవి కన్న మిన్న

మహాదేవ ఉవాచ –

ఏతత్తేభిహితం దేవి శ్రీరామ హృదయంమయా।
అతిగుహ్యతమం హృద్యం పవిత్రం పాప శోధనమ్।
సాక్షాద్రామేణ కథితం సర్వవేదాంత సంగ్రహమ్।
యః పఠేత్ సతతం భక్త్యాసముక్తోనాత్ర సంశయః।
బ్రహ్మహత్యాది పాపాని బహుజన్మార్జితాన్యపి।
నశ్యం త్యేవ నసందేహో రామస్యవచనం యథా।
యోఽతిభ్రష్టోఽతి పాపీ పరధన పరదారేషు నిత్యోద్యతోవా
స్తేయీబ్రహ్మఘ్నమాతాపితృవధ నిరతో। యోగి బృందాపకారీ।
యస్సంపూజ్యాభిరామం పఠతిచ హృదయం రామచంద్రస్యభక్త్యా।
యోగీంద్రై రప్యలబ్యం పదమిహలభతే సర్వదేవైస్సపూజ్యం॥

తా॥ దెవి! ఇది శ్రీరామ హృదయం పవిత్రమైనది పాపములు పొగొట్టును ఇది సర్వవేదాంతసారము రాముడేహనుమకు స్వయముగా చెప్పెను దీనిని ప్రతిదినము పఠించువాడు మోక్షాన్ని పొందుతాడు ఎంత భ్రష్టు డైనా, పరులధనాన్ని భార్యలను అపహరించే వాడుగాని, దొంగైనా, బ్రహ్మహత్య చేసినవాడు తల్లి తండ్రులను చంపినవాడు యోగులకు అపకారంచేసేవాడు శ్రీరామహృదయాన్ని చదివితే చాలు యోగీంద్రు లకు లభించని సమస్త దేవతల చేత పూజింపబడే స్థానాన్ని పొందును

X X X X

బ్రహ్మమున్నగు దేవతలు, మహర్షులు విష్ణులోకమునకు పోయి శ్రీవిష్ణువును రావణాదీ దుష్టరాక్షసులను సంహరించి జనులకు శ్రేయ మును సమకూర్చుమని ప్రార్థింపగా శ్రీ విష్ణువు దశరధునికి తనయుడుగా కౌసల్యాగర్భమున జన్మించెను అపుడు కౌసల్య శ్రీవిష్ణువును యీవిధ ముగా కొనియాడినది

కౌసల్యోవాచ - (బాల కా 3సర్గ)

దేవ దేవనమస్తేస్తు శంఖ చక్ర గదాధర
పరమాత్మా౽చ్యుతో౽నంతః పూర్ణస్త్వం పురుషోత్తమః
వదంత్యగోచరం వాచాం బుద్ధ్యా దీనా మతీంద్రియమ్
త్వాం వేదవాదిన స్సత్తా మాత్రం జ్ఞానైక విగ్రహమ్
త్వమేవ మాయయా విశ్వం సృజ స్యవసి హింసిచ
సత్త్వాది గుణసంయుక్తస్తుర్య ఏవామలస్సదా
కరోషీవ నకర్తాత్వం గచ్ఛసీవ నగచ్ఛసి
నశృణోషి శృణోషీవ పశ్యసీవ నపశ్యసి
అప్రాణోహ్యమనో శుద్ధ ఇత్యాది శ్రుతిర బ్రవీత్
సమ స్సర్వేషు భూతేషు తిష్ఠన్నపి నలక్ష్యసే
అజ్ఞానధ్వాంత చిత్తానాం వ్యక్త ఏవ సు మేధసామ్
జఠరే తవదృశ్యంతే బ్రహ్మాండాః పరమాణవః

త్వం మమోదర సంభూత ఇతిలోకాన్ విడంబసే
భక్తేషు పారవశ్యంతే దృష్టం మేఽద్యరనుత్తమ
సంసారసాగరేమగ్నా పతిపుత్ర ధనాదిషు
భ్రమామి మాయయాతేఽద్యపాదమూలముపాగతా
దేవత్ద్రూపమే తన్మే సదాతిష్ఠతు మానసే
అహోకృతార్థాస్మి జగన్నివాసతే, పాదాబ్జసంలగ్న రజః కణాదం!
స్పృశామియత్పద్మజ శంకరారిభిర్విమృగ్యతే రంధితమానసైసదా
అప్యతోతు నమాం మాయా తవ విశ్వమోహినీ
ఉపసంహార విశ్వాత్మన్నదోరూపమలౌకికమ్
దర్శయస్వమహానంద బాలభావం సుకోమలమ్
లలితాలింగ నాలాపైస్తరిష్యామ్యుత్కటం తమః ॥

తా॥ దేవదేవా! శంఖచక్రగదాధరా! పరమాత్మా! అచ్యుతా! అనంతా! నమస్సులు నీవు వాచామగోచరుడవని, మనోబుద్ధులకు గోచరింపవని, అతీంద్రియుడవని, వేదవేత్తలు చెప్పుచున్నారు నీవు జ్ఞాన శరీరుడవు సత్తామాత్రుడవు నీవే నీమాయతో లోకాలను సృజించి రక్షించి, సంహరిస్తూ వుంటావు సత్త్వ, రజస్తమోగుణములతో వున్ననూ నీవు నిర్మలుడవు చేయునట్లున్నను యేమీ చేయవు నడుస్తున్నట్లున్నను నడువవు శబ్దాన్ని వింటున్నట్లుంటావు వినవు చూస్తున్నట్లుంటావు కానీ చూడవు నీకు ప్రాణం, మనస్సులు లేవు శుద్ధుడవని శృతులు చెప్పుచున్నవి నీవు సమస్తభూతమునందును సమముముగా వ్యాపించినవాడవైనను అజ్ఞానమను చీకటి మనస్సునందు గలవారికి కనబడవు తత్త్వము తెలిసిన శుద్ధ జ్ఞానులకు గోచరించెదవు నీ కడుపులో బ్రహ్మాండములన్నియు పరమాణువులవలె కనబడుచున్నవి నీవు నా కడుపున పుట్టితివని లోకులకు భ్రమకల్గిస్తున్నావు నీవు భక్తపరాధీనుడవని నేనిప్పుడు స్పష్టముగా చూచుచున్నాను నేను నీమాయకు చిక్కి సంసారసాగరమున మునిగి భర్త పుత్రుడు, ధనము మున్నగువానిపై ఆశచే బద్ధురాలైయున్నాను ఇప్పు నీ పాదముల పొందితాను కనుక

ఇక మోక్షమునంద గలను దేవా! ఇపుడీ రూపము నామనస్సు నందెల్ల ప్పుడు యుండుగాక జగన్నివాసా! రామా! నీపాదకమల ధూళి లేశమున నేను ధన్యురాల నైతిని అహో! బ్రహ్మ, రుద్రాదులు కూడ ఎంత వెదకియు పొందజాలకున్నారో, అట్టి పాదకమలము స్పృశించు భాగ్యము నాకు కలిగినది విశ్వాత్మా! అలౌకికమైన నీరూపమును ఉపసంహరింపుము మహానందా! నామనస్సెంతయు ఆనందము కలుగునట్లు సుకుమార శిశురూపమును పొంది నాకు చూపుము అబాల రూపమునుచూచి, నీ విలాస చేష్టలనుచూచి, నిన్ను కౌగలించుకొని, నీమాటలువింటూ ఈ అజ్ఞానమును దాటెదను,

శ్రీరాముడు తన సోదరులగు భరత, లక్ష్మణ, శత్రుఘ్నులతో వసిష్ఠునివలన ఉపనయునమును పొంది సమస్త విద్యలందు ప్రవీణులైరి విశ్వామిత్రుడు యాగసంరక్షణార్ధము రామలక్ష్మణులను తీసుకొని పోవుచుండగా తాటకి వారిని అడ్డగించెను రాముడు దానిని వధించెను విశ్వామిత్రుడు అస్త్రవిద్యను వారికి నేర్పెను రాముడు యాగ సమయమున సుబాహుని వధించి మారీచుని దూరతీరాలకు విసిరివేసెను విశ్వామిత్రుడు రామ, లక్ష్మణులను మిధాలానగరమునకు తీసుకొనిపోవు చుండ మార్గమధ్యమున గౌతమాశ్రమమున శిలారూపమున పడియున్న అహల్యకు రామపాద సంస్పర్శనముచె శాప విముక్తి కల్గినది అపుడామె రామునియీప్రకారముగా సంస్తుతించెను

అహల్యాకృత స్తోత్రమ్ ,— (బాల కాం 5సర్గ)

ఆహోవిచిత్రం తవరామచేష్టితం మనుష్యభావేన
విమోహితం జగత్ చలస్యజస్రం చరణాది వర్జిత
స్సంపూర్ణ ఆనంద మయోతి మాయికం: 44
యత్పాదపంకజ పరాగ పవిత్ర గాత్ర భాగీరదీ
బవవిరించి ముఖాన్సునాతి
సాక్షాత్సఏవమమదృగ్విష యో,

ఓంకో వాచస్త్వం రామవాచామ విషయః పుమాన్
వాచ్యవాచకభేదేన భవానేవ జగన్మయః 53
కార్యకారణ కర్తృత్వ ఫలసాధన భేదతః
ఏకోవిభాసిరామత్వం మాయయా బహురూపయా 54
త్వన్మాయయా మోహిత ధియస్త్వాం నజానన్తి తత్త్వతః
మానుషం త్వాభిమన్యన్తేమాయినం పరమేశ్వరమ్ 55
ఆకాశవత్త్వం సర్వత్రబహిరంతర్గతో౽మలః
అసంగ హ్యచలో నిత్యశ్శుద్ధోబుద్ధస్సదవ్యయః 56
యోషిన్మూఢా హమజ్ఞాతే తత్త్వం జానేకదంవిభో
తస్మాత్తేశతశోరామ నమస్కుర్యామనన్యధీః 57
దేవమే యత్రకుత్రాపి స్థితాయా అపి సర్వదా
త్వత్పాదకమలేసక్తాభక్తిరేవ సదా౽స్తుమే 58
నమస్తే పురుషాధ్యక్ష నమస్తే భక్తవత్సల
నమస్తే౽స్తుహృషీకేశ నారాయణ నమోస్తుతే 59
భవభయహరమేకంభానుకోటి ప్రకాశం ।
ధృతశరచాపం కాలమేఘావభాసమ్
కనకరుచిరవస్త్రం రత్నవత్కుండలాఢ్యం
కమలవిశదనేత్రం సానుజంరామమీడే 60
స్తుత్వైవం పురుషం సాక్షాద్రాఘవం పురతః స్థితమ్
పరిక్రమ్యప్రణమ్యాశుసానుజ్ఞాతాయయౌపతిమ్ 61
అహల్యయాకృతంస్తోత్రం యఃపఠేత్ భక్త సంయుతః
సముంచ్యతే౽ఖిలైః పాపైః పరంబ్రహ్మాధిగచ్ఛతి 62
పుత్రాద్యర్థే పఠద్భక్త్యా రామం హృదినిధాయచ
సంవత్సరేణలభతే వంధ్యాపి సుపుత్రకమ్ 63
సర్వాన్కామా నవాప్నోతిరామచంద్రప్రసాదతః
బ్రహ్మఘ్నోగురుతల్పగోపి పురుషఃస్తేయీ

సురాఽపోపివా మాతృభ్రాతృ విహింస కోపి
సతతం భోగైక బద్ధాతురః నిత్యం స్తోత్రమిదమ్ ॥ 64
జపన్ రఘుపతిం భక్త్యాహృదిస్థం స్మరన్
ధ్యాయన్ముక్తిముపైతికిం పునరసౌస్వాచారయుక్తోనరః 65

(శ్లో॥ 44 నుండి 65 వరకు తాత్పర్యము)

తా॥ రామా! నీనడవడి ఆశ్చర్యకరము, ఈ మనుష్యరూపంతో లోకాన్ని మోహింపజేయుచున్నావు పాదములు = అవయవములు లేనివాడవు సంపూర్ణుడవు ఆనందస్వరూపుడవగు నీవు మిక్కిలి మాయలుగలవాడివై తిరుగుచున్నావు. ఏ రాముని యొక్క పాదకమలముల ధూళిచే పరిశుద్ధమైన ఆకారముగల గంగానది శివుడు, బ్రహ్మ మున్నగువారిని పరిశుద్ధము చేయుచున్నదో అట్టి రాముడే నాయొక్క కన్నుల పండువుగా కనబడుచున్నాడు. కావున నేను చేసిన పుణ్యమింతయని వర్ణింపనలవి కాదు మచ్చావతారమునొంది, మానవాకృతితో రమణీయరూపముతో ధనుర్ధారియై, విశాలపద్మలోచనుడై, రాముడనే పేరు గలిగిన హరిని నేనెల్లప్పుడును భజింతును, ఇతరులను నేను సేవింపను నీ పాదపద్మముల దూళి వేదములకు కూడా లభించదు నీ నాభికమలము బ్రహ్మకు జన్మస్థానము భగవంతుడగు శివుడు నీనామమందధిక ప్రీతిగలవాడు అట్టి నిన్ను నా హృదయమున ద్యానించుచుందును ఏ దేవుని అవతార కదలను బ్రహ్మలోకమందు నారదాదులు, శివుడు, బ్రహ్మ మున్నగువారలు గానముసేయుచుందురో, సరస్వతియు ఆనంద భాష్పములతోస్తనాగ్రదేశముల తడుపుకొనుచుండునో అట్టిరాముని నేను శరణుపొందుచున్నాను ఈ రాముడు పరమాత్మ పురాణపురుషుడు ఇతడు స్వయం ప్రకాశుడు. అనంతుడు ఆద్యుడు లోకముల నను గ్రహింపదలచినపుడు మాయాశరీరమును దరించును తన మాయా

గుణములైన త్రిగుణములందు ప్రతిబింబితుడై బ్రహ్మ, విష్ణు రుద్ర రూపముల బొందినవాడై, ప్రపంచ సృష్టి, స్థితి లయములను చేయు నట్టి సర్వస్వతంత్రుడు యీరాముడే రామా! లక్ష్మి దేవిచే ఎత్తబడి తనవక్ష స్థలమున నుంచుకొని లాలింప బడినదియూ, తానొక్కటే ముల్లోకముల నాక్రమించి నదియూ అహంకార మమకారముల వద లిన మునీంద్రులచే ధ్యానింప బడినదియూనగు నీపాదకమలమునకు నమస్కారము నివు ప్రపంచమునకు అదికారణమవు ప్రపంచముకూడా నీవే జగదాశ్రయుడవు నీవు ఒక్కడవే సమస్త భూతముల యందును సంబంధింపని వాడవై సర్వమునకు పరుడవై, స్వయం ప్రకాశుడవై వున్నావు రామా! నీవు ఓంకారమునకు అర్ధమవు వాక్కులగువిషయము కాని పురుషడవు శబ్దార్ధముల యొక్క భేదముచేత ప్రపంచరూపు డవు ఒకడవైన నీవు పెక్కురూపములుగల మాయచేత కార్యకారణ కర్తృత్వ ఫలసాధనముల యొక్క భేదము వల్ల ప్రకాశించుచున్నావు ఏ మాయచే మోహితులైన వారు నిన్ను మనుష్యుడుగా తలంచుచున్నా రు నీవాకాశమువలె అంతటా లోపల వెలుపల వ్యాపించియున్నావు నివు నిర్మలుడవు అసంగుడవు అచలుడవు నిత్యుడవు, సత్ అవ్యయు డవు రామా! నేను స్త్రీని మూఢురాలను అజ్ఞానురాలైన నేను నీతత్వా న్ని ఎలాతెలుసు కోగలను? రామా! అందుచే అనన్య బుద్ధితో నూరుసార్లు నీకు మ్రొక్కెదను దేవా! నేను ఏస్థలములలో నున్నను నీపాద పద్మము లందు భక్తిమాత్రమే ఎల్లప్పుడు వుండునట్లు అనుగ్రహింపుము పురుష లకు సాక్షియైన వాడా! నమస్తే భక్తవత్సలా! నమస్కారములు హృషీకేశా! నుతులు, నారాయణా! ప్రణామములు సంసారభయాన్ని పోగొట్టువాడవు అద్వయుడవు భానుకోటి ప్రకాశుడవు నీచేతులతో ధనుర్బాణముల దరించియున్నావు నీలమేఘస్వరూపూడవు బంగారు వన్నె వస్త్రము దరించిన దేవుడవు రత్నకుండల దారివి కమలదళ నేత్రు డవు లక్ష్మణ సహితుడవు రామా! నమస్కారములు ఈ విధముగా అహల్యరాముని స్తుతించి, నమస్కరించి ప్రదక్షిణముచేసి, అతని అను మతిని పొంది పతిపద్దకు పోయెను ఈ అహల్యా స్తోత్రాన్ని ఎవరు చదివె

దరో వారు అన్నిపాపముల నుంచి విముక్తులై పరబ్రహ్మమును చేరుకొందురు పుత్ర కాములకు ఒక సంవత్సరములోగా పుత్రులు కలుగుదురు వారికి అన్ని కోరికలు సిద్ధించును బ్రాహ్మణుడిని చంపిన వాడైనా గురుబాల్యను పొందిన పాపాత్ముడైనా దొంగైనా, తాగుబోతైనా తల్లినీ తమ్ములనూహింసించిన వాడైనా సదాసంసారబంధంలో మ్రగ్గినవాడైనా ఈస్తోత్రాన్ని పఠిస్తూ రాముని మదిలో నిలిపి భక్తితోస్మరిస్తూ, ధ్యానిస్తూ వుండేవాడు మోక్షమును పొందును

అహల్యా శాప విమోచనానంతరము విశ్వామిత్రుడు రామలక్ష్మణుల మిథిలా నగరమునకు తోడు కొనిపోవుచుండ దారిలో గంగానది అడ్డు తగిలింది దానిని దాటుటకు అచ్చటయున్న ఒక నావికుని కోరారు నావను నడపడానికి వాడంగీకరించ లేదు అందుకు కారణమేమనగా "క్షాలయామి తవపాదపంకజం। నాథదారు దృషదో। కిమన్తరమ్। మానుషీకరణ చూర్ణమస్తితే। పాదయోరిదికదా ప్రదీయసీ" నీపాదాలను కడిగెదను నాకొయ్యపడవకు రాతికి బేదంలేదు ఏలననగా నీపాదముల దుమ్మునకు మనుష్యుల్ని చేయగల శక్తి కలదు నాపడవ స్త్రీ గామారినచో, దానిపై జీవించే నాగతి ఏమి కావలయును? ఇట్లు, గుహుడను పేరుగల నావికుడు రాముని పాదప్రక్షాళనచేసి వారిని పడవలో కూర్చుండబెట్టుకొని అవతలి ఒడ్డుకు చేర్చెను,

రామలక్ష్మణ విశ్వామిత్రులు మిధిలానగరమునకు చేరిరి జనక మహారాజు విశ్వామిత్రునికెదురేగి, నమస్కరించి, సపర్యలు చేసెను విశ్వామిత్రుని వలన ఆ రాకుమారుల వివరములను తెలుసుకొనెను రామలక్ష్మణులను కూడా యధావిధి పూజించి, రామచంద్రునకు జనక మహారాజు మహోన్నతమైన శివధనస్సును చూపెను దానికి అల్లె త్రాటిని బిగించి ఎక్కుపెట్టినచో తనకుమార్తెయగు సీతను రామునకిచ్చి వివాహము చేయుదనని జనకుడు చెప్పెను అప్పుడు శ్రీరామచంద్రుడు అనేక రాజులు చూచుచుండగా కుడిచేతితో అల్లెత్రాటిని లాగి ధనస్సును విఱిచివైచెను

సీతాదేవి ఆనందచిత్తయై బంగారు హారమును తెచ్చి రాముని కంఠమందు వైచెను జనకుని దూతల ద్వారా తెలుసుకొనిన దశరథ

మహారాజు వసిష్ఠమునితోను, సపరివారముతోను, మిదిలకు వచ్చెను శుభ దిన శుభలగ్నమందు జనకచక్రవర్తి సీతారాముల కళ్యాణము జరిపించెను తన ఔరసపుత్రికయగు ఊర్మిళను లక్ష్మణునకిచ్చి పెండ్లి చేసెను తన తమ్ముని బిడ్డలైన శ్రుతకీర్తిని భరతునికి, మాండవి అనే కన్యను శత్రుఘ్నునికి ఇచ్చి వివాహం జరిపించెను

ఆ పిమ్మట వసిష్ఠ విశ్వామిత్రులకు జనక మహారాజు సీత జన్మ వృత్తాంతాన్ని ఈ విధంగా చెప్పెను "మహర్షులారా! యాగ భూమిని సిద్ధము చేయుటకు నేను నాగలితో దున్నుచుంటిని సీత ఆ నాగలి చాలులో వెలసినది ఆమె సర్వశుభలక్షణములు కలది ఒకనాడు నారద మహర్షి నా వద్దకు వచ్చి ఈ రహస్యాన్ని చెప్పినాడు " మహారాజా! పరమాత్మ అయిన విష్ణుదేవుడు భక్తానుగ్రహమునకు, రావణ వధకొసం దశరథుని ఇంట అవతరించాడు ఆయన మాయామానవరూపం ధరించాడు ఆ పరమేశ్వరుడే రామలక్ష్మణ భరతశత్రుఘ్నులై నాలుగు మూర్తులుగా పుట్టినాడు ఆ విష్ణుమాయయే నీయింట సీతగా ఉన్నది ఈమె ఆదిలక్ష్మి ఆమెను రామునకిచ్చి వివాహము చేయవలసిందని చెప్పి వెళ్లెను మా ఇంట శివధనస్సు ఉంది దానిని ఇల్లదంగా పెట్టినాను తమ దయవల్ల రాజీవనేత్రుడు ఇక్కడకు వచ్చాడు విల్లు విరిచాడు నా మనోరథం పండింది

"యత్పాద పంకజపరాగ సురాగయోగి
బృందైర్జితం భవభయం జితకాలచక్రై ॥
యన్నామకీర్తన పరాజిత దుఃఖశోకా
దేవాస్త్వమేవ శరణం ప్రపద్యే"

కాలచక్రాన్ని జయించిన యోగులు ఎవరి పాదపద్మాలను భక్తితో భజించుతూ సంసార భయాన్ని పోగొట్టుకొంటున్నారో ఎవని నామ జపంతో సంకీర్తనతో దేవతలు సైతం దుఃఖశోకాలను జయించగలిగారో అట్టి నీ పావనపాదపద్మాలపై ప్రణమిల్లుతున్నాను

వివాహ కార్యములు పూర్తి అయిన పిమ్మట దశరదమహారాజు రామాదులను వెంటబెట్టుకొని అయోధ్యకు బయలు దేరెను

త్రోవలో తేజోమూర్తి అయిన పరశురాముడు దశరధుని సమీపించి రామచంద్రునితో కయ్యమునకు కాలుదువ్వి తన చేతిలోని విష్ణు ధనుస్సును సంధింపు మనియు ద్వంద్వ యుద్ధానికి రావలసింపిగా అహ్వానించెను శ్రీరాముడు ఆ విష్ణు ధనుస్సును తీసుకొని అల్లెత్రాడును సంధించి, బాణము నెక్కుబెట్టెను పరుశురాముడు తన ఓటమిని గుర్తించి రామచంద్రుని ఈ విదముగా స్తుతించెను —

పరశురామకృతస్తోత్రం (బాల కాం 7వ సర్గ)

స ఏవ విష్ణుస్త్వం రామజాతోసి బ్రహ్మణార్థితః
మయిస్థితంతు త్వత్తేజస్త్వయైవ పునరాహృతమ్ 29
అద్యమే సఫలంజన్మ ప్రతీతోఽసి మమప్రభో
బ్రహ్మాదిభిరలభ్యస్త్వం ప్రకృతేః పారగోమతః 30
త్వయి జన్మాదిషడ్భావా న సన్త్యజ్ఞానసంభవాః
నిర్వికారోసి పూర్ణస్త్వం గమనాది వివర్జితః 31
యదాజలేఫేనజాలం ధూమోవహ్నౌతదాత్వయి
త్వదాధారాత్వద్విషయా మాయాకార్యం సృజత్యహో 32
యావన్మాయావృతాలోకాస్తావత్త్వాం నవిజానతే
అవిచారిత సిద్ధైషాఽవిద్యావిద్యావిరోధిని 33
అవిద్యాకృతదేహాది సంఘాతే ప్రతి బింబితా
చిచ్ఛక్తిర్జీవ లోకేఽస్మిన్ జీవ ఇత్యభిదీయతే 34
యావద్దేహమనః ప్రాణ బుద్ధ్యాదిష్వభిమానవాన్
తావత్కర్తృత్వ భోక్తృత్వ సుఖదుఃఖాది భాగ్భవేత్ 35
అత్మనస్సంసృతిర్నాస్తి బుద్ధేర్జ్ఞానం నజాత్వితి
అవివేకాద్ద్వయం యుక్త్వా సంసారీతి ప్రవర్తతే 36

జడస్యచిత్సమాయోగాచ్చిత్వం భూయాచ్చిత్తేస్తథా
జడసంగాజ్జడత్వంహి జలాగ్న్యోర్మేళనం యథా 37

యావత్త్వత్పాద భక్తానాం సంగసౌఖ్యం నవిందతి
తావత్సంసారదుంఖౌఘాన్ననివర్తేన్నరస్సదా 38

సత్సంగలబ్ధయా భక్త్యాయదాత్వాం సముపాసతే
తదామాయా శనైర్యాతి తానవం ప్రతిపద్యతే 39

తతస్త్వజ్ఞానసంపన్న స్సద్గురుస్తేన లభ్యతే
వాక్యజ్ఞానం గురోర్లబ్ధ్వా త్వత్ప్రసాదాద్విముచ్యతే 40

తస్మాత్వద్భక్తి హీనానాం కల్పకోటి శతైరపి
నముక్తి శంకా విజ్ఞానశంకానైవ సుఖంతథా 41

అతస్త్వత్పాదయుగళే భక్తిర్మే జన్మజన్మని
స్యాత్త్వద్భక్తి మతాం సంగోஉవిద్యాయాఖ్యాం వినశ్యతి 42

లోకేత్వద్భక్తి నిరతాస్త్వద్ధర్మామృత వర్షిణః
పునంతిలోకమఖిలం కిం పునస్స్వకులోద్భవాన్ 43

నమోస్తు జగతాంనాథ నమస్తే భక్తిభావన
నమఃకారుణి కానంత రామచంద్ర నమోస్తుతే 44

దేవయద్యత్కృతం పుణ్యం మయాలోకజిగీషయా
తత్సర్వం తవబాణాయ భూయాద్రామ నమోస్తుతే 45

(శ్లోకం 29 నుంచి 45 వరకు తాత్పర్యము)

తా॥ ఆ విష్ణువు నీవే బ్రహ్మనిన్ను ప్రార్థించగా అవతరించావు. నాలోవి శక్తినంతయూ నీవే తీసుకున్నావు నేడు నా జన్మ సఫలమైనది నీవు జగత్ప్రసిద్ధుడవు బ్రహ్మాదులకు కూడా దొరకవు ప్రకృతికి పరుడవు. అజ్ఞానం వల్ల కలిగే షడ్భావ వికారములు నీకులేవు నిర్వికారుడవు పరిపూర్ణడవు నడచుట మున్నగు క్రియలు లేవు నీళ్లలోని నురుగులాగ అగ్నిలోని పొగలాగ, నీపైఆధారపడి, నీకు గోచరమైన మాయ నీయిష్టాను సారము, నీవముకొన్న దానిని సృష్టిస్తుంది ఎంతవరకు నీమాయాచేజను

లుకప్పబడి వుంటారో అంతవరకు వారు నిన్ను తెలుసుకోలేరు శాస్త్ర విచారము, అభ్యాస వైరాగ్యాలు లేనందున అమాయపోదు విద్యచె నశించుట చేతను, జ్ఞానమునకు విరోధి అయినందు వలనను, అవిద్య అని చెప్పబడుచున్నది అవిద్యచే కల్పితమై దేహాద్యవచ్ఛిన్నమైన అంతఃకరణమునందు ప్రతి బింబితమైన చైతన్యమే జీవుడని చెప్పబడును ఆజీవునకు దేహాదులందు అహంకార మమకార అభిమానము లుండు వరుకు దేహాదుల కర్తృత్వ, భోక్తృత్వములును సుఖ దుఃఖాదులును కలుగుచుండును ఆత్మకు సంస్కృతి = కర్తృత్వాది సంసారము లేదు అంతఃకరణము నకు జ్ఞానము లేదు ఇందు వలన విచారము లేనందున, అవివేకము వలన, రెండును చేరి జీవుడని ప్రవర్తించుచున్నది నీటికిని అగ్నికిని సంబందము కలిగినపుడు, నీరు వేడిగా వున్నట్లు తోచునట్లు అంతఃకరణమునందు ఆత్మ సంభంధమైన జ్ఞానము తోచుచున్నది అట్లే జడమైన అంతఃకరణము యొక్క సంబంధము వలన ఆత్మయందు సుఖ దుఃఖాదులు కలుగు చున్నవి మనుష్యుడు నీభక్తుల సహవాసము పొందు వరకు అతనికి ధుఃఖము తప్పదు సత్పురుషుల సాంగత్యముచే నీభక్తిని పొంది నిన్ను సాసింకు జనులకు మాయ క్రమముగా నశించి తానవం = కృశత్వము పొందుచున్నది అటుపిమ్మట వానిచేత నీయొక్క జ్ఞానము తోకూడిన మంచిగురువు పొందబడుచున్నాడు ఆచార్యుని వల్ల మహావాక్యముల జ్ఞానమును, నీఅను గ్రహము చేపొంది మోక్షమును పొందుచున్నాడు, అందు వల్ల నీ యందలి భక్తిలేని వానికి ఎన్నికల్పముల కోగాని మోక్షముగాని, జ్ఞానముగాని, సుఖముగానీ కలుగుననే ఆశకూడాలేదు అందువల్లనాకు ప్రతి జన్మమునందును నీపాదయుగళలందు భక్తి కలుగక! దానికి కారణమైన నీభక్తుల సహవాసము కలుగుగాక ఈరెంటివల్ల అజ్ఞానము నశించును నీయందు భక్తిగలవారలై నీ ధర్మమైన తత్త్వజ్ఞానము నెల్లర కుపదేశించు మహానుభావులు లోకము నంతటినీ పవిత్రము చేయుచున్నారు. ఇకతమవంశస్థుల, పవిత్రుల చేయుదురని చెప్పవలసిన పనిలేదు గదా! జగన్నాథా నమస్తే భక్తిచే

ధ్యానింపబడు వాడా! నమస్తే. దయానిధీ! నమస్తే అనంతా! రామచంద్ర నమస్తే రామ! నేనిది వరకు లోకముల జయింప గోరి ఏపిపుణ్యముల ను చేసితినో ఆపుణ్యమంతయు నీబాణమునకు లక్ష్యము గావింపుము నీకు నమస్కారము

అంత భగవంతుడును, కరుణామయుడును అగు శ్రీరాముడు పరశు రాముని యెడ ప్రసన్నుడై యిట్లనె "నీవు నీమనస్సున కోరిన దంతయు యిచ్చెదను. ఈ [illegible]మున సందేహింపకుము" అంత భార్గవుడు సంప్రీతి చెంది [illegible] యిట్లనెను "నీ భక్తులతోడి సహవాసము, నీపాదములందు [illegible]భక్తినియి [illegible], భక్తిహీనుడుకూడ యీస్తోత్రమును పఠించినచో వానికి భక్తియు, విజ్ఞానమును అంత్య కాలములో నీస్మరణము కలుగు గాక! "
పరశురాముడు శ్రీరాముని అనుజ్ఞతో మహేంద్రగిరికి పోయెను. తదుపరి దశరథుడు సపరివారముగా, సకుటుంబముతో అయోధ్యకు చేరుకొనెను శ్రీరాముడు మాతా పితరలను సేవించుచూ సితాదేవితో కూడి ఆనంద ముగా కాలము గడుపు చుండెను. కొంతకాలమునకు కైకేయీ సోదరు డగు యుధాజిత్తుతో దశరథుడు భరతశత్రుఘ్నులను పంపెను.

శ్లో॥ సాకేతే లోకనాథ ప్రథిత గుణ గణో లోక సంగీత కీర్తిః
శ్రీరామస్సీత యాఽస్తేఽఖిల జనని కరానంద సందోహమూర్తిః
నిత్యశ్రీర్నిర్వికారో నిరవధి విభవో నిత్యమాయా నిరాసో
మాయా కార్యాను సారీమను జఇవ సదాభాతిదే వోఽఖిలేశః॥

తా॥ పరమేశ్వరుని యందుగల ప్రసిద్ధ గుణసమూహమంతయు కలిగిన వాడును, సర్వజనుల చేతను కీర్తింపబడువాడును. పరమానంద స్వరూ పుడును అగు శ్రీరామ చంద్రుడు అయోధ్యలో సీతదేవి సమేతముగా విహరించుచున్నాడు రాముడు నితంమంగళయుక్తుడు నిర్వికారుడు అపారమహిమాన్వితుడు. మాయా[illegible] మాయాకార్యము [illegible]

స్ఫూర్తులను కలిగించువాడు అయినను లోకహితార్థము మానవ శరీరము ధరించి శ్రీరాముడుగా అవతరించియున్నాడు

## అయోధ్యాకాండ

శ్రీరామచంద్రుడు సీతాదేవితో రత్న సింహాసీనుడై వినోదించుచుండగా అచటికి నారదమహర్షి వచ్చెను రాముడు లేచి, ఆనయకు నమస్కరించి "ఓ ముని శ్రేష్ఠా! సంసారములో యున్నవాడికి మీ దర్శనం దొరకదు మా బోటి విషయలంపటాలకు మీ దర్శనం దొరకనే దొరకదు పూర్వజన్మ లోనేనెంతో పుణ్యము చేసి యుంటిని అందుచే మీదర్శనం కలిగింది సంసారణాపిహితము నేలభ్యతే సత్సంగమః" సంసారులకు కూడా ఎప్పుడో ఒకప్పుడు సత్సాంగత్యము కలుగుతుంది నేనేమిచేయవలయునో సెలవియ్యండి–చేసెదను"–అని విన్నవించెను అందులకు నారదుడు రామా! ఇదేమిటి? పామరుడు మాట్లాడినట్లుమాట్లాడు చున్నావు, నన్ను మోహంలో పడేస్తున్నావు

## రామ నారద సంవాదము

సంసార్యహమితి ప్రోక్తం సత్యమేవ తయోదితమ్
జగతామాది భూతాయా సామాయా గృహిణీ తవ

రామా! నీవు సత్యమే పలికితివి నీవు సంసారిచే జగత్తుల కంతా తల్లిఅయిన సీతాదేవి నీగృహిణి ఆమె మహామాయ నీ సామీప్యం వలన తిగుణాత్మక అయిన ఆమెయందు సత్త్వరజస్తమో గుణములుకల జనులు పుట్టుచుండెదరు ఈ ముల్లోకాలు అనే ఇంటిలో నీవు గృహస్థుడవే నీవు విష్ణువు సీతయే లక్ష్మి నీవుశివుడవు సీతయేపార్వతి, నీవుబ్రహ్మ ఆమె భారతి, నీవు సూర్యుడవు సీతయేప్రభ నీవుచంద్రుడవు సీతయే రోహిణి నీవు ఇంద్రుడవు సీతయే శచీదేవి నీవుఅగ్నివి సీతయే స్వాహాదేవి వెయ్యేల రామా! లోకమందు స్త్రీరూప మైనవస్తువేది కలదో అది

అంతయు మంగళ రూపిణి యైన సీతయే పురుష రూపమైనదేది కలదో అది అంతయు నీవే "తస్మాల్లోకత్రయేదేవ యువాభ్యాంనాస్తి కించన" ఈ లోకములో మీ ఇద్దరి కన్ననూ వేరైన దేదియు లేదు

త్వదా భాసోదితాజ్ఞానమవ్యాకృత మితిర్యతే
అస్మాన్మహాన్‌స్తతస్సూత్రం లింగం సర్వాత్మకం తతః 20

అహంకారశ్చబుద్ధిశ్చ పంచప్రాణేంద్రియాణిచ
లింగమిత్యుచ్యతే ప్రాజ్ఞైః జన్మ మృత్యుసుఖాదివత్ 21

సఏవజీవసంజ్ఞశ్చలోకేభాతి జగన్మయః
అవాచ్యానాద్యవిద్యైవ కారణోపాధి రుచ్యతే 22

స్థూలం సూక్ష్మం కారణాఖ్యముపాధి త్రితయంచితేః
ఏతైర్విశిష్టో జీవస్స్యాద్వియుక్తః పరమేశ్వరః 23

జాగత్స్వప్నసుషుప్త్యాఖ్యాసంసృతిర్యాప్రవర్తతే
తస్యావిలక్షణస్సాక్షీ చిన్మాత్రస్త్వం రఘూత్తమ 24

త్వత్త ఏవజగజ్జాతం త్వయిసర్వం ప్రతిష్ఠితమ్
త్వయ్యేవలీయతేకృత్స్నంతస్మాత్వం సర్వకారణమ్ 25

రజావహినివాత్మానం జీవం జ్ఞాత్వాభయంవహేత్
పరాత్మాఽహమివాత్మానం జీవంజ్ఞాత్వా భయదుఃఖై ర్విముచ్యతే 26

చిన్మాత్రజ్యోతిషాసర్వా సర్వదేహేషు బుద్ధయః
త్వయాయస్మాత్ ప్రకాశ్యంతే సర్వస్యాత్మా తతో భవాన్ 27

అజ్ఞానాన్న్యస్యతే సర్వంత్వయి రజ్జౌభుజంగవత్
త్వద్‌జ్ఞానాల్లీయతే సర్వం తస్మాద్‌జ్ఞానం సదాభ్యసేత్ 28

త్వత్పాదభక్తి యుక్తానాం విజ్ఞానం భవతిక్రమాత్
తస్మాత్వద్భక్తియుక్తాయే ముక్తిభాజస్త ఏవహి 29

అహంహిత్వద్భక్తానాం తద్భక్తానాంచ కింకరః
అతోమామనుగృహ్ణీష్వమోహయస్వనమాం ప్రభో 30

త్వన్నాభికమలోత్పన్నో బ్రహ్మా మే జనకప్రభో
అతస్త్వాహం పౌత్రోస్మి భక్తమాంపాహిరాఘవ 31

(శ్లోకము 20 నుంచీ 31 వరకు తాత్పర్యము)

తా॥ నీ సంబంధముచే = అభాసచే పుట్టిన అజ్ఞానమే అవ్యాకృతము ఆ అవ్యాకృతము నుండి మహత్తత్త్వమును, దానినుండి అహంకారమును దానివల్ల సర్వకార్యరూపమైన లింగశరీరము కలుగుచున్నది మనో, బుద్ధి చిత్తాహంకారములును పంచసూక్ష్మభూతములును, పంచప్రాణములును, పంచకర్మేంద్రియములు, పంచజ్ఞానేంద్రియములు చేరి లింగ శరీరమనబడును దానికి జన్మ, మృత్యు, సుఖదుఃఖాదులు కలుగునని ప్రాజ్ఞులు చెప్పెదరు, ఆలింగ శరీరమునభిమానించువాడే జీవుడను పేరు గలవాడు వాడే లోకోకారుడై = హిరణ్యగర్భుడై ప్రకాశించుచున్నాడు అనిర్వచనీయము అదిలేని అవిద్యయే కారణరూపకూటస్థ బ్రహ్మము నకుపాధియుగా మున్నది- చితేః = బ్రహ్మమునకు స్థూల, సూక్ష్మ, కారణమను పేరుగల మూడు ఉపాధులున్నవి వాటితో కూడినవాడు జీవుడనబడును వీటిని వీడినవాడుపరబ్రహ్మము రామా! జాగ్రత్స్వప్న సుషుప్తి అవస్థలను సంసారమేదికలదో నీవాసంసారమునకు విలక్షణమైన, సాక్షిభూతమైన, చైతన్యమవు నీ యందే జగత్తు పుట్టియున్నది ని యందే నిలచియున్నది నీ యందే సమస్తము లీన మగుచున్నది కావున నీవే అన్నింటికీ కారణమైయున్నావు, త్రాడునందు సర్పమువలె తనను జీవునిగా తెలుసుకొన్నచో భయము కలుగును నేను పరమాత్మ నని తెలిసి భయ దుఃఖములచే విడుపబడుచున్నాడు చైతన్యప్రకాశ రూపుడవైన నీవే సమస్త దేహముల యంతః కరణములకును, ప్రకాశము కల్గించి ఆయా వృత్తులు కలుగునట్లు చేయుచున్నావు కావున సమస్తమునకు అంతర్యామివై యున్నావు అజ్ఞానముచే త్రాటి యందు సర్పమువలె నీ యందు సర్వము ఆరోపింపబడుచున్నది అందు వల్ల ఎల్లప్పుడు జ్ఞానమునే అభ్యసించవలెను ని పాదములందు భక్తి

గలవారికి మోక్షసాధనమైన జ్ఞానము క్రమముగా కలుగును కావున నీ యందు భక్తిగలవారే ముక్తిని బొందెదరు. స్వామీ! నేను నీ భక్తులకు భక్తుడను, ఆ భక్తులకు కింకరుడను కావున నన్ననుగ్రహింపుము కాని మోహపరచవద్దు స్వామీ! నీ నాభికమలములో పుట్టిన బ్రహ్మ నాతండ్రి కాన నేను నీకు మనుమడను రామా! భక్తుడగు నన్ను రక్షింపుము

నేను బ్రహ్మదేవునిచే ఇచటకు పంపబడితిని రావణుని వధించి భూభారము తగ్గించుటకు నీవు జన్మించితివి కావున ఆ ప్రకారము ఆచరింపుము, అని నారదుడు చెప్పగా శ్రీరాముడందుల కంగీకరించి ఆ ప్రకారమే చేయుదునని ప్రతిజ్ఞ చేసెను నారదుడు దేవలోకమునకు పోయెను

శ్లో॥ సంవాదంపఠతి శృణోతి సంస్మరేద్వా
యోనిత్యం మునివర రామయోస్సభక్త్యా
సంప్రాప్నోత్యమర సుదుర్లభం విమోక్షమ్
కైవల్యం విరతి పురస్సరం క్రమేణ 11-41

తా॥ ఎవరైనా యీ రామ నారద సంవాదాన్ని భక్తితో ఎల్లప్పుడు చదివినా వినినా స్మరించినా, వైరాగ్యసాధనమైన, ఆత్మైక రూపమగు మోక్షమును క్రమముగా పొందును

—0—

దశరథుడు వసిష్ఠుని పిలిచి మర్నాడే రామునికి పట్టాభిషేకం జరుపవలెనని తగు ఏర్పాట్లు కావించవలసిందని ఆజ్ఞాపించెను కౌసల్యా సుమిత్రలు కూడ ఆ వార్త విని సంతసించిరి దేవతలు సరస్వతిని భూలోకమును పోయి రామపట్టాభిషేకమునకు విఘ్నము గావించుటకై మంథరను ఆవేశింపుమని ప్రార్థించిరి భరతునికి పట్టాభిషేకము, రామునికి పదునాలుగేండ్లు వనవాసము కోరవలసినదిగా కైకకు మంథర దుర్బోధలు చేసెను కైకేయి దశరథుని ఆ రెండు వరములు

యివ్వవలసినదిగా పట్టుపట్టెను సుమంత్రుడు దశరథుని వద్దకు రాముని తోడ్కొని వచ్చెను కైకేయి జరిగినదంతయు రామునకు చెప్పెను అపుడు శ్రీరామచంద్రుడిట్లు పలికెను

"అమ్మా! మీరెవ్వరును దుఃఖింపవలదు తండ్రి కోర్కెను కొరకై నేను ప్రాణములనైనను యిచ్చెదను రాజ్యమునయినను విడనాడెదను" తండ్రి చెప్పకనే కార్యము నెరవేర్చువాడు ఉత్తముడు చెప్పిన తర్వాత చేయువాడు మధ్యముడు చెప్పిన మీదట కూడా చేయనివాడు అధముడు, మలప్రాయుడు అని చెప్పి తన తల్లితోకూడ తన వనవాసమును, భరత పట్టాభిషేకమును చెప్పెను ఆమె గాఢముగా దుఃఖించి రామ వియోగమును భరింపలేనని వచించెను ఆమె పలుకులను లక్ష్మణుడు విని తానుపోయి దశరథుని బంధించి ఆతని బంధువులను వధించి, రామపట్టాభిషేకమునకు ఏ ఆటంకమును గలుగ జేయనీయనని రామునితో చెప్పెను కోపోద్రిక్తుడైన లక్ష్మణుని కౌగిలించుకొని యీ విధముగా రాముడు బోధించెను

శ్రీరామగీత
(అయోధ్యకాండ 4వ సర్గ)

శ్లో॥ శూరోఽసి రఘు శార్దూల మమాత్యంత హితేరతః
జానామితే సర్వంతే సత్యం కింతు తత్సమయోనహి 18
యదిదందృశ్యతేసర్వం రాజ్యం దేహాదికంచయ
యది సత్యం భవేత్ తత్ర ఆయాసస్సఫలశ్చతే 19
భోగామేఘ వితానస్థ విద్యుల్లేఖేవచంచలాః
ఆయురప్యగ్ని సంతప్తలోహస్థ జలబిందువత్ 20
యథావ్యాళగళస్థోపి భేకోదంశ్యానపేక్షతే
తథాకాలాహినాగ్రస్తోలోకో భోగానశాశ్వతాన్ 21
కరోతి దుఃఖే నహికర్మ తంత్రం శరీర భోగార్థ మహర్నిశంనరః
దేహస్తుభిన్నః పురుషాత్సమీక్ష్యతేకోవాఽత్ర భోగః పురుషేణ
భుజ్యతే 22

పితృమాతృసుతభ్రాతృదార బంధ్వాదిసంగమః
ప్రపాయామివజంతూనాం నద్యాం కాష్ఠౌఘవత్‌చలః 23

చాయేవలక్ష్మిశ్చపలా ప్రతీతా తారుణ్యమంబూర్మివదధ్రువంచ
స్వప్నోపమంస్త్రీ సుఖమాయురల్పం తదాఽపిజంతోరభిమాన
ఏషః 24

సంస్మృతి స్వప్నసదృశీ సదారోగాది సంకులా
గంధర్వ నగర ప్రఖ్యామూఢస్తామనువర్తతే 25

ఆయుష్యం క్షీయతే యస్మా దాదిత్యస్వగతాగతైః
దృష్ట్వాఽన్యేషాం జరామృత్యూ కథంచిన్నైవ బుధ్యతే 26

స ఏవ దినస్సైవ రాత్రిరిత్యేవ మూఢధీః
భోగానను పతీత్యేవ కాలవేగం న పశ్యతి 27

ప్రతిక్షణం క్షరత్యేతదాయురామ ఘటాంబువత్
స పత్నా ఇవరోగౌఘాశ్శరీరం ప్రహరస్త్యహో 28

జరావ్యాఘ్రీవ పురతస్తర్జయన్త్యేవ తిష్ఠతే
మృత్యుస్సహైవ యాత్యేష సమయం సంప్రతీక్షతే 29

దేహోఽహం భావమాపన్నో రాజాఽహంలోకవిశ్రుతః
ఇత్యస్మిన్మనుతే జంతుః క్రిమివిడ్భస్మ సంజ్ఞితే 30

త్వగస్థిమాంసవిణ్మూత్రరేతోరక్తాది సంయుతః
వికారీ పరిణామీచ దేహ ఆత్మాకథంవద 31

యమాస్థాయభవాన్ లోకం దగ్ధుమిచ్ఛతి లక్ష్మణ
దేహాభిమానినస్సర్వే దోషాః ప్రాదుర్భవన్తి హి 32

దేహోఽహమితి యాబుద్ధిరవిద్యాసా ప్రకీర్తితా
నాహందేహశ్చిదాత్మేతి బుద్ధిర్విద్యేతి భణ్యతే 33

అవిద్యా సంసృతేర్హేతుర్విద్యాతస్యానివర్తికా
తస్మాద్యత్న స్సదా కార్యో విద్యా విద్యాభ్యాసే ముముక్షుభిః 34

కామ క్రోధాదీయస్త్రత్ర శత్రవశ్శత్రుసూదన
తత్రాపి క్రోద ఏవాలం మోక్ష విఘ్నాయ సర్వదా 35
యేనావిష్టః పుమాన్హన్తి పితృభ్రాతృ సుహృత్ సఖీన్
క్రోదమూలో మనస్తాపః క్రోధస్సంసార బందనమ్ 36
దర్మక్షయకరః క్రోధస్తస్మాత్క్రోదం పరిత్యజ
క్రోద ఏవ మహాన్ శత్రుస్తృష్ణావైతరణీ నదీ 37
సంతోషానందనవనం శాంతిరేవహి కామధుక్
దస్మాత్శాన్తిం బజస్వాద్య శత్రురేవం భవేన్నతే 38
దేహేంద్రియ మనః ప్రాణబుద్ధ్యాదిభ్యోవిలక్షణః
ఆత్మాశుద్ధస్స్వయంజ్యోతిరవికారి నిరాకృతిః 39
యావద్దేహేంద్రియప్రాణైర్భిన్నత్వం నాత్మనోవిదుః
తావత్సంసార దుఃఖౌఘైః పీడ్యంతే మృత్యుసంయుతాః 40
తస్మాత్త్వం సర్వదా బిన్నమాత్మానం హృది భావయ
బుద్ధ్యాదిభ్యో బహిస్సర్వమనువర్త స్వమాఖిదః 41
భుంజన్ ప్రారబ్ధమఖిలం సుఖంవా దుఃఖమేవవా
ప్రవాహ పతితః కార్యం కుర్వన్నపి నలిప్యతే 42
బాహ్యేసర్వత్ర కర్తృత్వ మావహన్నపి రాఘవ
అంతశ్శుద్ధ స్వభావస్త్వంలిప్యసేనచకర్మభిః 43
ఏతన్మయోదితం కృత్స్నం హృదిభావయ సర్వదా
సంసారదుఃఖై రఖిలై ర్భాద్యసే న కదాచన 44

(18 నుండి 44 వరకు తాత్పర్యము)

రాఘవా! నీవు శూరుడవు మరియు నాకు మిక్కిలి కావలసిన వాడవు నీ పరాక్రమాదులను నేను బాగుగ నెరుగుదును కాని దాని కిప్పుడు సమయము కాదు, ఈ సమస్త రాజ్యమేది కనబడుచున్నదో, ఈ దేహాదికములు గూడ సత్యమగునేని ఈ విషయమున నీ శ్రమ సఫలమగును భోగములన్నియు మేఘసమూహమందలి మెరుపుల

పంక్తివలె క్షణికములు ఆయుస్సు కూడా అగ్నితప్తమగు లోహ మందున్న నీటిబొట్టువలె నశ్వరము పాము నోట చిక్కియు కప్ప తన చావు తెలియక ఈగలను కోరునట్లు మృత్యువు నోట జిక్కియు తమ అస్థిరత తెలియక బోగముల కోరుచున్నారు మనుష్యుడు దేహమునకు బోగములు కలుగుటకై రేయింబవళ్లు బహుశ్రమపడి దనార్జనము చేయుచున్నాడు దేహము ఆత్మ కన్నను బిన్నముగా కనబడుచున్నది షడ్భావ వికారములు లేని ఆత్మచే యే భోగము భుజింప బడును? తల్లియు తండ్రియు కొడుకులును, భార్యలు, చుట్టములు మొదలగు వారి సంగమము చలివేంద్రము నందలి జనులవలె, నది యందలి కట్టెలవలె చంచలము లక్ష్మి చాయ వలె చంచలము యౌవనము నీటి తరంగము వలె అశాశ్వతము స్త్రీభోగము కలవంటిది ఆయుస్సు కొంచెము అయిననూ జనులు వృదాబిమానంతో యున్నారు సంసారం స్వప్నము వలెను గంధర్వ నగరము వలెను మిథ్య అయినది. సదా రోగాలతో బంధింపబడునది దానిని మూఢుడు కోరును సూర్యో దయాస్తమానములచే ఆయుస్సు క్షీణిస్తోందని తెలిసియు, ఇతరునికి ముసలితనము చావు కలుగుట చూచియు ఎట్లయిననూ ఎరుగనే ఎరుగడు దివారాత్రములు గడచిపోతున్ననూ, కాలవేగమును మూఢబుద్ధికలవాడు చూడడు బోగముల ననుభవించుచునే యుండును పచ్చికుండయందలి నిరువలె ఆయుస్సు ప్రతిక్షణమూ తగ్గుచున్నది రోగములు శత్రువుల వలె బాదించుచున్నవి అయిననూ మనుజునకు వైరాగ్యము కలుగదు ముసలితనము ఈనిన పులివలె బెదిరించుచూ ఎదురుగా వుంది మృత్యువు సమయం కోసం వానిని విడువక తిరుగుచున్నాడు పురుగు లుగా మలముగా, బూడిదెగా యున్న దేహమే తాననే అబిమానంతో లోక ప్రసిద్ధుడైన రాజునని తలంచుచున్నాడు చర్మము ఎముకలు మాంసము మలము, రేతస్సు రక్తముపతో కూడ వికారపరిణామము లతో కూడిన దేహము ఆత్మ ఎట్లగును? ఏ దేహమును అబిమానించి లోకమును దహించదలచావో అది ఆత్మ ఎట్లగును? దేహాబిమానం గల వానికి రాగాది సమస్త దోషములు కలుగును కదా? దేహమే నేనను యే

బుద్ధి కలదో అది అవిద్యయని చెప్పబడుచున్నది నేను దేహము కానుం చిత్స్వరూపుడైన ఆత్మగా యున్నాను అనుబుద్ధియే నిత్యయని చెప్ప బడుచున్నవి అవిద్య సంసారమునకు హేతువు విద్య దానిని తొలగి చును అందుచే ముముక్షువులు విద్యనభ్యసించుట యందెల్లప్పుడు యత్నము చేయవలెను ఆ విద్యాభ్యాసమునకు కామక్రోధాదులు శత్రువులు లక్ష్మణా! వాటిలో కూడ మోక్షవిఘ్నమునకు క్రోదమే చాలును క్రోదావిష్టుడైన మనుష్యుడు తండ్రులను, తోబుట్టువులను మించి వారిని చంపును మనస్సంతాపమునకు క్రోదమే కారణము క్రోధమే సంసారమునకు కారణము క్రోదము ధర్మనాశము చేయును అందువల్ల క్రోదమును వదలుము క్రోధమే మహాశత్రువు ఆశయే వైతరణినది సంతోషమే నందనవనము, శాంతియే కామదేనువు అందు వల్ల శాంతిని పొందుము ఇట్లయినచో నీకు శత్రువే వుండడు దేహము, ఇంద్రియములు, మనస్సు, ప్రాణ బుద్ధ్యాదులకు ఆత్మ విలక్షణుడు శుద్ధుడు స్వయం జ్యోతి అవికారి నిరాకారి ఎంతవరకు దేహేంద్రియ ప్రాణాదులకు ఆత్మ భిన్నుడగుట తెలుసుకొనరో అంతవరకు మనుజులు మృత్యువుతో కూడినవారై సంసారదుఃఖ సమూహములచే పీడింప బడుదురు అందువల్ల నీవు బుద్ధి మొదలగువాని కన్నను భిన్నునిగా ఆత్మను హృదయమున భావింపుము బైటికి సమస్త కార్యములను అన్వర్తింపుము దుఃఖింపవద్దు నీవు సుఖమును గాని ప్రారబ్దము నంతయు ననుభవించి, సంసార ప్రవాహమున బడిన వాడవై చేయ వలసిన దానిని చేసినను దానిచే నంటబడవు నీవు బాహ్యమున అంత టను కర్తృత్వ మవలంబించినను లోపల శుద్ధ స్వరూపుడవగుచో, కర్మ లచే లిప్తుడవు కావు నాచే చెప్పబడినదంతయు మనసున భావన సేయుము సంసార దుఃఖములన్నింటితోను నీవు బాదింపబడవు

తరువాత శ్రీరాముడు తనతల్లిం విధంగా హితోపదేశంచేసాడు అమ్మా నీవు కూడా నేను చెప్పింది హృదయంలో భావించు దుఃఖాలతో పీడింపబడవు కర్మమార్గంలో ఉండే వారొకటచోట ఉండలేరు నదీ

ప్రవాహంలో పడిన పడవలు ఒక చోట ఉండవు నీవు నన్ను సంతోషం గా పంపితే నేను వనవాసాన్ని సుఖంగా గడిపేస్తాను" ఆమె రాముని దీవించి పంపెది, లక్ష్మణుడు కూడా తాను అరణ్యమునకు వచ్చెదనని భక్తితో విన్నవించు కొనెను సీతాదేవి కూడా తాను రాముని విడిచి ఒక్క క్షణమైనను యుండనని తాను కూడా అరణ్యమునకు వచ్చెదనెను వారు ముగ్గురు అరణ్యవాసానికి బయలు దేరారు.

అయోధ్యాపౌరులు రాముని వనవాసవృత్తాంతమును, కైకయొక్క దురాశను గూర్చి చెప్పు కొనుచూ దుఃఖించుచుండ అచట నున్న వామ దేవ మహర్షి వారి ని ఈ విధముగా ఓదార్చెను.

వామదేవుని బోధ (పంచమ సర్గ)

ఓజనులారా మీరు రాముని గూర్చి గాని సీతను గూర్చి గానీ దుఃఖించవలదు ఈ రాముడు సాక్షాత్తు విష్ణువే, సీతలక్ష్మి ఆమె యోగ మాయ ఈ లక్ష్మణుడు ఆధిశేషుడు ఈరాముడే మత్స్యకూర్మవరాహా వతారములనెత్తి లోకమును సంరక్షించెను, ఇపుడా జగన్నాధుడే రాముడు గా వచ్చెను రావణాదులను కోటాను కోట్లు గావదింప బోవు చున్నాడు రావణానికి మనుష్యునిచే చావుకలదని వ్రాసి పెట్టబడినది ఆ విష్ణువు దశరధునకు పుత్రుడుగా జన్మించెను, ఈ సీత సృష్టస్థితి లయములు చేసే విష్ణుమాయ ఈ విషయమందు రాజు గానీ, కైకగానీ కొంచ మైనను కారణము కాదు నిన్ననే నారదుడు భూభారమును పోగొట్టుటకు మాట్లాడెను రాముడు రేపేవనమునకు బోయెదనని నారదునితో చెప్పెను మూఢులారా! రాముని గూర్చి చింతవలదు "రామరామేతి యే నిత్యం జపన్తిమనుజాభువి తేషామ్మృత్యుభయాదీని నభవన్తి కదాచన" రామ రామ యని ఏమనజులు నిరంతరము జపించుచుందురో అట్టివారికి మర ణభయము ఎప్పటికీ కలుగదు" అని వామదేవుడు నగరవాసులకు భోదిం చెను వారు ధైర్యము తెచ్చుకొని రామునే ద్యానించుచుండిరి.

శ్రీరాముడు ముని వేషధారియై, నార వస్త్రములదరించి, రథము మీద తమసానదీతీరమున విశ్రమించి, శృంగబేర పురము సమీపమున గల గంగాతీరము చేరెను అచ్చట పరమభక్తుడైన గుహుడు శ్రీరాముని సత్కరించెను రాముడు పర్ణశయ్యపైపరుండి, కొంతసేపు నిదురించెను అట్టి రాముని చూచి గుహుడు దుఃఖితుడు కాగా

## లక్ష్మణోపదేశము (అయో కాం 6వ సర్గ)

"మిత్రమా! నామాట వినుము ఎవరిదుఃఖమునకెవడు కారణము? తన చే సంపాదింప బడిన కర్మమె సుఖదుఃఖములకు కారణము. సుఖస్య దుఃఖస్యనకోఽపిదాతా పరోదదాతీతికు బుద్ధిరేషా అహంకారో మీతి వృథా భిమానః స్వకర్మసూత్రగ్రథితో హిలోకః సుఖమును గానీ దుఃఖమును గానీ ఇచ్చువాడెవడూ లేదు తానే చేసు కొన్నా ననుటయు వ్యర్థము లోకమంతయు తనకర్మమును సూత్రసమతు కట్టు బడియున్నది సుహృదులు, మిత్రులు ఉదాసీనులు మొదలగు వారు కలరు వారుతా మేమియు చేయరు, వారి యందలి సుహృత్వాది కర్మమె కార్యములు చేసి వారియందు సుహృత్వాది రూపమున కనబడు చున్నది తనకర్మ మునకు లోబడి మనుష్యుడు సుఖముగాని దుఃఖముగానీ యేది యేది ఎటు ప్రాప్తమగునో దానినంతయు అట్లు అనుభవించి స్వస్థమైన మనస్సు గలవాడై యుండవలయును. నాకు సుఖభోగములు కలుగవలయునని యులేదు, దుఃఖములు వలదనియులేదు దుఃఖమువచ్చుగాక! సుఖ మే పోవుగాక, నేనుఏ కరూపముగా నుందునే గాని భోగమునకు వశ్యుడను గాను యస్మిన్ దేశేచ కాలేచ యుస్మాద్వాయేక కేనవా కృతంశుభా శుభం కర్మభోజ్యంతత్రైనాన్యథా ఎపడేదేశమందు, ఎకాలమందు, ఎందుకు శుభా శుభకర్మల చేయునో అకారణమున అతడాకర్మమును దానిననుభవించ

వలసిన ఆదేశకాలము లందు అనుభవింపవలెను, కానీ తప్పదు, శుభ ములు కలిగినప్పుడు హర్షము, అశుభములు కలిగినప్పుడు విషాదము గానీ పొందరాదు, ఏలనన కర్మను రూపముగా విధిచే విధింపబడిన దానిని, దేవతలును, అసురులును, తప్పించుకొనలేరు నరుడెల్లప్పుడు సుఖదుఃఖముల కలిగియే యుండును వాని శరీరము పుణ్యపాపముల చే పుట్టబడినది కావున పుణ్యపలమైన సుఖమును, పాపపలమైనదుఃఖము ను కలిగి యుండును ఎట్లు పగటి వెనుక రాత్రి రాత్రి వెనుక పగలును కలుగు చుండునో అట్లె సుఖము వెనుక దుఃఖమును దుఃఖము వెనుక సుఖమును ప్రాణులకు కలుగుచుండునేకానీ, తప్పదు సుఖముయొక్క మధ్యలో దుఃఖమున్నది దుఃఖము మధ్య సుఖమున్నది నీరు బురద పలె ఈరెండున్నూ ఒకటిలో ఒకటి కలసియున్నది "తస్మాద్ధైర్యేణ విద్వాంస ఇష్టానిష్టోప పత్తిషు నహృష్యన్తి నముహ్యన్తి సర్వం మా యేతి భావనాత్" అందు వలన పండితులు సమస్తమును మిథ్యయని తెలిసినవారగుటచే ఇష్టప్రాప్తికి సంతోషింపరు అనిష్టప్రాప్తికి దుఃఖించరు

ఇట్లు వారిరువురు సంభాషించుచూండ ఆకాశము నిర్మలమాయెను అంతరాముడు స్నానము చేసి హెచ్చరిక గలవాడై గంగను దాటుటకు గుహుని నావను తెప్పించమని కోరెను – గంగను దాటి శ్రీరాముడు భరద్వాజాశ్రమును చేరి అమ్మునీంద్రుని అతిథ్యమును స్వీకరించి వాల్మీకి ఆశ్రమమునకు బోయెను, సీతారామలక్ష్మణులను వాల్మీకి ఆదరించెను

వాల్మీకిని రాముడు తాను సీతతోసహా వనములో యుండుటకు సుఖనివాసము ఏస్థానము బాగుండునో తెలుపవలసినదని కోరెను. వాల్మీకి చిరునగవుతో చెప్పుచున్నాడు

త్వమేవ సర్వలో కానా నివాస స్థానము త్తమ్
తవాపి సర్వభూతాని నివాస సదనానిహి 52

నీవే సమస్తలోకములకుత్తమ మైన స్థానము నీకు సమస్తభూతము లు నివాసస్థానములు రామా! ఇది నీకు సర్వసాధారణమైన సచ్చిదానంద రూపమైన బ్రహ్మస్థానము అయితే సీతతో కూడ ఉండుట అను విశేషస్థానమును అడుగుచున్న నీకు రామ! ఏదినీకు నియతమైన గృహమో చెప్పెదను శాంతులయందును, సమదృష్టి కలవారి యందును ఇతరప్రాణుల యందుద్వేషము లేనివారియందును నిన్నేభజించు వారి హృదయము (మాయావశిష్టుడవగు, నీకు ముఖ్య మైన గృహము ధర్మాధర్మములను విడిచి నిన్నే భజించువాని హృదయము "సీతయా సహతే రామతస్యహృత్సుఖమందిరం, ఎవడు నీమంత్రమును జపించువాడై, నిన్నే శరణుబొందునో, ద్వంద్వ హీనుడును ఆశా రహితుడును, అగువాని హృదయము నీకు సుందరమైన మందిరం నిరహంకారులును శాంతులును, రాగద్వేష వర్జితులును మట్టిని, రాళ్లను బంగారమును సమముగా చూచువారలహృదయమే నీకు గృహము ఎవడు నీయందు అర్పింపబడిన మనోబుద్ధులు కలవాడో, నిత్యసంతుష్టుడో, నీయందే సమస్త కర్మల నర్పించిన వాడో వానిమనస్సే నీకు శుభమైన గృహము ఎవడు అప్రియమును పొందినప్పుడు దుఃఖింపడో ప్రియమును పొందినపుడు సంతోషించడో సర్వంమాయగా భావించి నిన్నే భజించునో వాని మనస్సే నీగృహము షడ్భావవికారములు దేహము నకే గాని ఆత్మకు కాదని, తెలిసికొనువాడును, ఆకలి దప్పులు ప్రాణమునకే చెందినవనియు, సుఖదుఃఖములు బుద్ధికే చెందిన వనియు ఆత్మకు కాదనియు ఎఱిగినవాడు, నిష్కామముగా కర్మల చేయువాడు అగుమహాత్ముని హృదయమే నివాసస్థానము పంచకోశాతీతుడును, చైతన్యమన స్వరూపుడును కాలత్రయాబాధ్యుడును సమస్తమును పొందినవాడునూ, సర్వోత్త

ముడును అని నిన్ను ఎవరు తెలిసి కొనుచున్నారో అట్టివారి హృదయ కమలములందు నీవు సీతాసమేతుడవై నవసించుము నిరంతరధ్యానా భ్యాసముచేత నీయందు నిశ్చలమైన మనస్సు గలవారున్ను నీనామ కీర్తన చేసిప్పాపులైన వారును అగుభక్తుల హృదయ కమలములందు సీత తో నీవుండుము

వాల్మీకి మునీంద్రుడు తన ఆత్మ కథను శ్రీరామునితో చెప్పుకొని రామనామ మహిమచేతనే తాసంతవాడయ్యానని తెలిపి పర్వతమునకు గంగకు మధ్యగల ప్రదేశమును శ్రీరామునికి చూపించెను అచట పర్ణశాలను నిర్మించుకొని సీతారామలక్ష్మణులు ఆనందముగా యుండిరి

దశరధుడు పుత్రవియోగముచే పరితపించుచూ, మునీశ్వరుడిచ్చిన శాపము జ్ఞప్తికిరాగా, రామ నామస్మరణము చేయుచు ప్రాణముల వీడెను వసిష్టుడు భరతుని పిలువనంపెను. భరతుడు అయోధ్యకువచ్చి తండ్రిమరణము, రామవనవాసమును తల్లివలన విని మిక్కిలి దుఃఖించి తల్లిని తీవ్రముగా శోకించుచుండగా

భరతునికి వసిష్ఠోపదేశము (అయో శా 7వర్గ)

భరతా! వృద్ధుడును జ్ఞాని సత్య పరాక్రముడు, రాజు అయిన దశరధుడు భూలోక సుఖముల ననుభవించి గొప్పగా దక్షిణలు దానముచేసి అశ్వమేధాది యజ్ఞములు పుత్రకామేష్టి యాగములు చేసి, దేవతల నారాధించి విష్ణువైన రాముని పుత్రునిగా పొంది, దేవేంద్రుని అర్ధ సింహాసనమును పొంది యున్నాడు

తంశోచసి వృద్ధైవత్వమ శోచ్యం మోక్షభాజనమ్
ఆత్మానిత్యోఽవ్యయశ్శుద్ధో జన్మనాశాది వర్జితః 95
శరీరం జడమత్యర్థ మపవిత్రం వినశ్వరమ్
విచార్యమాణే శోకస్య నావకాశః కదంచన 96

పితావాతనయోవాపి యదిమృత్యువశంగతః
మూఢాస్తామనుశోచన్తి స్వాత్మతాడన పూర్వకమ్ 97

నిస్సారేఖలు సంసారే వియోగేజ్ఞానినాంయదా
భవే వైరాగ్యహేతు స్సశాంతి సౌఖ్యంతనోతిచ 98

జన్మవాన్యది లోకేస్మింస్తర్హితం మృత్యురన్వగాత్
అస్మాదపరిహార్యోఽయంమృత్యుర్జన్మవతాంసదా 99

స్వకర్మవశతస్సర్వ జంతూనాం ప్రభవాప్యయౌ
విజానన్నప్య విద్వాన్యఃకథశోచతి బాంధవాన్ 100

బ్రహ్మాండ కోటయోనష్టాస్సృష్టయో బహుశోగతాః
శుష్యన్తిసాగరాస్సర్వేఽకైవాస్థా క్షణజీవితే 101

చల పత్రాంతలగ్నాంబు బిందు వత్క్షణ భంగురమ్
ఆయుస్త్యజ్యత్వ వేళాయాం-స్తత్రప్రత్యయస్తవ 102

దేహప్రాక్తన దేహోత్థ కర్మణా దేహవాన్పునః
తద్దేహోత్థేనచ పునరేవం దేహస్సదాత్మనః 103

యథాత్యజతివైజీర్ణం వాసోగృహ్ణాతి నూతనమ్
తథాజీర్ణం పరిత్యజ్య దేహీ దేహం పునర్నవమ్ 104

భజత్యేవ సదాతత్ర శోకస్యావసరఃకుతః
ఆత్మానమ్రియతే జాతు జాయతే నతు వర్ధతే 105

షడ్భావరహితోఽనన్తస్సత్మప్రజ్ఞాన విగ్రహః
ఆనందరూపో బుద్ధ్యాది సాక్షీలయ వివర్జితః 106

ఏకఏవ పరోహ్యాత్మాహ్యద్వితీయ స్సమస్థితః
ఇత్యాత్మానం ధృడం జ్ఞానాత్వాత్యక్త్వాశోకంకురు క్రియా 107

(శ్లో 95 నుంచి 107 వరకు తాత్పర్యము)

"దశరథుని గూర్చి దుఃఖించకు, ఆయన దుఃఖించ తగ్గవాడుకాదు ఆత్మనిత్యమైనది అది అక్షయము జననమరణ వికారములు లేనిది,

శరీరం జడం అపవిత్రమైనది నశించేది బాగావిచారించిన ఎడల దాన్ని గూర్చి విచారించ నవసరము లేదు తండ్రి కొడుకుగానీ మరణిస్తే మూఢులు గుండెలు బాదుకుంటూ ఏడుస్తారు నిస్సారమైన సంసారమందు జ్ఞానుల కెప్పుడు వైరాగ్యంకలుగుకో అవియోగమే వైరాగ్యమునకు కారణమగును అది శాంతిని సౌఖ్యాన్ని యిస్తుంది ఈలోకంలో పుట్టుక కలవాడగునేని వానిని మృత్యువు వెంబడించియే యుండును అందువల్ల జన్మముకల వారికెల్ల ఈ మృత్యువు తప్పక అనివార్యమైయున్నది జంతువులకు తాము చేసికొనిన కర్మఫలయును బట్టి జననమరణములు కలుగుచుండును అజ్ఞాని కూడ ఆబంధువులగూర్చి ఎట్లు దుఖించును (అజ్ఞాని దుఃఖింపడు కదా! జ్ఞాని దుఃఖించునా?) ఎన్నో బ్రహ్మాండములు నశించినవి సృష్టులు గడచి పోయినవి సముద్రము లెండు చున్నవి క్షణికమైన జీవితము మీద అంతపట్టుదల ఏల? చలించుచుండే ఆకు చివర యుండు నీటిబొట్టువలె నశించును అకస్మాత్తుగా రాలి పోవును ఈదేహముపై ఆశఎందులకు? జీవుడు పూర్వజన్మకృత కర్మచే ఇపుడు ముందు దేహమును పొందెను ఈజన్మలో చేసిన కర్మల వలన మరల దేహమును పొందగలడు ఇట్లు దేహము జీవునికి కలుగుచుండును జీవుడు చినిగిన వస్త్రమును విడిచి క్రొత్త గుడ్డను గ్రహించి నట్లు శిథిలమైన దేహమును విడిచి క్రొత్త దేహమును తప్పక పొందును కాబట్టి దీని విషయమై దుఃఖించ నవసరము లేదు, ఆత్మ చావదు పుట్టదు పెరగదు దీనికి షడ్భావవికారములులేవు ఆత్మ అనంతమై నది సత్యం, జ్ఞానం ఆనందం అనులక్షణాలు కలది బుద్ధి మొదలగు వానికి సాక్షి, అవినాశి అద్వయుడు, దేహాతీతుడు అంతటా సమముగా యుండు అద్వితీయుడు ఇది తెలసిన కొని దుఃఖమునుమాని కర్మలను చేయుము,"

భరతా! నీవు మంత్రులతో కూడ నూనెతొట్టి నుంచి నీ తండ్రి దేహమును తీసి శాస్త్రోక్తముగా కర్మలు చేయుము, గురువుచేచెప్పబడిన విధముగా, భరతుడు అజ్ఞానంవల్ల పుట్టిన శోకాన్ని వదలి అహితాగ్నియగు తండ్రి దేహమును యథా శాస్త్రోక్తముగా సంస్కరించి పితృఋణము

ను తీర్చుకొనెను పిమ్మట భరతుడు తనకు రాజ్యముకానీ సంపదలు కానీ వద్దనియు అరణ్యమున రాముని సేవచేసి కొనుచు ఆనందముగాయుండ దలచితి నని భావించి రాముని సన్నిదికి పయనమై పోవుచుండ, అతని వెంట వసిష్టుడు, కౌసల్యాదులు, గొప్ప సైన్యము కూడ బయల్దేరిరి శృంగబేరపురమున గుహుని వలన రామ వృత్తాంతము విని భరతుడు విలపించెను రామ సేవాభాగ్యము లభించిన లక్ష్మణుని భాగ్యమును కొనియాడెను

"అహంరామస్యదాసా యేతేషాం దాసస్య కింకరః
యదిస్యాం సఫలం జన్మ మమఖాయాన్న సంశయః"

రాముని దాసులెవరు కలరో వారి దాసునకు నేను దాసుడనగుదునేని నాజన్మము నిస్సందేహముగా సఫలము కాగలదు" అని గుహునితో భరతుడు చెప్పెను అచ్చటనుండి భరతుడు భరద్వాజా శ్రమమునకు బోయి ఆయనను సేవించి, చిత్రకూటమునకు బోయి రాముని సన్నిధిని చేరెను రాముని పాదకమలములకు భక్తితో నమస్కరించెను రాముడు తమ్ముని కౌగలించుకొని, గురువగు వశిష్ఠునికి తల్లులకు నమస్కరించెను తండ్రి మరణ వార్త విని మందాకినిలో స్నానమాచరించి ఉత్తరక్రియల చేసెను భరతుడు తనకు రాజ్యాధి పత్యము సమ్మతము గాదనియు రాముడే రాజ్యముచేయవలయునని పట్టుపట్టెను అపుడు వసిష్టుడు భరతునికి ఏకాంతముగా రామావతార ఉద్దేశము రావణ వధనుగూర్చియు వివరించెను భరతుడు రామ పాదుకలను కోరి, వానిని తీసుకొని రాము నకు ప్రదక్షిణముచేసి అయోధ్యకు బయలుదేరెను కైకేయి రాముని సమీపించి తన దుస్స్వభావమును క్షమింపుమని ప్రార్థించెను "రామా నీవు సాక్షాత్తు విష్ణువు అవ్యక్తుడవు పరమాత్మవు మాయా మానుష రూపంతో సమస్త జగత్తును మోహింపజేయుచున్నావు నీ ప్రేరణతోనే లోకము మంచికానీ చెడ్డకానీ కార్యముచేయుచున్నది నీ ఆధీనములో అస్వతంత్రమైన ఈ విశ్వము (నీ ప్రేరణలేక) ఏమిచేయగలదు? యథా

కృత్రిమ నర్తక్యోన్నృత్యన్తి కుహకెచ్ఛయా। త్వదాధినా తథామాయా నర్తకీ బహురూపిణీ" ఎట్లుకృత్రిమ నాట్యకత్తెలు (బొమ్మలు) ఆడించు వాని ఇచ్ఛతో ఆడునో బహురూపిణియగుమాయ నీ యదీనయై, నాట్యము చేయుచున్నది శత్రు సంహారకా! నేను కూడా దేవకార్యము చేయబోవు నట్టి నీచే ప్రేరితనై, పాపపు మనస్సుతో మిక్కిలి పాపకార్యము చేసి తిని దేవతలకు కూడా అగోచరుడవైన నీవు నాకు కనబడితివి జగన్నాదా! విశ్వేశ్వరా! అనంతా! నన్ను రక్షింపుము, నీకు నమస్కారం ఆ జ్ఞాన ఖడ్గముచే, నా కొడుకు నా ధనము విషయాబి రుచియను పాశమును చెదించుము నేను నీ శరణు పొందితిని' అని రాముని వేడు కొనెను కైక మాటలను విని రాముడు చిరునవ్వుతో "భాగ్యవతీ! నివు నన్ను గూర్చి చెప్పినదంతయు సత్యము అసత్యము కాదు నాచే ప్రేరే పింపబడి సరస్వతి ని నోట నుండి యిట్లు దేవతల కార్యము సిద్ధించుట కొరకై అట్లు చేసినది నిదోషమేమియు లేదు నీవు పొమ్ము సమస్తము నందు ను స్నేహము వదలి రేయింబవళ్లు నన్ను ధ్యానించుచుండుము. నీ భక్తిచే క్షేమముగా ముక్తురాలగుదువు నెను అంతటను సమదృష్టి కలవాడను ఇంద్రజాలకుని వలె నాకు ద్వేషింపదగినదికాని ప్రియమైన దియూలేదు నన్ను ఎవరు ఏ రీతిగ భజిస్తే వారిని ఆవిధముగా అను గ్రహించెదను తల్లీ! నా మాయచె మోహింపచేయబడిన బుద్ధిగలవారు నన్ను మనుష్యాకారముగలవానిగను సుఖదుఃఖములుపొందినవానినిగను తలచెదరు నా తత్త్వము నెరుగరు సంసారమును పోగొట్టునట్టి మద్వి షయమ జ్ఞానము నీ భాగ్యముచే నీకు కలిగింది నీవు దీనినే స్మరించుచు గృహమున యుండుము ఏ కర్మలూ నిన్నంటవు " అని ఉపదేశించెను

భరతుడు శ్రీరామ పాదుకలను తెచ్చి సింహాసనముపైనుంచి, ప్రతి దినము వాటికి సమస్త రాజోపచారముల చేయుచు పూజించుచు రాముని రాకకై నిరీక్షించుచుండెను.

శ్రీరాముడు కొంత కాలము చిత్రకూటమున వసించి, అత్రి మహర్షి ఆశ్రమమునకు పోయెను అత్రి అనసూయలకు రామలక్ష్మణులు సీతయు ప్రణమిల్లిరి, అనసూయ సీతాదేవికి విశ్వకర్మచే చేయబడిన కుండలముల నిచ్చెను. మరియు నిర్మలములలైన రెండు వస్త్రములను, అంగరాగమును ఇచ్చి రాముని కీర్తించినది, ''రామత్వమేవ భువనాని విధాయతెషాం, సంరక్షణాయ సురమానుషతిర్యగాదీన్। దేహాన్ బిభర్షి నచదేహగుణైర్విలిప్తస్త్వత్తో బిభేత్యఖిల మోహకరిచమాయా" = రామా, నీవే సర్వలోకములను సృష్టించి వానిని రక్షించుటకై దేవ మనుష్య జంతు రూపముల ధరించుచున్నావు అయిననూ ఆ దేహగుణములు నిన్ను అంటుట లేదు ఏల యనిన నీవు చిన్మయ స్వరూపుడవు అఖిల ప్రపంచమును మోహింపజేయుచున్న మాయకూడ నిన్నుజూచి భయ పడుచున్నవి

## అరణ్యకాండ

అత్రి మహాముని ఆశ్రమమునందొక దినముండి, సీతారామ లక్ష్మణులు వారి వద్ద సెలవు తీసుకొని దండకారణ్యమునకు దారిచూపు డని అడిగిరి అందులకు సమాధానముగా అత్రిమహాముని రామునితో ''రామా! నీవే అందరికి దారిచూపేవాడివి నీకు దారి చూపించే వాడె వడున్నాడు?" అయిననూ లోకాచారము ప్రకారము నా శిష్యులను నీకు దారి చూపించుటకు పంపుచున్నాను అని చెప్పి తన శిష్యులపంపెను వారు సీతారామలక్ష్మణులను నదిని దాటించిరి

పరమాత్మకు జీవునకు మధ్యగల మాయవలె రామలక్ష్మణుల మధ్య సీతాదేవి నడచుచుండెను దారిలో ఒక కోనేరుండెను, అందులోని నీటిని త్రాగికొంతసేపు విశ్రమించిరి అపుడు విరాధుడనే ఒక భయంకార కార రాక్షసుడు సీతాదేవినీ పట్టుకొనుటకు పరుగెత్తి వచ్చెను రాముడు

వాని చేతులను, కాళ్లను, శిరస్సును ఖండించెను. వెంటనే దేవ దుందుభులు మ్రోగెను విరాధుని హమునుండి తేజోవంతుడగు ఒక పురుషుడు బైటకు వచ్చి శ్రీరామునికి నమస్కరించి ఈ విధముగా స్తుతించెను' ''మహాత్మా నేనొక విద్యాధరుడను దూర్వాసుని శాపముచే రాక్షసుడనైతిని. ఇవుడు నీ మూలమున నాకాశాపమోచనము కలిగినది రామా! నా సంసార దుఃఖనివృత్తి కొఱకై నా మనస్సు ఎల్లప్పుడు నీ పాదకమలములందే వర్తించుగాక! నా వాక్కు నీ నామమునే కీర్తించుగాక. నా చెవులు నీ కథలనే వినుచుండుగాక! నా చేతులు నీ పాదపద్మములనే పూజించుగాక! నా శిరస్సు నీ పాదంబులకే నమస్కరించుగాక! నమస్తుభ్యం భగవతే విశుద్ధజ్ఞానమూర్తయే! ఆత్మారామాయ రామాయ సీతారామాయ వేధసే ప్రపన్నం పాహిమాం రామ యాస్యామి త్వదనుజ్ఞయా దేవలోకం రఘుశ్రేష్ఠ మాయామాంమాఽఽవృణోతుమే''— రాముడు ఆ విద్యాధరునితో "మద్భక్తి దుర్లభాలోకే జాతాచేన్ముక్తి దాయకః అతస్త్వం భక్తి సంపన్నః పరం యాహిమమాజ్ఞయా"— విరాధుడు స్వర్గమునకు బోయెను రాముడు సీతాలక్ష్మణ సహితుడై చక్కటి శరభంగి మహాముని ఆశ్రమమునకు బోయెను

శరభంగమహర్షి రామాదులను సత్కరించి ఈ విధముగా స్తుతించెను '' రామచంద్రా! నీవు సాక్షాత్పరమాత్మవు నీ సందర్శనకొఱకే ఇచట తపస్సు చేయుచుంటిని. నా తపఃఫలము నంతటినీ నీకే అర్పించుకొనుచున్నాను నేనుముక్తిపొందెదను అయోధ్యాపతియు సీతాసమేతుడవగు నీవు నా హృదయమున ఎల్లప్పుడు నివసించెదవుగాక '' పిమ్మట ఆ మహాముని అగ్నిని ప్రజ్వరిల్ల చేసి, శ్రీ రామునే చూచుచూ పాంచభౌతికమైన తన దేహమును అగ్నికి ఆహుతి చేసి బ్రహ్మలోకమునకు బోయెను

తరువాత దండకారణ్యవాసులైన మునీశ్వరులు శరభంగ

ఆశ్రమమున శ్రీ రాముని దర్శించిరి సీతా రామ లక్ష్మణులు ఆ మునులవెంట ఋష్యాశ్రమముల దర్శించుచూ, త్రోవలో రాక్షసులచే బాధింపబడిన మునుల కళేబరములను చూచిరి ఆ రాక్షసులందరినీ వధించెదనని శ్రీరాముడు ప్రతిజ్ఞ చేసెను పిమ్మట, అగస్త్యుని శిష్యుడునూ రామమంత్ర జపశీలి యగు సుతీక్ష్ణ మహామునియొక్క ఆశ్రమమునకు బోయిరి ఆ మహాత్ముడు శ్రీరాముని పూజించి ఈ ప్రకారము స్తుతించెను

సుతీక్ష్ణ కృతస్తోత్రము (అర కాం 2వ సర్గ)

త్వన్మంత్ర జాప్యహమనన్త గుణాప్రమేయ
సీతాపతే శివవిరించి సమాశ్రితాంఘ్రే
సంసార సింధు తరణామల పోత పాద
రామాభిరామ సతతం తవ దాస దాసః 27
మా మద్య సర్వజగతామపి గోచరస్త్వ
త్వన్మాయయా సుత కలత్ర గృహాంధ కూపే
మగ్నం నిరీక్ష్యమల ముద్దల పిండమోహ
పాశాను బద్ధ హృదయం స్వయ మాగతోఽసి 28

అనంత కళ్యాణ గుణధామా! సీతాపతీ! శివబ్రహ్మాదులచే ఆశ్రయించబడిన పాదములు గలవాడా! రామాభిరామా! రామా! సంసార సాగరమును దాటుటకు ఓడయగు పాదములు గలవాడా! నీమంత్రమును జపించునట్టి నేను నీ యొక్క దాసాను దాసుడను ఇప్పుడు ఎల్లలోకములకు తెలియరానట్టి, నీమాయచే సుత కళత్ర గృహమను చీకటి బావిలో మునిగియున్నాను మలరూపమైన శరీరమందు మోహపాశమున కట్టబడిన మనస్సుగల నన్నుజూచి, నీవేవచ్చినావు నీవు ఎల్ల ప్రాణులయందు నివసించు వాడవు మంత్ర జపముచేయు వాని

కృత్రిమ నర్తక్యోన్నృత్యన్తి కుహకేచ్ఛయా। త్వదాధినా తథామాయా నర్తకీ బహురూపిణీ" ఎట్లుకృత్రిమ నాట్యకత్తెలు (బొమ్మలు) ఆడించు వాని ఇచ్ఛతో ఆడునో బహురూపిణియగుమాయ నీ యధీనయై, నాట్యము చేయుచున్నది శత్రు సంహారకా! నేను కూడా దేవకార్యము చేయబోవు నట్టి నీచే ప్రేరితనై, పాపపు మనస్సుతో మిక్కిలి పాపకార్యము చెసితిని దేవతలకు కూడా అగోచరుడవైన నీవు నాకు కనబడితివి జగన్నాథా! విశ్వేశ్వరా! అనంతా! నన్ను రక్షింపుము, నీకు నమస్కారం నీ జ్ఞాన ఖడ్గముచే, నా కొడుకు నా ధనమును విషయాభి రుచియను పాశము ను చేదించుము నేను నీ శరణు పొందితిని" అని రాముని వేడు కొనెను కైక మాటలను విని రాముడు చిరునవ్వుతో "భాగ్యవతీ! నీవు నన్ను గూర్చి చెప్పినదంతయు సత్యము అసత్యము కాదు నాచే ప్రేరే పింపబడి సరస్వతి ని నోట నుండి యిట్లు దెవతల కార్యము సిద్ధించుట కొరకై అట్లు చెసినది నీదోషమేమియు లేదు నీవు పొమ్ము సమస్తము నందును స్నేహము వదలి రేయింబవళ్లు నన్ను ధ్యానించుచుండుము. నీ భక్తిచే శీఘ్రముగా ముక్తురాలగుదువు నేను అంతటను సమ్యగ్దృష్టి కలవాడను ఇంద్రజాలికుని వలె నాకు ద్వేషింపదగినది కాని ప్రియమైన దియూలేదు నన్ను ఎవరు ఏ రీతిగ భజస్తే వారిని అవిధముగా అను గ్రహించెదను తల్లీ! నా మాయచె మోహింపచేయబడిన బుద్ధిగలవారు నన్ను మనుష్యాకారముగలవానిగను సుఖదుఃఖములుపొందినవానినిగను తలచెదరు నా తత్త్వము నెరుగరు సంసారమును పోగొట్టునట్టి మద్విషయక జ్ఞానము నీ భాగ్యముచే నీకు కలిగింది నీవు దీనినే స్మరించుచు గృహమున యుండుము ఏ కర్మలూ నిన్నంటవు " అని ఉపదేశించెను

భరతుడు శ్రీరామ పాదుకలను తెచ్చి సింహాసనముపైనుంచి, ప్రతి దినము వాటికి సమస్త రాజోపచారముల చేయుచు పూజించుచు రాముని రాకకై నిరీక్షించుచుండెను,

శ్రీరాముడు కొంత కాలము చిత్రకూటమున వసించి, అత్రి మహర్షి ఆశ్రమమునకు పోయెను అత్రి అనసూయలకు రామలక్ష్మణులు సీతయు ప్రణమిల్లిరి, అనసూయ సీతాదేవికి విశ్వకర్మచే చేయబడిన కుండలముల నిచ్చెను. మరియు నిర్మలములలైన రెండు వస్త్రములను, అంగరాగమును ఇచ్చి రాముని కీర్తించినది, ''రామత్వమేవ భువనాని విధాయతేషాం, సంరక్షణాయ సురమానుషతిర్యగాదీన్ । దేహాన్ బిభర్షి నచదేహగుణైర్విలిప్తస్త్వత్తో బిభేత్యఖిల మోహకరీచమాయా" = రామా, నీవే సర్వలోకములను సృష్టించి వానిని రక్షించుటకై దేవ మనుష్య జంతు రూపముల ధరించుచున్నావు అయిననూ ఆ దేహగుణములు నిన్ను అంటుట లేదు ఏల యనిన నీవు చిన్మయ స్వరూపుడవు అఖిల ప్రపంచమును మోహింపజేయుచున్న మాయకూడ నిన్నుజూచి భయపడుచున్నవి

## అరణ్యకాండ

అత్రి మహాముని ఆశ్రమమునందొక దినముండి, సీతారామలక్ష్మణులు వారి వద్ద సెలవు తీసుకొని దండకారణ్యమునకు దారిచూపుడని అడిగిరి అందులకు సమాధానముగా అత్రిమహాముని రామునితో ''రామా! నీవే అందరికి దారిచూపేవాడివి నీకు దారి చూపించే వాడెవడున్నాడు?" అయిననూ లోకాచారము ప్రకారము నా శిష్యులను నీకు దారి చూపించుటకు పంపుచున్నాను. అని చెప్పి తన శిష్యులపంపెను వారు సీతారామలక్ష్మణులను నదిని దాటించిరి.

పరమాత్మకు జీవునకు మధ్యగల మాయవలె రామలక్ష్మణుల మధ్య సీతాదేవి నడచుచుండెను దారిలో ఒక కోనేరుండెను, అందులోని నీటిని త్రాగికొంతసేపు విశ్రమించిరి అపుడు విరాధుడనే ఒక భయంకారకార రాక్షసుడు సీతాదేవినీ పట్టుకొనుటకు పరుగెత్తి వచ్చెను రాముడు

వాని చేతులను, కాళ్లను, శిరస్సును ఖండించెను, వెంటనే దేవ దుందుభులు మ్రోగెను విరాధుని హముునుండి తేజోవంతుడగు ఒక పురుషుడు బైటకు వచ్చి శ్రీరామునికి నమస్కరించి ఈ విధముగా స్తుతించెను' ''మహాత్మా నేనొక విద్యాధరుడను దూర్వాసుని శాపముచే రాక్షసుడనైతిని ఇవుడు నీ మూలమున నాకాశాపమోచనము కలిగినది రామా! నా సంసార దుఃఖనివృత్తి కొఱకై నా మనస్సు ఎల్లప్పుడు నీ పాదకమలములందే వర్తించుగాక! నా వాక్కు నీ నామమునే కీర్తించుగాక, నా చెవులు నీ కథలనే వినుచుండుగాక! నా చేతులు నీ పాదపద్మములనే పూజించుగాక! నా శిరస్సు నీ పాదంబులకె నమస్కరించుగాక! నమస్తుభ్యం భగవతే విశుద్ధజ్ఞానమూర్తయే! ఆత్మారామాయ రామాయ సీతారామాయ వేధసే ప్రపన్నం పాహిమాం రామ యాస్యామి త్వదనుజ్ఞయా దేవలోకం రఘుశ్రేష్ఠ మాయామాంమాఽఽవృణోతుమే''— రాముడు ఆ విద్యాధరునితో "మద్భక్తి దుర్లభాలోకే జాతాచేన్ముక్తి దాయకః అతిస్త్వం భక్తి సంపన్నః పరం యాహిమమాజ్ఞయా"— వరాధుడు స్వర్గమునకు బోయెను రాముడు సీతాలక్ష్మణ సహితుడై చక్కటి శరభంగ మహాముని ఆశ్రమమునకు బోయెను

శరభంగమహర్షి రామాదులను సత్కరించి ఈ విధముగా స్తుతించెను '' రామచంద్రా! నీవు సాక్షాత్పరమాత్మవు నీ సందర్శనకొఱకే ఇచట తపస్సు చేయుచుంటిని, నా తపఃఫలము నంతటిని నీకే అర్పించుకోనుచున్నాను నేనుముక్తిపొందెదను అయోధ్యాపతియు సీతాసమేతుడవగు నీవు నా హృదయమున ఎల్లప్పుడు నివసించెదవుగాక '' పిమ్మట ఆ మహాముని అగ్నిని ప్రజ్వరిల్ల చేసి, శ్రీ రామునే చూచుచూ పాంచభౌతికమైన తన దేహమును అగ్నికి అహుతి చేసి బ్రహ్మలోకమునకు బోయెను

తరువాత దండకారణ్యవాసులైన మునీశ్వరులు శరభంగ

ఆశ్రమమున శ్రీ రా ము ని దర్శించిరి సీ తా రా మ లక్ష్మణులు ఆ మునులవెంట ఋష్యాశ్రమముల దర్శించుచూ, త్రోవలో రాక్షసులచె బాధింపబడిన మునుల కళేబరములను చూచిరి ఆ రాక్షసులందరినీ వధించెదనని శ్రీరాముడు ప్రతిజ్ఞ చేసెను పిమ్మట, అగస్త్యుని శిష్యుడునూ రామమంత్ర జపశీలి యగు సుతీక్ష్ణ మహామునియొక్క ఆశ్రమమునకు బోయిరి ఆ మహాత్ముడు శ్రీరాముని పూజించి ఈ ప్రకారము స్తుతించెను

సుతీక్ష్ణ కృతస్తోత్రము (అర కాం 2వ సర్గ)

త్వన్మంత్ర జాప్యహమనన్త గుణాప్రమేయ
సీతాపతే శివవిరించి సమాశ్రితాంఘ్రే
సంసార సింధు తరణామల పోత పాద
రమాభిరామ సతతం తవ దాస దాసః 27
మా మద్య సర్వజగతామపి గోచరస్త్వ
త్వన్మాయయా సుత కలత్ర గృహాంధ కూపే
మగ్నం నిరీక్ష్యమల ముద్గల పిండమోహ
పాశాను బద్ధ హృదయం స్వయ మాగతోఽసి 28

అనంత కళ్యాణ గుణధామా! సీతాపతీ! శివబ్రహ్మాదులచే ఆశ్రయించబడిన పాదములు గలవాడా! రామాభిరామా! రామా! సంసార సాగరమును దాటుటకు ఓడయగు పాదములు గలవాడా! నీమంత్రమును జపించునట్టి నేను నీ యొక్క దాసాను దాసుడను ఇప్పుడు ఎల్లలోకములకు తెలియరానట్టి, నీమాయచే సుత కళత్ర గృహమను చీకటి బావిలో మునిగియున్నాను మలరూపమైన శరీరమందు మోహపాశమున కట్టబడిన మనస్సుగల నన్నుజూచి, నీవేవచ్చినావు నీవు ఎల్ల ప్రాణులయందు నివసించు వాడవు మంత్ర జపముచేయు వాని

నుండి తొలగిపోవు చున్నది ఈ ప్రకారము నీవు రాజునకు వలె సేవకు తగిన ఫలము నిచ్చెదవు రామా ఈ ప్రపంచ సృష్టిస్థితిలయ ములకు నీ ఒక్కడవే కారణమవు నీత్రిగుణమాయచే బ్రహ్మ రుద్ర, విష్ణువులుగా భాసించుచున్నాము ఎట్లు జలపాత్ర యందలి సూర్యుడు పెక్కులుగా భాసించు చున్నాడో, అట్లు నివు మోహ బుద్ధులకు వివిధా కృతులతో ప్రకాశించు చున్నావు రామా! నేను అజ్ఞానమునకు దూరము గా యున్నాను ఇవుడు ప్రత్యక్షంగా నీపాదాలను చూడగలుగు చున్నాను నీభక్తి హీనులకు నీవు కనబడవు ని నామమంత్రము ను జపించే వారి నిర్మల హృదయాలలో చక్కగాకన బడెదవు రామా! నీవు రూపము లేని వాడవైనను అవతార మూర్తివయిన నిన్ను చూచుచున్నాను నీసుందర మానవాకారమును కోటి మన్మధులతో సమానమైన సౌందర్యాన్ని ధను ర్బాణములు ధరించిన విగ్రహమును నీదయారస సంపూర్ణతను చిరున వ్వు గల చక్కని మోమును చూచుచున్నాను సీతా సమేతుడును, అజి నాంబ ధారి యును, ఎవరును ఎదిరింపలేని వాడును లక్ష్మణునిచే ని యమముగా కొలువబడిన పాదపద్మములు గలవాడును నల్లకలువవంటి దేహకాంతి గలవాడను, శాంతుడును నాభాగ్యరూపుడును అగు రాముని సదా నమస్కరించుచున్నాను రామా! కొందరు మహాత్ములు నీయొక్క దేశకాల వస్తుపరిచ్ఛేద రహితమును చైతన్యఘన రూపమైన నీ పరరూ పమును తెలిస్తేతెలును కొందురుగాక నాకుమాత్రము ఇప్పుడు ప్రత్యక్ష ముగా కనబడు చున్న ఈరూపమే ప్రకాశించుగాక అవాఙ్మానసగోచ రమైన ఆరూపమును నేను కోరను

ఈ స్తోత్రముచే శ్రీరాముడు ప్రీతి చెంది "సుతీక్ష్ణమునీ! నీమనస్సు నాకు బాగా తెలియును నీవు నా ఉపాసకుడవు అందు కేనిన్ను చూ డ వచ్చితిని మోక్షానికి నాభక్తి తప్ప వేరు మార్గంలేదు లోకమునందు నా మంత్రోపాసకులకు నన్నే శరణుపొందిన వారికి నిరపేక్షకులకూ నన్ను తప్ప ఇతరముల కోరని వారికి నేను ప్రతి దినము కనబడుచునే

యుంచుము నీ చేచేయబడిన ఈ స్తోత్రము నెల్లప్పుడు పఠించువారి వాని
కి నాయందు సద్భక్తియును నిర్మల జ్ఞానమును కలుగును నీవు నన్ను
పాసించుటచే నీవు సర్వతః ముక్తుడవైతివి. శరీరమందు నా సా
యుజ్యమును పొందెదవు ఇందు సందియయు లేదు నీగురువున్నో
మునిశ్రేష్ఠుడగు అగస్త్యుని చూడదలచి యున్నాను అని చెప్పెను
సుతీక్ష్ణునితో సీతారామలక్ష్మణులు అగస్త్యభ్రాత ఆశ్రమమునకు బోయి
అటనుండి అగస్త్యాశ్రమమునకు బోయిరి ఆమహర్షికి సీతారామలక్ష్మ
ణులు ప్రణమిల్లిరి అగస్త్యుడు పరమానంద భరితుడై ఈ విధముగా
స్తుతించెను

## అగస్త్య కృత స్తోత్రము (అర కాం 3వ సర్గ)

త్వదాగమన మేవాహం ప్రతీక్షన్నమ పిస్థితః
యదాక్షీర సముద్రాన్తే బ్రహ్మణా ప్రార్థితః పురా
భూమేర్భారాపనుత్యర్థం రావణ స్యవధాయచ 18
తదాది దర్శనాకాంక్షిత వరామతపశ్చరన్
వసామిమునిభి స్సార్థంత్వామేవ పరిచింతయన్ 19
సృష్టేః ప్రాగేకవాసీ ర్నిర్వికల్పోఽను పాధికః
త్వదాశ్రయాత్వద్విషయా మాయాతే శక్తి రుచ్యతే 20
త్వామేవ నిర్గుణం శక్తి రావృణోతి యదాతదా
అవ్యాకృత మితి ప్రాహుర్వేదాంత పరినిష్ఠితాః 21
మూల ప్రకృతి రిత్యేకే ప్రాహుర్మాయేతి కేచన
అ విద్యా సంసృతి ర్బంధ ఇత్యాది బహుధోచ్యతే 22
త్వయా సంక్షోభ్యమాణా సామహత్తత్త్వం ప్రసూయతే
మహతత్త్వా దహంకార స్త్వయా సంచోదితా దభూత్ 23
అహంకారో మహత్తత్త్వ సంవృత స్త్రి విధోఽభవత్
సాత్త్వికోరాజ సశ్చైవ తామ సశ్చేతి భణ్యతే 24

తామసాత్సూక్ష్మ తన్మా తన్మాత్రాణ్యా సంభూతాన్యతః పరమ్
స్థూలాని క్రమ శోరామ క్రమోత్తర గుణానిహ 25
రాజసా నీన్ద్రి యాణ్యేవ సాత్త్వి కా దేవతామనః
తేభ్యోఽభవత్సూ త్రరూపంలింగం సర్వగతం మహత్ 26
తతో విరాట్ సముత్పన్నః స్థూలా ద్భూత కదంబకాత్
విరాజః పురుషాత్సర్వం జగత్ స్థావర జంగమమ్ 27
దేవతిర్యఙ్మను ష్యాశ్చ కాల కర్మ క్రమేణతు
త్వంరజోగుణతో బ్రహ్మ జగత స్సర్వకారణమ్ 28
సత్వా ద్విష్ణుస్త్వమే వాస్య పాలక స్సద్భిరుచ్యసే
లయేరుద్రస్త్వ మేవాస త్వన్మాయాగుణ భేదతః 29
జాగ్రత్స్వప్న సుషుప్త్యా ఖ్యావృత్తయో బుద్ధిజైర్గుణైః
తాసాం విలక్షణో రామస్త్వం సాక్షిచిన్మయోఽవ్యయః 30
సృష్టిలీలాం యదాకర్తు మీహసే రఘునందన
అంగీకరోషి మాయాంత్వం తదావై గుణవానివ 31
రామమాయా ద్విధాభాతి విద్యా విద్యేతి తేసదా
ప్రవృత్తి మార్గ నిరతా అవిద్యా వశవర్తినః 32
నివృత్తిమార్గ నిరతా వేదాంతార్థ విచారకాః
త్వద్భక్తినిరతాయేచతే వైవిద్యామయాస్స్మృతాః 33
అవిద్యా వశగాయేతు నిత్యం సంసారిణశ్చతే
విద్యాభ్యాసరతాయేతు నిత్యముక్తాస్తఏవహి 34
లోకేత్వద్భక్తినిరతాస్త్వన్మంత్రో పాసకాశ్చయే
విద్యాప్రాదుర్భ వేత్తేషా నేతరేషాం కదాచన 35
అతస్త్వద్భక్త సంపన్నా ముక్తఏవన సంశయః
త్వద్భక్త్యమృత హీనానాం మోక్ష స్స్వప్నేఽపినోభవేత్ 36
కింరామ బహునోక్తేన సారంకించిత్ బ్రవీమితే
సాధు సంగతి రేవాత్ర మోక్షహేతురుదాహృతా 37

సాదవస్సతు చిత్తాయే నిస్పృహా విగతైషణాః
దాన్తాః ప్రశాన్తాస్త్వద్భక్తా నివృత్తాఖిల కామనాః 38
ఇష్టప్రాప్తి విపత్త్యోశ్చ సమా స్సంగ వివర్జితాః
సన్న్యస్తాఖిల కర్మాణ స్సర్వదా బ్రహ్మ తత్పరాః 39
యమాది గుణ సంపన్నా స్సంతుష్టాయేన కేనచిత్
సత్సంగమో భవేద్యర్హి త్వత్కథా శ్రవణేరతిః 40
సముదేతి తతోభక్తిస్త్వయిరామ సనాతనే
త్వద్భక్తావుపపన్నాయాం విజ్ఞానం విపులం స్ఫుటమ్ 41
ఉదేతి ముక్తిమర్గోఽయమాద్యశ్చతుర సేవితః
తస్మాద్రాఘవ సద్భక్తిస్త్వయిమే ప్రేమలక్షణా 42
సదాభూయాద్ధరే సంగస్త్వద్భక్తేషువిశేషతః
అద్యమే సఫలం జన్మ భవత్సం దర్శనా దభూత్ 43
అద్యమే క్రతవస్సర్వే బభూవుస్సఫలాః ప్రబో
దీర్ఘ కాలం మయాతప్తమనన్య మతినాతపః 44
తస్యేహితపసోరామఫలం తవయదర్శనమ్
సరామే సీతాయా సార్థం హృదయేవ సరామవ 45
ఇతిస్తుత్వా రమానాథమగ స్త్యో మునిసత్తమః
దదౌచాపం మహేంద్రేదే ణరామర్థే స్థాపితంపురా
అక్షయ్యౌబాణ తూణీరౌ ఖడ్గం రత్నవిభూషితమ్ 46
జహిరాఘవ భూభారభూతం రాక్షసమండలం
యదర్థమవతీర్ణోఽసిమాయయామనుజాకృతిః 47

(18 శ్లోకము నుండి 47 వరకుతాత్పర్యము)

రామచంద్రా! సమస్తజగములకు నీవే ఆదికారణము గుణభేదము చే నీవే బ్రహ్మ విష్ణు రుద్ర రూపములను పొందుచున్నావు. నీవు జాగ్రత్స్వప్న సుషుప్తులకు విలక్షణుడవు సర్వసాక్షివి జ్ఞానస్వరూపుడవు నాశరహితుడవు నివు సృష్టిలీలలను ఎపుడు చెయగొరుదువో అపుడు గుణ వంతుని వలె మాయనంగీకరింతువు, రామా! నీమాయ ఎల్లప్పుడు

విద్య అనియు అవిద్యయనియు ప్రకాశించును ప్రవృత్తి మార్గగాములు అవిద్యకు వశవర్తులగుదురు నివృత్తి మార్గమందాసక్తి గలవారు వేదాంతార్థమును విచారించువారు, నీభక్తియందాసక్తి గలవారు, విద్యామయులుగా చెప్పబడుదురు అవిద్యా వశులైన వారు సదా సంసారులగుదురు విద్యాభ్యాసరతులు నిత్యముక్తులగుదురు లోకమందు నీభక్తి నిరతులకు నీ మంత్రోపాసకులగు వారికి, విద్య కలుగును రామా! ఈ ప్రపంచమున సత్సాంగత్యమే మోక్షమునకు కారణము సత్సాంగత్యము వలన నీచరిత్ర వినుట యందు ఆసక్తి కలుగును పిమ్మట నీయందు భక్తి కలుగును భక్తి వలన జ్ఞానము వికసించును దానిచే మోక్షము లభించును రామా నీభక్తులతోటి సహవాసము నాకు లభించుగాక! సీతా సమేతముగా నీవెల్లప్పుడునా హృదయమున వసింపుము నడచుచున్నను కూర్చొనియున్నను, నిలుచున్నను నీయందే నామనసు ఎల్లప్పుడు నెలకొనియుండుగాక!" ఇట్లు రమానాథుడైన రాముని స్తుతించి ఆమునిశ్రేష్ఠుడు రామునికొరకు మహేంద్రునిచే స్థాపితమైన ధనస్సునూ,తరుగనిఅమ్ములపొదులను మణులచే అలంకరింపబడిన ఖడ్గమును రామున కొసంగి "రామా! భూమికి భారమైన రాక్షస సమూహమును సంహరింపుము. నీవు అందులకే మాయచేమనుజాకృతిని పొందితివి"

అగస్త్యుని ఆదేశము మేరకు రాముడు అక్కడికి రెండు యోజనముల దూరముగల పంచవటియందు శేషవనవాస జీవితమును గడుపుటకు నిర్ణయించు కొనెను త్రోవలో జటాయువను బ్రహ్మాండమైన పక్షిని చూచెను వారిద్దరికి మైత్రి కుదిరెను, పంచవటిలో ఆనందముగా కాలము గడుపు చుండ, ఒకనాడు లక్ష్మణుడు రామునికి నమస్కరించి, మహాత్మా! మోక్షమునకు ముఖ్యకారణమేదియో తెలియజేయుడు? కమల పత్రాక్షా! దానిని సంగ్రహముగా చెప్పుటకు నీవేతగినవాడవు భక్తివైరాగ్యముల చేత, వృద్ధి పొందునదియు జ్ఞానవిజ్ఞాన సహితమైన దానిని రఘుశ్రేష్ఠా! నాకు చెప్పుము" అని ప్రార్థించెను -

## శ్రీరామ ఉవాచః- శ్రీరామ గీత

శృణువక్ష్యామి తెవత్స గుహ్యాద్గుహ్య తరం పరమ్
యద్విజ్ఞాయ నరోజహ్యాత్సద్యో వైకల్పికం 19
ఆదౌమాయా స్వరూపంతే వక్ష్యామి తదనన్తరమ్
జ్ఞానస్యసాధనం పశ్చాద్ జ్ఞానం విజ్ఞాన సంయుతమ్ 20
జ్ఞేయంచ పరమాత్మానం యద్ జ్ఞాత్వా ముచ్యతే భయాత్
అనాత్మని శరీరాదా వాత్మ బుద్ధిస్తు యాభవేత్ 21
సైవమాయ తయైవా సౌసంసారః పరికల్ప్యతే
రూపేద్వేనిశ్చితే పూర్వం మాయాయాః కులనందన 22
విక్షేపావరణే తత్ర ప్రథమం కల్పయేజ్జగత్
లింగాద్య బ్రహ్మ పర్యంతం స్థూల సూక్ష్మవిభేదతః 23
అపరంత్వఖిలం జ్ఞానరూప మావృత్య తిష్ఠతి
మాయయా కల్పితం విశ్వం పరమాత్మని కేవలే 24
రజౌభుజంగవద్భ్రాన్త్యా విచారే నాస్తికించన
శ్రూయతే దృశ్యతే యద్యత్స్మర్యతే వానరైస్సదా 25
అసదేవ హితత్సర్వ యథాస్వప్న మనోరథా
దేహ ఏవ హిసంసార వృక్షమూలం దృఢం స్మృతమ్ 26
తన్మూలం పుత్రదారాది బంధః కింతేఽన్యదాత్మనః
దేహస్తు స్థూల భూతానాం పంచ తన్మాత్ర పంచకమ్ 27
అహంకారశ్చ బుద్ధిశ్చ ఇంద్రియాణి తథాదశ
చిదాభాసోమనశ్చైవ మూల ప్రకృతి రేవచ 28
ఏతత్క్షేత్రమితి జ్ఞేయం దేహ ఇత్యభిధీయతే
ఏతైర్విలక్షణో జీవః పరమాత్మానిరామయః 29
జీవస్య పరమాత్మాచ పర్యాయో నాత్రభేదధీః
తస్యజీవస్య విజ్ఞానే సాధనాన్యపి మేశృణు
మానా భావస్తథా దంభహింసాది పరివర్జనమ్ 31

పరాక్షేపాది సహనం సర్వత్రో వక్రతా తథా
మనోవాక్కాయ సద్భక్త్యా సద్గురోః పరిసేవనమ్ 32
బాహ్యాభ్యన్తర సంశుద్ధిస్స్థిరతా సత్క్రియాదిషు
మనోవాక్కాయ దండశ్చ విషయేషు నిరీహతా 33
నిరహంకారతాజన్మ జరాద్యాలోచనం తదా
అసక్తిస్స్నేహ శూన్యత్వం పుత్రదార ధవాదిషు 34
ఇష్టానిష్టాగమే నిత్యం చిత్తస్య సమతా తథా
మయిసర్వాత్మకే రామేహ్యనన్య విషయామతిః 35
జనసంబాధరహిత శుద్ధ దేశ నిషేవణమ్
ప్రాకృతైర్జన సంఘైశ్చహ్యరతి స్సర్వదా భవేత్ 36
ఆత్మజ్ఞానే సదోద్యోగో వేదాన్తార్థావలోకనమ్
ఉక్తైత రేతైర్భవేద్ జ్ఞానం విపరీతైద్విపర్యయః 37
బుద్ధిప్రాణమనోదేహాఽహంకృతి భ్యోవిలక్షణః
చిదాత్మాఽహం నిత్యం శుద్ధోబుద్ధఏవతి నిశ్చయమ్ 38
యేన జ్ఞానేన సంవిత్తేతద్ జ్ఞానం నిశ్చితంచమే
విజ్ఞానంచ తదైవతత్సాక్షాత్ దనుభవేద్యదా 39
ఆత్మా సర్వత్ర పూర్ణ స్స్యా చ్చిదానందాత్మకోఽవ్యయః
బుద్ధ్యాద్యుపాధి రహితః పరిణామాది వర్జితః 40
స్వప్రకాశేన దేహాదీన్ భాసయన్ననపావృతః
ఏకా ఏవాద్వితీయశ్చ సత్యజ్ఞానాది లక్షణః 41
అసంగస్య ప్రభోద్రష్టా విజ్ఞానేనావగమ్యతే
ఆచార్య శాస్త్రోపదేశాదైక్యజ్ఞానం యదాభవేత్ 42
ఆత్మనోర్జీవ పరయోర్మూలా విద్యా తదైవహి
లీయతే కార్యకరణై స్సహైవ పరమాత్మని 43
సావస్థా ముక్తిరిత్యుక్తాహ్యుపచారోయమాత్మని
ఇదం మోక్షస్స్వరూపంతే కథితం రాఘునందన 44

జ్ఞానవిజ్ఞాన వైరాగ్య సహితంమే పరాత్మనః
కింత్వేతద్దుర్లభం మన్యే మద్భక్తివిముఖాత్మనామ్ -45
చక్షుష్మతామపి యథారాత్రౌ సమ్యఙ్నదృశ్యతే
పదం దీప సమేతానాం దృశ్యతే సమ్యగేవహి 46
ఏవం మద్భక్తి యుక్తా నామాత్మా సమ్యక్ ప్రకాశతే
మద్భక్తేః కారణంకించి ద్వక్ష్యామి శృణుతత్త్వః 47
మద్భక్తసంగో మత్సేవా మద్భక్తానాం నిరంతరమ్
ఏకాదశ్యుపవాసాది మమ పర్వాను మోదనమ్ 48
మత్కథా శ్రవణేపాఠేవ్యాఖ్యానే సర్వదారతిః
మత్పూజా పరినిష్ఠాచ మమనామాను కీర్తనమ్ 49
ఏవ సతతయుక్తానాం భక్తిరవ్యభిచారిణీ
మయి సంజాయతే నిత్యం తతః కిమవశిష్యతే 50
అతోమద్భక్తియుక్తస్యజ్ఞానం విజ్ఞాన మేవచ
వైరాగ్యంచ భవేచ్ఛీఘ్రం తతో ముక్తిమవాప్నుయాత్ 51
కథితం సర్వమే తత్తేతవప్రశ్నాను సారతః
అస్మిన్మన స్సమాధాయ యస్తిష్ఠేత్సతు ముక్తిభాక్ 52
నవక్తవ్యమిదం యత్నా భక్తివిముఖాయహి
మద్భక్తాయ ప్రదాతవ్య మాహూయాపి ప్రయత్నతః 53
ఇదంతుతే పఠేన్నిత్యం శ్రద్ధా భక్తిసమన్వితః
అజ్ఞాన పటల ధ్వాంతం విధూయపరిముచ్యతే 54
భక్తానాంమమ యోగినాం సువిమల స్వాన్తాతి శాంతాత్మనాం
మత్సేవాభిరతాత్మానాంచ విమల జ్ఞానాత్మనాం సర్వదా
సంగంయః కురుతే సదోద్యత మతి స్సత్సేవనా నన్యధీ
ర్మోక్ష స్తస్య కరేస్థితోఽహమనిశం వశ్యోభవే నానన్యథా 55

(శ్లో 19 నుండి 55 వరకు తాత్పర్యము)

తా॥ లక్ష్మణా! దేనిని తెలిసిన కొనినచో నరుడు వెంటనే జగద్భ్రాంతిని వీడి మోక్షమును పొందునో అట్టి పరమ రహస్యమైన పరమాత్మ విజ్ఞాన మును గూర్చి నీకు చెప్పుచున్నాను శ్రద్ధగా వినుము అనాత్మ రూపము లగు దేహాది దృశ్య పదార్థములందు ఆత్మయను భ్రాంతి కలిగి యుండు టయే మాయ ఇట్టిమాయ చేతనే యీ సంసారమంతయూ కల్పింపబడి నది మాయకు ఆవరణము, విక్షేపము అను రెండు రూపములు గలవు. రజ్జు సర్ప భ్రాంతియందు అధిష్ఠానమైన రజ్జువు యొక్క తత్త్వమును విచారించుట వలన సర్పభ్రాంతి నశించువట్లు అధిష్ఠానమగు పరమాత్మ తత్త్వమును విచారణ చేసినచో ప్రపంచ భ్రాంతి వుత్తమ సాధనల చేమను జుడు ఆత్మ తత్త్వమును బాగుగ అనుభూతమొనర్చు కొన గలడు. అభిమానము గర్వములేకుండట, దంభము హింసమొదలైన వానిని వదలుట, ఇతరులు నిందించిననూ సహించుట ఋజుత్వము కలిగియుండుట మనోవాక్కాయములచే భక్తితో సద్గురువును సేవించుట బైట లోపలశుద్ధుడై వుండుట సత్కర్మలను ఎల్లప్పుడునుచేయు చుం డుట, త్రికరణశుద్ధికలగి యుండుట విషయములను ఆశింపకుండుట అహంకారమును వీడుట, జన్మ, జరామరణముల దోషములగూర్చివిచా రించుట, మమత్వము లేకుండుట సుఖ, దుఃఖములందు సమత్వము కలిగి యుండుట సర్వాత్మయైన నాయందు స్థిరభక్తి కలిగియుండుట నిర్జనమైన, పరిశుద్ధ ప్రదేశమున నివసించుట, పామరజనులతో సావాస ముచేయకుండుట, సదాఆత్మజ్ఞానమునకై యత్నించుట, వేదాంతార్థము ను చక్కగా విచారించు చుండుట – అను ఈ సాధనలను అభ్యసించు చుండవలయును వీనిచే ఆత్మజ్ఞానము సిద్ధింపగలదు, ఇవి లేనిచో సంసార బంధము దృఢ తరము కాగలదు "నేను దేహముకాను ప్రాణములు కాను ఇంద్రియములు కాను, మనో, బుద్ధి చిత్త

అహంకారములు కాను, నేను చైతన్య రూపుడను నిత్యశుద్ధుడను" అను యట్టి నిశ్చయము దేనిచె కలుగునో అదియే జ్ఞానమనినా అభిప్రాయము అజ్ఞానమే ప్రత్యక్షముగా అనుభవమునకు వచ్చునప్పుడు విజ్ఞానమనబడును లక్ష్మణా! ఆత్మ సర్వవ్యాపకము, సచ్చిదానంద స్వరూపము బుద్ధ్యాదిరూపాది రహితము పరిణామాది వర్జితమై దేహాది సమస్త ప్రపంచమును స్వప్రకాశముచే ప్రకాశింపచేయుచున్నది అదిదేనిచేతను కప్పబడదు ఎల్లప్పుడు ఒకే విధముగ వెలుగుచుండును సజాతీయ, విజాతీయ, స్వగత భేదములు లేనిది, దేని చేతనూ అంటనిది సర్వమునకు సాక్షియై ప్రకాశించుచున్నది

సద్గురూపదేశము చేతను, వేదాంత విచారణ వలనను, జీవాత్మ పరమాత్మలకు భేదము లేదను అపరోక్ష జ్ఞానము జీవునకెప్పుడు కల్గునో అప్పుడే సర్వసంసారమునకు కారణమైన అవిద్య తనచే కల్పితములైన కార్యములన్నిటితో కూడ పరమాత్మ యందు లయమొందును అట్టి అవిద్యాలయస్థితియే మోక్షమనబడును నాయందు భక్తిగల వారలకీ మోక్షస్థితి బాగుగ సిద్ధించును నాయందు భక్తి లేని వారికి దీనిని చెప్పరాదు నాపైభక్తిగలవానికి పిలిచి యైనను చెప్పవలెను నాయందు శ్రద్ధా భక్తులు గలవాడై, నేనిపుడు పదేశించిన దానిని ప్రతి దినము పఠించినచో అతనికి అజ్ఞానాంధకారము నశించి మోక్షము గల్గును, ఎవడు యెల్లప్పుడు పూనిక గలవాడై సత్పురుషుల సేవించుచుండునో వానికి తప్పక ముక్తి గల్గును నేను వానికి ఎల్లప్పుడూ వశ్యుడనై యుందును ఇట్లు చేయని వానికి మోక్షము లేదు వేరే మార్గము లేదు

శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణులతో దండకారణ్యమున నుండగా రావణాసురుని సోదరియగు శూర్పణఖ రాముని దివ్యమంగళ రూపమునుచూచి మోహించి తనికోర్కెను రామునికి తెలిపెను సీతను

మ్రింగబోయినది. రామాజ్ఞచే లక్ష్మణుడు దాని ముక్కు చెవులను కోసి వేసెను అమెతన సోదరుడగు ఖరుని వద్దకు పోయి మొరబెట్టుకొనెను ఖరుడు పదునాల్గు వేల మంది రాక్షసులతో రాముని పైకి దండెత్తి వచ్చెను. వారి నందరినీ రాముడు హతమార్చెను

అపుడు శూర్పణఖ బయపడి లంకకు పోయి రావణునితో జరిగినదంతయు చెప్పి సీతనెట్లయినను స్వాధీనము చేసుకొనుమని బోధించెను. ఆ వాక్యములు విని రావణుడు "ఇట్టి మహాబల సంపన్నుడైన రాముడు సాక్షాత్ పరమాత్మయే కాని మనుష్యుడు కాడు తనను చంపుటకై బ్రహ్మాదులచే ప్రార్థింపబడి ఇక్ష్వాకు కులమందు అవతరించియున్నాడనియు, రాముని చేతిలో చచ్చిన వైకుంఠమునకు బోయెదను తానే జయించినచో నిష్కంటకముగా రాక్షస రాజ్యమేలు కొనవచ్చును" అని భావించి మారీచుని సహాయము కోరెను ఒక్క బాణముతో, విశ్వామిత్రో యాగసమయమున తనను సముద్రమున కవ్వల నూరు యోజనముల కావల విసిరి వేయబడిన విషయము జ్ఞప్తికి రాగా, సీతాపహరణ ప్రయత్నమును మానుకొమ్మని మారీచుడు రావణుని ప్రార్థించాడు రాముని పూజించుమని హితవు పలికాడు. రావణుడు ఒప్పుకోలేదు రావణుడు వానిని చంపుతానని బెదిరించాడు రావణునిచే చచ్చుటకంటె రామునిచే చచ్చుటయే మేలని మారీచుడు తలచి రావణుని వెంట రథము మీద రామాశ్రమమునకు చేరిరి. మారీచుడు బంగారు వన్నెగల జింక రూపము ధరించి సీతాదేవికి కనబడునట్లు తిరుగాడుచుండెను ఆ జింకను తెచ్చి యిమ్మని సీత రాముని కోరింది వెంటనే రాముడు విల్లంబుల దరించి, లక్ష్మణునితో సీతను కాపాడుచుండుమని చెప్పి ఆ మాయ జింకను తరుముకొని పోయెను. అది మృగరూపమును దరించిన రాక్షసుడే యని తెలిసికొని బాణమును వేసెను వాడు చనిపోతూ "హా లక్ష్మణా" అని రాముని కంఠస్వరము ననుకరించి గట్టిగా

అరచి ప్రాణముల విడెను వాని దేహము నుండి ఒక తేజస్సు లేచి రామునిలో ప్రవేశించెను ఆ మారీచుడు మొదట రాముని బాణంతో దెబ్బతినిన నాటి నుండియు, గృహము ధనాదులనన్నింటిని వీడి, రామునే ధ్యానించుచు, పాపరహితుడై, తుదకు రామునే దర్శించి రామునిచే వధింపబడి రామునే పొందెను

హా లక్ష్మణా అను వాక్యమును విని సీత రామునికి ఆపద కలిగిన దని భావించి, లక్ష్మణుని రాముని వద్దకు పొమ్మని చెప్పింది అది రాక్షస మాయయని లక్ష్మణుడెంత చెప్పినను సీత వినలేదు గత్యంతరము లేక లక్ష్మణుడు రాముని వెదుకుటకు పోయెను

అపుడు రావణుడు సన్న్యాసి వేషమును ధరించి సీత వద్దకు వచ్చి, తాను లంకేశ్వరుడనియు, తనను స్వీకరించి సర్వభోగములనను భవింపుమని కోరెను ఆ మహాపతివ్రత వానిని తిరస్కరించెను రావణుడు క్రుద్ధుడై, ఆమె నిలబడి యున్నంతమేర, భూమిని తన బరనై చేతులతో పెకల్చి బలవంతంగా ఆ మట్టిగడ్డతో సహా, తన రథం మీద పెట్టుకొని, ఆకాశంలోకి ఎగిరాడు రామా, లక్ష్మణా అంటూ గట్టిగా అరుస్తూ ఏడుస్తూ సీత భూమి వంకే చూస్తూ పోతున్నది, ఆ ఆర్తనాదము విని జటాయువు రావణుని ఎదురించెను రావణుడు జటాయువు రెక్కలన్ను నరికి వైచెను అయినను జటాయువు రావణునితో ఘోర యుద్ధము చేసి పడిపోయెను. రావణుని రథము ముక్కలై పోయినది వాడు వెంటనే మరొక రథము మీద సీతను తీసుకొని పోవుచుండెను, త్రోవలో ఐదుగురు వానరులు ఒక కొండ మీద యుండుట సీత చూచి తన కొంగు చివరను చింపి అందులో తన నగలను కొన్నిటిని తీసి ముడివేసి ''రామునికి చెప్పండి" అని ఆ నగల మూటను వారి ముందుకు జారవిడచినది రావణుడు లంకకు చేరి ఆమెను అశోక

వనంలో దాచి ఉంచాడు ఆమెను రాక్షస స్త్రీల మధ్య ఉంచాడు. సీత అచ్చట దుఃఖించుచూ కృశించి, రామా రామా అంటూ దుఃఖిస్తూ ఉండెను –

అచట రాముడు మారీచుని వధించి ఆశ్రమమునకు వచ్చుచుండగా దారిలో లక్ష్మణుడెదురయ్యెను.

సీతాదేవి ఆనతి ప్రకారమే తాను గత్యంతరము లేక రాముని కోసం వచ్చితినని లక్ష్మణుడు చెప్పెను. అప్పుడు రాముడు తమ్ముని చూచి తనలో తాను ఇట్లు అనుకున్నాడు. ఈ లక్ష్మణుడికి నేను చేసి పెట్టిన మాయా సీత గురించి తెలియదు అయినా నేను మామూలు నరుడి వలె నటించెదను భార్యా వియోగముతో వ్యసనపడినట్లుగానే నటించుచూ, సీతను వెదుకుతూ రావణుడి లంకను చేరుకొని రావణునీ, వాని వంశాన్ని, వాడికి సాయపడిన వారిని అందర్నీ చంపి నా చేతనే అగ్నిలో ఉంచిన సీతను పిలుచుకొని అయోధ్యకు పోతాను. మానవుడి లాగె కొంత కాలం అయోధ్యలో ఉంటాను." లక్ష్మణుడు సీత ప్రోద్బలము వలనే ఆమె తనను దూషించినందువల్లనే గత్యంతరము లేక ఆమెను వదలి వచ్చాను అని విన్నవించుకొనెను వారిరువురు ఆశ్రమమునకు వచ్చిరి సీత లేదు. అడవంతా గాలించారు వారట్లు వెదకుచుండగా కొన ఊపిరితో పడి యున్న జటాయువును చూచి రాముడు ''లక్ష్మణా వీడె సీతను తిని ఉంటాడు వీనిని హతమార్చెదను విల్లంబులు తీసికొనిరా' అని అన్నాడు అప్పుడు జటాయువు 'రావణుడనే రాక్షసుడు ని భార్యను పట్టుకొనిదక్షిణ దిశగా పోయాడు. వాణ్ణి ఎదిరించినాను నా ప్రాణాలు పోతున్నాయి సమయానికి కనబడ్డావు" అని రామునికి నివేదించుకొన్నాడు.

జటాయుః కృతస్తోత్రం (అర కాం 8వ సర్గ)

అగణిత గుణమప్రమేయమాద్యం ।
సకల జగత్స్థితి సంయమాది హేతుమ్

ఉపరమపరమం పరాత్మభూతం
సతతమహం ప్రణతోఽస్మి రామచంద్రమ్ ॥ 44

నిరవధి సుఖమిందిరా కటాక్షం క్షపిత
సురేంద్ర చతుర్ముఖాది దుఃఖమ్
నరవరమనిశం నతోఽస్మి రామం
వరద మహం వరచాపబాణ హస్తమ్ 45

త్రిభువన కమనీయ రూప మీడ్యం
రవి శత భాసుర మీహిత ప్రదానమ్
శరణద మనిశం సురాగమూలే కృతనిలయం
రఘునందనం ప్రపద్యే 46

భవవిపిన దవాగ్నినామధేయం భవముఖ దైవత దైవతం దయాళుమ్
దనుజపతి సహస్రకోటి నాశం రవితనయా సదృశం హరిం ప్రపద్యే 47

అవిరత భవభావనాతి దూరం
భవవిముఖై ర్మునిభిస్సదైవ దృశ్యమ్
భవజలధి సుతారణాంఘ్రిపోతం
శరణమహం రఘునందనం ప్రపద్యే 48

గిరిశ గిరిసుతామనోనివాసం
గిరివరధారణ మీహితాభిరామమ్
సురవర దనుజేంద్ర సేవితాంఘ్రిం
సురవరదం రఘునాయకం ప్రపద్యే 49

పరధన పరదార వర్జితానాం పరగుణ
భూతిషు తుష్ట మానసానామ్
పరహిత నిరతాత్మనాం సుసేవ్యం రఘు వర
మంబుజలోచనం ప్రపద్యే 50

స్మిత రుచి రవికాశితాన నాబ్జ మతి
సులభం సురరాజ నీల నీలమ్
సితజల రుహచారు నేత్ర శోభం రఘు పతి
మీ శగుర్యోరుచుం ప్రపద్యే 51

హరికమలజ శంభు రూప బేదాత్త్వ మిహవిభాసి
గుణత్రమా నువృత్తిః
రవిరివజల పూరితో దపాత్రేష్వమర పతి స్తుతి
పాత్ర మీశమీడే 52

రతిపతి శతకోటి సుందరాంగం శతపథ
గోచరభావనా వియూరమ్
యతి పతి హృదయే సదా విభాన్తం రఘు
పతి మూర్తి హరం ప్రభుం ప్రపద్యే 53

ఇత్యేవం స్తువతస్తస్య ప్రసన్నోఽ భూద్రఘూత్తమః
ఉవాచగచ్ఛ భద్రంతే మమవిష్ణోః పరంపదమ్ 54

శృణోతియ ఇదం స్తోత్రం లిఖేద్వానియతః పఠేత్
సయాతి మమసారూప్యం మరణే మత్ స్మృతం లబేత్ 55

44 వ శ్లోకము నుండి 55 వరకు తాత్పర్యము

అగణిత కళ్యాణ గుణాభి రాముడును, అపరిచ్ఛిన్నుడును, సృష్టిస్థితి లయకారకుడును, శాంతుడును పరమాత్మయగు శ్రీరామచంద్రునికి నే నెల్లప్పుడును నమస్కరించెదను పరమానందమయుడును, లక్ష్మిని కలిగించు కటాక్షము కలవాడను ఇంద్ర, బ్రహ్మదేవుల దుఃఖమును పొగొట్టువాడును, పురుషశ్రేష్ఠుడు వరదాతయు, ధనుర్ధారియగు శ్రీరామ చంద్రునకు నేనెల్లప్పుడు ప్రణతిల్లెదను కమనీయ రూపుడును, జగద్వం ద్యుడును శత సూర్య ప్రభాభాసమానుడును, శరణాగతవత్సలుడును, భక్తుల హృదయ ములందు నివసించు వాడును, సంసార దుఃఖమును పోగొట్టువాడును, దేవ దేవుడును దయానిధియగు శ్రీరామచంద్రుని నేను

శరణు జొచ్చుచున్నాను సంసారాటవికి దవాగ్నివంటి వాడును, శివాదిదేవతలకు దేవుడైనవాడును, వేయికోట్లరావణులను సంహరింపగలవాడును, దయానిధియు యమునానదివలె నీల దేహము కలవాడును అగు హరిని శరణు జొచ్చుచున్నాను సంసారము నందాసక్తిగలవారికి అందని వాడును వైరాగ్యము కలవారిచే ఎల్లప్పుడు చూడబడువాడును, సంసారసాగరమును సులభముగా దాటించు పాదములు అను పడవగల వాడును శివపార్వతులచే ధ్యానింపబడువాడును కమలనేత్రుడును మందరగిరినెత్తినవాడను (కూర్మావతారమున) సురాసురులచే సేవింప బడువాడును. దేవతలకు వరములిచ్చువాడును అగు రాముని శరణు బొందుచున్నాను పరుల దనమును, స్త్రీలను కోరనివారికి, పరుల సుగుణములందు ఈర్ష్య లేనివారికి, పరులకు హితమొనర్చువారికి మాత్రమే సులభముగా పొందబడు కమలాక్షుని శరణు బొందుచున్నాను, ఎప్పుడూ చిరునగవుతోయుండు వాడును మిక్కిలి సులభుడును ఇంద్రనీల మణి వర్ణుడును తెల్ల దామర వంటి నేత్రములు కలవాడును ఈశ్వరునికి గురువైన బ్రహ్మకు తండ్రి యగురాముని శరణుజొచ్చుచున్నాను రామా నీవుజలముతో నిండి యున్న వివిద పాత్రలలో సూర్యుడు వివిధరూపముల ప్రకాశించునట్లు గుణత్రయ మూర్తులైన విష్ణు బ్రహ్మ శివుడను రూపముల బొంది ప్రకాశించెదవు. నూరు కోట్ల మన్మధుని వంటి సుందరాంగుడును, శతపద బ్రాహ్మణమున చెప్పబడిన రీతిని ఉపాసింపబడువాడును భక్తుల సంతాపమును పోగోట్టువాడును, యతీశ్వరుల హృదయములందు వెలుగు వాడును అగు ప్రభువును శరణుజొచ్చెదను.

ఇట్లు స్తుతించుచున్న జటాయువు ఎడ ప్రసన్నుడై "నీకు మంగళమగుగాక, నావిష్ణుపదమును బొందుము" అని చెప్పెను

"ఈస్తోత్రము నెవ్వడువినునో, వ్రాయునో, చదువునో అతడునా సారుప్యమును పొందును, మరణ సమయమందు వానికి నాస్మృతి కలుగును" అని కూడా వరమిచ్చెను.

శ్రీ రామలక్ష్మణులు అడవుల వెంబడి సీతాన్వేషణ చేస్తూ పోచూండగా కబంధుడనెడి రాక్షసుని బాహు బంధములో చిక్కుకొనిరి, వాడికి వక్షస్థలమందే భయంకరమైన నోరున్నది రాముడొక చేతిని లక్ష్మణు డొక చేతిని నరికి వేసిరి ఆరాక్షసుడు వారి చరిత్రమును విని పరమానంద భరితుడాయెను "తానొక గంధర్వుడననియు అష్టావక్ర ముని వలనశపింప బడి రాక్షసుడ నైతిననియు ఇంద్రుని ఎదిరించినప్పుడు అవజ్రాయుధపు దెబ్బవలన తలయు పాదాములుపొట్టలోనికి పోయిననవనియు" చెప్పెను వాడు కోరినట్లు వానికి దహన సంస్కారము చేసిరి దహించ బడ్డవాని దేహము నుండి మన్మథాకారుడగు ఒక పురుషుడుద్భవించెను, వాడు శ్రీరామునికి ప్రణమిల్లి ఇట్లు స్తుతించెను

కబంధకృత స్తోత్రము – (అర కాం 9 వ సర్గ)

గంధర్వ ఉవాచ –

స్తోతుం సముత్సహతే మేఽద్య మనో రామాద్య సంభ్రమాత్
వ్యోమవదస్తమనాద్యన్తం మనోవాచామ గోచరమ్ 30

సూక్ష్మం తే రూపమవ్యక్తం దేహద్వయ విలక్షణమ్
దృగ్రూపమితరత్సర్వం దృశ్యం జడమనాత్మకమ్ 31

తత్కథం త్వాం విజానీయాద్వ్యతిరిక్తం మనః ప్రభో
బుద్ధ్యాత్మాభాసయో రైక్యం జీవ ఇత్యభిధీయతే 32

బుద్ధ్యాదిసాక్షీ బ్రహ్మైవ తస్మిన్నిర్విషయేఽఖిలమ్
ఆరోప్యతేఽజ్ఞానవశాన్నిర్వికారేఽఖిలాత్మని 33

హిరణ్యగర్భస్తే సూక్ష్మం దేహం స్థూలం విరాట్ స్మృతమ్
భావనా విషయో రామ సూక్ష్మం తే ధ్యాతృ మంగళమ్ 34

భూతం భవ్యం భవిష్యచ్చ యత్రేదం దృశ్యతే జగత్
స్థూలే అండకోశే దేహే తే మహదాది భిరావృతే
సప్తభిరుత్తరగుణైర్వైరాజో ధారణాశ్రమః 35

త్వమేవ సర్వకైవల్యం లోకాస్తేఽవయవాః స్మృతాః
పాతాలంతే పాదమూలం పార్ష్ణిస్తవమహాతలమ్ 36
రసాతలంతే గుల్ఫౌతు తలాతలమితీర్యతె
జానుని సుతలం రామ ఊరూతే వితలంతదా 37
అతలంచ మహీరామ జఘనం నాభిగం నభః
ఉరఃస్థలంతే జ్యోతీంపి గ్రీవాతే మహఉచ్యతే 38
వదనం జన లోకస్తే తపస్తే శంఖదేశగం
సత్యలోకరఘుశ్రేష్ఠ శీర్షణ్యాస్తే సదాప్రభో 39
ఇంద్రాదయోలోకపాలా బహవస్తే దిశశ్రుతీ
అశ్వినౌనాసికేరామ వక్త్రంతేఽగ్నిరుదాహృతః 40
చక్షుస్తే సవితారామ మనశ్చంద్ర ఉదాహృతః
భ్రూభంగ ఏవకాలస్తే బుద్ధిస్తే వాక్పతిర్భవేత్ 41
రుద్రోఽహంకారరూపస్తే వాచశ్ఛందాంసితేఽవ్యయ
యమస్తే దంష్ట్రదేశస్థో నక్షత్రాణి ద్విజాలయః 42
హాసో మోహకరీమాయా సృష్టిస్తేఽపాంగమోక్షణమ్
నిమిషోన్మేషణే రాత్రిర్దివాచైవ రఘూత్తమ 43
సముద్రాస్సప్తతేకుక్షిర్నాడ్యో నద్యస్తవప్రభో
రోమాణి వృక్షౌషధయో రేతో వృష్టిస్తవప్రభో 44
మహిమాజ్ఞాన శక్తిస్తే ఏవం స్థూలం వపుస్తవ
యదస్మిన్ స్థూలరూపేతే మనస్సంధార్యతే నరైః 45
అనాయాసేన ముక్తిస్స్యాదతోఽన్యన్నహి కించన
అతోఽహంరామ రూపంతే స్థూలమేవానుభావయే 46
యస్మిన్ధ్యాతే ప్రేమరసస్సరోమ పులకో భవేత్
తదైవముక్తిస్స్యాద్రామయదాతే స్థూలభావకః 47
తదప్యత్రాస్తాం తవైవాహమేతద్రూపం విచిన్తయే
ధనుర్బాణధరం శ్యామం జటావల్కల భూషితమ్ 48

అపీచ్య వయసం సీతాం విచిన్వంతం సలక్షణమ్
ఇదమేవ సదామేస్యాన్మానసే రఘునందన 49
సర్వజ్ఞ శ్శంకర స్సాక్షాత్పార్వత్యా సహితస్సదా
త్వద్రూపమేవం ధ్యాయన్నాస్తే రఘూత్తమ 50
ముముక్షూణాం సదాకాశ్యాం తారకం బ్రహ్మ వాచకం
రామరామే త్యుపదిశస్సదా సంతుష్టమానసః 51
అతస్త్వం జానకీనాద పరమాత్మా సునిశ్చితః
సర్వేతే మాయయా మూఢాస్త్వాం నజానన్తి తత్త్వతః 52
నమస్తె రామభద్రాయవేదసె పరమాత్మనే
అయోధ్యాధిపతెతుభ్యం నమస్సౌమిత్రిసేవిత
త్రాహిత్రాహి జగన్నాద మాంమాయావావృతోతుతే ॥

(శ్లో 30 నుంచి 54 వరకు తాత్పర్యము)

'రామా! నా మనసిప్పుడు అనంతుడును, ఆద్యంతములు లేని వాడును అగోచరుడువు అగు నిన్ను మిక్కలి సంభ్రమముతో స్తుతించుటకు వేగిరపడుచున్నది నీరూపము తెలియరానిది వ్యక్త ప్రపంచము కన్నను భిన్నమైనది విరాట్ హిరణ్య గర్భ రూపముల రెంటికి భిన్నమై సచి జ్ఞాన రూపమైనది నీవు తక్క తక్కిన ప్రపంచ మంతయు దృశ్యము కావున జడమైనది అది అనాత్మరూపము కావున ప్రభో! ప్రపంచ విలక్షణమైన నిన్ను జడమైన మనస్సు ఎట్లు తెలుసుకొనగలదు? బుద్ధికని దానిలోని ఆత్మప్రతిబింబమునకును అబేధమైనవాడు జీవుడని చెప్పబడుచున్నవి నీవు బుద్ధి మున్నగు వాటికి సాక్షియగు బ్రహ్మమే నిర్విషయుడవు నిర్వికారుడవు సమస్తమునకును ఆత్మవైనవాడవు నీ యందు అజ్ఞానము వల్ల సమస్త ప్రపంచము అరోపింపబడుచున్నది నీ సూక్ష్మ శరీరము సర్వసూక్ష్మ సమష్టియగు హిరణ్యగర్భుడు నీ స్థూల శరీరంసర్వస్థూల సమష్టియగు విరాట్టు రామా! నీ సూక్ష్మశరీరము ఉపాసకులకు ధ్యేయమై ధ్యానించువారలకు మంగళ మొసగుచు, ఆ సూక్ష్మశరీర

మందే భూతభవిష్యద్వర్తమాన రూపమైన జగత్తంతయు ధ్యానించు వారలకు గోచరించును బ్రహ్మాండము తన కన్న పదిరెట్లు పెద్దవగు పృథివిచే వ్యాపింపబడియున్నది దానికన్నా పదిరెట్లు ఒలము చేతను జలము కన్న తేజస్సు చెతను, దాని కన్న వాయువు, దానిని మించి ఆకాశము పెద్దది దాటిని మించి అహంకారము, అంతకన్నను మహత్తత్త్వము పెద్దది

వీటి చేత బ్రహ్మాండము కప్పబడివున్నది ఇవే స్థూలదేహము, ఇందులో విరాట్టు పెరుగుతూ వుంటాడు దీనినే సాధకులు పాసించెదరు, సమస్త ప్రపంచము ముక్తి పొంది నీవే యగును లోకములన్నియు ని కవాయవములై యున్నవి పాతాళము నీ పాదములు పుడమలు మహాతలము నీ చీలమండలు రసాతలము పిక్కలు తలాతలము, రామా! నీ మోకాళ్లు సుతలము, నీ తొడలు వితలము నీ జఘనము అతలము భూలోకమున్నూ ఆకాశమున్నూ నీ నాభి (బొడ్డు) నీ వక్షస్థలము స్వర్గమూ ని మెడ మహర్లోకము, ని ముఖం జనలోకం నీ నొసలు తపోలోకం రామా! నీ శిరస్సు సత్యలోకం ఇంద్రాది దిక్పతులు నీ చేతులు, దిక్కులు నీ చెవులు, అశ్వనీదెవతలు నీముక్కు రామా! నీ నోరు అగ్ని కన్నులు సూర్యుడు, మనసు చంద్రుడు నీ భ్రుకుటియే కాలము నీ బుద్ధియే బృహస్పతి నీ అహంకారము రుద్రుడు నీ దంతములు నక్షత్రము లు నీ నవ్వు మోహము కలిగించు మాయ నీ కడగంటి చూపుచే సృష్టి కలుగును నీ పురోభాగము దర్మము నీ వెనుక బాగము అధర్మము రామా! నీ కన్ను మూయుట రాత్రి కన్ను తెరచుట పగలు నీ కడుపు సప్తసముద్రములు, నీ నరములే నదులు రోమములే వృక్షములు, ఓషధులు నీ రేతస్సు వర్షము ఈ ప్రపంచము యొక్క జ్ఞానశక్తి సమష్టియే నీ గొప్పతనము ఇది స్థూల శరీరం ఈ నీ స్థూల శరిరమందు మనస్సుంచి ఉపాసన చేసిన యెడల అనాయాసముగ మొక్షము కలుగును, ఇంత

కన్నను ఉత్తమమైన మోక్షోపాయము లేదు రామా! మనుష్యుడు నీ స్థూల రూపము నెపుడు ధ్యానించునో అపుడే అతనికి మోక్షము కలుగును అది అట్లుండనిమ్ము ధనుర్బాణములు ధరించినట్టియు, నల్లనిదియు, జడలచేతను నారచీరలచేతను అలంకరింపబడినదియు, యవ్వనపు వయస్సు కలిగినదియు, సీతను వెదకుచున్న లక్ష్మణునితో కూడినదియు, నీ ఈ రూపమునే ధ్యానించెదను ఈ రూపమే నా మనసు నందెల్లప్పుడు వుండుగాక రామా! సమస్తమూ తెలిసిన శంకరుడు పార్వతితో కూడినవాడై ఎల్లప్పుడూ ఎడతెగక ఇట్టి రూపమునే ధ్యానించుచున్నాడు శివుడు కాశీక్షేత్రమున సన్నిహితుడై అక్కడ మృతి పొందిన వారికి బ్రహ్మమును బోధించు "రామ రామ" యనెడు తారక మంత్రమును పదేశించుచూ ఎల్లప్పుడు సంతోషము పొందిన మనస్సు గలవాడై యున్నాడు సీతాపతీ! అందువల్ల నీవు పరమాత్మవని నిశ్చయమగుచున్నది అయినను అందరూ నీ మాయచే మూఢులై నిన్ను యదార్థముగా తెలియులేకున్నారు ఎల్ల లోకములకు మూలకారణమును, పరమాత్మయు, రామభద్రుడవగు నీకు నమస్కారము అయోధ్యాపతీ! లక్ష్మణ సేవితా! నీకు నమస్కారము లోకనాథా! రక్షింపుము నీ మాయ నన్ను అపహరింపకుండుగాక

అని కబంధుడు స్తోత్రము చేయుగా, సంతోషముతో రాముడు అతనిని అనుగ్రహించి యోగులచే పొందదగిన వుత్తమ స్థానమును పొందించెను

## ఫలశ్రుతి

ఎవరు ఎల్లప్పుడు ఇతర తలంపులు లేక భక్తితో అగమోక్తమైన యీ స్తోత్రమును జపించుదురో వారలు సంసారము నుండి విడువబడి నిత్యానుభవగమ్యుడగు శ్రీ రామచంద్రుని పొందుదురు

కబంధుడు పోతూ రాముని శబరి ఆశ్రమమునకు పోయి ఆమెను కలుసుకొమ్మని చెప్పెను వారు శబరిని దర్శించారు ఆమె

రామునికి సాష్టాంగ నమస్కారము చేసి, అన్ని సత్కారములు చేసి పూజించినది

"శబరీభక్తి సంపన్నా ప్రాంజలిర్వాక్యమబ్రవీత్"

<u>శబరికి రాముడు చేసిన ఉపదేశము</u> ,- (అర కాం, 10వ సర్గ)

శబరి రామునితో "రామా! నీకై ఎదురుచూస్తూ నిన్నే ధ్యానిస్తూ బ్రతికి యున్నాను మా గురువు మాటలు యీ నాటికి ఫలించినవి నీ దర్శనం మా గురువుకు కూడ కలుగ లేదు నేను స్త్రీని మూఢురాలను అప్రమేయా! పరమాత్మా! హీన జాతిలో జన్మించాను నేను నీ దాసులకు దాసులు-వారియొక్క నూరు మంది దాసులకు కూడ దాసీదాస్యగుటకు అనర్హురాలను దేవదేవా! నీవు మనోవాక్కులకందని వాడవు నిన్ను స్తుతించడం నాకురాదు ఏమి చేయాలి? దయ చూపించు అని ప్రార్థించగా,

శ్రీరామ ఉవాచ -

పుంస్త్వే స్త్రీత్వే విశేషోవా జాతినామాశ్రమాదయః
న కారణం మద్భజనే భక్తిరేవహికారణమ్ 20
యజ్ఞదాన తపోభిర్వావేదాధ్యయన కర్మభిః
నైవద్రష్టు మహంశక్యో మద్భక్తి విముఖైస్సదా 21
తస్మాద్భామిని సంక్షేపా ద్వక్షేఽహం భక్తి సాధనమ్
సతాం సంగతిరేవాత్రసాధనం ప్రథమం స్మృతమ్ 22
ద్వితీయం మత్కథాలాప స్తృతీయం మద్గుణేరణమ్
వ్యాఖ్యాతృత్వం మద్వచసాం చతుర్థం సాధనం భవేత్ 23
ఆచార్యోపాసనం భద్రే మద్బుద్ధ్యామాయయా సదా
పంచమం పుణ్యశీలత్వం యమాది నియమాది చ 24
నిష్ఠా మత్పూజనే నిత్యం, షష్ఠం సాధన మీరితమ్
మమ మంత్రోపాసకత్వం, సాంగం, సప్తమముచ్యతే 25

మద్భక్తేష్వధిక పూజా సర్వభూతేషుమన్మతిః
బాహ్యార్థేషు విరాగిత్వం శమాది సహితం తదా 22
అష్టమం నవమః తత్త్వ విచారో మమ భామిని ఏవం
నవ విధం భక్తేస్సాధనం యస్యకస్యవా 27
స్త్రియోవా పురుషస్యాపి తిర్యగ్యోని గతస్యవా
భక్తిస్సంజాయతే ప్రెమ లక్షణా శుభలక్షణే 28
భక్తౌ సంజాత మాత్రాయాం మత్తత్త్వానుభవస్తదా
మమానుభవ సిద్ధస్యముక్తిస్తత్రైవ జన్మని 29
స్యాత్తస్మాత్కారణం భక్తిర్మోక్షస్యేతి సునిశ్చితమ్
ప్రథమం సాధనం యస్య భవేత్తస్యక్రమేణతు 30
భవేత్సర్వం తతో భక్తిర్ముక్తి రేవసునిశ్చితమ్
యస్మాన్మద్భక్తి యుక్తాత్వం తతోహంత్వా ముపస్థితిః 31

ఇతోమద్దర్శనాన్ముక్తస్తవనాస్త్యత్ర సంశయః

(శ్లో॥ 20 నుండి 31 వరకు తాత్పర్యము)

తా॥ ''శబరీ! నన్ను భజించుట యందు పురుషుడనిగానీ, స్త్రీ యని గానీ జాతి నామ, ఆశ్రమాదులుగాని, కారణములు గావు భక్తియే కారణము అట్టి భక్తి కలుగుటకు సత్సాంగత్యము మొదటి సాధనము నా కదలు వినుట రెండవ సాధనము మూడవది నా గుణగణములను కీర్తించడం, నా యుపదేశవాక్యాలకు వ్యాఖ్యానాలను వివరించడము నాలుగవది దైవ భావంతో గురువులను నిష్కపటంగా సేవించుట, పుణ్యశీలము కలిగియుండుట,యమ నియమాదుల పాటించుట ఐదవది నా పూజ యందాసక్తి ఆరవసాధనం, అంగన్యాస కరన్యాస విధులతో నామంత్ర జపము చేయుట ఏడవ సాదనము నా భక్తులపై గౌరవ మర్యాదలు చూపుట, సర్వభూతముల యందు ద్వైవభావము కలిగి యుండుట, బాహ్య విషయములందు వైరాగ్యము ఎనిమిదవది తత్త్వ విచారం తొమ్మిదవది నా భక్తి లేనివారు యజ్ఞాలు చేసినా, దానాదులు,

తపస్సులు చేసిననూ, వేదములు పఠించిననూ, విశేష కర్మలు చేసిననూ నన్ను చూడలేరు స్త్రీ పురుష పశుపక్ష్యాదులు కూడ పై చెప్పిన నవ సాధనములు కలిగియుండిన ప్రేమ రూపమైన భక్తి కలుగుతుంది ఓ శుభలక్షణా! శబరీ! ఈ భక్తి వలన తత్త్వానుభవము కలుగుతుంది నా అనుభవం కలిగిన వెంటనె ఈ జన్మలోనే ముక్తి కలుగుతుంది కాబట్టి మోక్షానికి కారణం భక్తియే యని నిశ్చయము మొదటి సాధన తర్వాత క్రమక్రమముగా తక్కిన సాధనలన్నియును కలుగును ముక్తి కూడా లభిస్తుంది సందేహము లేదు నీవు భక్తురాలవు కావున నీ వద్దకు వచ్చాను అందువలన, నా దర్శనం వల్ల నీకు ముక్తి సిద్ధిస్తుంది

శబరి రామునితో సీతను రావణుడపహరించుకొనిపోయి లంకా పురిలో యుంచినాడు, దగ్గరలోనే పంపా సరోవరతీరమున ఋశ్యమూక పర్వతముపై సుగ్రీవుడను వానర రాజు గలడు. అతనితో స్నేహము చేయుము. నీ కార్యము సిద్ధించును" అని చెప్పి అగ్ని ప్రవేశము చేసి మోక్షమును బొందెను

## కిష్కింధాకాండ

శ్రీరామ లక్ష్మణులు పంపాసరోవరమును దాటి ఋశ్యమూక పర్వతము ప్రక్కగా పోవుచుండ కొండ శిఖరము నుండి సుగ్రీవుడు వారిని చూచెను. హనుమతో వారి వృత్తాంతము తెలిసికొని రమ్మని పంపెను బ్రాహ్మణ వేషముతో హనుమ వారి వద్దకు పోయి వారికి నమస్కరించి, వారి వృత్తాంతము తెలిసికొని, తన నిజ స్వరూపముతో వారిని తన భుజములపై నెక్కించుకొని, ఎగిరి పర్వతముపై వారి నొక చెట్టుక్రింద దించి, సుగ్రీవునితో వారి చరిత్ర చెప్పెను, రామునితో సఖ్యము చేయుమని చెప్పెను సుగ్రీవుడు రామలక్ష్మణుల వద్దకు వచ్చి, సీత జారవిడిచిన ఆభరణములను చూపెను సుగ్రీవుడు రావణుని యుద్ధమున కడతేర్చి సీతాదేవిని రామునికి తెచ్చియిచ్చెదనని ప్రతిజ్ఞ చేసెను సుగ్రీవుడు తన అన్నయగు వాలి వలన తనకు కలుగుచున్న బాధలను రామునికి నివేదించెను. రాముడు వాలిని

వదింతునని వాగ్దానము చేసెను సుగ్రీవుడు రాముని బలమును పరీక్షిం
చుటకై దుందుభి శిరస్సును, ఏడు తాడి చెట్లను చూపెను. దుందుభి
కపాలమును తన కాలిబొటన వ్రేలితో పదియోజనముల దూరమున పడు
నట్లు తన్నెను ఒక బాణముతో సప్తతాళములను కూల్చెను అపుడు
సుగ్రీవుడీవిధముగా స్తుతించెను

సుగ్రీవకృతం (కిష్కిం కాం ఒకటవ సర్గ)

దేవత్వం జగతాం నాథః పరమాత్మాన సంశయః
మత్పూర్వపుణ్యాఘైః సంగతో౽ద్య మయా సహ 76
త్వాంభజన్తి మహాత్మాన స్సంసార వినివృత్తయే
త్వాంప్రాప్య మోక్ష సచివం ప్రార్థయే౽హం కథం భవమ్ 77
దారాపుత్రాధనం రాజ్యం సర్వం త్వన్మాయయా కృతమ్
అతో౽హం దేవ దేవేశ నాకాంక్షే౽న్యత్ప్రసీదమే 78
ఆనందానుభవం త్వాద్య ప్రాప్తో౽హం భాగ్యగౌరవాత్
మృదర్థం యతమానేన నిధానమివ సత్పతే 79
అనాద్యవిద్యా సంసిద్ధం బంధనం ఛిన్నమద్యనః
యజ్ఞదానతపః కర్మపూర్తేష్టాదిభి రప్యసౌ 80
నఛిద్యతే పునర్దార్ఢ్యం భజతే సంసృతిః ప్రభో
త్వత్పాద దర్శనాత్ సద్యోనాశమేతి న సంశయః 81
క్షణార్ధమపి యచ్చిత్తంత్వయి తిష్ఠత్యచంచలమ్
తస్యాజ్ఞాన మనర్థానాం మూలంనశ్యతి తత్క్షణాత్ 82
తత్తిష్ఠంతు మనోరామ త్వయి నాన్యత్రమే సదా 83
రామరామేతి యద్వాణీమధురం గాయతి క్షణమ్
స్రబ్రహ్మహా సురాపోవా ముచ్యతే సర్వపాతకైః 84
నకాంక్షే విజయం రామ నచదార సుఖాదికమ్
భక్తిమేవ సదాకాంక్షే త్వయి బంధ విమోచనీమ్ 85

త్వన్మాయాకృత సంసారస్త్వదంశోఽహం రఘూత్తమ
స్వపాద భక్తిమాదిశ్యత్రాహిమాం భవసంకటాత్ 86

పూర్వం మిత్రార్యుదాసీనాస్త్వన్మాయావృత చేతసః
ఆసన్మేఽద్యభవత్పాద దర్శనాదేవ రాఘవ 87

సర్వం బ్రహ్మైవమే భాతి క్వమిత్రం క్వచమేరిపుః
యావత్త్వన్మాయయాబద్ధస్తావద్గుణ విశేషతా 88

సాయావదస్తి నానాత్వం తావద్భవతి నాన్యథా
యావన్నానాత్వ మజ్ఞానాత్తావత్కాల కృతం భయమ్ 89

అతోత్పాదయమాయాంత్వం దాసీం తవ రఘూత్తమ
మాయామూలమిదం సర్వం పుత్రదారాది బంధనమ్ 90

త్వత్పాదపద్మార్పిత చిత్తవృత్తిస్త్వన్నామ సంగీత కథాసువాణి
త్వద్భక్తి సేవానిరతౌకరౌ మె త్వదంగ సంగాంలభతాం మదంగమ్
త్వన్మూర్తి భక్తాన్స్వగురుంచచక్షుః పశ్యత్వజస్రం శ్రుణుతోఽయకర్ణః
త్వజ్జన్మకర్మాణి చ పాదయుగ్మం
వ్రజత్వజస్రం తవ మందిరాణి 91

అంగానితె పాదరజోవిమిశ్ర తీర్థానిబిభ్రత్వహి శత్రుకేతో
శిరస్త్వదీయం భవపద్మజాద్యైర్జుష్టం పదంరామ
నమత్వజస్రమ్ 92

(76వ శ్లోకం నుంచి 91 వరకు తాత్పర్యము)

సుగ్రీవుడు "మహాత్మా! నీవు సాక్షాత్ జగన్నాథుడవగు పరమాత్మవు పూర్వజన్మ సుకృతములగు పుణ్య సమూహములచే నీతో మైత్రి కలిగినది మహనీయులు సంసార దుఃఖనివృత్తికై నిన్ను సేవించుచున్నారు భార్యలు పుత్రులు, ధనము, రాజ్యము మొదలగునవి యన్నియు నీ మాయాజాలములే సత్యములు కావు కావున దేవ దేవా! పరమేశ్వరా! నేను వాటినపేక్షింపను నన్ననుగ్రహింపుము నీ పాద సందర్శనముచే సంసార బంధము వెంటనే తొలగుచున్నది ఎవడైతే నిన్ను

అర్థక్షణము అయినను నిశ్చల మనస్సుతో ధ్యానించునో, సర్వానర్థము లకు మూలమైన అతని అజ్ఞానము నశించును కావున దేవా! నా మనసె ల్లప్పుడును నీ యందే నిలిచి యుండులాగున ఇతర విషయములను అలంపటుండులాగున నన్ననుగ్రహింపుము, ఎవడు ఒక క్షణకాలము రామ రామ యని గానము చేయునో అతని సమస్త పాపములు వెంటనే నశించి పోవును రామా నాకు జయము గాని ప్రాపంచిక భోగములు వద్దు సంసార బంధమును తొలగించునట్టి నీ యందలి భక్తి మాత్రము నాకు సదా యుండు లాగున అనుగ్రహింపుము, ఇంతకు పూర్వము నేను మాయావృతుడనై యుండుట వలన ప్రపంచము రాగద్వేషాదికముగ తోచుచుండెను కానీ ఇపుడు నీ చరణ సందర్శనముచే సమస్తము బ్రహ్మముగా కనబడుచున్నది ప్రాణులకు జగత్తు నానా విధములుగ తోచునంత వరకు వారికి మృత్యు భయము తప్పదు నా మనస్సు నీ పద కమలములందే నెలకొని యుండు గాక! నా వాక్కు నీ నామ సంకీ ర్తన చేయుగాక! నా చేతులు నీ భక్తులకు సేవ చేయుగాక! నా దేహ మెల్లప్పుడు నీ శరీర స్పర్శ కలిగియుండుగాక నా కన్నులు నీ దివ్య మూర్తులను నీ భక్తులను, త్వద్రూపమైన గురు స్వరూపమును చూచు చుండుగాక! నా చెవులు నీ యవతార కార్యములను, నీ చరిత్రలను వినుచుండుగాక! నా పాదములెల్లప్పుడు నీ మందిరముల యొద్దకు నడు చుగాక! గరుడధ్వజుడగు రామచంద్రా! నా అవయవములన్నియు నీ పాదధూళి కలిసిన తీర్థములను ధరించుచుండుగాక! నా శిరస్సు, శివుడు బ్రహ్మ మొదలగు దేవతలచె నమస్కరింపబడిన నీ పాదముల నెల్లప్పుడు ప్రణామములు చేయుగాక"

రాముడు సుగ్రీవుని కౌగిలించుకొనెను వాలిని యుద్ధమునకు పిలువమని సుగ్రీవునితో రాముడు చెప్పెను సుగ్రీవుని మెడలో లక్ష్మ ణుడు ఒక పుష్ప హారమును వేసెను సుగ్రీవుడు వాలిని యుద్ధమునకు పిలిచెను వాలి భార్య తార భర్తను ఎంత వారించినను వినక యుద్ధము చేయుటకే బయలు దేరెను వారిరువురూ భీకరముగా పోరాడిరి రాముడు

చెట్టుచాటు నుండి బాణమును సంధించి వాలి పైకి విడిచెను వాలి నేల కూలెను వెంటనే రాముడు వాలి సుగ్రీవునిపై చేసిన దురాగతముల నన్నింటినీ చెప్పి అందు చేతనే వాలికి దుర్గతి పట్టినదని చెప్పెను. అప్పుడు వాలి రాముని విష్ణు స్వరూపుడుగా తెలిసికొని ఈ విధముగా స్తుతించెను

'రామా! నీవు నా మరణ సమయమున నా ఎదుటనే యున్నావు నేను ధన్యుడను నా కొడుకైన అంగదుని యందు దయ యుంచుము నా దేహమందలి బాణమును నీ చేతితోనే ఊడదీయుము ' అని ప్రార్థించెను రాముడా బాణమును ఊడబెరికెను వాలి తన దేహమును త్యజించి పరమపదమును బొందెను

చనిపోయిన తన భర్త శరీరమును చూచి రోదనము చేయుచున్న తారకు శ్రీరామచంద్రుడు ఈ ప్రకారము ధైర్యము చెప్పెను

''తారా! ఎవరిని గూర్చి దుఃఖించుటకు కారణము లేదో అట్టి భర్తకై వ్యర్థముగా దుఃఖించెదవేల? ఈ భర్త దెహమా? జీవుడా? నిజము చెప్పుము దేహమనగా పంచ భూతాత్మకము జడము, చర్మము మాంసము, నెత్తురు ఎముకలు గలది కాల కర్మ గుణముల వల్ల కలిగినది ఈ దేహము ఇప్పుడు కూడ నీ ఎదుటనె యున్నది జీవుని ఆత్మగా నీవు తలచిన ఎడల జీవుడు నాశము లేనివాడు పుట్టడు చావడు నిలువడు, కదలడు, జీవుడు స్త్రీ కాదు పురుషుడు కాదు నపుంసకుడు కాడు, సర్వగతుడు అవినాశి అద్వయుడు ఆకాశమువలె అంటబడువాడు కాదు నిత్యుడు జ్ఞానమయుడు, శుద్ధుడు అట్టి జీవుని గూర్చి దుఃఖించరాదు " అని బోధించెను.

అపుడు తార రాముని ప్రశ్నించినది, ''రామా! అయితే కాష్ఠము వంటి జడమైన దేహమునకు, శాశ్వతుడూ, నిత్యుడూ అయిన జీవునికి సుఖ దుఃఖ సంబంధమెట్లు కలిగినది?''

అందులకు రాముడు ఆమెతో -

తారకు రాముడు తత్త్వోపదేశము చేయుట (కిష్కిం కాం 3వ సర్గ)

అహంకారాది సంబంధో యావద్దేహేన్ద్రియైస్సహ
సంసారస్తావదేవస్యాదాత్మనస్త్వవివేకనః 18
మిథ్యారోపిత సంసారో న స్వయం వినివర్తతే
విషయాన్ ధ్యాయమానస్య స్వప్నే మిథ్యాగమో యథా 19
అనాద్యవిద్యా సంబంధాత్తత్కార్యాహం కృతేస్తదా
సంసారో௨పార్థకో௨పిస్యాద్రాగ ద్వేషాది సంకులః 20
మనఏవహి సంసారో బంధశ్చైవ మనశ్శుభే
ఆత్మామనస్సమానత్వమేత్య తద్గత బంధభాక్ 21
యథా విశుద్ధస్ఫటికో௨లక్తకాది సమీపగః
తత్తద్వర్ణయుగాభాతి వస్తుతోనాస్తి రంజనమ్ 22
బుద్ధీంద్రియాది సామీప్యాదాత్మన స్సంసృతిర్బలాత్
ఆత్మాస్వలింగన్తుమనః పరిగృహ్యతదుద్భవాన్ 23
కామాన్జుషన్ గుణైర్బద్ధస్సంసారేవర్త௨వశః
ఆదౌ మనోగుణాన్ సృష్ట్వాతతః కర్మాణ్యనేకధా 24
శుక్లలోహిత కృష్ణాని గతయస్తు సమానతః
ఏవం కర్మవశాజ్జీవో భ్రమత్యాభూతసంప్లవమ్ 25
సర్వోపసంహృతౌ జీవో వాసనాభిస్స్వకర్మభిః
అనాద్యవిద్యా వశగస్తిష్ఠత్యభినివేశతః 26
సృష్టికాలేపునః పూర్వవాసనామానసైస్సహ
జాయతేపునరప్యేవం ఘటీయంత్రమివావశః 27
యథాపుణ్యవిశేషేణ లభతే సంగతిం సతామ్
మద్భక్తానాం సుశాంతానాం తదామద్విషయామతిః 28
తతస్స్వరూప విజ్ఞాన ఘనాయాసేన జాయతే
మత్కథాశ్రవణేశ్రద్ధా దుర్లభా జాయతే తతః 29

తదాచార్య ప్రసాదేన వాక్యార్థ జ్ఞానతః క్షణాత్
దేహేంద్రియమనః ప్రాణాహంకృతిభ్యః పృదక్ స్థితమ్ 30
స్వాత్మాను భవతస్సత్య మానందాత్మాన మద్వయమ్
జ్ఞాత్వా సద్యోభవేన్ముక్త స్సత్యమేవ మయోదితమ్ 31
ఏవం మయోదితం సమ్యగాలోచయతియోఽనిశమ్
త స్యసంసారదుఃఖాని నస్పృశంతి కదాచన 32
త్వమప్యేత్వన్మయా ప్రోక్త మాలోచయ విశుద్ధదీః
నస్పృశ్యసే దుఃఖజాలైః కర్మబంధావిమోక్ష్యసే 33
పూర్వజన్మనితే సుబ్రుకృతా మద్భక్తి రుత్తమా
అతస్తవ విమోక్షాయ రూపమేదర్శితం శుభే 34
ధ్యాహ్వామద్రూపమనిశమాలోచయ మయోదితం
ప్రవాహ పతితం కార్యం కుర్వత్యపి నిలిప్స్యసే 35
శ్రీ రామేణోదితం సర్వం శ్రుత్వాతారాతి విస్మితా
దేహాభిమానజం శోకంత్యక్త్వా నత్వారఘూత్తమమ్ 36

ఆత్మానుభవ సంతుష్టా జీవన్ముక్తాబభూవః

(18 శ్లోకం నుండి 36 వరకు సంక్షిప్త తాత్పర్యము)

రాముడు తారకు చెప్పుచున్నాడు

కళ్యాణీ! దేహానికి ఇంద్రియాలకు అహంకారాదుల సంబంధం ఎంతవరకు వుంటుందో అంతవరకు అవివేకియైన జీవుడికి సంసార బంధము వుంటుంది విషయములను ధ్యానించుచున్నవానికి కలయందు మిథ్యావిషయ ప్రాప్తి ఎట్లో అట్లే మిధ్యగా ఆరోపింపబడిన సంసారము తనకు తానే నివర్తించదు (జ్ఞానముచే నివర్తించును ) అనాదియైన అజ్ఞానము యొక్క సంబంధము వలన అవిద్యయొక్క కార్యములైన దేహాదులందలి అహంకార మమకారముల చేతను, రాగద్వేషాది సంకులమైన సంసారము మిధ్యయైనను సంభవించుచున్నది మంగళరూపిణీ! మనస్సే సంసారము, బంధము కూడ మనస్సే జీవుడు మనసుతో

ఐక్యమును పొంది సుఖదుఃఖభోగములను పొందుచున్నాడు ఎట్లు విశుద్ధమైన స్ఫటికము లక్క మొదలగువాని సంబంధము వలన వస్తువు యొక్క రంగును పొందినదై తోచుచున్నదో నిజముగా ఎఱ్ఱదనము లేదో అంతఃకరణము ఇంద్రియాదుల సమీపమున వుండుటచేత, ఆత్మకు బలాత్కారముగ సంసారము తగిలినట్లు తోచును, ఆత్మ తన ఉపాధి యగు మనస్సునే గ్రహించి దానియందు పుట్టిన కామముల సేవించుచు ఆత్రి గుణములచే కట్టబడినవాడై అవశుడై సంసారమందున్నాడు, మొదట మనోగుణములను స్పృశించి, తర్వాత అనేక విధములైన సత్త్వరజస్తమో కర్మలను చేయుచూ, ఆ కర్మలకు తగిన లోకముల పొందుచున్నాడు ఇట్లు జీవుడు కర్మవశము వల్ల ప్రళయ పర్యంతము తిరుగుచుండును ప్రళయమునందు జీవుడు సంస్కారములతోను కర్మల తోను బద్ధుడై అనాదియగు అవిద్యయందు లీనమగును మరల సృష్టి కాలములో పూర్వపు వాసనలతో కిందికి మీదికి పుట్టుచూ వుండును చస్తూ వుండును పుణ్య విశేషము చేత పరమశాంతులైన నా భక్తులగు సత్పురుషుల యొక్క స్నేహము వలన, నన్ను తెలుసుకొనే బుద్ధి పుట్టును నా కథలను వినే వుత్సాహం పుట్టును ఇది చాలా మందికి కలుగదు తర్వాత నా స్వరూప విజ్ఞానము సులభముగా కలుగును అపుడు గురువు అనుగ్రహము వలన మహా వాక్యముల అర్థము బోధపడును, వెంటనే యీ దేహము ఇంద్రియములు, మనసు ప్రాణములు అహంకారము, వీటినుంచీ వేరై సత్తై ఏకమైన సచ్చిదానం దాత్మను తన అనుభవం చేత తెలుసుకొనును వెంటనే తాను ముక్తు డగును నేను చెప్పిన ఈ మాటలు సత్యమైనవి, నేనిపుడు చెప్పిన దంతయు ఎవడు ఎల్లప్పుడు మననము చేయుచుండునో, వానినెప్పుడునూ సంసార దుఃఖము స్పృశించదు తారా! నీవు పూర్వజన్మమందు నా యందు మిక్కిలి భక్తి కలిగియుంటివి, అందువలన యిపుడు నీకు ముక్తి కలుగుటకై నా రూపము చూపబడెను తారా! ఎల్లప్పుడు నా రూపమును ధ్యానించి నే చెప్పిన దానిని మననము చేయుము సంసా రప్రవాహమున కార్యములు చేయుచున్నను అవి అంటవు "

శ్రీరాముడు చెప్పినదంతయు తార ఆశ్చర్యముతో విని నశ్వర
మై దేహమె ఆత్మయను అబిమానమును వదలి జీవన్ముక్తురాలాయెను

రామాజ్ఞతో సుగ్రీవుడు అంగదునిచే వాలి దేహమునకు సంస్కా
రాదుల గావించెను సుగ్రీవుడు వానర రాజ్యమునకు ప్రభువాయెను
అది వర్షాకాలము రామలక్ష్మణులు ప్రవర్షణ పర్వతముపై కాలము
గడుపుచుండిరి ఒకనాడు లక్ష్మణుడు రామునికి నమస్కరించి, వినయా
న్వితుడై రామ పూజా విధానమును గూర్చి వివరింపుమని వేడగా రాము
డిట్లు చెప్పెను

శ్రీరామచంద్ర పూజా విదానము (కిష్కిం కాం 4 సర్గ)

మమ పూజావిదానస్య నాన్తోఽస్తి రఘునందన
తథాపి వక్ష్యే సంక్షేపాద్యథావదను పూర్వశః 11
స్వగృహ్యోక్త ప్రకారేణ ద్విజతం ప్రాప్యమానవః
సకాశాత్సద్గురోర్మంత్రం లబ్ధ్వా భక్తి సంయుతః 12
తెన సందర్శిత విధిర్మామే వారాధయత్సుధీః
హృదయే వాఽనలే వార్చేత్ప్రతిమాదౌ విభావసౌ 13
సాలగ్రామ శిలాయాం వా పూజయేన్మామతంద్రితః
ప్రాతస్స్నానం ప్రకుర్వీత ప్రథమం దేహశుద్ధయే 14
వేదమంత్రోదితైర్మంత్రైర్మృల్లేపన విధానతః
సంధ్యాది కర్మయన్నిత్యం తత్కుర్యాద్విధినా బుధః 15
సంకల్ప మాదౌకుర్వీత సిద్ధ్యర్థం కర్మణాం సుధీః
స్వగురుం పూజయేద్భక్త్యా మద్బుద్ధ్యా పూజకోపమ 16
శిలాయాం స్వపనం కుర్యాత్ప్రతి ప్రతిమాను ప్రమార్జనమ్
ప్రసిద్ధైర్గంధపుష్పాద్యైర్మత్పూజా సిద్ధి దాయికా 17
అమాయికోఽను వృత్యామాం పూజయేన్నియత వ్రతః
ప్రతిమాదిష్వలంకారః ప్రియోమే కులనందన 18
అగ్నౌయజేత హవిషా భాస్కరే స్థండిలే యజేత్
భక్తేనోపహృతం ప్రీత్యై శ్రద్ధయా మమ వార్యపి 19

కిం పునర్భక్ష్య భోజ్యాది గంధ పుష్పాక్ష తాదికమ్
పూజాద్రవ్యాణి సంపాద్యైవం సమారభేత్ 20
చైలాజిన కుశైస్సమ్య గాసనం పరికల్పయేత్
తత్రో పవిశ్య దేవస్య సమ్ముఖే శుద్ధమానసః 21
తతోన్యాసం ప్రకుర్వీత మాతృకా బహిరాన్తరమ్
కేశవాది తతఃకుర్యాత్తత్త్వన్యాసం తతః పరమ్ 22
యన్మూర్తి పంజర న్యాసం మంత్రన్యాసం తతో న్యసేత్
ప్రతిమాదావపితదా కుర్యాన్నిత్యమతంద్రితః 23
కలశం స్వపురో వామేక్షిపేత్పుష్పాది దక్షిణే
అర్ఘ్య పాద్య ప్రదానార్థం మధుపర్కార్థ మేవచ 24
తద్వైవాచమనార్థంతు న్యసేత్పాత్ర చతుష్టయమ్
హృత్పద్మే భాను వియతే మత్కలాం జీవ సంగినామ్ 25
ధ్యాయే త్స్వదేహ మఖిలంతయా వ్యాప్తమరిందమ్
తామేవా వాహయే న్నిత్యం ప్రతి మాదిషు మత్కలాం 26
పాద్యార్ఘ్యా చమని యాద్యైస్స్నాన వస్త్ర విభూషణైః
యావచ్ఛ క్యోపచారై ర్వాత్వర్చ యేన్మామమాయయా 27
భవేసతి కర్పూర కుంకుమా గురు చందనైః
అర్చయే మంత్ర వన్నిత్యం సుగంధి కుసుమైశుభైః 28
దశావరణ పూజాం వై హ్యాగమోక్తాం ప్రకారయేత్
నీరాజనై ర్ధూపదీపై ర్నైవేదేశ్చర్బహు విస్తరైః 29
శ్రద్ధయా పహరేన్నిత్యం శ్రద్ధా భంగహమీశ్వరః
హోమం కుర్యాత్ప్రయత్నేన విధినామంత్ర కోవిదః 30
అగస్త్యేనోక్తమార్గేణ కుండే నాగమ విత్తమః
జుహుయాన్మూల మంత్రేణ పుంసూక్తే నాదవా బుధః 31
అథ వౌపాస సాగ్నౌవా చరుణా హరిషాతదా
తప్త జాంబూనద ప్రఖ్యం దివ్యా భరణ భూషితమ్ 32

ధ్యాయేదనలమధ్యస్థం హోమకాలే సదా బుధః
పార్శ్వదేబ్యోబలింపత్వా హోమ మశేషం సమాపయేత్ 33
తతోజపం ప్రకుర్వీత ధ్యాయన్మాం యత వాక్స్మరన్
ముఖవాసంచ తాంబూలం దత్వాప్రీతి సమన్వితః 34
మదర్థే నృత్య గీతాది స్తుతిపారాది కారయేత్
ప్రణమేద్దండవ ద్భూమౌ హృదయేమాం నిధాయచ 35
శిరస్యాధాయ మద్దత్తం ప్రసాదం భావనామయమ్
పాణిభ్యాం మత్పదే మూర్ధ్ని గృహీత్వాభక్తి సంయుతః 36
రక్షమాం ఘోర సంసారాదిత్యుక్త్వా ప్రణమేత్సుధీః
ఉద్వాసయేద్యథా పూర్వం ప్రత్యగ్జ్యోతిషి సంస్మరన్ 37
ఏవముక్తప్రకారేణ పూజయే న్విధి వద్యది
ఇహాముత్రచ సంసిద్ధిం ప్రాప్నోతి మదనుగ్రహాత్ 38
మద్భక్తోయదిమామేవం పూజాంచైవ దినేదినే
కరోతి మమసారూప్యంప్రాప్నోత్యేవన సంశయః 39
ఇదం రహస్యం పరమంచ పావనం మయైవ
సాక్షాత్ కథితం సనాతనమ్
పరత్యజస్రం యదివాశృణోతి యస్స
సర్వ పూజాఫల భాఙ్నసంశయః 40
ఏవం పరాత్మా శ్రీరామః క్రియా యోగమనుత్తమమ్
పృష్టః ప్రాహ స్వభక్తాయ శేషాంశాయ మహాత్మనే 41

సుగ్రీవునికి హనుమంతుడు రామకార్యమును గూర్చిజ్ఞాపకము చేసెను. సప్త ద్వీపములలోని వానరులను రప్పించి వారిని దశ దిశలకు సీతాన్వేషణకై పంపెను. జాంబవంత హనుమ, అంగదాదులను దక్షిణ దిక్కుకు పంపెను, 'రామ" అను అక్షరములు చెక్కబడియున్న వుంగరమును రాముడు అంజనేయునకిచ్చి సీతకు తన గుర్తుగాయిమ్మని చెప్పెను

హనుమ దాదులు సీతను వెదకుచూ ఒక గొప్ప గుహలోనికి ప్రవేశించిరి. అచట ఒక దివ్య భవనము ను. అందు నారచీరలు ధరించి యోగ నిష్ఠయందున్న ఒకర్తెను చూచిరి ఆమె హనుమంతుని ద్వారా వారి వృత్తాంతమును తెలుసుకొనెను ఆమె ఒక గంధర్వుని కుమార్తె, ఆమె పేరు స్వయం ప్రభ ఆమె విశ్వకర్మ కూతు రగు హేమకు చెలికత్తె హేమ తన నాట్యముచే మహేశ్వరుని మెప్పించి ఈనగరము ను పొందినది హేమ బ్రహ్మలోకమునకు పోయినది పోతూ పోతూ, " నీవిచ్చటనే వుండి తపస్సు చేసుకొనుచుండుము త్రేతాయుగమురాగా భూభారమును తీర్చుటకై దశరథ పుత్రుడుగా రాముడను పేర ఈ అరణ్యమున తిరుగును ఆయన వద్దకు నీవు పోయి ఆయనను సంస్తు తించి తరించుము " అని చెప్పెను. కావున రామ దర్శనమునకై పోవ లెనని హనుమతో చెప్పెను ఆమె వానరులను ఆగుహనుండి తనయోగ మాయచే బైట పడవేసినది స్వయంప్రభ శ్రీరాముని వద్దకు పోయి ప్ర దక్షిణముచేసి నమస్కరించి, యిట్లు స్తుతించెను

స్వయం ప్రభ కృత స్తోత్రము (కిష్కి. కాం. 6వ సర్గ)

కృత్వా ప్రదక్షిణం రామం ప్రణమ్య బహుశస్సుధీః
ఆహగద్గదయా వాచా రోమాంచిత తనూరుహా 60
దాసీ తవాహం రాజేంద్ర దర్శనార్థ మిహాగతా
బహు వర్ష సహ స్రాణి తప్తంమే దుశ్చరం తపః 61
గుహాయాం దర్శనార్థం తే ఫలితం మేఽద్యతత్తపః
అద్యహిత్వాం నమస్యామి మాయాయాః పరతః స్థితమ్ 62
సర్వభూతేషు చాలక్ష్యం బహిరన్త రవస్థితమ్
యోగమాయాయ వని కాచ్ఛన్నో మానుష విగ్రహః 63
నలక్ష్యసేఽజ్ఞానదృశాం శైలూష ఇవరూపధృక్
రమహాబాగవతానాం త్వం భక్తియోగ విదిత్సయా 64
అవతీర్ణోసి భగవన్ కదంజానామి తామసీ
లోకే జానాతుయః కశ్చిత్తవత త్త్వం రఘూత్తమ్ 65

మమైతదేవ రూపంతే సదాభాతు హృదాలయే
రామతే పాదయుగళం దర్శితం మోక్ష దర్శనమ్ 66

ఆదర్శనం భవార్ణానాం సన్మార్గ పరిదర్శనమ్
ధన పుత్ర కళత్రాది విభూతి పరి దర్శితః 67

అకించనం ధనం త్వాహ్య నాబి దాతుంజనోఽర్హతి
నివృత్త గుణ మార్గాయ నిష్కించన ధనాయతే 68

నమః స్వాత్మాభి రామాయ నిర్గుణాయ గుణాత్మనే
కాలరూపిణ మీశానమాది మధ్యాంత వర్జితమ్ 69

సమంచరతం సర్వత్ర మన్యేత్వాం పురుషం పరగమ్
దేవ వెష్టితం కశ్చిన్న వేదనృ విడంబనం 70

నతేఽస్తి కశ్చిద్దయితో ద్వేష్యోవా సంవివచ
త్వన్మాయాఽపి హితాత్మానస్త్వాం పశ్యంతి తథా విధమ్ 71

అజస్యా కర్తురీశ స్యదేవతిర్య ఙ్నరాదిషు
జన్మకర్మాదికం యద్వత్త దత్యన్త విడంబనమ్ 72

త్వామాహూ రక్షరం జాతం కథా శ్రవణ సిద్ధయే
కేచిత్ కోసల రాజస్య తపసః ఫల సిద్ధయే 73

కౌసల్యయ ప్రార్థ్యమానం జాతమాహుః పరేజనాః
దుష్టరాక్షస భూభారహరణ యార్థితో విభుః 71

బ్రహ్మణా నరరూపేణ జాతోఽయమితి కేచన
శృణ్వంతి గాయంతిచ యే కథాస్తే రఘునందన 75

పశ్యంతి తవపాదాబ్జం భవార్ణవ సుతార్ణవమ్
త్వన్మాయాగుణ బద్ధాఽహం వ్యతిరిక్తం గుణాశ్రయమ్ 76

తథంత్వా దేవజానీయాం స్తోతుంవాఽవిషయం విభుమ్
నమస్యామి రఘుశ్రేష్ఠం బాణాసన శరాన్వితమ్ 77

లక్ష్మణేన సహభ్రాత్రా సుగ్రీ వాదిభి రన్వితమ్
ఏవంస్తుతో రఘుశ్రేష్ఠః ప్రసన్నః ప్రణతాసు హృత్ 78

ఉవాచ యోగినీం భక్తాం కింతే మనసి కాంక్షితం
సా ప్రాహరాఘవంభక్త్యా భక్తింతే భక్తవత్సల 79
యత్ర కుత్రా పిజాతాయా నిశ్చలాం దేహిమే ప్రభో
త్వద్భక్తే షుసదాసంగో భూయాన్మే ప్రాకృతేషున
జిహ్వామె రామ రామేతి భక్త్యా వదతు సర్వదా 80
మానసంశ్యామలంరూపం సీతాలక్ష్మణ సంయుతమ్
ధనుర్బాణధరం పీతవాససంముకుటోజ్జ్వలమ్ 81
అంగదై ర్నూపురై ర్ముక్తాహారైః కౌస్తుభ కుండలైః
భాన్తంస్మరతు మేరామ వరంనాన్యం వృణే ప్రభో

శ్రీరామ ఉవాచ –

భవత్వేవం మహాభాగే గచ్ఛత్వం బదరీవనమ్
తత్రైవ మాంస్మరం తేత్వం త్యక్త్వే దం భూత పంచకమ్
మామేవ పరమాత్మానమచిరాత్ ప్రతి పద్యసే 83

(శ్లో 60 నుండి 83 వరకు తాత్పర్యము)

తా॥ దేవా! నీదర్శనమునకై పెక్కు వేల ఏండ్లు తపస్సు చేసితిని ఇప్పటికి అదిపలించినది. మాయాతీతుడవును, సర్వజీవ కోటి యొక్క బాహ్యాంభ్యతరములందు వ్యాపించిన వాడవును, అవాఙ్మానస గోచరుడ వగు నీకు నేను నమస్కరించుచున్నాను రామా! నీవాస్తవ స్వరూపము ను లోకమున ఎవడైనా తెలును కోనినతెలునుగొనుగాక, నాకు మాత్రము ధనుర్బాణ సహితమైన ఈరూపమే నాహృదయమున సదానెలకొని యుండుగాక! మోక్షము నిచ్చునదియు, సంసారదుఃఖమును పోగొట్టు నదియు, తత్త్వజ్ఞాన దాయకమునగు నీపాద పద్మముల దర్శనము నాకులబించినది, ధన్యురాలను ధనము, పుత్రులు భార్య, మొదలగు సంపదలను గొప్పగా తలచువాడు నిన్ను పొందలేడు దృశ్యవిషయము

లందు తగులోన్కనక నీయెడల ప్రీతి గలవారు మాత్రమే, నిన్ను పొందగలరు రామవా! ఎవరు నీకథలను వినెదరో ఎవరు గాన మొన ర్చెదరో అట్టివారే సంసారసాగరము ను దాటించు నట్టినీపాదపద్మములను చూడగలరు ప్రభూ! నెనెచట పుట్టినను నాకు నీయందు నిశ్చలభక్తిని ప్రసాదింపుము నాకెల్లప్పుడు నీభక్తులయొక్కయే సావాసముకలుగుగాక పామరుల సహవాసము కలుగ కుండుగాక! నానాలుకఎల్లప్పుడు భక్తితో "రామరామ"అనియే పలుకుచుండుగాక! ప్రభూ! శ్యామలవర్ణయుక్తమును సీతాలక్ష్మణ సమెతమును దనుర్బాణ సహితమును పీతవస్త్రయుతము ను కిరీటముచే ప్రకాశించునదియు, ముత్యాల హారము చేతను, కౌస్తుభ మణి చేతను కుండలాదులచే ప్రకాశించునదియునగు నీదివ్య స్వరూ పము ను నామనస్సు ద్యానించు చుండుగాక! దీని నను గ్రహింపుము ఇది తప్ప నాకు వరమేదియును అవసరము లేదు

అపుడు శ్రీరాముడిట్లనియె "మహాను భావురాలా! అట్లెయగుగాక నీవు బదరికా వనమునకు పొమ్ము, అచటనే నన్ను ద్యానించుచున్నదానివై, ఈదేహమును వదలి శీఘ్రముగా పరమాత్మనగు నన్ను పొందగలవు' వానరులు సీతను యెన్నిచోట్ల వేదికినను కానరాదాయెను సుగ్రీవుడు పెట్టిన నెల రోజుల గడువు తీరిపోవుచుండెను వారి దక్షిణ సముద్ర తీరమున మహేంద్రగిరి చేరిరి. సుగ్రీవునిచే చచ్చుట కంటె ప్రాయోప వెశమే మేలని వానరులందరూ దర్భలను పరచుకొని పరుండియుండగా ఇంతలో అచటికి పర్వతాకారమగు గద్ద ఒకటి వచ్చేను వారు జటా యువు ప్రాణత్యాగమును గూర్చి మాటాడు కొనుచుండగా, సంపాతి యనుపేరుగల ఆగద్ద తన తమ్ముడగు జటాయువు యొక్క పెరు వారి నోటి నుండి వినగనే ఆశ్చర్యముతో వారిని ప్రశ్నింపగా, అంగదుడు తను వృత్తాంతమును చెప్పెను. సంపాతి స్నానముచేసి, తమ్మునికి తర్పణము నిచ్చి, వానరులకు లంకా పట్టణమున సీత యొక్క ఉనికి తెలిపెను

వానరులు సంపాతి వృత్తాంతమును వినగోరిరి. అపుడు సంపాతి "వానరులారా' నేను జటాయువున్ను అన్నదమ్ములము మేము మిక్కిలి బలవంతులము సూర్యమంతలము వరకు ఎగురవలెనని పంతము పట్టితిమి జటాయువు సూర్యకిరణముల వేడికి తట్టుకోనలేక పోయెను నేను అతనిని నారెక్కలతో కప్పినాను, నారెక్కలు మాడి పోయనవి నేను వింధ్య శిఖరమున పడినాను మూాడు దినములు నేను స్పృహ లేకుండ పడియున్నాను అక్కడొక అశ్రమము వుండినది అది చంద్రముడను మునీశ్వరునిది అయన నన్నుచూచి ఆశ్చర్యపోయాడు. "సంపాతీ నీశక్తి సామర్ధ్యములు ఏమైనవి? నీ రెక్కలెందుకు కాలి పోయినవి?'' అని అడిగాడు నాకథ నంతటినీ చెప్పి, నా భాదను భరింపలేనని నన్ను కరుణించమని, వేడుకొన్నాను అయన నాతో యా విధముగా చెప్పినాడు.

చంంద్రముడు చెసిన ఉపదేశము -

పిండోత్పత్తి విధానము (కిష్కిం.కాం 8వ సర్గ)

దేహమూల మిదం దుఃఖం దేహః కర్మసముద్భవమ్
కర్మ ప్రవర్తతే దేహేఽహం బుద్ధ్యాపురుషస్యహి
అహంకారస్త్వనాది స్స్యాదవిద్యా సంభవే జడః
చిచ్ఛాయయా సదాయుక్తస్తప్తాయః పింతవత్సదా
తేనదేహస్య తాదాత్మ్యాద్దేహశ్చేతన వాన్భవేత్॥ 14
దేహోఽహమిత బుద్ధిస్స్యాదాత్మనోఽహం కృతెబలాత్
తమ్మూల ఏష సంసార సుఖ దుఃఖ దుఃఖాదిసాధకః 15
ఆత్మనో నిర్వికారస్య మిథ్యా తాదాత్మ్యత స్సదా
దేహోఽహం కర్మకర్తా హమితి సంకల్ప్య సర్వదా 16
జీవఃకరోతి కర్మాణి తత్ఫలైర్బధ్యతఽవశః
ఊర్ధ్వాదో భ్రమతే నిత్యం పాపపుణ్యాత్మక స్స్వయమ్ 17
కృతంమయాధికం పుణ్యం యజ్ఞ దానాది నిశ్చితమ్
స్వర్గం గత్వా సుఖం భోక్ష్యే ఇతి సంకల్పవాన్ భవేత్ 18

త్వద్దైవాద్యాసతస్తత్ర చిరంభుక్త్వా సుఖం మహత్
క్షీణ పుణ్యాః పతత్యర్వాగ నిచ్ఛన్కర్మ చోదితః 19
పలిత్వా మండతే చెందోస్తత్వో నిహారసంయుతః
భూమౌ పతిత్వా వ్రీహ్యాదౌ తత్రస్థిత్వా చిరం పునః 20
భూత్వా చతుర్విధం బోజ్యం పురుషైర్భుజ్యతే తతః
రెతోఽభూత్వా పునస్తేన ఋతౌ స్త్రీయోని సంచితః 21
యోనిరక్తేన సంయుక్తం జరాయు పరివేష్టితమ్
దినేనైకేన కలలం భూత్వాయాడత్వ మాప్నుయాత్ 22
తత్పునః పంచ రాత్రేణ బుద్బుదా కారతా మియాత్
సప్తరాత్రేణ తదపి మాంసపేశిత్వమాప్నుయాత్ 23
పక్షమాత్రేణ సాపేశి రుధిరేణ పరిప్లుతా
తస్యా ఏవాంకురోత్పత్తిః పంచ వింశతి రాత్రిము 24
గ్రీవా శిరశ్చ స్కంధశ్చ పృష్ఠ వంశస్త దొ దరమ్
పంచధాంగాని చైకైకం జాయంతే మాసతః క్రమాత్ 25
పాణిపాదం తదాపార్శ్వః కటిజాను తథైవ చ
మాసద్వయాత్ప్రజాయన్తే క్రమేణైవ న చాన్యదా 26
త్రిభిర్మాసైః ప్రజాయన్తే అంగానాం సన్ధయః క్రమాత్
సర్వాంగుల్యః ప్రజాయన్తే క్రమాన్మాస చతుష్టయే 27
నాసాకర్ణౌచ నేత్రేచ జాయన్తే పంచమాసతః
దంతపంక్తిర్నఖాగుహ్యం పంచమే జాయతే తదా 28
అర్వాక్షణ్మాసతశ్ఛిద్రం కర్ణయోర్భవతి స్ఫుటమ్
పాయుర్మేఢ్ర ముపస్థంచ నాభిశ్చాపి భవేన్నృణామ్ 29
సప్తమేమాసి రోమాణి శిరఃకేశాస్తథైవచ
విభక్తావయవత్వంచ సర్వం సంపద్యతేఽష్టమే 30
జఠరేవర్ధతే గర్భః స్త్రియా ఏవం విహంగమ
పంచమే మాసి చైతన్యం జీవః ప్రాప్నోతి సర్వశః 31

నాభిసూత్రాల్ప రంధ్రేణ మాతృభుక్తాన్న సారతః
వర్ధతే గర్భగః పిండో న్రమియేత స్వకర్మతః 32
స్మృత్వాసర్వాణి జన్మాని పూర్వ కర్మాణి సర్వశః
జఠరానల తప్తోఽయ మిదంవచన మబ్రవీత్ 33
నానాయోని సహస్రేషు జాయమానోఽను భూతవాన్
పుత్రదారాది సంబంధం కోటిశః పశుబాంధవాన్ 34
కుటుంబ భరణా సక్త్యా న్యాయా న్యాయై ర్ధనార్జనమ్
కృతంనా కరవం విష్ణుచిన్తాం స్వప్నేపి దుర్భగః 35
ఇదానీం తత్ఫలం భుఞ్జే గర్భ దుఃఖం మహత్తరమ్
అశాశ్వతే శాశ్వత వద్దేహే తృష్ణా సమన్వితమ్ 36
అకార్యాణ్యేవ కృతవాన్నకృతం హితమాత్మనః
ఇత్యేవం బహుధా దుఃఖమను భూయస్వకర్మతః 37
కదా నిష్క్ర మణం మేస్యాద్గర్భా న్నిరయ సన్నిభాత్
ఇత ఊర్ధ్వం నిత్యమహం విష్ణు మేవాను పూజయే 38
ఇత్యాది చిన్తయఞ్జీవోయోని యంత్ర ప్రపీడితః
జాయమానోఽతి దుఃఖేన నరకాత్పాతకే యదా 39
పూతి వ్రణాన్ని పతితః కృమిరేవ ఇవాపరః
తతో బాల్యాది దుఃఖాని సర్వఏవం విభుఞ్జతే 40
త్వయాచైవాను భూతాని సర్వత్ర విదితానిచ
నవర్ణితాని మే గృద్రియౌవనాదిషు సర్వతః 41
ఏవందేహో ఽహమిత్యస్మా దభ్యాసాన్ని రయాదికమ్
గర్భవాసాది దుఃఖాని భవన్త్యభి నివేశతః 42
తస్మాద్దేహద్వయా దన్యమాత్మానం ప్రకృతేః పరమ్
జ్ఞాత్వా దేహాది మమతాం త్యక్త్వాత్మ జ్ఞాన వాన్భవేత్ 43
జాగ్రదాది వినిర్ముక్తం సత్యజ్ఞానాది లక్షణమ్
శుద్ధంబుద్ధం-సదాశాన్త మాత్మాన,మవధారయేత్ 44

చిదాత్మని పరిజ్ఞానే నష్టేమోహేఽజ్ఞ సంభవే
దేహః పతతుహావా రబ్ధ కర్మవేగేనతిష్ఠతు 45
యోగి నోనహిదుఃఖంవా సుఖంవాఽజ్ఞాన సంభవమ్
తస్మాద్దేహేన సహితో యావ త్ప్రా రబ్ధ సంక్షయః 46
తావత్తి ష్ఠసుఖేనత్వం ధృత కంచుక సర్పవత్
అన్యచ్చవక్ష్యామితే పక్షిన్ శృణుమే పరమంహితమ్ 47
త్రేతాయుగే దాశరథి ర్భూత్వానారాయణోఽవ్యయః
రావణస్యవధార్థాయ దండకానా గమిష్యతి 48
సీతాయా భార్యయా సార్థం లక్ష్మణేన సమన్వితః
తత్రాశ్రమే జనకజాం భ్రాతృభ్యాం రహితేవనే 49
రావణ శ్చోరవ న్నీత్వాలంకాయాం స్థాపయిష్యతి
తస్యా సుగ్రీవా నిర్దేశాద్వానరాః పరిమార్గణే 50
అగమిష్యన్తి జలధేస్తీరం తత్ర సమాగమః
త్వయాతైః కారణవశాద్భవిష్యతి నసంశయః 51
తదాసీతా స్థితిం తేభ్యః కథయస్వయథార్థతః
తదైవ పక్షౌద్వౌ వుత్ప త్స్యేతే పునర్నవౌ 52

శ్లో॥ 12 నుంచి 52 వరకు తాత్పర్యము –

ఈ దుఃఖమంతయు దేహము వల్ల కలుగు చున్నది. దేహము కర్మ వలన కలుగును దేహమే నేనను బుద్ధివలన కర్మము కలుగు చున్నది దేహమందలి అహంబుద్ధియే అహంకారము, అదిఅనాది అది అజ్ఞానమువలన పుట్టినది. ఆ అహంకారము కాచిన ఇనుప గుండు వలె ఎల్లప్పుడు చిత్ ప్రతి బింబముతో కూడియుండును ఆఅహంకారము తో తాదాత్మ్యము వలన దేహము చైతన్యము కలదావి వలె కనబడు చున్నది

ఈ అహంకారముతో శరీరానికి తాదాత్మ్యసంబంధంవల్ల దేహం చైతన్యము కలదిగా జీవుడికితోస్తుంది ఈ అహంకారము వలన సుఖము దుఃఖము మొదలగు నవి కలుగుచూ సంసారము ఏర్పడుతుంది ఆత్మనిర్వికారుడు అట్టిఆత్మకు దేహముతోమిధ్యఅయిన తాదాత్మ్యసంబంధము వలనజీవుడు

నేను దేహమును నేనుకర్తను అనిభ్రమించి తత్ఫలములనను భవించు
చు ఊర్ధ్వ అదోలోకములను పొందుచున్నాడు జీవుడు నాచె యజ్ఞము
దానము పుణ్యకర్మలు చేయబడినవి నేను నిశ్చయముగా స్వర్గము
నకు పోయి సుఖింపగలను అనుసంకల్పముతో, పుణ్యము చేసితినన్న
భ్రమలో బహుకాలము స్వర్గసుఖములనుభవించి, పుణ్యముక్షీణింపగా
దాను ఇచ్చగించ కున్నను కర్మప్రేరితుడై అచ్చటి నుండి పడిపోవుచు
న్నాడు చంద్ర మండలమునపడి అచట మంచుతో కూడిన వాడై,
భూమిమీదపడి వడ్లు మొదలగు ధాన్యము లందు చాలాకాలము పడి
యుండి చతుర్విధ అన్నమై, పురుషులచే భుజింప బడును అంత
వీర్యమై ఆ పురుషులచే ఋతుకాలమున స్త్రీ యోని యందు విడువబడి
యోని రక్తముతో కలిసి మావిచే కప్పబడి ఒక దినము కలలమై (ద్రవ
రూపమై) నిలుకడ నొందును తర్వాత ఐదు రాత్రులకు బుడగ రూపం
నొందును ఏడురాత్రులకది మాంసపు ముద్దయగును ఒక పక్షమునకు
ఆ మాంస ముద్ద నెత్తుటచే తడుపబడును ఇరువది ఐదురాత్రులకు ఆ
మాంసపు ముద్దకు మొలకలుపుట్టును ఒక మాసమునకు దానికికంఠము
తల మూపు, వీపు, కడుపు ఈ ఐదు అంగములు కలుగును చేతులు,
పాదములు, ప్రక్కలు మొల మోకాళ్లు క్రమముగా రెండు మాసము
లకు కలుగును మూడవమాసమున ఆ అవయవములకు కీళ్లు కలుగును
నాల్గవ మాసమున వ్రేళ్లు కలుగును ఐదవమాసమున ముక్కు, చెవులు
పుట్టును అపుడే పలు వరుసయూ నోరు గుహ్యము కలుగును ఆరవ
నెలలో కర్ణపుటములు గుదము, మేఢ్రము ఉపస్థయు కలుగును
ఏడవ నెలలో వెండ్రుకలు పుట్టును ఎనిమిదవ నెలలో అవయవములకు
విభక్తత స్పష్టముగా ఏర్పడును సంపాతీ! స్త్రీ యొక్క గర్భమందే
గర్భము వృద్ధి పొందుచున్నది జీవుడు ఐదవ మాసమందు సాకల్యముగా
చైతన్యము పొందుచున్నాడు నాభి సూత్రములోని సన్నని రంధ్రము
మూలముగా తల్లిచే భుజింపబడిన అన్నరసము త్రాగుచూ గర్భమందలి
పిండము వృద్ధి పొందును స్వకర్మవలన చావక బ్రతికి యుండును.
జీవుడు తన పూర్వజన్మలను, పూర్వకర్మల నన్నింటిని తలనుకొనుచూ,

తల్లి ఒరరాగ్నిచే తపింపబడి. ఈ వాక్యముల పలుకును "నేను వేల కొలది యోనులందు పుట్టి, కొడుకులు భార్యలు కోటాను కోట్లుగా వారితో సంబంధమూను, పశువులను బంధువులుగ పొందితిని కుటుంబ పోషణ మందాసక్తిచే న్యాయాన్యాయములుగ ధనమును సంపాదించితిని పాపిని స్వప్నము నందైనను విష్ణు ధ్యానము చేసిన వాడను కాను, ఇప్పుడు దాని ఫలమగు మహత్తర గర్భవాసదుఃఖము ననుభవించుచున్నాను అస్థిరమైన దేహమును స్థిరమని నమ్మి, లోభముతో చేయుగూడని వాటనే చేసితిని నాకు హితమైన దానిని చేయకపోతిని " అని యిట్లు బహు విధ ముల తన కర్మవలన దుఃఖముననుభవించి "నే నెప్పుడి నరకముసకు సమమైన గర్భవాసము నుండి విముక్తి చెందెదనో! ఇక మీద నే నెల్లప్పుడూ విష్ణువునే పూజించెదను " అని యీ విధముగా చింతించుచూ జీవుడు యోని యంత్రముచే పీడింపబడి మిక్కిలి దుఃఖముతో పుట్టుచూ నరకమునుండి పాతకివలె దుర్గంధమగు వ్రణమునుండి పడు క్రిమివలె గర్భము నుండి పడుచున్నాడు అటుపై బాల్యము మొదలగు దుఃఖ ములు కలుగును ఇట్లు సమస్త జనులును అనుభవించుచున్నారు నీవూ అనుభవించుచున్నావు సంపాతీ! యౌవనము మొదలగు వాని దుఃఖములను నీకు చెప్పలేదు. ఈ ప్రకారముగా "నేను దేహము" అను నీ అధ్యాసవలన నరకము మొదలగునవియు గర్భవాసాది దుఃఖమును తప్పక కలుగుచున్నది కావున స్థూలసూక్ష్మ దేహములు రెంటికిని విలక్షణమైన ప్రకృతికి అతీతమైన ఆత్మను తెలిసికొని దేహాదులందును కారము వీడి యాత్మజ్ఞానము కలవాడు కావలయును జాగ్రదాద్యవస్థలచే విడువబడిన వానిగను, సత్యజ్ఞానా నందలక్షణములు గల వానినిగను సర్వదోషరహితునిగను జ్ఞానస్వరూపునిగను, సర్వేంద్రియ వికార రహితునిగను ఆత్మ నిశ్చయించు కొనవలెను జ్ఞాన స్వరూపుడగు ఆత్మను తెలిసి కొనిన తర్వాత అవిద్యచే పుట్టిన దేహాదులందలి మోహము నశించిన తర్వాత దేహము నశించిపోవుగాక! ప్రారబ్ధముచే నిలిచియుంటే యుండుగాక! జ్ఞానికి అజ్ఞానజనితమైన సుఖదుఃఖము లుండవు అందుచే నీవు దేహముతో కూడిన వాడవై, ప్రారబ్ధమును

నశించువరకు కుబుసముతో కూడిన సర్పమువలె యుండుము సంపాతీ నీకు మరొక్క విషయమును చెప్పెదను అవ్యయుడైన నారాయణుడు త్రేతా యుగమున దశరధ పుత్రుడై అవతరించి రావణ వధార్థము భార్యయైన సీతతో కూడ లక్ష్మణ సహితుడై దండకారణ్యమునకు రాగ లడు అప్పుడు అన్నదమ్ములు లేనప్పుడు రావణుడు దొంగవలె సీతను ఎత్తుకొనిపోయి లంకానగరమున యుంచగలడు సీతా దేవిని వెదకుట కై సుగ్రీవుని ఆజ్ఞచే వానరులు సముద్ర తీరమునకు రాగలరు అచట నొకా నొక కారణమున నీకు వానరులతో సమాగమము కాగలదు సందేహ ము లేదు అపుడా వానరులకు సీత ఎచ్చట యుండునది వారికి యదార్ధ ముగా చెప్పుము అపుడు నిరెండు రెక్కలును క్రొత్తవి పుట్టగలవు "

అని ఈ విధముగా ఆ ముని వర్యుడు నాకు బోదించెను ఇప్పుడు నాకు క్రొత్త రెక్కలు పుట్టుచున్నవి మీకు మంగళ మగుగాక! మీరు నిశ్చయ ముగాసీతను చూడగలరు సముద్రము దాటుటకు యత్నము చేయుడు అని సంపాతి వానరులకు చెప్పి ఎగిరి పోయెను -

అపుడు వానరులు సముద్రమును దాటుటకు ఎవరి కెంత సామ ర్ధ్యము కలదో చెప్పుకొనిరి, జాంబవంతుడు హనుమంతుని శక్తిని కొనియా డి రామా కార్యమును నెరవేర్చుమని ప్రొత్సహించెను హనుమంతుడు మహోత్సాహముతో సముద్రమును దాటి, సీత జాడను తెలిసికొని వచ్చె దనని పలికి మహేంద్ర పర్వతము నెక్కెను -

## సుందరకాండ

"అపారమగు సంసార సాగరాన్ని రామనామము సులభముగా దాటించగలదు నేను రామ దూతను రామ ముద్రిక కూడా నా వద్ద వున్నది ఈ అల్పసముద్రము నాకొక లెక్కయా? అని తలచి హనుమ ఆకాశమార్గమున పయనించసాగెను దేవతలు ఆంజనేయుని శక్తియుక్తు లను పరీక్షించుటకు సురస అను నాగమాతను పంపిరి

ఆమెపెట్టిన పరీక్షలో హనుమ వుపాయముతో నెగ్గి బయటపచ్చెను మైనాకుడు సముద్రునిచే ప్రేరేపింపబడి హనుమకు ఆతిథ్యమిచ్చుటకై అర్థించెను కానీ రామకార్యార్థము పోవునపుడు విశ్రమించుటలు తప్పని మైనాకునికి చెప్పి తనకరాగ్రముచే తాకి తన ప్రయాణమును సాగించెను 'సింహిక' యను రాక్షసి (అదొక చాయగ్రహము) అడ్డు తగిలెను దానిని మారుతి సంహారించెను త్రికోణ పర్వతము మీద లంకా పట్టణమున్నది మారుతి సూక్ష్మరూపము తో లంకానగరమున ప్రవేశించెను లంకిణి అంజనేయుని అడ్డగించెను హనుమ తన ఎడమ చేతిపిడికిలితో ఒక పోటు వాడిచెను అప్పుడది నెత్తురు కక్కుచూ నేలపై బడి బ్రహ్మ దేవుని మాటలు జ్ఞప్తికిరాగా "అంజనేయా! నేనిపుడు దన్యురాల నైతిని సీత యిచ్చుటనే వున్నది లంకకు చేటు వచ్చినది '' అని చెప్పి వెడలి పోయినది

తర్వాత హనుమ లంకా నగరమంతయు తిరిగెను సీతాదేవి కానరాలేదు తుదకు అతడు అశోకవనమందలి శింశుపావృక్షము కింది రాక్షస స్త్రీలమద్య "రామ, రామ" అని శోకించుచున్న సీతను చూచి దన్యుడైతినని తలచి ఆ వృక్షముపై ఆకుల మధ్యదాగి అంతయుచూచు చుండెను, అంతలో రావణుడచటికి వచ్చి రాముని గూర్చి చులకనగా మాట్లాడి తననుచేరి సుఖపడుమని సీతను అర్థించెను, సీతరావణుని తీవ్రముగా మందలించెను వానికి మరణ కాల మాసన్నమైన దనియు చెప్పెను వానికి తీవ్రకోపము కలిగినది కత్తిదూసి జానకిని వదింప సమకట్టెను అప్పుడు మండోదరి వానిని వారించెను, రావణుడు పోయి న పిమ్మట సీత ప్రాణత్యాగము చేయ నిశ్చయించు కొనెను ఉరిపోసు కొనుటకు పూనుకొనగా హనుమంతుడు చూచి రామ వృత్తాంత మంతయు చెప్పసాగెను "దాసొహం కోసలేంద్రస్య రామస్య పరమాత్మనః" అనియు, తాను సుగ్రీవుని మంత్రిననియు, వాయుపుత్రు డనియు, ఆమె సందేహమును పోగొట్టి, రాముడిచ్చిన అంగుళీయకము ను ఆమెకిచ్చి, చేతులు కట్టుకొని నిలబడెను సీత ఆనందమునకు అవధు

లు లేవు, ఆమె మారుతితో, "ఓ వానరోత్తమా! నీవు నాకు ప్రాణము నిచ్చిన వాడవు రామభక్తుడవు, నాయందు దయకలుగునట్లు రామునికి సమస్తము తెలయచెప్పుము ఆయన యిచ్చటకు వచ్చి రావణుని జయించి నన్ను విడిపించునట్లు చేయుము" అని చెప్పెను ఆమెకు ధైర్యము చెప్పి అమెనుండి "చూడామణిని" తినుకొని తనయొక్క పర్వతాకారమును చూపి ఆమెకు సమస్కరించి అచటి నుంచి పోవుట కు సిద్ధమై తనలోతాను యిట్లు చర్చించు కొనెను "ఇంత దూరము వచ్చిన తర్వాత రావణుని కూడా చూచి వానికి బుద్ధి చెప్పి, తిరిగి పోవుట మంచిది "అని తలచి, అక్కడి వృక్షములను ధ్వంసము చేసె ను చైత్య బవనాన్ని కూల్చెను ఆరాక్షస స్త్రీలు ఆవార్త ను దశకంఠుని కి చెప్పిరి మొదట రావణుడు కింకరులను, సేనాపతులను, మారుతి పైకి పంపెను వారిని మారుతి హతమార్చెను ఆ తర్వాత మంత్రి కుమారులను తర్వాత తన కుమారుడగు అక్షుని పంపెను వారిని కూడ హనుమ వధించెను తుదకు ఇంద్రజిత్తునే పంపెను వాడు అంజనేయు నిపై బ్రహ్మాస్త్రమును ప్రయోగించి బందించెను రావణుని వద్దకు తీసు కోని పాయెను బ్రహ్మ దేవుని వరప్రభావము వలన, అది మారుతిని వదలి పోయినది

శ్లో ॥ యస్యనామ సతతం జపంతియేఽజ్ఞాన కర్మకృత బంధను క్షణాత్
సద్యఏవ పరిముచ్యతత్పదం యాంతి కోటిరవి భానుభం శివమ్।
తస్యైవ రామస్య పదాంబుజం సదా హృత్పద్మ మద్యే సునిధా
యమారుతిః।
సదైవ నిర్ముక్త సమస్త బంధః కింతస్యపాశైరితరైశ్చబందనైః

తా॥ ఎవని నామమును నిరంతము జపము చేయువారు అజ్ఞానజన్య సం సారబందమునుండి క్షణకాలములో విడువబడినవారై కోటి సుర్య ప్రభా సమానమై మంగళకరమైన మోక్షపదమును పొందుదురో, అట్టి రామా పాదపద్మములను తన హృదయ పద్మములో నెలకొల్పుకొని ధ్యానించు చు బంధముక్తుడై వెలుగుచుండే హనుమ ఇతర పాశములచే ఎట్లు బందింపబడగలడు ?

రావణుని ఎదుటకు కొనిరాబడిన ఆంజనేయుడు ప్రహస్తుని ప్రశ్నను పురస్కరించుకొని రాముని వృత్తాంతమును తన సంగతిని వివరముగా తెలిపి రావణునికి హితబోధ గావించెను

ఆంజనేయ హితోపదేశము (సుం కాం 4వ సర్గ)

హనుమ ఉవాచ –

విచార్యలోకస్య వివేకతో గతిం నరాక్షసీం బుద్ధిముపైః రావణ
దైవీంగతిం సంస్మృతి మోక్ష హైతుకీం సమాశ్రయా త్యన్త
హితాయ దేహినః 15
త్వం బ్రాహ్మణోహ్యుత్తమ వంశ సంభవః
పౌలస్త్యపుత్రోఽసి కుబేర బాంధవః
దేహాత్మబుధ్యాఽపిచ పశ్య రాక్షసో నాన్యాత్మక
బుద్ధ్యాకిము రాక్షసోహిః 16
శరిర బుద్ధీంద్రియ దుఃఖ సంతతిర్నతే
నచత్వం తన నిర్వకారతః
అజ్ఞాన హేతోశ్చ తథైవ సంతతే రనత్వము
స్యాస్స్వపతో హిదృశ్యవత్ 17
ఇదంతు సత్యం తననాస్తి విక్రియా వికార
హేతున్న చతేఽద్వయత్వతః
యథాగభస్సర్వ గతం నలిప్యతే తథా
భవాన్దేహ గతోఽపి సూక్ష్మకః 18
దేహేన్ద్రియ ప్రాణ శరీర సంగతస్త్వాత్మేతి
బుద్ధ్యాఽఖిల బంధ బాగ్ భవేత్
చిన్మాత్ర మేవాహ మజోఽహ మక్షరోహ్యానంద
భవోఽహమితి ప్రముచ్యతే 19
దేహోఽ ప్యనాత్మా పృదివీవికారజో న ప్రాణ ఆత్మా నిల ఏషఏవసః
మనోప్యహంకార వికార ఏవ నోనచాపి బుద్ధిః ప్రకృతేర్వికారజాః

ఆత్మా చిదానందమయోఽవికార వాన్దేహాది
సంఘాద్వ్యతిరిక్త ఈశ్వరః 20
నిరంజనో ముక్త ఉపాధి తస్సదా జ్ఞాత్వైవ
మాత్మానమితోవి ముచ్యతే
అతేహమాత్యన్తిక మోక్షసాధనం వక్ష్యే
శృణుష్వావహితో మహామతే 21
విష్ణోర్హి భక్తిస్సు విశోధనంధి యస్తతో
భవేద్జ్ఞాన మతీవనిర్మలమ్
విశుద్ధ తత్వానుభవో భవే త్తతస్స మ్యగ్వి
దిత్వా పరమం పదమ్ 22
అతో భజ స్వాద్య హరిం రమా పతిం రామం పురాణం ప్రకృతె
పరం విభుమ్ విసృజ్య మౌర్ఖ్యం హృది శత్రు భావనాం
భజస్వరామం శరణాగత ప్రియమ్ సీతాం పురస్కృత్య
సపుత్ర బాంధవో రామం నమస్కృత్య విముచ్యసె భయాత్ 23
రామం పరాత్మానమ భావయన్జనో భక్త్యా హృదిస్థం
సుఖరూప మద్వయం
దండింపి మవాప్య యాతినో భవాంబు దేర్దుఃఖ
తరంగ మాలినః 24
నోచెత్వమజ్ఞాన మయేన వహ్నినా జ్వలన్త్వి
మాత్మాన మరక్షితారివత్
నయస్యధోస్స్వ కృతైశ్చ పాతకై
ర్విమోక్ష శంకా నచతే భవిష్యతి 25

(శ్లో॥ 15 నుండి 25 వరకు తాత్పర్యము)

తా॥ రావణా! నీవు మంచి చెడ్డలు విచారించి లోకపు పోకడను గూర్చి ఆలోచించుము ఈ రాక్షస బుద్ధిని విడనాడుము సంసారము నుండి తరించుటకు కారణమైన దైవమార్గాన్ని అవలంబించుము నీవు బ్రాహ్మణుపు ఉత్తమ వంశజుడవు పౌలస్త్య పుత్రుడవు కుబేరుని తమ్ము

డవు చూడూ! దెహమే ఆత్మయను బుద్ధిచేత కూడ నీవు రాక్షసుడవు కావు ఆత్మబుద్ధి చెత నివు రాక్షసుడవని చెప్పవలెనా ఏమి? నీవు నిర్వి కారుడవు కావున దేహము బుద్ధి ఇంద్రియములయొక్కయు దుఃఖ ము యొక్కయు సంబంధమ నికు లెదు స్వప్నముచ తోచునట్టి దృశ్య ము లన్నియు యెట్లు మిధ్యయో అట్లు అజ్ఞానము వలన తోచుచున్న ఈశరి రాదులన్నియును మిధ్యయే గాని వేరు కాదు, నివు ఒక్కడవే సత్యము ని వు అద్వితీయుడవు కావున నీకు వికారములులేవు వికారకారణమైన అజ్ఞా నము సత్యము, పృదివ్యాది సమస్త భూతము లందును వ్యాపించియుం డు ఆకాశము వాని గంధాదులచె అంట కుండునట్లు, నివు దెహమందు న్ననూ ఆకాశము కన్న సూక్ష్ముడగుట వలన దేహాది దర్మము లైన దుఃఖాదులు నిన్నెంత మాత్రమంటవు తాను స్థూలదేహముతోనూ ప్రా ణములతో నూ సూక్ష్మశరిరముతోనూ కూడిన వాడను అను బుద్ధివే మా త్రము సర్వబంధములచే కూడిన వాడగును నేను చిన్మాత్రుడను నాకు పుట్టుక లేదు అక్షరుడను ఆనంద స్వరూపుడను అను బుద్ధిచె ముక్తు డగుచున్నాడు పృదివీ వికారముతో పుట్టిన దేహము కూడ ఆత్మకాదు ప్రాణము మనస్సు బుద్ధి మొదలగునవి కార్యములగుట వల్లనూ జడ ములగుట వల్లనూ ఆత్మకావు ఆత్మజ్ఞానానంద స్వరూపుడు జన్మాది వికారములు లేని వాడు దేహాది సంగము కంటెభిన్నుడు నియామ కుడు లెపము లేని వాడు ముక్తుడు ఈ విధముగా ఆత్మను తెలిసి యీ సంసారము నుండి విముక్తు డగుచున్నాడు అందుచెత ఓమహా మతీ! నేను నికు ఉత్తమమైన మోక్ష సాధనాన్ని చెప్పెదను హెచ్చరి కగా వినుము విష్ణుభక్తి బుద్ధిని బాగుగా శోదించునుకదా అతినిర్మల మైన జ్ఞానము కలుగును నిత్యశుద్ధమైన బ్రహ్మతత్త్వసాక్షాత్కారమగు ను అపిమ్మట చక్కగా తెలిసి ఉత్తమ స్థానమును పొందును అందు చేయిప్పుడు విష్ణువును, లక్ష్మి పతియును, అనాదియును, మాయాతీతు డును విభుడైన రాముని సేవింపుము మూర్ఖత్వాన్ని, మనసులో శత్రు భావాన్ని విడచి శరణాగత వత్సలుడైన రాముని సేవింపుము సీతను

ముందిడుకొని, పుత్ర బంధువులతో సహా రామునికి మ్రొక్కి సంసార భయము నుండి ముక్తుడవగుము సమస్త భూతముల హృదయముల నున్నవాడును అనంత రూపుడునూ, పరమాత్మయూనగు రాముని మనస్సులో ధ్యాంపనిచొ దుఃఖ తరంగములతో కూడిన సంసార సాగరమును దాటుటకెట్లు సాధ్యమగును? నేనుపదేశించినట్లు చేయవేని నిన్నుదహించుచున్న ఈ అజ్ఞానాగ్ని నుండి ఎవ్వ తప్పించుకొనజాలవు నీకు నీవే శత్రువు మరియు పాపముల చేయుటచే, అప్పటిప్పటికి అదొగతిని పొందెదవు ఇక నీకు మోక్షము కలుగుటకు అవకాశమే లేదు

మారుతి వుపదేశమును విని, రావణుడు మండిపడి, "ఓయీ! నా ఎదుట భయము లేక వదరుచున్నావు నిన్ను యిప్పుడె చంపెదను" అని పలుకగా ఆంజనేయుడునమేసమా రావణకోటయో అధమ రామస్య దాసోఽహ మహావిక్రమః' కోట్లకొలది రావణులు నాకు సమానులు కారు నేను రామ దాసుడను. మహాపరాక్రమ వంతుడను అని రోషముతో బదులిచ్చెను రావణుడు హనుమను చంపవలసిందని ఆజ్ఞాపించెను అపుడు విభీషణుడు అడ్డపడి దూతను చంపరాదని చెప్పెను ఆంజనేయుని తోకకు గుడ్డలు చుట్టి దానికి అంటించి పురమంతయు వానిని వూరెగించండని రావణుడాజ్ఞాపించెను పశ్చిమ ద్వారము వరకు వచ్చి మారుతి సూక్ష్మకారుడాయెను వెంటనే కట్లు అన్నియు వూడిపోయెను తిరిగి పర్వతాకారుడై మండుచున్నలోకతో లంకనంతటినీ కాల్చివేసెను విభీషణుని పురము తగులబడలేదు వాయుపునకు అగ్ని మిత్రుడగుట వలనను, సీతాదేవి ప్రార్థించి నందునను, మారుతిని అగ్నియెమియు చేయలేదు ఎవని నామమును స్మరించుటచే తాపత్రయాగ్ని చల్లపడిపోవునో, అట్టి శ్రీరామచంద్రుని ఉత్తమ దూతయగు హనుమంతుని యీ సామాన్యాగ్ని యేమి చేయగలదు? హనుమ తిరిగి జానకి వద్దకు వచ్చి "తల్లీ! నా వీపుపై కూర్చొనుము రాముని వద్దకు చేర్చెదనెను'' అందులకామె అంగీకరింపక, ''శ్రీరాముడె వచ్చి, రావణుని వధించి నన్ను కొనిపోవలయును ఆ శాశ్వత కీర్తి ఆయనకే దక్కవల

యును. కావున నీవు పొమ్ము అంత వరకు జీవించి యుండెదను' అని చెప్పెను అపుడు పావని సీతమ్మకు నమస్కరించి పర్వత శిఖరమును చేరి దానిని పాదములచె త్రొక్కి పైకెగసెను అదినేల మట్టమాయెను అంజనేయుడు మరలవచ్చి యావలి తీరమున నున్న పర్వత శిఖరమున దిగి, వానరులతో సీతను చూచితిని అశోకవనమును, లంకను దహించితిని రావణునితో మాట్లాడితిని ఇపుడు తిరిగి వచ్చితినని చెప్పెను ఆమాటలువినిన వానరులు ఆనందముతో పొంగి పోయిరి దారిలో మధువనము మీదపడి పలములనుతిని మధువును సేవించి, ఆవనాన్ని చిందర వందర చెసిరి అది సుగ్రీవుని మేనమామ యగు దధిముఖుని సంరక్షణలో వున్నది అంగదాదులు, దధిముఖుని వాని అనుచరులను తన్ని తరిమి వేసిరి దధిముఖుడు సుగ్రీవుని వద్దకు పోయి వీరి ఆగడాలను విన్నవించుకొనెను వానరుల చెష్టలను విని సుగ్రీవుడు అనందించెను కార్యము సాధించి నందులనే వారట్లు చేసిరి సంతోషము వారిని వెంటనే తమవద్దకు పంపవలసినదని దధీముఖుని ఆజ్ఞాపించెను అవార్తను హనుమదాదులకు తెలిపెను వారు వెంటనే రామలక్ష్మణ సుగ్రీవుల వద్ధకు వచ్చిరి హనుమ రామచంద్రునకు నమస్కరించి చూచితిని సితను క్షేమముగా యున్నది" అని చెప్పెను సీతాదెవి ఇచ్చిన చూడా మణిని రామున కిచ్చెను రాముడు ఆనం దంతోపొంగిపొయి హనుమంతుని గాడముగా కౌగిలించుకొనెను.

## యుద్ధ కాండ

శ్రీరాముడు హనుమంతుని వలన లంకా నగర విశేషములన్నిటనీ తెలిసికొని తనసైన్యము నంతటినీ సమీకరించ వలసిందిగా సుగ్రీవుని కోరెను. అందరు దక్షిణ సముద్రమును చేరిరి సముద్రమును దాటుటకు ఉపాయముల నాలోచించుచుండిరి

అట లంకలో కూడ తన మంత్రులతొ రావణుడు సమాలోచనలను జెసెనుకుంభకర్ణ ఇంద్రజిత్తులు రావణునికి బాసటగా నిలిచెదమని చెప్పిరి కానీ పరమభాగవ తొత్తముడు మహాబుద్ధిశాలి రామపదధ్యాన తత్పరుడైన విభీషణుడు రావణున కిట్లు చెప్పెను రాజా! యుద్ధములో

లో రాముని కెదురుగ ఎవ్వరూ నిలువలేరు సీతను రామునకిచ్చి వేయుము వానరులు మహాబలశాలురు' వారు లంకను నాశము చేయక పూర్వమే సీతను రామునికర్పించుకొనుము " అపుడు రావణుడు విభీషణుని హితవాక్యములాలకింపక తీవ్రముగా నిందించెను. అపుడు విభీషణుడు గదను తీసుకొని ఆకాశానికి ఎగిరాడు అతని నలుగురు మంత్రులు కూడా అతనితో అనుసరించి పైకి ఎగిరారు ఆకాశం నుండే కోపంతో విభీషణుడు "ఓయీ! నీకు హితము పలికిన నన్నే నీవు ధిక్కరించావు నీవు అన్నవు పితృ సమానుడవు కాలరూపుడైన రుద్రుడు రామ రూపమున దశరథుని ఇంట బుట్టెను కాళి సీత రూపమున జనకుని కూతురై ఒప్పించినది వారిద్దరూ భూభారమును బాపుటకై యిటకు వచ్చిరి ఆ రాముని ప్రేరేపణవల్లనేనీవు నామాటలు వినకుంటివి శ్రీరాముడు ప్రకృతికి దృష్టయై ప్రకృతికంటెఅతీతుడై యున్నాడు సర్వ భూతముల బాహ్యాభ్యంతరములందు వ్యాపించి వానిచే అంటకనిర్లిప్తుడై యున్నాడు నామ రూప భేదములచే నానావిధ ప్రపంచముకన్నను వేఱుపడకతన్మయుడై యున్నాడు ఎట్లు నానావిధ వృక్షములందు ఒకే అగ్ని ఆయా చెట్ల ఆకారములచే వేరువేరుగా తోచుచున్నదో, అట్లే పంచ కోశ భేదములచే ఎట్లు నిల పీతాది వస్తు సంబంధము వలన స్ఫటికము స్వచ్ఛమైనను ఆ రంగు గలదానివలె తోచుచున్నది ఆ రాముడె నిత్య ముక్తుడైనను తన మాయ యొక్క గుణములందు ప్రతిబింబితుడై కాలము, ప్రకృతి పురుషుడు, అవ్యక్తం అని నాల్గు విధములుగా విభక్తుడాయెను జన్మ లేనివాడగు నతడు ప్రధాన పురుషరూపుడై సమస్త ప్రపంచమును సృజించును, కాలరూపుడగు పురుషుడు ఇపుడు తన మాయచే రాముడుగా జన్మించెను నిన్ను ఈ రాక్షస వంశాన్ని నాశనం చేస్తాడు అతడు సత్య సంకల్పుడు బ్రహ్మ కిచ్చిన వాగ్దానాన్ని తప్పక నెరవేరుస్తాడు, ఈ వినాశాన్ని నేను చూడలేను రాముని వద్దకే పోవుచున్నాను '' అని చెప్పి తన భార్యా బిడ్డల్ని తన సర్వస్వాన్ని వదలి రామ పాదసేవకై రామ భక్తి కలిగి రాముని వద్దకు చేరుకొనెను

"రామా! రాజీవలోచనా! నేను నీ భార్యను అపహరించుకొని పోయిన రావణుని సోదరుడను నా అన్న నన్ను అవమానించినాడు నేను నీ శరణు జొచ్చాను ' అని విభిషణుడు రామునికి విన్నవించు కొదెను ఆ మాటలను వినిన సుగ్రీవుడు విభీషణుని సందేహించెను అతనిని నమ్మవలదని సలహా యిచ్చెను అందుకు రాముడు ''సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చయాచతే! అభయం సర్వభూతేభ్యో దదామ్యేతి ద్వ్రతంమమ" ఒక్కసారి నన్ను శరణు వెడితే, నేను నీ వాడనని రక్షణ కోరితే వానికి సమస్త ప్రాణులనుండి ఏ విధమయిన భయము కలుగ కుండ నే నభయమిచ్చెదను ఇది నా వ్రతము" అని సుగ్రివునితో చెప్పెను సుగ్రీవుడు చాలా ఆనంద పడెను విభీషణుడు రాముని పాద ములపై బడి ఇట్లు స్తుతించెను

విభిషణకృతము (యుద్ధకాండ 3వ సర్గ)

నమస్తే రామరాజేంద్ర నమస్సీతామనోరమ
నమస్తే చండ కోదండ నమస్తే భక్తవత్సల 17
నమోఽనన్తాయ శాన్తాయ రామాయామితతేజసే
సుగ్రివ మిత్రాయచతే రఘూణాంపతయేనమః 18
జగదుత్పత్తి నాశానాం కారణాయ మహాత్మనే
త్రైలోక్య గురవేఽనాది గృహస్థాయ నమోనమః 19
త్వమాది ర్జగతాంరామత్వమేవస్థితి కారణమ్
త్వమన్తే నిధనస్థానం స్వేచ్ఛాచారస్త్వమేవ హి 20
చరాచరాణాం భూతానాం బహిరన్తశ్చరాఘువ
వ్యాప్యవ్యాపకరూపేణ భవాన్భాతి జగన్మయః 21
త్వన్మాయయాహృతజ్ఞానా నష్టాత్మానో విచేతసః
గతాగతం ప్రపద్యన్తే పాపపుణ్యవశాత్సదా 22
తావత్సర్వం జగద్భాతి శుక్తికా రజతం యథా
యావన్నజ్ఞాయతే జ్ఞానం చేతసానాన్యగామి నా 23

త్వదజ్ఞానాత్సదాసక్తాః పుత్రదార గృహాదిషు
రమంతే విషయాంత్సర్వానన్తే దుఃఖప్రదాయికాన్ 24

త్వమింద్రోఽగ్నిర్యమో రక్షోవరుణశ్చతథానిలః
కుబేరశ్చ తదారుద్రస్త్వమేవ పురుషోత్తమ 25

త్వమణోరప్యణీయాంశ్చ స్థూలాత్ స్థూలతరః ప్రభో
త్వంపితా సర్వలోకానాం మాతాధాతాత్వమేవవా 26

ఆదిమద్యాంతరహితః పరిపూర్ణోఽచ్యుతోఽవ్యయః
త్వం పాణిపాద రహితశ్చక్షుశ్శ్రోత్ర వివర్జితః 27

శ్రోతాద్రష్టా గృహీతాచ జవనస్త్వం ఖరాంతకః
కోశేభ్యోవ్యతిరిక్తంస్త్వం నిర్గుణోనిరుపాశ్రయః 28

నిర్వికల్పో నిరాకారో నిరాధారో నిరీశ్వరః
షడ్భావరహితోఽనాది పురుషః ప్రకృతేః పరః 29

మాయయా గృహ్యమాణస్త్వం మనుష్య ఇవ భావ్యసే
జ్ఞాత్వాత్వాం నిర్గుణ మజం వైష్ణవా మోక్షగామినః 30

అహంత్వత్పాద సద్భక్తి నిశ్రేణిం ప్రాప్యరాఘవ
ఇచ్ఛామి జ్ఞాన యోగాఖ్యం సౌధమరోఢుమీశ్వర 31

నమస్సీతాపతేరామ నమఃకారుణికోత్తమ
రావణారే నమస్తుభ్యం త్రాహిమాం భవసాగరాత్ 32

విభీషణుని స్తోత్రమునకు సంతుష్టుడై రాముడు విభీషణుని ఏదైనను వరము కోరుకొనుమనెను

విభీషణ ఉవాచ –

ధన్యోస్మికృతకృత్యోస్మి కృతకార్యోఽస్మి రాఘవ
త్వత్పాద దర్శనాదేవ విముక్తోఽస్మి న సంశయః
నాస్తిమత్సదృశోధన్యో నాస్తిమత్సదృశశ్శుచిః
నాస్తిమత్సదృశోలోకే రామత్వన్మూర్తి దర్శనాత్

కర్మబంధ వినాశాయత్వద్ జ్ఞానం భక్తిలక్షణమ్
త్వద్ధ్యానం పరమార్థంచ దేహిమే రఘునందన
నయాచరామరాజేంద్ర సుఖం విషయ సంభవమ్
త్వత్పాదకమలేసక్తా భక్తిరేవ సదాస్తుమే
ఇమిత్యుక్త్వాపునః ప్రీతో రామః ప్రోవాచరాక్షసమ్
శృణువక్ష్యామితే భద్ర రహస్యం మమనిశ్చితమ్
మద్భక్తానాం ప్రశాన్తానాం యోగినాం వీతరాగిణామ్
హృదయే సీతయానిత్యం వసామ్యత్ర న సంశయః
తస్మాత్వం సర్వదా శాంతస్సర్వకల్మష వర్జితః
మాంధ్యాత్వామోక్ష్యసే నిత్యం ఘోరాత్సంసార సాగరాత్
స్తోత్రమేతత్ పఠెద్యస్తులిఖేద్వాశృణుయాదపి
మత్ప్రీతయే మమాభీష్టంసారూప్యం సమవాప్నుయాత్

శ్రీరాముడు లక్ష్మణునిచే జలము తెప్పించి కలశముతో విభీష ణుని అభిషేకించి లక్ష్మణునిచేతను మంత్రుల చేతను కూడా అభిషే కించి అతనిని లంకారాజ్యమునకు రాజుగా చేసెను,

రావణుడు శుకుడను రాక్షసుని విభీషణుని వద్దకు దూతగా బంపెను వాడు ఆకాశంలో నిలబడి విభీషణుడితో ఇలా చెప్పాడు'' మీ అన్నగారు నిన్ను తన విషయంలో జోక్యం చేసుకోవద్దని చెప్పమన్నాడు నా లంకను ఎవరూ జయించలేరు'' అని చెప్పుచుండగా ఆ మాటలను వినిన కపులు కోపముతో పైకెగసి శుకు అని పట్టుకొని గుద్దినారు ఆ బాధల కొర్వలేక వాడు శ్రీ రాముని ఆశ్రయించినాడు

రాముడు వానిని క్షమించెను వాడు పైకెగిరెను వాడు సుగ్రీవుని తో "దశకంఠునితో ఏమి చెప్పమందువో చెప్పుము'' అని అడిగెను

అందుకు సుగ్రివుడు ''రాముని భార్యను అపహరించి నీవెక్కడి కీ పోలేవు మా అన్న వాలికి పట్టిన గతే నీకూ పడుతుంది." అని చెప్పమనెను, వెంటనే రాముని ఆజ్ఞాతో తన సైన్య బలాలను చూపిం

చుటకై శుకుడిని పట్టుకొని చెఱసాలలో బంధించెను అంతకుముందు శార్దూలుడను వాడు కూడ వానరసేన బలము యొక్క వివరములు తెలుసుకొని వున్నది వున్నట్లు చెప్పాడు రావణుడు చింతలో మునిగి పోయెను,

రాముడు సముద్రమును చూచి దానిని ఎండింప చేయ తలచి బాణమును సంధింపగా సముద్రుడు దివ్య రూపమును దరించి ప్రత్య క్షమై యీ విధముగ స్తుతించెను

సముద్రుని శరణాగతి – (యుద్ధ కాండ 3వ సర్గ)

జగన్నాదా! త్రైలోక్యరక్షకరా! నన్ను రక్షించు నీవు నిఖిల లోకాలను సృష్టించినావు అందులో నేనొక జడుడను నీచే నిర్మించ బడిన సృష్టిని ఇంకొక రకముగ మార్చుటకు ఎవరికి తరము? ఈ స్థూల ములయిన పంచభూతములు జడములు నీ చేతనే సృష్టించబడినవి అవి నీ ఆజ్ఞను దాటలేవు భూతములు, జీవములు తామసాహంకారము నుండి పుట్టినవి ఆ తమోగుణ సంబంధము వల్లనే వాటికి స్వతహాగా అజ్ఞానం కలుగుతుంది నీవు నిర్గుణుడవు నిరాకారుడవు ప్రభూ! ని మాయా గుణములను ఎపుడంగీకరించెదవో, అపుడు నీవు విరాట్! అనే నామమును ధరిస్తావు సత్త్వరజస్తమోగుణములతో కూడిన నీ విరాడ్రూ పముయొక్క ఒక్క సత్త్వగుణము వల్లనేదేవతలు, రజోగుణమువలన ప్రజాపతులు తమోగుణము వల్ల రుద్రులు పుట్టిరి, నీవు మాయ మరు గున యుండి లీలగా మానవాకృతిని ధరించిన నిన్ను నిరాకారుడవైన నిన్ను జడుడు నిన్ను మూర్ఖుడునైన నిన్ను నేనెట్లు తెలుసుకొనగలను?

''దండ ఏవహి మూర్ఖాణాం సన్మార్గః ప్రాపకః ప్రభో'' శిక్ష వల్లనే మూర్ఖులు మంచిదారికి వచ్చేదరు జడజీవులకు కర్ర మాత్రమే పశువులకు వలె సరైనమార్గాన్ని సూచిస్తుంది

'శరణాంగతో ప్రజామీశ శరణ్యం భక్తవత్సలమ్
అభయం దేహిమే రామ లంకామార్గం దదామితే ॥ అని ప్రార్థించెను

సముద్రునిపై ఎత్తిన బాణమును ద్రుమకుల్యమను ప్రదేశము పై ప్రయోగించెను వారధి నిర్మాణమును ప్రారంభించుటకై సముద్ర తీరమున రామేశ్వర లింగమును ప్రతిష్ఠించి పూజించెను విశ్వకర్మ పుత్రుడైన నలుడు వానర వీరుల సహాయముతో నూరు యోజనముల పొడవును పది యోజనముల వెడల్పు గలిగిన సేతువును నిర్మించెను' రామదండు ఆ సేతువును దాటి సువేల పర్వత ప్రాంతానికి చేరినది లంకానగరమును వారు చూచిరి

లంకానగరమున రావణుడు కొలువుతీరి యుండగా శుకుడు వచ్చి రామ ప్రతాపాన్ని వివరించెను లంకలో దిగిన వానర వీరుల ప్రతాపమును వారివారి పేర్లతో సహా చెప్పెను 'కొంతవరకే నేను లెక్కించినాను మిగిలినది నావల్లకాదు" అని చెప్పి ఈ విధముగా శుకుడు రావణునికి హితోపదేశము చేసెను

శుకుని హితోపదేశము - (యుద్ధ కాండ 4వ సర్గ)

రామోనమానుషస్సాక్షాదాది నారాయణః పరః
సీతాస్సాక్షాజ్జగద్ధేతుశ్చిచ్ఛక్తిర్జగదాత్మికా 40
తాభ్యామేవ సముత్పన్నం జగత్ స్థావర జంగమమ్
తస్మాద్రామశ్చ సీతా చ జగతస్తు స్థు పశ్చతౌ 41
పితరౌ పృథివీ పాలతయోర్త్వరీ కథంభవేత్
అజానతాత్వయా సీతా జగన్మాతైవ జానకీ 42
క్షణనాశిని సంసారే శరీరేక్షణభంగురే
పంచ భూతాత్మకే రాజంశ్చ తుర్వింశతి తత్త్వకే 43
మలమాంస్థి దుర్గంధ భూయిష్ఠేఽహం కృతాలయే
త్రైవస్థా వ్యతిరిక్తస్య కాయే తవ జడాత్మకే 44

యత్కృతే బ్రహ్మహత్యాది పాతకానికృతానితే
భోగభోక్తాతుయో దేహస్సదేహో౽త్ర పతిష్యతి 45
పుణ్యపాపే సమాయాతో జీవేన సుఖదుఃఖయోః
కారణేదేహయోగాది నాత్మనః కురుతోనిశమ్ 46
యావద్దేహో౽స్మి కర్తాస్మీత్యాత్మాహం కురుతే౽వశః
అధ్యాసాత్తాప దేవస్య జ్జన్మ నాశాది సంభవః 47
తస్మాత్వం త్యజదేహాదావభిమానం మహామతే
ఆత్మాతినిర్మలశ్శుద్ధోవిజ్ఞానాత్మా౽చలో౽వ్యయః 48
స్వాజ్ఞానవశతో బంధం ప్రతిపద్య విముహ్యతి
తస్మాత్త్వం శుద్ధభావేన జ్ఞాత్వాత్మానం సదాస్మర 49
విరతిం భజ సర్వత్ర పుత్రదార గృహాదిషు
నిరయేష్వపిభోగస్స్యా చ్ఛ్వ సూకర తనావపి 50
దేహంలబ్ధ్వావివేకాఢ్యం ద్విజత్వంచ విశేషతః
తత్రాపి భారతేవర్షే కర్మభూమౌ సుదుర్లభమ్ 51
కోవిద్వానాత్మసాత్కృత్యాదేహం భోగానుగోభవేత్
అతస్త్వం బ్రాహ్మణో భూత్వాపౌలస్త్యతనయశ్చసన్ 52
అజ్ఞానీవ సదా భోగా ననుధావసి కిం ముధా
ఇతః పరం వాత్యక్త్వాత్వం సర్వ సంగం సమాశ్రయ 53
రామమేవ పరాత్మానం భక్తి భావేన సర్వదా
సీతాం సమర్ప్య రామాయ తత్పాదాను చరోభవ 54
విముక్తస్సర్వపాపేభ్యోవిష్ణులోకం ప్రయాస్యసి
నోచేద్గమిష్యసే౽దో౽ధః పునరావృత్తి వర్జితః 55
అంగీకురుష్వ మద్వాక్యం హితమేవ వదామితే
సత్సంగతిం కురు భజస్వహరిం శరణ్యం శ్రీరాఘవం
మరకతోపలకాంతి కాంతం సీతాసమేత మనిశం
ధృతచాపబాణం సుగ్రీవ లక్ష్మణ విభీషణ సేవితాంఘ్రమ్ 56

(శ్లో 40 నుంచీ 56 వరకు తాత్పర్యము)

రాముడు మానవుడు కాడు సాక్షాత్ ఆదినారాయణుడు సీత జగత్స్వరూపిణియగు చిచ్ఛక్తి వారిరువురి వల్లనే స్థావరజంగమ జగత్తు పుట్టినది అందువల్ల రాజా! సీతారాములు తల్లి దండ్రులు వారికి శత్రుడైన వాడెట్లు జీవించును? తెలియని వాడగు నిచే జగన్మాతయైన సీత తేబడినది రాజా! క్షణమున నశించునట్టి సంసారమునందు క్షణభంగురమును పంచ భూతాత్మకమును, ఇరువదినాలుగు తత్త్వములే స్వరూపముగా గలదియు, మలమాంస అస్థి మొదలగువాని దుర్గంధముచే నిండినదియు అహంకారమునకు చోటయినదియు జడస్వరూపమగు దేహమునందు దేహముకన్న భిన్నుడవగు నీకభిమానమేల? దేనికోసమై నీచే బ్రహ్మ హత్యాది పాతకములు చేయబడినవో ఏది భోగముల భుజించునో ఆ దేహమిచ్చటనే నశించును సుఖ దుఃఖముల నిచ్చునట్టి పుణ్యపాపములు మాత్రమే జీవునితో కూడ వచ్చుచున్నవి ఆ పుణ్యపాపములే జీవునకు దేహమును మరల కల్గించి సుఖదుఃఖముల నిచ్చుచుండును భ్రాంతి వలన జీవునకు దేహమందు నేను అను అభిమానం, కర్తృత్వబుద్ధి కలిగినంత వరకె జనన మరణములు కలుగుచుండును అది వదలిన తర్వాత మోక్షము లభించును ఓ మహామతీ! అందుచే నీవు దేహాదికమందలి అభిమానమును విడువుము ఆత్మ అతి నిర్మలుడు శుద్ధుడు జ్ఞానస్వరూపుడు అచలుడు నాశరహితుడు అయినను అజ్ఞానము వల్లబంధము నొంది మోహపడుచున్నాడు పుత్రుడు, భార్య, గృహము మున్నరు సమస్త విషయము లందు వైరాగ్యము నొందును భోగము అశుభవిషయములందున్న ప్రసరించును, కుక్కలు, పందులు, సీని దేహమునందును భోగము కలదు వివేకము పొందుటకు యోగ్యమైన మనుష్యదేహమును పొంది అందు నా కర్మభూమియైన భారత

వర్ణమున బ్రాహ్మణత్వము ను పొంది, పులస్త్య పుత్రుడైన విశ్రవసుని కొడుకువైయుండియు. అజ్ఞానివలె వ్యర్థముగా ఎల్లప్పుడును భోగముల వెంట తగిలియున్నావేల? ఇకమీదనేని నీవు సర్వసంగమముల విడిచి పరమాత్మయగు రామునే భక్తిభావముతో ఆశ్రయింపుము రామునకు సీతనర్పించి ఆ రాముని సేవకుడవగుము సమస్త పాపముల వల్ల విడువబడిన వాడవై విష్ణులోకమును పొందెదవు అట్లు చేయవేని పునరావృత్తిచె మరీమరీ అదోగతి పొదెందవు నా మాట అంగీకరింపుము నీకు హితమునే చెప్పుచున్నాను, నీవిక యెల్లప్పుడు సత్పురుషుల సహవాసమే చెయుము విష్ణువును, రక్షకుడును, మరకతమణివంటి కాంతివలె సుందరుడును, సీతాసమేతుడును ధనుర్బాణములు ధరించినవాడును సుగ్రీవ లక్ష్మణ విభీషణులచే కొలువబడిన పాదములు గలవాడును, సర్వాతి శయుడగు రాముని ఎల్లప్పుడు భజింపుము

ఈ హితబోధ రావణునికి కోపము తెప్పించెను వానిని పంపివేసెను తర్వాత రావణుని తాతయగు మాల్యవంతుడుకూడ రాముడు సాక్షాత్ నారాయణుడనియు అతనిపై ద్వేషము వలదనియు, అన్నియు చెడ్డ శకునములే కనపడుచున్నవనియు, బోదించెను అతనిని కూడ తిరస్కరించి పంపివేసెను రావణుడు తనమేడపైనుండి వానర సైనికులను చూచుచూ యిటు రాక్షసులను యుద్ధ సన్నద్ధుల వేయుచుండెను, రాముడు లక్ష్మణునిచే తేబడిన ధనస్సును ధరించి అర్ధచంద్ర తుల్యమైన బాణమును సందించి రావణుని కిరీటములను, శ్వేతచ్ఛత్రములను చేదించి వైచెను రావణుడు సిగ్గుతో తన భవనములోనికి వెళ్లెను

అంతట ఇరు సైన్యములకు బీకర యుద్ధమారంభమాయెను హనుమంతుడు అంగదుడు కుముదుడు నిలుడు నలుడు, శరభుడు మైందుడు ద్వివిదుడు జాంబవంతుడు దదివక్త్రుడు కేసరి, మున్నగు వానరయోధులు లంకాద్వారములపై దూకి పురమును ముట్టడించిరి

వానరులు చెట్లతోను శిఖరములతోను, రాక్షసులతో యుద్ధము చేసిరి రాక్షసులు గదియలు ఖడ్గములు శూలములతో వానరసేనను దునుమాడుచుండిరి

రాముని తేజస్సుతో వానరులకు బలము పెరుగసాగెను యుద్ధమందు అతి కాయాది నాయకులు గల మహాసైన్యము నశించినదని రావణుడు దుఃఖపరితప్తుడై, లంకానగరి రక్షణను ఇంద్రజిత్తున కప్పగించి తానే రామునితో యుద్ధము చేయుటకు పోయెను విభీషణుని చూచి, మయుడిచ్చిన శక్తిని ప్రయోగించెను దానికెదురుగా లక్ష్మణుడు నిలిచెను అది లక్ష్మణుని మూర్ఛితుని గావించెను రావణుడు లక్ష్మణుని ఎత్తుకొనిపోవ ప్రయత్నించి వానిని కదలింపలేక పోయెను అప్పుడు హనుమ రావణుని రొమ్ముపై ఒక పిడికిటి పోటు వేసెను రావణుడు నెత్తురు కక్కుచూ, రథముపై చతికిల బడెను కొంతసేపటికి తెలివి తెచ్చుకొని రామునితో యుద్ధమునకు దిగెను రావణుని రథమును సారధిని, ఆయుధములను అన్నింటినీ ఒక్కసారిగా రాముడు ఛేదించెను రావణుడు బాధతో, సిగ్గుతో లంకలోనికి పోయెను

లక్ష్మణుడు మూర్ఛనుంచి తేరుకొనుటకు, ఓషధులను తేవలసినదిగా హనుమను కోరెను ఆంజనేయుడు క్షీర సముద్రమునకు పోయెను రావణుడికి గూఢచారులు ఈ వార్తను అందిచ్చిరి హనుమకు విఘ్నములు కల్పింపదలచి రావణుడు కాలనేమి యింటికిపోయి అతని సహాయమును కోరాడు

### కాలనేమి చేసిన హితోపదేశము
(యుద్ధ కాం 6వ, సర్గ)

కాలనేమి –

ప్రియంతే కరవాణ్యేవ నప్రాణాన్ధారయామ్యహమ్
మారీచస్యయథారణ్యే పురాభూన్మృగ రూపిణః

తథైవమేన సందేహో భవిష్యతి దశానన
హతాః పుత్రాశ్చ హితాశ్చ బాంధవా రాక్షసాశ్చతే
మాతయిత్వాఽసుర కులం జీవితే నాపి కింతవ
రాజ్యనవా సీతాయావా కిందేహేన జడాత్మనా
సీతాం ప్రయచ్ఛరామాయ రాజ్యం దేహి విభీషణె
వనం యాహి మహాబాహోరమ్యంమునిగణాశ్రయమ్॥
స్నాత్వా ప్రాతశ్శుభజలే కృత్వా సంధ్యాదికాఃక్రియాః
తత ఏకాన్తమాశ్రిత్య సుఖాసన పరిగ్రహః 47
విసృజ్య సర్వత స్సంగ మితరాన్ విషయాన్ బహిః
బహిః ప్రవృత్తాక్షగణంశనైః ప్రత్యన్ ప్రవాహయ 48
ప్రకృతేర్భిన్న మాత్మానం విచారయ సదానఘ
చరాచర జగత్కృత్స్నం దేహబుద్ధీంద్రియాదికమ్ 49
ఆ బ్రహ్మస్తంబ పర్యంతం దృశ్యతే శ్రూయతే చయత్
సైషా ప్రకృతి రిత్యుక్తా సైవమాయేతి కీర్తితా 50
సర్గ స్థితి వినాశానాం జగద్వృక్ష స్యకారణమ్
లోహిత శ్వేత కృష్ణాది ప్రజా స్సృజతి సర్వదా 51
కామక్రోధాది పుత్రాద్యాన్హింసాతృష్ణాది కన్యకాః
మోహయత్యనిశం దేవమాత్మానం స్వైర్గుణైర్విభుమ్ 52
కర్తృత్వ భోక్తృత్వ ముఖాన్ స్వగుణానాత్మ నీశ్వరే
ఆరోప్య స్వవశం కృత్వాతేనక్రీడతి సర్వదా 53
శుద్ధోఽప్యాత్మాయయాయుక్తః పశ్యతీవ సదాబహిః
విస్మృత్య చ స్వమాత్మానం మాయాగుణ విమోహితః 54
యదా సద్గురుణా యుక్తో బోధ్యతే పబోధరూపిణా
నివృత్త దృష్టిరాత్మానం పశ్యత్యే వసదాస్ఫుటమ్ 55
జీవన్ముక్తః సదాదేహీముచ్యతే ప్రాకృతైర్గుణైః
త్వమప్యేవం సదాత్మానం విచార్య నియతేన్ద్రియః 56

ప్రకృతేఽన్యమాత్మానం జ్ఞాత్వాముక్తో భవిష్యసి
ధ్యాతుం యద్య సమర్థోఽసి సగుణం దేవమాశ్రయ 57
హృత్పద్మకర్ణికె స్వర్ణపీఠే మణి గణాన్వితే
మృదుశ్లక్ష్ణతరే తత్ర జానక్యా సహసంస్థితమ్ 58
వీరాసనం విశాలాక్షం విద్యుత్పుంజనిభాంబరమ్
కిరీటహారకేయూరం కౌస్తుభాదిభిరన్వితమ్ 59
నూపురై ర్కటకైర్భాంతం తథైవ వనమాలయా
లక్ష్మణేన ధనుర్ద్వంద్వకరేణ పరిసేవితమ్ 60
ఏవంధ్యాత్వా సదాత్మానం రామం సర్వహృదిస్థితమ్
భక్త్యాపరమయాయుక్తో ముచ్యతే నాత్రసంశయః
శృణుష్వై చరితం తస్య భక్తిర్భిత్య మనన్యదీః
ఏవంచేత్కృత పూర్వాణి పాపానిచ మహాన్త్యపి
క్షణాదేవ వినశ్యంతి యథాగ్నౌ తూలరాశయః
భజస్వరామం పరిపూర్ణమేకం విహాయవైరం నిజభక్తి యుక్తః
హృదాసదా భావిత భావరూపమనామ రూపం పురుషం పురాణమ్

(శ్లో 43 నుండి 63 వ శ్లోకము వరకు తాత్పర్యము)

నేను నీకు ప్రియము చేయుచున్న కానీ ప్రాణములను లెక్క చేయను రావణా మున్ను ఆరణ్యమున జింక రూపము దాల్చిన మారీచున కెట్లాయెనో, అట్లే నాకు కాగలదు సందేహము లేదు నీ కొడుకులను, మనుమలును బంధువులు రాక్షసులును హతులైరి ఇట్లు అసుర కులమును చంపించి బ్రతుకుట వల్ల ఏమి ప్రయోజనము? రాజ్యము చేతగానీ, సీత చేత గానీ ఏమి లాభము? జడరూపమైన దేహముచేనేమి ప్రయోజనము? సీతను రామునకిచ్చి, రాజ్యమును విభీషణున కిమ్ము మహాబాహో! మునులుండే రమణీయ ప్రవేశములకు పొమ్ము ఉదయమున శుభజలమున స్నానమాడి సంధ్యాది క్రియలు చేసి, ఏకాంతమందు సుఖాసీనుడవై, అన్నింటియందు ఆసక్తి వదలి,

ఇతర విషయముల దూరముగా నుంచి, బాహ్య విషయము లందు ప్రవర్తించు ఇంద్రియ సమూహములను ఆత్మ విషయముగా చేయుము అనమా! ప్రకృతి కన్న బిన్నుడైన యాత్మ నెల్లప్పుడు విచారింపుము దేహము, బుద్ధి ఇంద్రియములు మొదలగు జగత్తంతయు, బ్రహ్మము మొదలు గరిక వరకు ఏదేది చూడబడుచున్నదో, ఏదేది చూడబడునో, ఏదేది కనబడునో అది అంతయు ప్రకృతి యనబడును అదియే మాయ అని చెప్పబడుచున్నది, అదియే జగత్తను చెట్టు యొక్క సృష్టిస్థితి నాశంబులకు కారణము, ఎర్రనివారు తెల్లనివారు, మొదలగు వారిని సృష్టించుచుండును కామము క్రోధమును కొడుకులను, హింస' తృష్ణ అను కూతుళ్లను సృజించు చున్నది ఆత్మను తనగుణములచే మోహపరచుచున్నది కర్తృత్వము, బోక్తృత్వము మొదలగు తనగుణములను ఈశ్వరుడగుఆత్మయందారోపించి, అతనిని తనవశముచేసుకొని ఎల్లప్పుడు అతనితో క్రీడించుచున్నది ఆత్మ శుద్ధు డగుటచే దర్శనాదివికారములులేనివాడై ఈమాయతోకూడినవాడై నందున మాయ యొక్క గుణములచే విమోహితుడై, తనదైన స్వరూపమును మరచి, ఎప్పుడూ బాహ్యవిషయములనుచూచు చుండునట్లు తోచుచున్నాడు ఎప్పుడుజ్ఞాన స్వరూపుడగు సద్గురువు తోకూడి ఎల్లప్పుడు తన స్వరూపము నే స్పష్టముగా చూచుచున్నాడో అటు పిమ్మట అతడు జీవన్ముక్తుడై యుండును ప్రకృతి గుణములనుండి విడివడును నీవును నిగ్రహింపబడిన ఇంద్రియములుగల వాడై ఈ విధమైన ఆత్మను గూర్చి విచారించి ఆత్మను ప్రకృతి కన్న బిన్నునిగా తెలిసి ముక్తుడవగుము ఈ విధముగా నిర్గుణ ధ్యానము చేయుటకు సమర్థుడవు కానిచొ సగుణరూపము నాశ్రయింపుము హృదయ కమలము యందలి కర్ణికలో మొనలచే అలంకరింపబడిన, మిక్కిలి మృదువు, స్నిగ్ధమగు బంగారు పీట యందు సీతతో కూడ వీరాసనమున కూర్చొనిన వాడును, విశాలనేత్రుడును, మెరుపులతో సమానమయిన వస్త్రము కలవాడును, కిరిట హార కేయూరములతో

కౌస్తుభములతో కూడిన వాడును, అందెలతోను, కడియములతోను, వనమాలతోను ఒప్పుచున్నవాడును, ధనుర్ద్వయము హస్తమునందుగల లక్ష్మణునిచే సేవింపబడువాడును సమస్త భూతముల హృదయాకాశ ము న యున్నవాడును, ఆత్మస్వరూపుడునగు రాముని ఈ ప్రకారముగా ఎల్లప్పుడు ధ్యానము చేసి యుత్తమమయిన భక్తితో కూడినవాడై మనుజుడు ముక్తుడగును సందియము లేదు ఇతరములందు మనస్సు లేనివాడవై, భక్తులచే రామచరిత్రము వినుము ఇట్లు చెసినచో మున్ను చేసిన మహాపాపములన్నియు అగ్ని వలన దూది రాసులు కాలి పోవు నట్లు, క్షణమాత్రముననే నశించును నీవు వైరము విడచి ఏకాగ్ర మైన భక్తితో కూడిన వాడవై అంతట వ్యాపించి యున్నవాడును ఒక్క డును, నామ రూపములు లేని వాడైనను, హృదయముచె కల్పితమైన గుణరూపాదులు కలవాడును, పురాణ పురుషుడగు రాముని సేవింపుము "

కాలనేమి చేసిన హితోపదేశమునకు కోపించిన వాడై దశకం ఠుడు తాను చెప్పిన పనిచేయకపోయిన చంపెదనని బెదిరించెను ఓష ధులను తెచ్చుటకై హనుమంతుడు ద్రోణాచలమునకు పోవుచుండగా, కాలనేమి అంజనేయునికి విఘ్నము కలిగించుటకై ఒక తపోవనమును నిర్మించి మునివేషము ధరించి శిష్యపరివేష్టితుడై యుండెను, మారుతి ఆ ఆశ్రమమునకు బోయి, నీరు త్రాగుటకై ఒక జలాశయమును చూపు డని కోరగా కాలనేమి ఒక శిష్యుని పంపెను వాడొక సరోవరమును చూపించెను హనుమ అందులో దిగి నీరు త్రాగుచుండగా ఒక భీకర మకరము మారుతి కాలును పట్టుకొనినది, హనుమ దాని రెండు దవడ లను పట్టుకొని, చీల్చి చంపివేసెను దానినుంచీ ఒక దివ్యరూపము బయల్వెడలి, ఆకాశమున నిలిచి ఇట్లు చెప్పెను "ఓ వానరోత్తమా! నేనొక అప్సరసను నా పేరు ధాన్యమాలి ఒక మునిచే శపింపబడి మొసలిగా పుట్టి ఇపుడు నీ అనుగ్రహముచే శాపవిముక్తి నైతిని

వాడు మునీశ్వరుడు కాదు రావణునిచే పంపబడి నీకు విఘ్నము కల్పించుటకు వచ్చిన రాక్షసుడు వానిని వధింపుము'' అని చెప్పి ఆమె స్వర్గమునకు బోయెను హనుమంతుడు మాయావి యగు కాలనేమిని చంపి, క్షీరసముద్రమునకు పోయి ద్రోణాచలమును చూచి అందు ఓషధులను కానక, ఆ పర్వతమునే పెకలించి రాముని సన్నిధికి తెచ్చెను. సుషేణుడు ఆ ఓషధులను సేకరించి లక్ష్మణునికి చికిత్స చేసెను లక్ష్మణుడు మూర్ఛ నుండి లేచెను తిరిగీ యుద్ధమారంభమాయెను

రావణుడు యుద్ధరంగము నుంచి నిష్క్రమించి, కుంభకర్ణుని నిద్ర నుండి లేపించెను వానికి జరిగిన దంతయు చెప్పి, యుద్ధమునకు పురిగొల్పెను వాడు విరగబడి నవ్వి అన్నతో 'సీతారాములు సాక్షాత్ యోగమాయ నారాయణులేనని వినియుంటిని రాముడు సనాతన బ్రహ్మము ఆయనతోటి వైరము వద్దు భక్తితో సేవించినచో ప్రసన్నుడౌతాడు ' అని ఎన్నియో నీతులు బోధించిననూ రావణుడు వినలేదు విధిలేక కుంభకర్ణుడు యుద్ధరంగానికి బయల్దేరెను వాడి భయంకరాకారమును చూచి వానరులు భయపడిపోయిరి రాముడు వాయువ్యాస్త్రముతో కుడిచేతిని, ఐంద్రాస్త్రముతో ఎడమ చేతిని, అర్ధచంద్రబాణముతో పాదములను ఖండించెను ఐంద్రాస్త్రముతో వాని శిరస్సు లంకాద్వారమున పడునట్లు కొట్టెను వాని దేహము సముద్రమున పడెను. వాని మృతికి, దేవగంధర్వ ఋషిగణములానందించి పుష్పవర్షము గురిపించిరి నారదుడచటికి వచ్చి ఈ విధముగా స్తుతించెను

నారదకృతము , (యుద్ధకాండ 8వ సర్గ)

దేవ దేవ జగన్నాధ పరమాత్మ స్సనాతన
నారాయణాఖిలాధార విశ్వసాక్షిన్నమోస్తుతే
విశుద్ధజ్ఞాన రూపోఽపి త్వంలో కానతి వంచయన్
మాయయా మనుజాకారస్సుఖాది మానివ
త్వం మాయయా గుహ్యమాన స్సర్వేషాంహృది సంస్థితః

స్వయం జ్యోతి స్స్వ భావస్త్వం వ్యక్త ఏవామలాత్మనామ్
ఉన్మీలయన్ సృజస్యే తన్నేత్రేరామ జగత్త్రయమ్
ఉపసంహ్రియతే సర్వం త్వయా చక్షుర్నిమీలనాత్
యస్మాన్న కించిల్లోకేఽస్మింస్తస్మైతే బ్రహ్మణేనమః
యస్మిన్ సర్వమిదం భాతియద శ్చైతచ్చరాచరమ్
యస్మాన్న కించ ల్లోకేఽస్మిం స్తస్మైతే బ్రహ్మణేనమః
ప్రకృతిం పురుషంకాలం వ్యక్తావ్యక్త స్వరూపిణమ్
యంజానంతి మునిశ్రేష్ఠ స్తస్మై రామాయతేనమః
వికార రహితం శుద్ధం జ్ఞాన రూపం శ్రుతిర్జగౌ
త్వాం సర్వ జగదాకార మూర్తించాప్యహ సాశ్రుతః
విరోధేదృశ్యతే దేవవైదికోవేదవాది నామ్
నిశ్చయం నాధి గచ్ఛంతి త్వత్ప్రసాదం వినాబుధాః
మాయయా క్రీడతో దేవ నవిరోధో మనగాపి
రశ్మిజాలం రవేర్యద్వ ద్దృశ్యతే జలవద్ భ్రమాత్
భ్రాన్తి జ్ఞానాత్తదా రామత్వయి సర్వం ప్రకల్ప్యతే
మనసోవిషయో దేవ రూపంతే నిర్గుణం పరమ్
కథం దృశ్యం భవేద్దేవ దృశ్యాభావే భజేత్కథమ్
అతస్త వావతారేషు రూపాణి నిప్రణాబువి
భజంతి బుద్ధి సంపన్నాస్తరంత్యేవ భవార్ణవమ్
కామక్రోధాదయస్తత్ర బహవః పరిపందినః
విపయన్తి పదాచేతో మారారామూష కంయదా
త్వన్నామస్మరతాం నిత్యం త్వద్రూప మపి మానసే
త్వత్పూజౌ నిరతానాంతె కథామృత పరాత్మనామ్
త్వద్భక్త సంగినాం రామ సంసారో గోష్పదాయతే
అతస్తే సగుణం రూపం ధ్యాత్వాఽహం సర్వదాహృది ముక్తశ్చ
రామలోకేషు పూజ్యోఽహంసర్వదైవతైః
రామత్వయామహత్కార్యం కృతం దేవ హితేచ్ఛయా

కుంభకర్ణ వధేనాద్యమాఖారోఽయం గతః ప్రభో
శ్వోహమితిష్యతి సౌమిత్రి రింద్రజేతారమా హవే
హానిష్య సేఽథరామత్వం పరశ్వోదశ కంధరమ్
పశ్యామి సర్వం దేవేశ సిద్ధైస్సహ నభోగతిః ,—
అనుగృహ్ణీష్వ మాందేవ గమిష్యామి సురాలయమ్

తా — దేవదేవా! జగన్నాథా! పరమాత్మా! సనాతనా! నారాయణా! సర్వాధారా! విశ్వసాక్షీ! నమస్తే నీవు విశుద్ధ జ్ఞానరూపుడవు అయినను మాయతో మానవావతారమెత్తి లోకులవలె ప్రాప్తించిన సుఖదుఃఖాదుల ననుభవించువానివలె మెలగుతూ జనులను మోసగించుచున్నావు నీమాయచె కప్పబడి అజ్ఞానులకు కానరావు అందరి హృదయాలతో స్వయం జ్యోతి స్వభావుడవై యుందువు జ్ఞానులకు మాత్రము కనబడెదవు నీవు కన్నులు తెరచినచో సర్వలోకములు సృష్టింపబడును నీవు కన్నులు మూసుకొనినచో, అవి యన్నియు అంతరించును దేనియందీ సర్వజగత్తు ప్రకాశించుచున్నదో, ఈ చరాచర జగత్తు దేనినుండి జన్మించుచున్నదో, మరల దేనిలోలయించి, మరుగై పోవుచున్నదో, అట్టి బ్రహ్మమగు నీకు నమస్కారము, మునిశ్రేష్ఠులు ఎవనిని ప్రకృతి గానూ కొందరు పరుని గాను, మరికొందరు కాలముగాను ఇంకొందరు వ్యక్తమని అవ్యక్తమని తెలుసుకొని పలుకుచున్నారో, అట్టినీకు నమస్సులు, నిన్ను వేదములు వికారములు లేని వాడవని, శుద్ధుడవని, జ్ఞానరూపుడవని, జగదాధారుడవని, పొగడుచున్నవి, మాయాతో క్రీడసల్పునీకు ఎవరి మీదను కొంచెమైనను విరోదములేదు సూర్యకిరణముల భ్రమచేత నీళ్లవలె ఎలాకనబడుచుండునో, అలా భ్రాంతి జ్ఞానం కారణంచెత నీలోసర్వజగత్తు కల్పింప బడినది వేదవాదులకు విరోదం కనబడుచున్నది నియనుగ్రహము లెక పోయిన పండితులైనను సత్యాన్ని గుర్తించలెరు దెవ దేవా! నీనిర్గుణ రూపము మనో గోచరము కాదు ఆ కనబడని దానియందు భక్తి యెట్లు కలుగును? అందుచె నిపుణులైన భక్తి సంపన్నులు నియవతార

రూపములను దృఢ భక్తితో నమ్మిభజించుచున్నారు వారి సంసార సాగరాన్ని దాటుచున్నారు ఈ సంసారములో కామక్రోధము మొదలగు శత్రువులు ఎల్లి ఎలుకను బయపెట్టినట్లు బీతి కల్పిస్తుంటారు ఎల్లప్పుడు నీనామస్మరణ చెయువారికి నీరూపము నిత్యము మనసులో ప్రకాశించుచుండును రామా! నీపూజయందాసక్తమైన, నీకదామృతము నందు తగిలిన హృదయము కలవారున్ను నిబక్తులతో సహవాసము చేయువారున్ను యగుజనులకు ఈ సంసారసాగరము గోష్పాదమంతయగును అందువల్ల నీ సగుణరూపాన్ని సర్వదా ధ్యానిస్తూ ముక్తునై ఎల్ల దేవతలనె పూజింపబడుతూ లోకములలో తిరుగుచున్నాను రామా! నీవు మహత్కార్యాన్ని చేశావు దెవతల హితాన్ని నిర్వహించావు కుంబకర్ణునివధతో భూభారము తగ్గింది రేపు లక్ష్మణుడు ఇంద్రజిత్తును హతమారుస్తాడు ఎల్లుండికి రావణుని వదించ గలవు, నేను ఆకాశంలో సిద్ధులతో కూడి జరిగేవంత తెలుసు కుంటాను" అనిస్తుతించి బ్రహ్మలోకమునకు బోయెను

కుంభ కర్ణుని మరణము రావణుని దుఃఖాంబుదిలో ముంచివేసె ఇంద్రజిత్తు తండ్రిని ఓదార్చి, తానంతయూ చక్కబరచెదనని హోమము చేయ సంకల్పించెను ఈ విషయమును విభీషణుడు గ్రహించి, రాముని కెరిగించెను, ఇంద్రజిత్తును వధించుటకై మారుతిని జాంబవంత, అంగదాదుల, లక్ష్మణ విభీషణులను రాముడు పంపెను లక్ష్మణుడు ఇంద్రజిత్తుపై బాణవర్షము కురిపించెను వానరవీరులు రాక్షసులను రాళ్లతోను చెట్లతోను కొట్టిరి లక్ష్మణుడు ఇంద్రాస్త్రమును గ్రహించి

ధర్మాత్మాసత్య సంధశ్చ రామోదాశరదీర్యది
పౌరుషేచా ప్రతి ద్వంద్వశ్శరైనం జహిరావణిమ్

రాముని పాదపద్మముల తలంచుచు వాని శిరస్సును ఖండించెను అందరూ రాముని వద్దకుపోయి ఇంద్రజిత్తువధను తెలిపిరి, రాముడు పరమ సంతోషముతో లక్ష్మణుని కౌగలించు కొనెను

రావణుడు తన తనయుని మరణవార్త విని విలపించి సీతను చంపుటకై పరుగెత్తెను, సుపార్శ్వుడను ధర్మబుద్ధిగల మంత్రి రావణుని వారించెను మిగిలిన రాక్షసులతో, రాముని మీదికి అగ్నిమీదికి మిడుతలు పోవునట్లు, రావణుడు యుద్ధము చేయుటకు పోయెను, రామ బాణ పరంపరకు తట్టుకొనలేక వెను దిరిగి లంకకుచేరెను, తన గురువైన శుక్రాచార్యుని వద్దకు పోయి, తన కష్టాలను చెప్పుకొని, తాను గెలుచుటకు ఉపాయము చెప్పుమనెను.

శుక్రుడు రావణునకొక మంత్రము నుపదేశించెను వెంటనే ఒక హోమము చేయవలయు ననియు దానికి యే విఘ్నములు కలుగ రాదనియు చెప్పెనురావణుడు "అభిచార హోమమును తనమేడలోనే చేయ ప్రారంభించెను ఆ పొగను చూచి విభీషణుడు రామునికి దానిని చూపించెను ఆ హోమాన్ని విఘ్నం చేయకపోతే రావణుడు అజేయుడౌతాడని హెచ్చరించెను అంగద, హనుమదాది పదికోట్లవానరులను రాముడు వారిపైకి పంపెను, వారు ఏనుగులను, గుర్రాలను, రాక్షసులను హతమార్చారు విభీషణుని భార్య 'సరమ' హోమస్థానాన్ని చూపించెను వానరలు హోమ గుండాన్ని ధ్వంసము చేసిరి రావణుని చేతిలోని స్రువాన్ని హనుమంతుడు విరిచెను వానరులు రావణుని పైబడి కొట్టి కొరికిన అతడు కదల లేదు ధ్యానములో వుండెను, అప్పుడు అంగదుడు అంతఃపురము లోనికి పోయి మండోదరిని ఈడ్చుకొని వచ్చాడు మండోదరి దీనాతి దీనంగా దుఃఖించింది "నాయనా! మేఘనాథా! నీతల్లి మానం పోగొట్టుకొంటూంది ఎవరి ఇల్లాలు పాపాత్ములచేత శత్రువులచేత, దెబ్బలు తింటూంటే, చూస్తూంటాడో, వాడు బ్రతకడం కంటె చావడం మేలు నాభర్త భార్యను సిగ్గును, రెంటినీ వదులుకున్నాడు నీవే బ్రతికి వుంటె, నాకీదురవస్థ వచ్చేనా? అని విలపించింది రావణునికి కోపం వచ్చింది పైకి లేచి కత్తితో అంగదుడిని కొట్టాడు. వానరులందరు, కోపంతో హోమ గుండాన్ని ధ్వంసం చేసి రాముని వద్దకు చేరిరి

తర్వాత రావణుడు ఈ ప్రకారముగా హిత వాక్యములను చెప్పి మండోదరిని ఓదార్చెను

రావణ మండోదరి సంవాదము (యుద్ధ కాండ 10వ సర్గ)

ద్వైవాదీన మిదం భద్రే జీవితాం కిం న దృశ్యతే
త్యజశోకం విశాలాక్షి జ్ఞానమాలంబ్య నిశ్చితమ్ 36
అజ్ఞాన ప్రభవః శోకః శోకోజ్ఞాన వినాశకృత్
అజ్ఞా ప్రభవాఽహందీశ్వరిరాదిష్వనాత్మసు 38
తస్మాలః పుత్రదారాది సంబంద స్సంసృతిస్తతః
హర్షశోక భయ క్రోదలోభమోహస్పృహాదయః 38
అజ్ఞాన ప్రభవాహ్యేతే జన్మమృత్యు జరాదయః
ఆత్మాతు కెవలశ్శుద్ధో వ్యతిరిక్తోహ్యలేపకః 39
ఆనందరూపొజ్ఞానాత్మా సర్వభావ వివర్జితః
నసంయోగో వియోగోవా విద్యతే కేన చిత్సతః 40
ఏవంజ్ఞాత్వాస్వమాత్మానం త్యజ శోక మనిందితే
ఇదానీమేవ గచ్ఛామిహత్వారామం సలక్ష్మణమ్ 41
ఆగమిష్యామి నోచేన్మాం దాతయిష్యతి సాయకైః
శ్రీరామోవజ్రసంకాశైః తతో గచ్ఛామి తత్పదం 42
తదా త్వయామేకర్తవ్యాక్రియామచ్ఛా సనాత్ప్రియే
సీతాంహత్వామయా సార్ధం త్వం ప్రవేక్ష్యపాసిపావకం 43

కళ్యాణీ! ఇదంతయుద్వైవాదీనం జీవించియున్నవారికి ఇవన్నియు కలుగుచుండును విశాలాక్షీ దుఃఖించకు జ్ఞానాన్ని పొంది నిశ్చింతగా యుండుము అజ్ఞానం వలన దుఃఖం కలుగుతుంది. దుఃఖం జ్ఞానాన్ని నాశనం చేస్తుంది అనాత్మలయిన శరీరాదులందు నేననే బుద్ధి అజ్ఞానం వలన కలుగుతుంది శరీరాదులందు కలిగిన ఆ అహం బుద్ధి వలన కొడుకులు బార్యలు మొదలగు వారితో సంబందరూపమైన సంసార మేర్పడినది ఆ సంసారము వలన దుఃఖము, బయము, క్రోధము,

లోభము, మోహము, ఆశ మొదలగునవి, కలిగినవి పుట్టుక చావు వార్ధ క్యములకు అజ్ఞానము కారణము ఆత్మ అయితే, ఒకడ్డు, శుద్ధుడు, దృశ్యములకన్నా బిన్నుడు, దేనితోను సంబంధము లేనివాడు, ఆనంద రూపుడు జ్ఞానస్వరూపుడు, షడ్భావ వర్జితుడు సద్రూపుడయిన ఆత్మకు ఏ వస్తువుతోను సంయ్యోగ వియోగములు లేవు నిందింపబడనిదానా! ఇట్టి ఆత్మగా నిన్ను నీవు తెలిసికొని దుఃఖములను విడువుము ఇప్పుడే పోయి రామునీ, లక్ష్మణుని అంతమొందించెదను వస్తె ప్రాణాలతో వస్తాను లేనిచో రాముని బాణాలతో ప్రాణముల వదలిపెట్టెదను రాముని బాణములు వజ్రముల వంటివి అతని స్థానమయిన వైకుంఠ మును చెరెదను, ప్రేయసీ! అపుడు నాకు ఉత్తరక్రియలు చేయించుము నీవు సీతను చంపి అగ్నిలో దూకి, నాతో రా! ఇది నా ఆజ్ఞ! ఈ మాటలు వినిన మండోదరి, చాలా దుఃఖించి, "నాదా! సత్యమైన నా మాట వినండి అట్లు చేయండి అని చెప్పెను "

శక్యోనరాఘవో జేతుం త్వయా చాన్యైః కదాచన
రామోదేవవరస్సాక్షాత్ప్రదాన పురుషేశ్వరః 45
మత్స్యోభూత్వా పురాకల్పే మనుం వైవ స్వతం ప్రభుః
రరక్ష సకలాపద్భ్యో రాఘవో భక్తవత్సలః 46
రామః కూర్మోఽభవత్పూర్వం లక్షయోజనవిస్తృతః
సముద్రమదనే పృష్ఠే దధార కనకాచలమ్ 47
హిరణ్యాక్షోఽతి దుర్వృత్తో హతోఽనేన మహత్మనా
క్రోద రూపేణ వపుషా క్షోణి ముద్ధరతా క్వచిత్ 48
త్రిలోక కంటకందైత్యం హిరణ్య కశిపుం పురా
హతవాన్నరసింహేన వపుషా రఘునందనః 49
విక్రమైస్త్రిభి రావా సొబలింబద్ధ్వా జగిత్త్రయమ్
ఆక్రమ్యాదాత్సురేంద్రాయ భృత్యాయ రఘుసత్తమః 50
రాక్షసాః క్షత్రియాకారా జాతే భూమేర్భరావహః
తాన్హత్వాబహు శోరామో భువంజిత్వాహ్యదాన్మునేః 51

సఏవసాంప్రతంజాతో రఘువంశే పరాత్పరః
భవదర్థే రఘు శ్రేష్ఠో మానుషత్వముపాగతః 52
తస్యభార్యాకిమర్థం వాహృతా సీతావనాద్బలాత్
మమపుత్ర వినాశార్థం స్వస్యాపి నిధనాయచ 53
ఇతః పరంవాపై దేహిం ప్రెషయ స్వరఘూత్తమే
విభీషణాయ రాజగ్యంతు దత్వా గచ్ఛామహే వనమ్ 54

(45 వ శ్లోకము నుండి 54 వరకు తాత్పర్యము)

నాధా! నీచెతగానీ, ఇతరుల చేతగానీ రాముడెప్పుడు జయింపబడడు రాముడు దేవోత్తముడు ప్రకృతికినీ పురుషునకు నాదుడైన నారాయణుడు భక్తవత్సలుడు ప్రభు వైన రాముడు పూర్వ కల్పము నందు మత్స్యావతారము నొంది వైవస్వత మనువును ఎల్ల ఆపదుల నుండి రక్షించెను. పూర్వం రాముడు లక్షయోజనముల విస్తీర్ణముగలతాబేలుగా అవతరించి సముద్ర మధనమందు మందర పర్వతమున్ను వీపున ధరించెను, ఒకప్పుడు వరాహరూపుడై భూమిని లేవ నెత్తు కొని పోవు చున్న మిక్కిలి దుర్మార్గుడగు హిరణ్యాక్షుని సంహరించెను. మున్ను రాముడు నరసింహరూపుడై ముల్లోకముల బాదించిన హిరణ్యకశిపుని సంహరించెను ఈరాముడే ముల్లోకముల నాక్రమించి బలిచక్రవర్తిని బందించి తనకు భృత్యుడైన ఇంద్రున కిచ్చెను మునుపు రాక్షసులు క్షత్రియ రూపమున భూబాధకులు కాగా పరశు రాముడై వారిని వధించి భూమిని జయించి, కశ్యపముని కిచ్చేను పరాత్పరుడగు నారాయణుడే ఇపుడు రఘువంశమున పుట్టెను. నీ నిమిత్తమై రఘుశ్రేష్టుడు మానవాకారమును పొందెను, అట్టి రాముని భార్యయగు సీత నీచే అడవినుండి బలాత్కారముగాఎందుకు అపహరింపబడినది? నాకొడుకుల చావుకున్ను నీచావుకోసమే తేబడినది ఇకనైనను సీతను రాముని వద్ద కుపంపుము రాజ్యమును కూడా విభీషణుని కిచ్చి మనము వనమునకు పోవుదము'

అందుకు మందోదరికి రావణునికి డీ విధముగా ప్రత్యుత్తరమి

చ్చెను ప్రాణేశ్వరీ! యుద్ధమునందు బంధువుల నందరినీ రాముని చే చంపించి, నేను వనమున నేట్లు జీవించగలను? అందుచే రామునితో యుద్ధము చేసెదను రామబాణముచె నేను ఖండింపబడి విష్ణుపదము నొందెదను నాకు రాముడు విష్ణువని తెలును సీతను లక్ష్మిదేవిగా కూడా తెలును. రామునిచేత మరణము చెంది పరమపదమూ పొందుటకే నేను సీతను వనమునుండి బలవంతము గా తెచ్చితిని. యుద్ధమందు రాముని చె మరణించి ముముక్షువులు పొందు పరమానంద రూపమగు ఉత్తమ గతిని పొందెదను

శ్లో॥ క్లేశాదిపంచక తరంగయుగం భ్రమాఢ్యం
దారాత్మజాప్త ధన బంధు ఝషాభియుక్తం
ఔర్వానలాభ నిజ రోష మనంగజాలం
సంసార సాగర మతీత్యహరిం వ్రజామి ॥

తా॥ పంచక్లేశములను తరంగములు గలదియు, భ్రాంతియను సుడులు గలదియు, భార్య మొదలగు వారు చేపలుగా గలదియు రోషమనబడు బడబాగ్ని గలదియు, మన్మథుడను వలగలదియు, నగు సంసార సాగరమును దాటి విష్ణువును పొందెదను

మండోదరి తోచెప్పి యుద్ధరంగమునకు పోయెను. రామ రావణు లకు బీకరయుద్ధము సాగినది ఇంద్రుడు తన రథమును సారదియగు మాతలిని అబేద్యకవచమును, ఖడ్గమును, దివ్యమైన అమ్ముల పొదుల ను రామునికి సహాయముగా పంపెను రావణుని శిరస్సులను ఖండించి నను అవిక్రింద పడినను రావణుడు చావలేదు, అపుడు విబీషణుడు రామునికి అరహస్యము చెప్పెను 'రావణుని నాబిలో అమృతము కుండ లాకారముగవున్నది దానిని ఆగ్నేయాస్త్రము తో శోషింపుము' అనిచెప్పెను రాముడట్లేచేసి బ్రహ్మాస్త్రమును ప్రయోగించెను రాక్షసులు భయపడి పారిపోయిరి వానరులు సింహనాదము చేసిరి దేవతలు పుష్పవృష్టి గురి పించిరి రావణుని దేహమునుండి ఒక దివ్య తేజస్సు, దేవతలందరూ చూచుచుండగా శ్రీరాముని ప్రవేశించెను అపుడు దేవతలిట్లు పలికిరి

"మేము సత్త్వగుణ ప్రధానులము, దేవతలము విష్ణు దేవుని కరుణకు పాత్రులము భయదుఃఖాదులచే వ్యాపించబడిన వారమై సంసారమందు తిరుగుచున్నాము ఈరావణుడు రాక్షసుడు. క్రూరుడు బ్రహ్మహత్యలు చేసినవాడు మిక్కిలి తామసుడు, పరస్త్రీలోలుడు, మునులను హింసించేవాడు అయిననూ సమస్తభూతములు చూచుచుండగా రామునే పొందెను' అనియిట్లు దేవతలు చెప్పుకొనగా, నారదుడు చిరునవ్వుతో, యిట్లనెను "రావణుడు రాముని మీది ద్వేషముతో ఎల్లప్పుడూ తనహృదయమున రామునే ధ్యానించుచూ భృత్యులతో కూడ ద్వేషయుక్తుడై ఎప్పుడూ భయముతో అంతటా రామునే చూచుచూ వుండెను" క్రోదోపి రావణస్యాపగురుబోధాదికోఽభవత్" = రావణునకు క్రోదముకూడగురూపదేశమున కన్నను అదికముగా వుపకరించెను, కడపట రాముని చేవదింపబడి సమస్త పాపములనుండి విముక్తుడై సంసారమును త్యజించి శ్రీరాముని సాయుజ్యము నే పొందెను

పాపిష్టోవాదురాత్మా పరధన పరదారేషు సక్తో యదిస్యా
న్నిత్యం స్నేహాద్భయాద్వా రఘుకులతిలకం భావయన్సంపరేతః
భూత్వా శుద్ధాంత రంగో చవశత జనితానేక దోషైర్విముక్త
స్సద్యోరామస్య విష్ణాస్సురవర వినుతం యాతి
వైకుంఠ మాహ్యమ్ 87

మహాపాపిగాని, స్నేహముచేగానీ భయము వేగానీ, ఎల్లప్పుడూ రాము నే తలచుచుండి మృతిచిందెనేని తక్షణమే అతడది వరకు సమస్తజన్మలందు చేసిన పాపము లవీడి పరి శుద్ధాంత రంగుడై బ్రహ్మాదులచే తను కోరదగిన అనాదియగు వైకుంఠము ను పొందును,

హత్వాయుద్ధే దశాస్యం త్రిభువన విషమం వామహస్తేనచాపం
భూమౌ విష్టభ్యతిష్ఠన్నితర కరధృతం భ్రామయన్ బాణమేకమ్
అరక్తోపాంత నేత్రశ్శర దళిత వపు స్సూర్యకోటి ప్రకాశో
వీరశ్రీ బంధురాంగ స్త్రిదశ పతినుతః పాతుమాం వీరరామః 88

ముల్లో కాలను బాదించిన రావణుని వధించి, ఎడమ చేతిలో ధనుస్సు ను భూమిపై ఆనించి కుడిచేతిలో బాణ మొకటి త్రిప్పుచూ నిలబడి యున్న వాడును, ఎర్రని కనుకొలుకులు గల వాడును యుద్ధమున తగిలిన బాణముల వల్ల కలిగిన గాయములు కలవాడు, కోటి సూర్య ప్రభా భాసమానుడును, మహావీరుడును, దేవేంద్రాదులచే కీర్తింపబడిన వీరరాఘువుడునన్ను బ్రోచుగాక" అని నారదుడు చెప్పెను

భుమిపై పడియున్న రావణుని చూచి మండోదేరి మొదలగు స్త్రీలందరు విలపింప సాగిరి విభీషణుడు రావణుని ముందు నిలబడి దుఃఖింపసాగెను విభీషణునికి ధైర్యము కలిగించుటకును, రావణుని కి సంస్కారాదులు జరిపించుట కున్ను శ్రీరాముడు లక్ష్మణుని విభీష ణుడుని వద్దకు పంపెను లక్ష్మణుడు విభీషణునితో ఇట్లు చెప్పెను

విభీషణుని లక్ష్మణుడు ఓదార్చుట (యుద్ధ కాండ 12 వ సర్గ)

శోకేన మహతా ऽऽविష్టం సౌమిత్రిరిదమ బ్రవీత్
యంశోచ సిత్వం దుఃఖేనకోऽయంతవవిభీషణ 9
త్వంవాऽస్యకతమ స్సృష్టేః పురేదానీమతః పరమ్
యద్వత్తో యౌఘ పతితాస్సికతా యాన్తి తద్వశాః 10
సంయుజ్యన్తే వియుజ్యన్తే తథాకాలేన దేహినః
యథాధానాను వైధానా భవన్తి నభవన్తిచ 11
ఏవం భూతేషు భూతాని ప్రేరితానీ శమాయయా
త్వం చేమే వయ మన్యేచ తుల్యాః కాలవశోద్భవాః 12
జన్మమృత్యూయదాయస్మాత్తదా తస్మా ద్భ విష్యతః
ఈశ్వర స్సర్వభూతాని భూతై స్సృజతి హన్త్యజః 13
అత్మ స్పృట్పై రస్వతంత్రై ర్ఘనపెక్షేऽపి బాలవత్
దేహేన దేహినో జీవా దేహద్దేహోऽభి జాయతే 14

బీజాదేవయథా బీజం దేహాన్య ఇవ శాశ్వతః
దేహిదేహ విభాగోఽయ మవివేక కృతః పురా 15
నానాత్వం జన్మ నాశశ్చక్షయోవృద్ధిః క్రియాఫలమ్
ద్రష్టురాభాన్త్యతద్ధర్మా యథాఽగ్నేర్దారు విక్రియాః 16
తథేమే దేహసంయోగాదాత్మనా భాన్త్యసద్గ్రహాత్
ప్రథాయథాతథాచాస్య ధ్యాయతో సత్సదాగ్రహాత్ 17
ప్రసుప్తస్యానహంభావాత్తదా భాతి న సంసృతిః
జీవతోఽపి యదా తద్వద్విముక్తస్యానహంకృతేః 18
తస్మాన్మాయామనోధర్మం జహ్యహంమమతాభ్రమమ్
రామభద్రేభగవతి మనోదేహ్యాత్మనీశ్వరే 19
సర్వం భూతాత్మని పరేమాయామానుషరూపిణి
బాహ్యేన్ద్రియార్థ సంబంధాత్త్యాజయిత్వామనశ్శనైః 20
తత్ర దోషాన్దర్శయిత్వా రామానందే నియోజయ
దేహబుద్ధ్యాభవేద్భ్రాతాపితామాతా సహృత్ప్రియః 21
విలక్షణం యదాదేహాజ్జానాత్యాత్మానమాత్మనా
తదాకః కస్యవాబన్ధుర్భ్రాతామాతాపితా సుహృత్ 22
మిథ్యాజ్ఞానవశాజ్జాతా దారాగారాదయస్సదా
శబ్దాదయశ్చవిషయా వివిధాశ్చైవ సంపదః 23
బలంకోశోభృత్యవర్గో రాజ్యం భూమిస్సుతాదయః
అజ్ఞాన జత్వాత్సర్వేతేక్షణసంగమ భంగురాః 24
అదోత్తిష్ఠహృదారామంభావయన్ భక్తి భావితమ్
అనువర్తస్వ రాజ్యాది భుంజన్ ప్రారబ్ధమన్వహమ్ 25
భూతం భవిష్య దభజన్వర్తమానసమాచరన్
విహరస్వయథాన్యాయం భవదోషైర్నలిప్యసే 26
ఆజ్ఞాపయతిరామస్త్వాం యద్భ్రాతు స్సాంపరాయికమ్
తత్కురుష్వయదాశాస్త్రం రుదతీశ్చాపియోషితః 27

నివారయిమహాబుద్ధే లంకాం గచ్ఛన్తు మాచిరమ్ –

(శ్లోకము 9 నుండి 27 వరకు తాత్పర్యము)

విభీషణా! నీవు ఎవని గూర్చి దుఃఖించుచుంటివో అట్టిరావణు నికీ నీకూ సృష్టికి ముందుగానీ ఇప్పుడు గానీ ఇక ముందుగానీ ఏ సంబంధమూ లేదు ఎట్లు ఇసుక జల ప్రవాహ వశమున దానికి ఆధీనమై పోవునో అట్లు జీవులు ప్రారబ్ధ రూపమగు కాలముచే కొంతవరకు కలసియుందురు తర్వాత విడిపోయెదరు ఎట్లు బొరుగులు (పేలాలు) వేయించునప్పుడు ఎగిరిపడి విడిపోయి మరల కలుస్తూంటాయో, అట్లే ఒకరికొకరికి సంబంధము లేక పోయినను, ఈశ్వరమాచేత కలిసియుండి విడిపోతూ ఉంటారు నీవు వీరు, మేము ఇతరులము కాలవశము చేతనే సంయోగ వియోగములు పొందుచున్నాము జననము కానీ మరణము కానీ, ఎప్పుడు దేనివలన కలుగుతుందో అప్పుడు దాని వలన కలుగుచుండును జననము లేని ఈశ్వరుడు సర్వభూతములను సృష్టించును చంపును అతడు సర్వస్వతంత్రుడు సృష్టిస్థితి సంహారములను బాలుని వలె విలాసంగా చేస్తుంటాడు, జీవులు దేహం చేత దేహాన్ని ధరిస్తారు, విత్తనం నుండి విత్తనం పుట్టినట్లే దేహం నుండి దేహం పుట్టుతుంది, జీవుడు దేహమున కన్నను వేరైనవాడు జీవుడు నిత్యుడు, దేహమనిత్యము, కావున జీవుడు దేహము కాదు జీవునకు దేహముతో సంబంధము అవివేకముచే అనాదిగా కల్పితమైనది అగ్నికి కొయ్యకెన్ని వంకరలుంటే అన్ని వంకరలున్నట్లు ఆత్మధర్మములు కానట్టి, రూపములు, జన్మములు మరణములు, తగ్గుట, పెరుగుట, కర్మ, సుఖదుఃఖఫలములు జీవునకు కలుగుచున్నవి తన కన్నను వేరగు వస్తువును బేనినయినమా విడువక ధ్యానించుచున్నచో ద్యానించువానికి ధ్యానింపబడుదాని రూపము కలుగుననుట సుప్రసిద్ధము కదా (భ్రమరకీటకన్యాయము) సదసత్తు గాని దాని సంబంధముతో ఆత్మయందు నానాత్వము గోచరించుచున్నది నిద్రలో నున్నవానికి అహంకారము లేనందువల్ల, సంసారము గోచరించదో, అట్లె జీవించి యున్నను మోక్షము నొందిన వానికి అహంకారము

లేనందు వలన సంసార దుఃఖము లేదు అందువల్లన మాయాసంబంధి యగు మిథ్యమైన అహంకారమమకార భ్రాంతిని విడువుము భగవంతుడును ఈశ్వరుడును ఆత్మయును, ఆత్మారాముడును నైన రాముని యందు మనస్సు నిలుపుము మనస్సును మెల్లగా వెలుపల వుండె శబ్దాదుల సంబంధము నుండి తప్పించి, సర్వభూతములకు ఆత్మ అయిన వాడును, మాయామానుష విగ్రహుడును పరమాత్మ అయిన రాముని యందుంచుము ఆ విషయములందలి దోషముల జూపి మనస్సును ఆనందరూపుడగు రాముని యందు నిలుపుము దేహమునందాత్మ బుద్ధి యుంచినప్పుడె తోబుట్టువు, తండ్రి తల్లి మిత్రుడు అను వ్యాపారము కలుగును ఎపుడు బుద్ధిచే ఆత్మను దేహము కన్నను భిన్నునిగా తెలుసుకొనునో అప్పుడెవ్వరికినీ, తల్లిగానీ, తోబుట్టువుగానీ తండ్రిగానీ లేరు భార్య గృహము మొదలగునవి యన్నియు శబ్దాది విషయములును నానా విధ సంపదలు, సైన్యం కోశాగారం సేవకజనం రాజ్యం భూములు ఇవన్నియు అజ్ఞానము వలన కలిగినవి అవిక్షణభంగురములు ఇక లెమ్ము మనసార భక్తితో రాముని భజింపుము' 'లంకను పాలింపుము ప్రారబ్ధాన్ని అనుభవించుము గతించిన దాన్ని జరుగబొయ్యే దాన్ని గురించి విచారించకుము వర్తమానాన్ని చేయుము'

న్యాయమును తప్పకము నిన్ను సంసారదుఃఖములంటవు రాముడు నీ సోదరునికి ఉత్తరక్రియలను జరిపించ వలసినదిగా ఆజ్ఞాపించుచున్నాడు ఈ దుఃఖించుచున్న నారీ జనాన్ని శాంతింపజేయుము నీవు బుద్ధి మంతుడవు లంకకు పొమ్ము "ఆలస్యం చేయకుము"

విభీషణుడు రామాజ్ఞ ననుసరించి, యథావిధిగా దహనసంస్కారాదులు చేసి, తిలోదకములనిచ్చి మండోదరి మొదలగు స్త్రీలను ఓదార్చి, తిరిగి రాముని యొద్దకు వచ్చెను మాతలియును రాముని వద్ద అనుమతి పొంది స్వర్గమున కేగెను, విభీషణునికి రామాజ్ఞ మేరకు లక్ష్మణుడు మంగళకరముగా పట్టాభిషేకము చేయించెను, విభీషణుడు కానుకలు తీసికొని పురజనులతో లక్ష్మణ సహితుడై రాముని యొద్దకు వచ్చి సాష్టాంగనమస్కారముల చేసెను

తర్వాత హనుమంతునితో రాముడు 'హనుమా! నీవు సీత వద్దకు పోయి, రావణవధ మున్నగు విషయముల చెప్పి, ఆమె అభిప్రాయమేమిటో నాకు తెలుపుము" అని చెప్పెను అశోకవనమందలి శింశపావృక్షము క్రింద రాక్షస స్త్రీల మధ్య దుఃఖించుచూ రామునే ధ్యానించుచున్న సీతతో, వినయముగా యుద్ధ విషయము లన్నియు చెప్పెను సీతాదేవి ఆనందంతో పరవశించినది నేను రా ము ని చూడగోరుచున్నాను ఆయన ఆజ్ఞకై ఎదురుచూస్తున్నాను అని ఆమె చెప్పెను, ఆమె కోర్కెను మారుతి రామునకు తెలిపెను ఆమెను పిలుచుకొని రమ్మని ఆంజనేయునీ విభీషణుని పంపెను ఆమెను వారు రాముని వద్దకు పిలుచుకొని వచ్చిరి జానకిని చూచుటకై వానరులందరూ ముందుకు త్రోసుకొని వచ్చారు ఆమె పల్లకీ దిగి రాముని యొద్దకు నడచి వచ్చినది రాముడు తాను నిర్మించిన మాయా సీతను అనరాని మాటలన్నాడు, ఆమె అ మాటలను విన సహించలేకపోయినది రాముని అంతర్యాన్ని తెలిసిన సీత, రామునకు లోక మంతటికి విశ్వాసము కలిగించుటకై అగ్ని హోత్రమున ప్రవేశించదలచి అగ్నిని ప్రజ్వలించుమని లక్ష్మణునికి చెప్పినది లక్ష్మణుడు చితిపేర్చి దానిని మండించెను సీతాదేవి భక్తితో రామునికి ప్రదక్షిణము చేసి "నా మనసెల్లప్పుడు రామునే ధ్యానించుచుండునేని లోకసాక్షియగు అగ్నిదేవుడు నన్ను కాపాడుగాక!' అని ప్రార్థించి అగ్ని ప్రవేశము చేసినది అగ్ని ఆమెను ఏమియు చేయలేదు

అపుడు శివుడు, బ్రహ్మ, యముడు ఇంద్రుడు, వరుణుడు, కుబేరుడు, మునులు, సిద్ధులు మహర్షులు మొదలగువారు ఆచటికి వచ్చి ఈ ప్రకారము స్తుతించిరి

సర్వదేవతాస్తోత్రము (యుద్ధకాండ 13వ సర్గ)

కర్తాత్వం సర్వలోకానాం సాక్షీవిజ్ఞాన విగ్రహః
వసూనామష్టమోఽపి త్వం రుద్రాణాం శంకరో భవాన్ 4
ఆదికర్తాసి లోకానాం బ్రహ్మాత్వం చతురాననః
అశ్వినౌ ఘ్రాణ భూతౌతే చక్షుషి చంద్రభాస్కరౌ 5

లోకానామాదికర్తాసి. నిత్య ఏకస్సదోదితః
సదాశుద్ధ సదాబుద్ధస్సదా ముక్తో ఒగుణో ఒద్వయః 6
త్వన్మాయా సంవృతానాంత్వం భాసి మానుష విగ్రహః
త్వన్నామస్మరతాంరామసదాభాసి చిదాత్మకః 7
రావణేన హృతం స్థానమస్మాకం తేజసా సహ
త్వయాద్య నిహతో దుష్టః పునః ప్రాప్తం పదంస్వకమ్ 8
ఏవం స్తువత్సు దేవేషు బ్రహ్మ సాక్షాత్పితామహః
అబ్రవీత్ ప్రణతో భూత్వారామం సత్య పదేస్థితమ్ 9

బ్రహ్మకృతరామస్తుతిః (యుద్ధకాండ 13వ సర్గ)

వందేదేవం విష్ణు మశేషం
త్వమద్యాత్మజ్ఞానిభిరన్తర్హృదిభావ్యమ్ 10
హేయాహేయద్వంద్వవిహీనం పరమేకం
సత్తామాత్రం సర్వహృదిస్థందృశిరూపమ్
ప్రాణాపానౌనిశ్చయ బుద్ధ్యాహృదిరుద్ధ్వా
ఛిత్వాసర్వం సంశయబంధం విషయౌఘాన్
పశ్యంతీశంయంగత మోహాయతస్తం
వందేరామం రత్నకిరీటం రవిభాసమ్ 11
మాయాతీతం మాధవమాద్యం జగదాదిం
మానాతీతంమోహవినాశం మునివంద్యమ్
యోగిధ్యేయం యోగవిధానం పరిపూర్ణం
వందేరామం రంజిత లోకం రమణీయమ్ 12
భావాభావప్రత్యయహీనం భవముఖ్యై
ర్యోగాసక్తైరర్చిత పాదాంబుజయుగ్మం
నిత్యం శుద్ధం బుద్ధమనంతం ప్రణవాఖ్యం
వందేరామంవీరమశేషాసురదావమ్ 13

త్వంమేనాదోనాదిత కార్యాఖిలకారీ
మానాతీతో మాధవరూపోఽఖిలదారీ
భక్త్యాగమ్యోభావితరూపోభవహారీ
యోగాభ్యాసైర్భావిత చేతస్సహచారీ 14

త్వామాద్యంతం లోకాతీతానాం పరమీశం
లోకానాం నో లౌకిక మానైరధిగమ్యమ్
భక్తి శ్రద్ధాభావ సమేతైర్భజనీయం
వందేరామం సుందర మిందీవర నీలమ్ 15

కోవాజ్ఞాతుంత్వామతిమానంగతమానం
మాయాసక్తోమాదవ శక్తో మునిమాన్యం
బృందారణ్యేబృందారకబృందంవందే రామం
భవముఖ వంద్యం సుఖకందమ్ 16

నానాశాస్త్రైర్వేద కదంబైః ప్రతిపాద్యం
నిత్యానందం నిర్విషయ జ్ఞానమనాదిమ్
మత్సేవార్థంమానుషభావంప్రతిపన్నం
వందేరామం మరకతవర్ణం మధురేశమ్ 17

శ్రద్ధాయుక్తోయః పరతీమంస్తవమాద్యం
బ్రాహ్మంబ్రహ్మజ్ఞాన విధానం భువిమర్త్యః
రామంశ్యామం కామిత కామప్రదమీశంధ్యాత్వాధ్యాతాపాతక
జాలైర్విగతస్స్యాత్ 18

(4వ శ్లోకం నుండి 18వ శ్లో వరకు తాత్పర్యము)

తా॥ రామా! నీవు సర్వలోకములకు కర్తవు సాక్షివి, విజ్ఞాన స్వరూపుడవు నీవు వసువులలో ఎనిమిదవ వాడవగు ప్రభావసుడవు, నీవు రుద్రులలో శంకరుడవు నీవే లోకములకు ఆదికర్తవు బ్రహ్మవు నీవే అశ్వినీదేవతలు నీకు ఘ్రాణేంద్రియములు చంద్రసూర్యులు నీకు నేత్రములు, లోకములకు ఆద్యంతములు నీవే నీవు నిత్యుడవు అద్వయు

డవు శుద్ధుడవు జ్ఞానస్వరూపుడవు, ముక్తుడవు నిర్గుణుడవు అద్వయుడవు నీవు నీ మాయచే కప్పబడిన వారికి మనుష్యుడుగా కనబడెదవు రామా! నీ నామమును సదాస్మరించువారికి ఎల్లప్పుడు జ్ఞానవిగ్రహుడవుగా తెలియబడెదవు రావణునిచే మాతేజస్సు, మా పదవులు అపహరింపబడినవి ఇపుడా దుష్టుడు వధింపబడెను. గావున మాకు మా స్థానములు మరల లభించినవి, అని (దేవతలు) ప్రార్థించిరి

బ్రహ్మ రామునికి నమస్కరించి ఇట్లు ప్రస్తుతించె –

రామా! నీవు సర్వవ్యాపకుడవు ఆదికారణుడవు ఆత్మ విషయజ్ఞానము కలవారిచేత భావింపదగిన వాడవు సుఖదుఃఖాది ద్వంద్వరహితుడును, ప్రకృతి కతీతుడును, అద్వితీయుడును, సత్తారూపుడును,

సర్వప్రాణహృదయస్థుడును, జ్ఞాన స్వరూపుడును, దేవం = ఆనందరూపుడును, అగు నిన్ను ధ్యానించుచున్నాను అచంచలబుద్ధితో ప్రాణాపానముల హృదయమున నిరోధించి, సందేహ బంధముల ఛేదించి, అజ్ఞానము పోగొట్టుకొనిన సన్న్యాసులు ఎవరిని చూచెదరో అట్టి రత్నకిరీట ధారియు సర్వకాంతియుతుడును అగు రాముని నమస్కరించుచున్నాను, మాయాతీతుడును, ఆద్యుడును, జగత్కారణుడును, కొలతతలకు అందనివాడును అజ్ఞానమును పోగొట్టువాడును, ఋషులచేత నమస్కరింపబడువాడును యోగులచే ధ్యానింపబడువాడును, యోగమును విదించువాడును అంతటానిండియుండువాడును, లోకములనానందింప జేయువాడును, సుందరుడునైన లక్ష్మీపతికి నమస్కారములు అస్తి నాస్తి, జ్ఞానముల రెంటికి విషయముకాని వాడును, యోగుల చేతను శివాదుల చేతను పూజింపబడువాడును కాలత్రయాతీతుడును జ్ఞానరూపుడును, నిర్లేపుడును, అపరిచ్ఛేద్యుడును, ప్రణవమే పేరుగాగలవాడును, శూరుడును ఎల్లరాక్షసులకు దావాగ్నివంటివాడును అగు రాముని ప్రణమిల్లుచున్నాను నీవు నా నాధుడవు సంకల్పించిన సమస్త కార్యములను చేయువాడవు పరిచ్ఛేద్యము నతిక్ర

మించినవాడవు సమస్తమును ధరించినవాడవు భక్తిచేత పొందదగిన వాడవు నీ రూపమును ధ్యానించువారి సంసారమును నశింపజేయు దువు, యోగాభ్యాసముచే పరిశుద్ధమయిన అంతఃకరణము గలవారికి మాత్రము తెలియబడువాడవు లోకములకు తుదియు, మొదలు నీవే లోక ప్రమాణము లయిన ప్రత్యక్ష అనుమానాది చే తెలియబడవు భక్తి శ్రద్ధలుగల సత్పురుషులచే సేవింపదగిన వాడవు. ఇందీవర, నీల సుందర, విగ్రహుడవగు రామా! నీకు నమస్కారములు మాధవా! కొలతలకు అందనివాడవు పోయిన ప్రమాణములు కలవాడవు మును లచే మాత్రము భజింపనలవియైనవాడవు నిన్ను తెలుసుకొనుటకెవరు సమర్థులు? బృందావనమున దేవతలు నిన్ను నమస్కరించెదను

శివాది దేవతలు నిన్ను కొలిచెదరు నీవు ఆనందమునుడవు నీకు నమస్సులు సమస్త శాస్త్రముల చేతను, వేదములచేతను, నీవు ప్రతిపాదింపబడితివి నిత్యుడవు సత్యజ్ఞానానంద స్వరూపుడవు ఆది మధ్యాంతములు లేనివాడవు నా వంటి భక్తులు సేవించు భాగ్యము కలుగుటకై మనుష్యరూపమును ధరించితివి, మరకత వర్ణుడును శత్రుఘ్నునకు మధురానగరాధిపత్యము నొసంగు వాడును అగు నీకు నమస్కరించుచుచున్నాను ఎవడు శ్రద్ధతో శ్యామల వర్ణుడును, కోరిన కొర్కెల నొసంగువాడును, సర్వేశ్వరుడగు రాముని ధ్యానించుచూ బ్రహ్మదేవునిచే చేయబడినదియూ, బ్రహ్మ జ్ఞానము నొసగునదియు, ఉత్తమమగు ని స్తోత్రమును పఠించునో, ఆతడు సమస్త పాతకములచే విముక్తుడగును

అపుడు అగ్ని దేవుడు బ్రహ్మప్రోక్తమగు స్తోత్రమును విని సీతాదేవిని తనబడిలో కూర్చుండబెట్టుకొని రాముని వద్దకు వచ్చి 'ఈ విమల అరుణ కాంతిని తీసుకొనుము ఈమె నీ దేవి జానకి, నేనే రావణవధార్థము మాయా సీతను నిర్మించితిని నా వద్ద వుంచిన ఈ సీత నీ జానకి, రావణుడపహరించినది మా యా సీ త ను. మాయాసీత

నిర్మాణ పుప్రయోజనము తీరిపోయినది అమెమాయమయినది ఈమెను స్వీకరించమని ప్రార్థించెను రాముడు ప్రీతితో సీతను స్వీకరించి అగ్ని దేవుని పూజించెను, అపుడు దేవేంద్రుడు సీతాసమేతుడయిన శ్రీరామునికి చేతులు జోడించి ఈ విధముగా స్తుతించెను

## ఇంద్రకృతరామస్తుతిః

## (యుద్ధకాండ 13వ సర్గ)

ఇంద్రోవాచ -

భజేఽహం సదా రామమిందీవరాభం
భవారణ్యదావానలాభాభిదానమ్
భవానీహృదాభావితానందరూపం
భవాభావహేతుం భవాదిప్రపన్నమ్ 24
సురానీక దుఃఖౌఘనాశైకహేతుం
నరాకారదేహం నిరాకారమీడ్యమ్
పరేశం పరానందరూపంవరేణ్యం హరిం
రామ మీశం భజేభారనాశమ్ 25
ప్రపన్నాఖిలానందదోఽహం ప్రపన్నం
ప్రపన్నార్తి నిశ్శేషనాశాభిధానమ్
తపోయోగయోగీశ భావాభిభావ్యం
కపీశాదిమిత్రం భజేరామమిత్రమ్ 26
సదాభోగభాజాంసుదూరేవిభాన్తం
సదాయోగభాజామదూరేవిభాన్తమ్
చిదానంద కందం సదారాఘవేశం
విదేహాత్మజానంద రూపం ప్రపద్యే 27
మహాయోగమాయావిశేషానుయుక్తో
విభాసీశలీలానరాకారవృత్తిః

త్వదానందలీలాకథాపూర్ణకర్ణాస్సదానంద
రూపాభవంతిహలోకే 28

అహం మానపానాభిమత్తప్రమత్తైన
వేదాఖిలేశాభిమానాభిమానః
ఇదానీం భవత్పాద పద్మప్రసాదా
త్రిలోకాదిపత్యాభిమానోవినష్టః 29

స్ఫురద్రత్న కేయూరహారాభిరామం
ధరాభార భూతాసురానీకదావమ్
శరశ్చంద్రవక్త్రంలసత్పద్మనేత్రం
దురావారపారం భజెరామవేశమ్ 30

సురాదీశ నీలాభ్ర నీలాంగకాంతిం
విరాధాది రక్షోవధాల్లోకశాంతిమ్
కిరీటాది శోభం, పురారాతిలాభం
భజేరామచంద్రం రఘూణామదీశమ్ 31

లసచ్చంద్రకోటిప్రకాశాదిపీఠే
సమాసీనమంకే సమాదాయ సీతాం
స్ఫురద్హేమవర్ణాం తటిత్పుంజభాసాం
భజెరామచంద్రం నివృత్తార్తి తంద్రమ్ 32

(శ్లో॥ 24 నుంచి 32 వరకు తాత్పర్యము)

తా॥ నల్ల కలువ కాంతి గలవాడును, సంసారారణ్యమునకు దావానలమను పేరు పొందినవాడును, పార్వతీదేవిచే హృదయమున ధ్యానింపబడువాడును, సంసారము నశింపబడుటకు ధ్యానింపబడు వాడును, ఆనందస్వరూపుడును, శివాదులచే సేవింపబడు రాముని నేనెల్లప్పుడును సేవించెదను, సురానీకము యొక్క దుఃఖ నాశమునకు కారణుడును, మానవరూపుడును, పొగడదగినవాడును, గొప్పవాడైన బ్రహ్మకుప్రభువును, పరమానందరూపుడును, సర్వలోకనియామకుడును

భూ భారము ను పోగొట్టువాడును, హరియును అగు రాముని సేవించెదను శరణాగతులకు పరమానందము నిచ్చువాడును, భక్తులచే పొందబడిన వాడును, భక్తుల సమస్త దుఃఖముల హరించునట్టి నామముగలవాడును, తాపసుల హృదయమందు ధ్యానింపబడువాడును, సుగ్రీవ, విభీషణా దులకు సూర్యుని వంటి వాడును, అగు రాముని సేవించెదను విషయ లోలురకు పొందనలవిగాని వాడును, యోగులకు సులభుడును, జ్ఞాన స్వరూపుడును, సమస్తానందములకు మూలమయినవాడును సీతాదేవి హృదయమున కానందజనకమయిన దివ్యమంగళ విగ్రహముగలవాడును అగు శ్రీరాముని నేనెల్లప్పుడును సేవించెదను రామా! నీ మహమాయా గుణ సంబందముచే నిట్లు మానవరూపమును, మానవచేష్టలు కలిగి నట్లు తోచుచున్నావు ఆనందజనకములయిన నీ కదలను వినువారు అంతఃకరణ శుద్ధి నొంది, ఆత్మ జ్ఞానము పొందినవారై సచ్చిదానంద బ్రహ్మరూపులగుదురు, నేను అహంకారమనే కల్లుత్రాగి యేమియు తెలి యని వాడనై ముల్లోకనాథుడనే అభిమానము కలిగియుంటిని కాన నిన్ను తెలియనైతిని ఇప్పుడు నీ పాదపద్మముల అనుగ్రహమువల్ల నా అభిమానము నశించినది, ఉత్తమములగు రత్నముల బాహుపురులును' హారములను ధరించినవాడును భూమికి భారములయిన సర్వరాక్షసులను సంహరించినవాడును, శరత్కాల చంద్రుని వంటి మోముగలవాడును, భక్తులు కానివారికి పొందశక్యముకాని వాడును అగు రాముని భజించె దను ఇంద్రనీలమణివలెను, మేఘమువలెను నీలవర్ణమయిన మేను కలవాడును, విరాదాది రాక్షసులచంపి లోకములకు శాంతి కూర్చిన వాడును, కిరీటదారియు శివునిచే ఉపాసించబడువాడును, అగు రఘు నాథుడగు రామచంద్రుని భజించెదను కోటిచంద్ర ప్రకాశముతో వెలుగు చున్న సింహాసనమందు, బంగారువంటి మేనుగలదియు, మెరుపుల సమూహమువలె ప్రకాశించుచున్నదియు నగు సీతను అంకమునందుం చుకొని కూర్చుండినవాడును, దుఃఖము, సోమరితనము మొదలగు సమస్త దోషములు లేని పరమానంద స్వరూపుడగు రామచంద్రుని సేవించెదను.

శ్రీరామ చంద్రుని కోరికమేరకు ఇంద్రుడు అమృతవర్షమును కురిపించెను యుద్ధమున మరణించిన వానరులందరు సజీవులయిరి విభీషణుడు వానరులందరినీ సన్మానించి, పూజించెను, విభీషణుడు పుష్పక విమానమును తెచ్చెను శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణ సమేతుడై విభీషణ, సుగ్రీవ, జాంబవంత హనుమదాదులతో ఆ పుష్పకము నెక్కి అయోధ్యాదిక్కునకు ఆకాశమున ప్రయాణమాయెను,

దారిలో సీతాదేవికి ఆయా ప్రదేశముల చూపుచూ విశేషముల చెప్పచూ పోవుచుండెను ఇంతలో విమానము భరద్వాజాశ్రమమునకు వచ్చినది రాముడు విమానము దిగి ఆ మహర్షికి నమస్కరించి, భర తుని క్షేమసమాచారములు, అయోధ్యానగర విశేషములను తెలుసుకొని సంతసించెను భరద్వాజుడు శ్రీరాము నిట్లు స్తుతించెను.

భరద్వాజకృతరామస్తుతిః

(యుద్ధకాండ 14వ సర్గ)

త్వం బ్రహ్మపరమం సాక్షాదాది మధ్యాంత వర్జితః
త్వమగ్రే సలిలం సృష్ట్వా తత్ర సుప్తోఽపి భూతకృత్ 21
నారాయణోఽసి విశ్వాత్మన్ నరాణామంతరాత్మకః
త్వన్నాభి కమలోత్పన్నో బ్రహ్మలోక పితామహః 22
అతస్త్వం జగతామీశస్సర్వలోక నమస్కృతః
త్వం విష్ణుర్జానకీలక్ష్మీ శేషోఽయంలక్ష్మణాభిదః 23
ఆత్మనాసృజసీదం త్వమాత్మన్యేవాత్మ మాయయా
నసజ్జసే నభోవత్త్వం చిచ్ఛక్త్యాసర్వసాక్షికః 24
బహిరంతశ్చభూతానాం త్వమేవరఘునందన
పూర్ణోఽపి మూఢదృష్టీనాం విచ్ఛిన్న ఇవలక్ష్యసే 25
జగత్త్వం జగదాధారస్త్వమేవ పరిపాలకః
త్వమేవసర్వభూతానాం భోక్తాభోజ్యం జగత్పతే 26

దృశ్యతే శ్రూయతే యద్యత్స్మర్యతేవా రఘూత్తమ
త్వమేవసర్వమఖిలం త్వద్వినాన్యన్నకించన 27
మాయాసృజతిలోకాంశ్చ స్వగుణైరహమాదిభిః
త్వచ్ఛక్తి ప్రేరితారామ తస్మాత్త్వయ్యుపచర్యతే 28
యదా చుంబక సాన్నిధ్యాచ్చలంత్యేవాయ ఆదయః
జడాతయా త్వయాదృష్టా మాయాసృజతివై జగత్ 29
దేహద్వయ మదేహస్య తవ విశ్వంచిరకిపాః
విరాట్ స్థూలం శరీరంతే సూక్ష్మం సూత్రముదాహృతమ్ 30
విరాజస్సంభవంత్యేతే అవతారాస్సహస్రశః
కార్యాంతే ప్రవిశన్త్యేవ విరాజం రఘునందన 31
అవతార కథాంలోకే యేగాయన్తి గృణంతిచ
అనన్య మనసోముక్తిస్తే షామేవరఘూత్తమ 32
త్వంబ్రహ్మణాపురాభూమేర్భారహారాయ రాఘవ
ప్రార్థితస్తపసాతుష్టస్త్వం జాతోఽసి రఘుకులే 33
దేవకార్యమశేషేణ కృతన్తే రామ దుష్కరమ్
బహువర్ష సహస్రాణి మానుషం దేహమాశ్రితః 34
కుర్వన్ దుష్కర కర్మాణి లోకద్వయ హితాయచ
పాపహారిణిభువనం యశసాపూర యిష్యసి 35
ప్రార్థయామి జగన్నాథ పవిత్రం కురుమే గృహమ్
స్థిత్వాఽర్య భుక్త్వాసబలశ్శ్వో గమిష్యసి పత్తనమ్ 36

(శ్లో॥ 21 నుంచి 36 వరకు తాత్పర్యము)

తా॥ నీవు సాక్షాత్పరబ్రహ్మమవు, ఆదిమధ్యాంతరహితుడవు, నీవే భూతముల సృజించు వాడవై, జలమును సృజించి అందు నిదురించితివి అందుచే నారములు = జలములు అయనము = స్థానము కలవాడవగుటచే నారాయణుడవైతివి సర్వ స్వరూపుడవు మనుష్యుల కంతరాత్మవు పితామహు డగు బ్రహ్మ నీ నాభి కమలమందు పుట్టెను

ఇందుచే నీవు జగదీశ్వరుడవు సర్వలోకములచే నమస్కరింపబడిన వాడవు నీవు విష్ణుడవు సీత లక్ష్మీదేవి ఈ లక్ష్మణుడు ఆదిశేషుడు. నీవు నీయందే. నీ మాయచే ఈ ప్రపంచములు సృజించుచున్నావు అయినను నీవు జ్ఞాన స్వరూపమున సమస్తమునకు సాక్షివై ఆకాశము వలె అంటకుందువు రఘునందనా! భూతముల వెలుపలను లోపలను నీవు నిండియున్నవాడయినను మూఢబుద్ధులకు పరిచ్ఛిన్నునివలె కన బడదవు నీవే జగత్తువు నీవే ఈ జగత్తున కాధారమవు నీవే ప్రపంచ పాలకుడవు జగత్పతీ! సమస్త భూతములలోను భుజించువాడవును భుజింపబడు అన్నమును నీవే రఘూత్తమా! ఏదేది చూడబడునో వినబడునో, తలంపబడునో, అదంతయు నీవే నీకన్న నితరమేదియు లేదు. రామా! మాయ నీ శక్తిచే ప్రేరేపింపబడినది అహంకారము మొదలగు గుణములచే లోకముల సృజించుచున్నది అందుచే సృష్టృ త్వము నీయందా రోపింపబడుచున్నదీ ఎట్లు సూదంటురాయి సాన్ని ధ్యమునఇనుమూ మొదలగునవి చలించునో అట్లు జడమయ్యూను మాయ నీచే చూడబడినదై జగమును పుట్టించుచున్నది గేహములేనివాడ వయ్యూ ను ప్రపంచమును రక్షింపదలచిన నీకు రెండుదేహములు కల్గినవినీ స్థూల దేహము విరాట్టు సూక్ష్మ దేహము సూత్రాత్మ = హిరణ్య గర్భుడు. రఘునందనా! నీ విరాడ్దేహము నుండ యీ అవతారములు వేనవేలు పట్టుచున్నవి కార్యాంతమున విరాడ్దేహమునే ప్రవేశించుచున్నవి లోక మున ఎవరు యేకాగ్రమయిన మనసుతో నీయవతారగాథను గానము చేయుదురో, చేప్పుదురో, వారలకు మాత్రమే ముక్తి కలుగును రాఘవా! మున్ను నీవు భూభారమును బాపుటకై బ్రహ్మచే ప్రార్థింపబడితివి. అతని తపస్సుకు సంతోషించిన వాడవై రఘువంశమున జన్మించితివి. రామా! అనన్యసాధ్యమయిన దేవకార్యము నిశ్శేషముగా నీవు చేసితివి ఇక అనేకవేల ఏండ్లు మానవశరీరము కలిగినవాడవై దేవ, భూలోకముల రెంటికీ మేలు చేయుటకై పాపహరములును యితరులకు దుష్కరము లును అగు కార్యముల చేయుచు, నీ కీర్తిచే లోకమును నింపింపగలవు.

జగన్నాదా! దయచేసి నా గృహమును పావనమొనర్చుము, సైన్యములతో కూడిన వారపై నేడువుండి రేపు రాజదానికి పొమ్ము" అని భరద్వాజుడు ప్రార్ధించెను

ఆ దినము వారందరు భరద్వాజాశ్రమముననే గడిపిరి. రాముడు హనుమంతునితో "నీవయోధ్యకు పోయి అచటి ప్రజల క్షేమమును నంది గ్రామమునకు పోయి భరతునితోను, శృంగిబేరపురమున గుహునితోను, నా రాకను గూర్చి చెప్పుమనెను వెంటనే హనుమంతుడు వాయు వేగమున పోయి వారికి రామాగమన వార్తను తెలియజెప్పి తిరిగి వచ్చెను అందరూ పరమానందభరితులయిరి భరతుని ఆజ్ఞ ప్రకారము అయోధ్యాపురవాసులు చతురంగబలసమేతులై రామదర్శనార్ధము వచ్చిరి భరతుడు సీతారాములకు నమస్కరించెను, రాముడు కౌసల్యకు ప్రణమిల్లెను భరతుడు పాదుకలను రాముని పాదములకు తొడిగెను రాజ్యమును రామున కప్పగించెను, వారందరినీ పుష్పకములో కూర్చుంబెట్టుకోని, భరతుని ఆశ్రమమునకు పోయెను పుష్పకమును కుబేరుని వద్దకు పంపివేసెను రాముడు భరతుని వలన రాజ్యమును ప్రతిగ్రహించి స్నానమాచరించి, ఉత్తమ వస్త్రములను ధరించెను భరతుడు రామలక్ష్మణులను ఆభరణములచే అలంకరించెను కౌసల్య సుమిత్ర కైకేయి, సీతను చక్కగా అలంకరించిరి, సుమంత్రుడు రథమును తెచ్చెను సుగ్రీవ, అంగద, మారుతి విభీషణాదులు రథ గజాదుల నెక్కి ముందుగనుచుండగా, భరతుడు సారథ్యము చేయగా, శత్రుఘ్నుడు శ్వేతచత్రమును పట్టుకొనగా, లక్ష్మణ విభీషణులు చామరముల వీనగా, సీతారాములు అయోధ్యను ప్రవేశించిరి

నాలుగు సముద్రజలములను జాంబవంత, హనుమంత అంగద సుషేణులు తెచ్చిరి సీతాసమేతముగా మణిమయసింహాసనమున కూర్చుండబెట్టి వసిష్ట వాల్మీకి వామదేవ జాబాలి గౌతమాది మహర్షులు పవిత్ర సుగంధ జలములతో వారికి అభిషేకము గావించిరి

శత్రుఘ్నుడు శ్వేత చత్రము పట్టెను సుగ్రీవుడు, విబీషణుడు వింజామరలు వీచిరి ఇంద్ర ప్రేరితుడై వాయుదేవుడు రామునికి సువర్ణ మాల నిచ్చెను దేవేంద్రుడు మణిమయహా ము నిచ్చెను దేవగంధర్వులుపాడిరి అప్సరసలు నృత్యము చేసిరి ఆకా ము నుండి పుష్ప వర్షము కురిసెను అవుడు పార్వతీ సమేతుడైన శివుడు ఈ విదముగ స్తుతించెను

శివకృత రామస్తోత్రము

(యుద్ధకాం 15 వ సర్గ)

శ్రీ మహాదేవ ఉవాచ –

నమోస్తు రామాయ సశక్తికాయ
నీలోత్పల శ్యామల కోమలాయ
కిరీట హారాంగద భూషణాయ
సింహాసనస్థాయ మహాప్రభాయ 51
త్వమాదిమధ్యాన్త విహీన ఏక
సృజ స్యవస్యత్సిచ లోకజాతం
స్వమాయ యాతేన నలిప్యసెత్యం
యత్స్వేసుఖేఽజస్రరతోఽనవద్యం 52
లీలాం విధత్సేగుణ సంవృతస్త్వం
ప్రపన్నభక్తాను విధన హేతోః
నానావతారైస్సురమానుషాద్యైః
ప్రతీయసేజ్ఞానిభిరేవ నిత్యమ్ 53
స్వాంశేనలోకం సకల విధాయతం
బిభర్షిచత్వం తదదహ ఫణీశ్వరః
ఉపర్యదో భాన్వని లోడు పావదీ
ప్రవర్ష రూపోఽవసినై కథా జగత్ 54
త్వమిహ దేహ భృతాం శిఖి రూపః
పచసి భుక్త మశేష మజస్రం

పవన పంచక రూప సహా యెజ
గదఖండ మనేన బిభర్షి 55
చంద్ర సూర్య శిఖిమద్యగతం
యత్తేజ ఈశచి దశేష తనూనామ్
ప్రాభవత్త నుభృతామిహధైర్యం
శౌర్యమాయు రఖిలం తవసత్త్వమ్ 56
త్వంవిరించి శివవిష్ణు విబేదాత్కాలకర్మశశి సూర్యవిభాగాత్
విదినాం పృదగివేశ విబాసి బ్రహ్మ నిశ్చితమనన్యదైహికమ్ 57
మత్స్యాదిరూపేణ యథాత్వమేక
శ్రుతౌపురాణేషుచలోకసిద్ధః
తదైవ సర్వం సదసద్విభాగస్త్వమేవ
నాన్యద్భవతో విభాతి 58
యద్యత్సముత్పన్న మనంత సృష్టా
ఉత్పత్స్యతే యశ్చభవత్సయిచ్ఛ
నదృశ్యతేస్థావరజంగమాపి
త్వయావినాఽతః పరతః పరస్త్వమ్ 59
తత్త్వం నజానంతి పరమాత్మనస్తే
జనాస్సమ స్తాస్తవమాయయాఽతః
త్వద్భక్తి సేవామల మానసానాం
విభాతితత్త్వం పరమేకమైశమ్ 60
బ్రహ్మాదయస్తే నవిదుస్స్వరూపం
చిదాత్మతత్త్వం బహిరర్థభావాః
తతోబుధస్త్వామిదమేవరూపం
భక్త్యాభజన్ముక్తి ముపైతిదుఃఖః 61
అహంభవన్నామగృణన్కృతార్థో
వసామి కాశ్యామనిశం భవాన్యా
ముమూర్షమాణస్య విముక్తయేఽహందిశామి
మంత్రం తవరామనామ 62

ఇమంస్తవం నిత్యమనన్యభక్త్యాశృణ్వంతి
గాయంతి లిఖంతియేవై
తేసర్వసౌఖ్యం పరమంగలబ్ధ్వా
భవత్పదం యాన్తు భవత్ప్రసాదాత్ 63

(శ్లో 51 నుండి 63 వరకు తాత్పర్యము)

తా॥ నల్ల కలువరంగుగల కిరీట హారాంగద బాహువులు కలవాడును మాయాశక్తియగు సీతతో సింహాసన గతుడై మహాతేజస్సుతో వెలుగుచున్న రామునకు నమస్కారము నీవు ఆదిమధ్యాంతములు లేని వాడవు, అద్వితియుడవు మాయచే సృష్టి స్థితి లయములు చేయుదువు అయినను నీవెల్లప్పుడూ ఆత్మానందమున తేలుచు నిర్దోషుడవై యుందువు ఆ కర్మములు నిన్నంటవు, మాయాగుణములతో కూడినవాడవై భక్తుల కుపకారము చేయు నిమిత్తమై దేవ మనుష్యరూపములగు నానావతార రూపముల నెత్తి లీలలు చేయుచుందువు జ్ఞానులు మాత్రమే నిన్ను తెలియగలరు నీవు నీ యంశచేత సమస్త ప్రపంచమును నిర్మించి దాని. క్రిందుగా ఆదిశేషుడవై మోయుచున్నావు సూర్యుడు వాయువు చంద్రుడు ఓషధులు, మేఘము మొదలగు రూపముల అనేక విధము లుగ రక్షించుచున్నావు నీవీలోకమున జఠరాగ్ని రూపుడవై, పంచప్రాణ ముల సహాయముతో ప్రాణులచే భక్షింపబడిన అన్నమును ఎల్లప్పుడు పక్వము చేయుచున్నావు అటుల సమస్త ప్రపంచమును పోషించు చున్నావు ఈశా! చంద్రుని యొక్కయు, సూర్యునియొక్కయు, అగ్ని యొక్కయు మధ్యనున్న తేజస్సేది కలదో సమస్త శరీరములయొక్క చైతన్యమేది కలదో, యీ లోకమందు ప్రాణులయొక్క ధైర్యము పరాక్రమము, బ్రతుకును ఎది కలదో, అది సమస్తమును నీయొక్క సత్తయే స్వామీ! నీవు శివ, విష్ణు, బ్రహ్మలను బేదము వల్లను, కాలము కర్మము చంద్రుడు, సూర్యుడను భేదము వలనను, వాదముచేయు వారలకు వేర్వేరైన వానివలె తోచుచున్నావు

ఈ విషయమందు తనకన్న వేరేదియు లేదనియు, అద్వితీయమయిన నివేయనుట సత్యము మత్స్యాది రూపమున దశావతారముల నెత్తితివని పురాణములు చెప్పుచున్నవి అట్లే సత్తు అసత్తు అను ప్రపంచము నీవే నికన్న ఇతర మేదియు లేదు అనంతప్రపంచమందు ఏదేది పుట్టినదో, పుట్టగలదో, స్థావరజంగమాదులందు ఏదియును నికన్న వేరుకాదు కావున నీవు ప్రకృతి కన్నను జీవుని కన్నను పరుడవు.

జనులందరూ నీయొక్క మాయచేత పరమాత్మయగు నియొక్క పరమార్థ రూపమును తెలియరు నీ భక్తుల సేవించువారు మాత్రము నిర్మల మనస్కులు మాత్రము, నీ పరమాత్మ రూపమును తెలియగలరు బ్రహ్మాదులు బాహ్యవిషయములయందు మనస్సుగలవారై నీ స్వరూపమైన జ్ఞానస్వరూపమైన ఆత్మ తత్త్వమును ఎరుగరు అందువల్ల అజ్ఞాని ఈ రూపమునే ధ్యానించి నిన్ను భక్తితో సేవించి దుఃఖరహితుడై ముక్తిని పొందుచున్నాడు నేను నీ నామమును స్మరించుచూ భవానితో కూడి కృతార్థుడనై కాశీపట్టణమున నివసించుచున్నాను అచట మరణించువానికి మోక్షప్రాప్తికై రామనామ మంత్రమునుపదేశించు చున్నాను ఈ స్తోత్రము నెవరు ఏకాగ్ర భక్తితో ఎల్లప్పుడూ శ్రవణము చేయుదురో గానము సేయుదురో! వ్రాయుదురో, వారలు నీ అనుగ్రహము వలన సర్వసౌఖ్యముల ననుభవించి, అంతమున వైకుంఠము ను పొందెదరు గాక !

లోక కంటకులయిన రాక్షసుల సంహరించి, భూభారమును తొలగించినందులకు బ్రహ్మాది దేవతలు రాముని స్తుతించి రామునిచే అభినందింపబడి రామధ్యాన తత్పరులై తమతమ నెలవులకు పోయిరి,

రాముడు పట్టాభిషేకానంతరము అర్హులయిన వారందరికీ విరివిగ బహుమతుల నిచ్చెను అంగదునకు, సుగ్రీవునికి, మణిహారము, బాహుపురుల నిచ్చెను చంద్రకోటి ప్రభలుకల హారమును సీతాదేవికిచ్చెను ఆమె రాముని ఇంగితమెరిగి దానిని హనుమకిచ్చెను, రాముడు

మారుతిని ఏదేని వరము కోరుకోమనెను అపుడు ఆంజనేయుడు 'రామ చంద్రా! ఈ ప్రపంచమున నీ పేరెంత కాలము నిలుచునో, అంత కాలం నా దేహముండుగాక అని యడిగెను అపుడు సీత హనుమతో "ఓ మారుతీ! నీవెక్కడ వుంటావో అచటికి సమస్త భోగములు నీ వద్దకు వచ్చును." అని చెప్పెను ఆంజనేయుడు తపస్సు చేసుకొనుటకు హిమవత్పర్వతమునకు పోయెను రాముడు గుహుని సత్కరించెను సుగ్రీవ, విభీషణాదులందరు తమ తమ నెలవులకు పోయిరి, లక్ష్మణునకు ఇష్టము లేకపోయినను రాముడు సౌమిత్రిని యువరాజుగా చేసెను

రామరాజ్యములో యెవరికినీ, ఏ విధమయిన దుఃఖము లేదు. మృగ బాధ, రోగ, మృత్యు భయములు లేవు. సకాలవర్షములుండెడివి ప్రజలు ధర్మవర్తనులైరి, రాముడు బహుకాలము రాజ్యము చేసెను మహాదేవుడగు శివుడు రాముని వేదప్రతిపాదిత బ్రహ్మమని తెలిసికొని ఈ అధ్యాత్మ రామాయణమును పార్వతికి చెప్పెను దీనిని ఎవరు ఏకాగ్రతతో వినెదరో, ఆనందముగా పఠింతురో, వారికి సమస్త కోర్కెలు తీరును పాపములు నశించును

## ఉత్తర కాండ

జయతి రఘువంశతిలకః కౌసల్యాహృదయ నందనో రామః
దశవదన నిధనకారీ, దాశరథిః పుండరీకాక్షః

పట్టాభిషేకానంతరము శ్రీరాముడేమి చేసెనో వివరింపుమన్ని పార్వతీదేవి పరమేశ్వరుని ప్రార్థించింది ''రాముడు సనాతన పరబ్రహ్మము కదా! తిరిగి తన స్వస్థితినెలాపొందాడో దానిని చెప్పి నాకు తృప్తి కలిగించండి" అని కోరగా శంకరుడు సమాధానాన్ని చెప్ప సాగాడు

పట్టాభిషేకానంతరము శ్రీరామునభినందించుటకై విశ్వా

మిత్రుడు అసితుడు, కణ్వుడు దుర్వాసుడు, భృగువు అంగిరసుడు, వామదేవుడు, అత్రి అగస్త్యాది ఋషులు అయోధ్యకు వచ్చిరి వారి నందరినీ రాముడు తగురీతిని సత్కరించెను వారు సుఖాసీనులైరి వారు రాముని పరాక్రమమును మిక్కిలి కొనియాడిరి రావణ, కుంభ కర్ణాదులను వధించుట ఒక ఎత్తు ఇంద్రజిత్తును వధించుట ఒక ఎత్తు ఇది దుర్ఘటమయిన కార్యము అని మునులు శ్లాఘించిరి." వారిని యుద్ధంలో అంతమొందించి మాకు సుఖశాంతులు కల్పించిన జగన్నా థుడవని, కీర్తించిరి వారి మాటలకు రాముడాశ్చర్యపడి ఋషివర్యు లారా! రావణ, కుంభకర్ణులు ముల్లోకములను గడగడలాడించినవారు వారికన్న ఇంద్రజిత్తెట్లు మిన్న అయినవాడు? మీరు తెలపీయండి – అని ప్రశ్నించెను

అపుడు అగస్త్య మహాముని రావణ, కుంభకర్ణుల జన్మ కర్మములనీవిధముగా చెప్పెను,

పూర్వం కృతయుగంలో బ్రహ్మకు పులస్త్యుడను పుత్రుడుం డెను. ఆతడు మహావిద్వాంసుడు బుద్ధిమంతుడు ఆ మునివర్యుడు మేరు పర్వత చరియలలో నున్న తృణబిందువు యొక్క ఆశ్రమ ములో చేరి తపమొనరించు చుండెడివాడు అచటికి దేవ గంధర్వకన్య లు నృత్య నాట్య సంగీత వినోదములతో నుండెడివారు అది ఆయన కు తపోభంగము కలిగించుచుండిరి ఒకనాడు పులస్త్యుడు వారితో "మిలో యెవరు నాకంట బడెదరో వారు గర్భిణు లగుదురు" అని హెచ్చరించెను అప్పటి నుండి వారెవరుగాని ఆయన వద్దకు వచ్చెడి వారు కాదు కానీ తృణ బిందువు యొక్క కుమార్తెకు ఈవిషయము తెలియక, ఆయన ముందు తిరుగుచుండెడిది ఆమె గర్భవతి యైనది అది తెలిసిన ఆమె తండ్రి యోగ దృష్టితో సర్వమును తెలుసుకొని ఆమెను పులస్త్యుని కిచ్చి వివాహము చేసెను ఆమెకూడా పతిని సేవిం చు చుండెడిది, వారికి విశ్రవసుడను పుత్రుడు జన్మించెను విశ్రవసుని

సుగుణములను మెచ్చుకొని భరద్వాజ మహర్షి తనకుమార్తెను ఆయన కిచ్చి వివాహము చేసెను వారికి కుబేరుడు జన్మించెను కుబేరుని చూచి బ్రహ్మమెచ్చుకొనెను కుబేరుడు తీవ్రతప మొనరించెను వాని తపస్సునకు మెచ్చి బ్రహ్మ కుబేరునికి ధనాది పత్యము, పుష్పక విమానమును యిచ్చెను కుబేరుడు తన తండ్రి వద్దకువచ్చి తనకు అనువగు నివాసస్థానమును చూపవలసినదిగా కోరెను పూర్వం దేవశిల్పి రాక్షసులకోసం నిర్మించిన లంకానగరము నిర్మానుష్యము గా నున్నది విష్ణు వు వలని భయముచే వారు పాతాళమునకు పోయిరి లంకమహా సుందర మైన నగరము నీవక్కడ వుండుమని విశ్రవసుడు కుబేరునికి చెప్పెను కుబేరుడక్కడ చాలాకాలము నివసించెను.

ఒకనాడు సుమాలి అను రాక్షసుడు మహా రూపసియైన తనకూతురు కైకసిని వెంటబెట్టుకొని పాతాళమునుండి లంకకు వచ్చెను కుబేరుని బోగ భాగ్యములను చూచి ఓర్వలేక పోయెను. తనతోటి రాక్షసుల క్షేమమునకు కోరి, విశ్రవసువు వద్దకు పంపెను. సంతానము కొరకు వచ్చిన ఆకన్యను విశ్రవసు డనుగ్రహించెను. అసుర సంధ్య యగుటచే అసురూలు పుట్టుదురని ఆమెకు చెప్పెను ఐతే మూడవవాడు మాత్రము శ్రీరామ భక్తిగల పరమభాగవతోత్తముడుగా జన్మించును. అని చెప్పిన తర్వాత ఆమె అంగీకరించెను వారికి పదితలలతోను. ఇరువది చెతులతోను వున్న రావణుడు. పర్వతాకారుడగు కుంభకర్ణుడు జన్మించిరి పిమ్మట శూర్పణఖ అను అమ్మాయి జన్మించెను. తదుపరి విభీషణుడు పుట్టెను. విభీషణుడు మహాసాత్త్వికుడు కుంభకర్ణుడు మహా భయంకరుడు రావణుడు మహాబలవంతుడు ముల్లోకములను పీడించి తాను ఆనందించే వాడు. రామా! నీవు సర్వాంతర్యామివి సర్వజ్ఞుడవు. లీలమానుష విగ్రహుడవు. మాయా తీతుడవు. నేను అజ్ఞుడను. అయినను నీయనుగ్రహము వల్ల నేను యింతవాడినైతిని. అని అగస్త్యుడు విన్నవించు కొనగా. రాముడు చిరునవ్వుతో" మహర్షీ! ఈజగమంతయు నాస్వరూపమే ఈలోకమంతయు మాయామయం నానామ సంకీర్తన సర్వ పాపముల హరించును" అనిఉపదేశించెను.

అగస్త్యుడు రావణాదుల వృత్తాంతమును చెప్పుట సాగించెను.

ఒకప్పుడు కుబేరుడు తనతండ్రిని చూచుటకై వచ్చెను. కైకసి కుబేరుని దర్పాన్ని భోగాన్ని చూచి అసూయ చెంది రావణుని వద్దకు పోయి "కుబెరుని కన్న నీవు గొప్ప వాడవు కమ్ము" అని రెచ్చగొట్టెను రావణుడు తల్లిని ఓదార్చి తనతమ్ముళలతో సహా గోకర్ణ క్షేత్రమునకు వచ్చి ఘోరతపమాచరించెను తమ్ముళ్లు కూడా తపస్సు చేసిరి రావణుడు వేయిసంవత్సరముల కొకతల వంతున అగ్నిలోపడ వేయుచూ యజ్ఞము చేసెను తొమ్మిది తలలు పోయినవి తుదకు బ్రహ్మ ప్రత్యక్షమై వరములు కోరుకొమ్మనెను "నాకు అమరత్వము కావాలి నర వానరుల వల్ల నాకెమియు భయము లేదు మిగతా వారివల్ల నాకు చావురాకూడదు' అనిరావణుడు కోరు కొనెను అందుకు బ్రహ్మ వరము లిచ్చివాని తలలను యెప్పటి లాగుండు నట్లు చేసెను అపుడు సరస్వతీదేవి కుంభకర్ణునిలో ప్రవేశించి నందున వాడు ఆరునెలలు నిద్ర, ఒకరోజు భోజనము కోరుకొనెను దానినీ బ్రహ్మ ఇచ్చెను, విబీషణుడు ధర్మపరాయణత్వమును కోరుకొనినందున వాడు కోరక పోయినను అమరత్వాన్ని బ్రహ్మ ప్రసాదించెను

తనమనుమల వరములను తెలుసుకొని సుమాలి తో!3 రాక్షసుల తో పాతాళము నుండీ బైటికి వచ్చి అందరూ కలసి లంకాపట్టణమునకు వచ్చిరి ప్రహస్తుని దూతగా బంపి కుబేరుని లంకనుండి తరీమి లంకను స్వాదీన పరచుకొనిరి కుబేరుడు తన తండ్రితో తన దురవస్థను చెప్పుకొనెను అందుల కాయన దుష్టులకు దూరముగా నుండుట మంచిదని సలహా చెప్పెను కుబేరుడు శివుని గూర్చి తపస్సుచేసి ఆయన స్నేహమును పొంది, అలకాపురిలో స్థిరపడెను,

రావణుడు తన సోదరి శూర్పణఖను మహామాయావి యైన విద్యుజ్జిహ్వుడను రాక్షసునకిచ్చి వివాహము చేసెను మయుడు మహాసుందరి యైన తనకుమార్తె మండొదరిని రావణునికిచ్చి వివాహముచేసెను అల్లుడికి తనవద్ద యున్న శక్తి అనే ఆయుధమును కూడాయిచ్చెను

'వృత్రజాల' యను కన్యను కుంభకర్ణుడు పెండ్లిచేసు కొనెను అందగత్తె, ధర్మజ్ఞానముగల 'సురమ' ను విభీషణుని కిచ్చి శైలూషుడు అను గంధర్వుడు వివాహము చేసెను మండోదరి మేఘనాధునికి జన్మనిచ్చినది వాడు పుట్టుతూనే మేఘము వలె గర్జించెను రావణుడు ఋషులను, కిన్నరులను దానవులను దేవతాకాంతలను హింసించెడివాడు ఈఅధర్మ ప్రవర్తన మంచిదికాదని కుబేరుడు రావణునికి రాయబారము పంపెను రావణుడు కోపోద్రిక్తుడై కుబేరునిపై దండెత్తి పుష్పకవిమానమును దొంగలించి తెచ్చుకొనెను యమ,వరుణులను ఓడించెను రావణుడు ఇంద్రునిపైకి దండెత్తెను ఇంద్రుడు రావణుని పట్టి బంధించెను అవార్త విని ఇంద్రజిత్తు స్వర్గముపై దండెత్తి, ఇంద్రుని ఓడించి, తండ్రిని విడిపించి ఇంద్రునె బంధించెను అవార్త బ్రహ్మ తెలుసుకోని, ఇంద్రజిత్తుకు పెక్కు వరాల నిచ్చి, ఇంద్రునివిడిపించి, అతనిని స్వర్గలోకానికి పంపి, తాను సత్య లోకమునకు పోయెను రావణుడు దిక్పాలుర జయించి కైలాస పర్వతము నెత్తెను అందులకు నందీశ్వరుడు కోపించి నర, వానరులచే నశించెదవనిశపించెను, రావణుడు ఆశాపమును లెక్కచేయ లేదు తర్వాత కార్తవీర్యార్జునుని పైకి యుద్ధమునకు పోయెను, కాని ఓడిపోయి అతనికి బందీ అయెను పులస్త్యుడదివిని కార్తవీర్యార్జునుని వేడుకొని విడిపించుకొని వచ్చెను పిమ్మట వాలిని జయించవలనని కిష్కిందపై దండెత్తెను

వాలి వీని ఇరువది చేతులను వంచి తన చంకలో ఇరికించుకొని నాలుగు సముద్రములలో ముంచి వాని మదమణచెను వాలికి రావణుడు లొంగిపోయి సంధి చేసుకోనెను అప్పటినుండి రావణుడు తాను జయించిన రాజ్యము లన్నింటిటినీ తనపాలన కిందకు తెచ్చుకొనెను అట్టి రావణ, కుంభకర్ణులను రామా! నీవు వధించితివి లక్ష్మణుడు ఇంద్రజిత్తును వధించెను అని శ్రీరామునికి చెప్పి అగస్త్యుడు ఈవిధముగా శ్రీరాముని స్తుతించెను

## అగస్త్య ఉవాచ – అగస్త్యోపదేశము

భవన్నారాయణః స్సాక్షాజ్జగతామాది కృద్విభుః
తత్స్వరూప మిదంసర్వం జగత్ స్థావర జంగమమ్ 63
త్వన్నాభికమలోత్పన్నో బ్రహ్మాలోక పితామహః
అగ్నిస్తేముఖతో జాతో వాచాసహ రఘూత్తమ 64
బాహూభ్యాం లోక పాలాఘా చక్షుభ్యాం చంద్రభాస్కరౌ
దిశశ్చవిదిశశ్చైవ కర్ణాభ్యాంతే సముత్థితాః 65
ప్రాణాత్ప్రాణ సముత్పన్నశ్చాశ్వినౌ దేవసత్తమౌ
జంఘాజానూరు జఘనాద్భువర్లోకాదయోఽభవన్ 66
కుక్షిదేశాత్సముత్పన్నశ్చత్వారస్సాగరాహరే
స్తనాభ్యామింద్రవరుణౌ వాలఖిల్యాశ్చ రేతసః 67
మేఢ్రాద్యమో గుదాన్మృత్యుర్మనో రుద్రస్త్రిలోచనః
అస్థిభ్యః పర్వతాజాతాః కేశేభ్యోమేఘ సంహతిః 68
ఓషధ్యస్తవరోమభ్యో నఖేభ్యశ్చ స్వరాదయః
త్వం విశ్వరూపః పురుషోమాయాశక్తి సమన్వితః 69
నానారూపఇవాభాసి గుణవ్యతి కరే సతి
త్వామాశ్రిత్యైవ విబుధాః పిబన్త్యమృత మధ్వరే 70
త్వయాసృష్టమిదం సర్వం విశ్వం స్థావర జంగమమ్ః
త్వామాశ్రిత్యైవ జీవన్తి సర్వేస్థావర జంగమాః 71
త్వద్యుక్తమఖిలం వస్తు వ్యవహారేఽపి రాఘవ
క్షీరమధ్యగతం సర్పిర్యథావ్యాప్యాఖిలం పయః 72
త్వద్భాసాభాసతేఽర్కాది నత్వంతే నావ భాససే
సర్వగం నిత్యమేకం త్వాంజ్ఞాన చక్షుర్విలోకయేత్ 73
నాజ్ఞాన చక్షుస్త్వాం పశ్యేదన్ధ దృగ్భాస్కరం యథా

యోగినస్త్వాం విచిన్వంతి స్వదేహేపరమేశ్వరమ్ 74
అతన్నిరసనము బైర్వేద శీర్షై రహర్నిశమ్
త్వత్పాద భక్తిలేశేన గృహీతా యది యోగినః 75
విచిన్వన్తోహి పశ్యంతి చిన్మాత్రంత్వాం నచాన్యదా
మయా ప్రలపితం కించిత్సర్వజ్ఞశ్చ తవాగ్రతః 76
క్షన్తు మర్హసి దేవేశ తవాను గ్రహ భాగహమ్
దిగ్దేశకాల పరిహీన మనన్యమేకం।
చిన్మాత్ర మక్షర మజం చలనాది హీనమ్
సర్వజ్ఞమీశ్వర మనన్త గుణం వ్యదస్త మాయం।
భజేరము పతిం భజతామ భిన్నమ్ 77

(శ్లో॥ 63 నుంచి 77 వరకు తాత్పర్యము)

తా॥ రామా! నీవు లోకములకెల్ల నాది కర్తయు, ప్రభువగు సాక్షాన్నారాయణుడవు ఈస్థావరజంగమాత్మకమైన ప్రపంచమంతయు నీస్వరూపము బ్రహ్మనీనాభి కమలమునందు పుట్టినవాడు వాక్కుతో కూడ అగ్ని నీముఖమున పుట్టెను నీబాహువులవలన దిక్పాలుర సమూహము పుట్టెను కన్నుల వల్ల చంద్ర సూర్యులు చెవులవల్ల విదిక్కులు, నీ ప్రాణము వల్ల ప్రాణములు దేవోత్తములగు అశ్వినీ దేవతలు జన్మించిరి పిక్కల వల్లను, మోకాళ్లవల్లనూ తొడల నుండియూ, జఘనముల నుండియూ, భువర్లోకాదులు జనించెను రామా! నీ ఉదరము వలన నాలుగు సముద్రము లును, స్తనములవల్ల ఇంద్ర వరుణులు నీరేతస్సుచే వాలఖిల్యాదులు నీమేఢ్రమువల్ల యముడును గుదము వల్ల మృత్యువు కోపమువల్ల ముక్కంటియగు రుద్రుడును, ఎముకలవల్ల పర్వతములు కేశములవల్ల మేఘసమూహము, నీరోమమువల్ల ఓషధులును నఖములవల్ల స్వరాదులు, జనించెను,నీవు విరాడ్రూపుడవగు పురుషుడవు మాయాశక్తితో కూడిన వాడవై త్వన్మాయా గుణసంబంధముచే నానా

విధ రూపములు కలుగుచున్న వానివలె తోచుచున్నవి నిన్నాశ్రయించి యే దేవతలు హవిస్సును భుజించుచున్నారు ఈ స్థావర జంగమరూప మైన ప్రపంచమంతయు నీచే సృజించ బడినది, చరాచరము లన్నియు నిన్నాశ్రయించియే జీవించుచున్నవి రామా! వ్యవహారమందు కూడ సమస్త వస్తువులు నీతో కూడియుండును క్షీరమధ్యమున నెయ్యి ఎట్లు క్షీర మందంతయు వ్యాపించియుండునో అట్లు నీవు సమస్త ప్రపంచ మును వ్యాపించియున్నావు నీ ప్రకాశము వల్లనే సూర్యుడు మున్నగు నవి ప్రకాశించు చున్నవి నిన్నవి ప్రకాశింపచేయ లేవు నీవు సర్వ వ్యాపివి నిత్యుడవు ఒక్కడవు అగు నిన్ను జ్ఞానులు మాత్రము చూచె దరు గ్రుడ్డివాడు సూర్యుని చూడలేనట్లు జ్ఞాననేత్రము లేనివాడు నిన్ను చూడలేడు యోగులు తమ దేహమందే పరమేశ్వరుడగు నిన్ను వెదకు చున్నారు అతద్వ్యావృత్తి ప్రధానముగా గల ఉపనిషద్వాక్యములచె నిన్ను యోగులు వెదకుచున్నారు (అతద్వ్యావృత్తి = అతన్నిషేధముచే = దేహము బ్రహ్మముగాదు, మనసు బ్రహ్మముగాదు అని నిషేదించు చూపోవుట = నేతి, నేతి )

ఆ యోగులు నీ పాదభక్తి లేశముతోనయిననూ గ్రహింపగల్గిన వారైనచో అపుడే వారు విచారించి వెదికినచో జ్ఞానస్వరూపుడవగు నిన్ను తెలియగలరు, ని పాదభక్తిలేనివారు నిన్ను తెలియలేరు సర్వజ్ఞుడవగు నీ యెదుట నాచే నెమెమో వదరబడుచున్నది క్షమంపవలయును దేవేశా! నీ అనుగ్రహము నకు పాత్రుడను దిక్కులు, దేశమూ , కాలము లచే విడువబడినవాడును, ఇతరములు లేనివాడును, ఒక్కడును, జ్ఞాన స్వరూపుడును, నాశము లేనివాడును పుట్టనివాడును, కదలూటమున్నగు క్రియలచే విడువబడినవాడును, సర్వజ్ఞుడును, నియామకుడును, కడ లేని గుణములు గలవాడును, పోగొట్టబడిన మాయ కలవాడును, భక్తుని కంటె అభిన్నుడగు రాముని సేవించుచున్నాను

తరువాత శ్రీరాముడు వాలి సుగ్రీవుల వృత్తాంతమును చెప్పు మని అడిగెను అందుకు అగస్త్యుడిట్లు చెప్పనారంభించెను "మేరు

పర్వతము పై బ్రహ్మ సమాధిలో యుండగా, ఆయన ఆనందబాష్పాలు రాల్చెను అవి భూమిమీదపడి ఒక పెద్ద కోతిగా మారెను ఆవానరుడు చాలాకాలము బ్రహ్మదగ్గరనేవుండెను వాడు ఒకనాడు ఒకబావిలోనికి దిగెను ఆనీటిలో తన నీడను చూచి ఇంకోవానరమనుకొని ఆనీళ్లలోకి దూకి, అక్కడ యెవ్వరూలేకపోగా, ఈదుకుంటూ బైటికి వచ్చెను రాగానే మహాసుందరాంగిగా మారి పోయాడు బ్రహ్మను పూజించి. వస్తూ ఇంద్రుడు దారిలోని ఈ అమ్మాయిని చూచి, కామోద్రేకంతో తన తేతస్సు కిందికి వదిలెను అది వానరాంగన తోకమీదపడింది, ఆ ప్పడి కప్పుడు వాలి పుట్టెను ఇంద్రుడు వాలికి బంగారుహారము నిచ్చి వెళ్లి పోయెను తర్వాత సూర్యుడు వచ్చి, అతిలోకసుందరి యైన ఆవానరకన్యను చూచి, మన్మదోద్రేకముతో తనవీర్యాన్ని వదలగా, అది ఆమె గొంతు మీదపడినది, మహాదేహముగల వానరుడు జన్మించాడు వాడే సుగ్రీవుడు సుగ్రీవునికి హనుమంతుని సహాయముగా యిచ్చి సూర్యుడు వెడలి పోయెను ఇంతలో ఆసుందరి పూర్వరూపం ధరించింది, ఆ ఇద్దరు కొడుకులను వెంటబెట్టుకొని బ్రహ్మవద్దకు వచ్చెను విశ్వకర్మచే నిర్మింపబడిన నగరము కిష్కింద, అది అజేయమైనది సర్వసంపన్న మైనది బ్రహ్మ ఒక దేవదూతను పిలిచి సుగ్రీవుని కిష్కింధకు రాజుగాచేసి పట్టాభిషేకము జరిపించమని చెప్పెను భూభార నివారణార్థము రాముడవతరించినపుడు వానరులందరూ సాయపడగల రని కూడా బ్రహ్మ చెప్పెను, దేవదూత అటులే సుగ్రీవుని కిష్కింధకు రాజుగా చేసెను ఇది వాలి సుగ్రీవుల వృత్తాంతము

రామా! దుర్గాత్ముడైన రావణుడు సీతాదేవిని దేనికై అపహరించాడో, ఆకారణాన్ని చెప్తున్నాను వినుము కృతయుగములో బ్రహ్మ కుమారుడగు సనత్కుమారుడు ఏకాంతముగ కూర్చొనియుండెను రావణుడు ఆమహాత్మునికి నమస్కరించి 'భగవానుడా! ఎవ్వడీలోకమున ఉత్తముడు? దేవతలలో ఎక్కువ బలముగల వాడెవ్వడు?

దేవతలు కూడ ఎవరినాశ్రయించి యుద్ధమున జయము పొందెదరు? బ్రాహ్మణులెల్లప్పుడూ ఎవరినారాదించెదరు? యోగులు ఎవరిని ధ్యానించెదరు? ఈ ప్రశ్నలకు తమరు సమాధానము చెప్పండి అని ప్రశ్నించెను సనత్కుమారుడు యోగ దృష్టితో రావణుని అంతర్యాన్ని గ్రహించాడు "రావణా! ఈలోకములన్నింటిని పోషించేవాడు, జనన మరణములు లేనివాడు దేవదానవులచే నిత్యము నమస్కరింప బడువాడు లోకాలను సృజియించే వారిలో ఉత్తముడైన బ్రహ్మ ఎవడినాభికమల మందుండి పుట్టెనో, స్థావరజంగమ రూప ప్రపంచమంతయు ఎవనిచే సృజింపబడెనో అట్టి విష్ణువు నాశ్రయించియే దేవతలు యుద్ధమున శత్రువులను జయించుచున్నారు యోగులు కూడ ఆయననే ధ్యానింతురు" అని చెప్పెను, అపుడు రావణుడు సనత్కుమారుని తిరిగి ఇట్లు ప్రశ్నించెను "మునిపుంగవా! యుద్ధములో ఆదానవులు, రాక్షసులు, మృతి నొంది ఏలోకమునకు పోయెదరు? అందుకు సనత్కుమారుడు" వారు మరణించి ఉత్తమ స్వర్గమును పొంది అపుణ్యము క్షీణింపగా, స్వర్గము నుండి భూలోకమునకు వచ్చెదరు వారిపుణ్య పాపముల ననుసరించి చచ్చుచు పుట్టుచుందురు, అయితే ఎవరైతే విష్ణువు చేతిలో మరణిస్తారో వారు వైకుంఠమును పొందెదరు " అని చెప్పగా, రావణుడు చాల సంతోషించెను

తానుకూడ విష్ణువుతో యుద్ధము సేయ నిశ్చయించు కొనెను, వాని మనసులోని కోరికను సనత్కుమారుడు తెలుసుకొని "నాయనా! నీ కోరిక నెరవేరగలదు నందేహమువలదు, కొంతకాలము ఓపికపట్టుము సుఖము కలుగును రావణా! నీకు రామస్వరూపాన్ని వర్ణించెదను,

సనత్కుమారుడు వర్ణించిన రామస్వరూపము

సనత్కుమార ఉవాచ – (ఉత్తర కాం 3వ సర్గ)

తస్యస్వరూపం వక్ష్యామి హ్యరూపస్యాపి మాయినః
స్థావరేషుచ సర్వేషు నదేషుచ నదీ షుచ

ఓంకారశ్చైవ సత్యంచ సావిత్రీ పృదివీచసః
సమస్తజగదాధార శేషరూపధరో హిసః 45

సర్వేదేవాస్స ముద్రాశ్చ కాలసూర్యశ్చ చంద్రమాః
సూర్యోదయోదివారాత్రీ యమశ్చైవ తథా నిలః 46

అగ్నిరింద్రస్తథామృత్యుః పర్జన్యోవసవస్తథా
బ్రహ్మరుద్రాదయశ్చైవ యేచాన్యే దేవదానవాః 47

విద్యోతతిజ్వలత్యేష పాతి చాత్తిచ విశ్వకృత్
క్రీడాంకరోత్యవయాత్మా సోఽయం విష్ణుస్సనాతన 48

తేనసర్వమిదం వ్యాప్తంత్రైలోక్యం సచరాచరమ్
నీలోత్పల దళ శ్యామో విద్యద్వర్ణాంబరావృతః 49

శుద్ధజాంబూనద ప్రఖ్యాం శ్రియం వామాంక సంస్థితమ్
సదానపాయినీందేవీం పశ్యన్నాలింగ్యతిష్ఠతి 50

ద్రష్టుం నశక్యతే కైశ్చిద్దేవ దానవ పన్నగైః
యస్య ప్రసాదం కురుతే సచైనం ద్రష్టుమర్హతి 51

నచయజ్ఞ తపోభిర్వానదానాద్య యనాదిభిః
శక్యతే భగవాన్ద్రష్టుముపాయై ఇతరైరపి 52

తద్భక్తస్తద్గత ప్రాణై స్తచ్చిత్తైర్ధూత కల్మషైః
శక్యతే భగరాన్ విష్ణుర్వేదాంతామల దృష్టిభిః 53

44 నుండి 53 వరకు తాత్పర్యము :-

రూపములేనివాడైనను, మాయగలవాడగు, అతనిస్వరూపముచెప్పెదను సమస్తముతైనస్థావరము లందును నదీనదము లందును వ్యాపించి యుండును, ఓంకారము , సత్యము,సావిత్రి, భూమియు అతడే అతడే ఆదిశేషుడై సమస్తలోకములకు ఆదారుడై యున్నాడు, సర్వదేవతలు, సముద్రము లు, కాలము, చంద్రుడు, సూర్యోదయమూను, పగలు రాత్రి య

యముడు వాయువు అగ్నితూ ఇంద్రుడు మృత్యువు పరమ్యుడు వసువులు బ్రహ్మరుద్రాదులు మరియు ఇతర దేవతలు, దానవులందరూ విష్ణువే అతడు స్వప్రకాశుడు జ్వలించుచున్నాడు రక్షించుచున్నాడు భక్షించు చున్నాడు విశ్వమూ ను నిర్మించుచున్నాడు ఆవిష్ణువుచే సచరాచరము లన్నియు వ్యాపింపబడియున్నవి అతడునల్లకలువ రేకుల వలె నల్లని వాడై, మెరపు వన్నెగల వస్త్రములచే కప్పబడిన వాడై పరిశుద్ధమైన బంగారువన్నె కలదియు, ఎల్లప్పుడు ఎడబాటు లేనిదియు అగులక్ష్మిదెవి ని వామాంకమున యుంచు కొని కౌగలించు కొని యుండును దేవతల చేతను, దానవులచేతను, నాగుల చేతను అతడు చూడ నలవికాడు అతడెవని యందనుగ్రహముచేయునో అతడు మాత్రమే చూడగలడు యజ్ఞములచేతగానీ, తపస్సుల చేతగానీ, ధ్యానాధ్యయనాదులచేతగానీ మరియే యితర యుపాయములచేతగానీ ఆభగవంతుని చూడలేము వేదాంతమను నిర్మలమైన చూపుగలవాడును, అతనియందే భక్తిగలవారును, అతనినేపొందిన ప్రాణములు గలవారును' అతని యందేమనస్సు గలవారును, పాపరహితులగు సత్పురుషులు మాత్రము అతనిని చూడ గలరు

సనత్కుమారునితో రావణుడు ఇంకనూ చెప్పెను "అట్లుగాక నీవు పరమేశ్వరుని చూడదలచిన ఎడల ఆయన త్రేతా యుగమున ఇక్ష్వాకు వంశమున దశరథ తనయుడై జన్మించును తండ్రి యాజ్ఞాను సారము, తమ్మునితోను, జగన్మాతయు, తనభార్యయగు మాయతో దండకారణ్యమున చరించు చుండును అప్పుడు లక్ష్మి దేవితో కూడిన రాముని భక్తిభావముతో సేవింపుము " అని నేను వానికి చెప్పిననూ రామా! వాడు నీతో వైర్యము నేకోరి, నీతో యుద్ధము చేసి మరణించ దలచి సీతనపహరించెను. ఈ సనత్కుమార రావణ సంవాదముమువిని ననూ, చదివిననూ, దీర్ఘాయువును, ఆరోగ్యమునూ, అనంతసుఖమూ అక్షయధనమూ కలుగును )

సనత్కుమారుడు రామునితో రావణుని కథను చెప్పుచున్నాడు. "ఒకనాడు రావణుడు నారదుని సత్కరించి తనతో సమాన బలవంతులైన వాళ్లెక్కడున్నారని అడిగెను శ్వేతద్వీపంలో వున్నారని నారదుడు చెప్పగా వెంటనే శ్వేతద్వీపానికి పుష్పకంలో వెళ్లాడు శ్వేతద్వీపం వద్ద పుష్పకం ఆగిపోయింది రావణుడు శ్వేతద్వీపసుందరీ మణులచేత చిక్కాడు వాళ్ల పట్టునుండీ మహా-కష్టంతో తప్పించుకొని బైటపడ్డాడు అవాటినుంచీ విష్ణువుకు కోపంతెప్పించి, ఆయన చేతిలో మరణించి వైకుంఠానికి పోదలచినాడు సీతను అపహరించాడు నీచేతచావడానికే సీతను తెచ్చి తల్లిలాచూచుకొన్నాడు అని ముగించాడు రాముడు అగస్త్యుని పూజించాడు ఆయన తన శిష్యులతో ఆనందంగా తన ఆశ్రమానికి వెళ్లిపోయాడు

రాముడు సీతాసమేతుడై అందరితోనూ సంసారిలాగ కలసి మెలసి వుండేవాడు. కుబేరుడు రాముని ఉపయోగార్థము పుష్పకాన్నిపంపాడు "నేనెపుడు నిన్ను తలుస్తానో అపుడు నాఎద్దకురా అంతవరకు అదృశ్యంగా వుండు" అనిచెప్పాడు రామరాజ్యంలో దేశం సస్యశ్యామలమైంది ఆయన కాలంలో జను లందరూ ధర్మవర్తనులు స్త్రీలు పతివ్రతలు రాముని పాలనలో పుత్రశోకం అనుభవించిన వారులేరు సీతతో మంత్రులతో, విమానంలో భూమినంతా సంచరించేవాడు ఒకబ్రాహ్మణుడి పుత్రుడు అకాలమరణంచెందాడు అరణ్యంలో శంబూకుడను శూద్రుడు తపస్సు చేయడంవల్ల ఇది జరిగిందని, శంబూకుని వధించి బాలుని బ్రతికించాడు రాముడు పెక్కుచోట్ల కోట్ల సంఖ్యలో శివలింగాలు ప్రతిష్ఠించాడు. రాముడు ధర్మమూర్తి సర్వలోకపాపాలను పోగొట్టె పావన చరిత్రను నెలకొల్పినాడు ఏకపత్నీవ్రతుడు సీత కూడా భర్తఅభిప్రాయమునకు తగినట్లు నడుచుకొనేది.

ఒకనాడు సీతాదేవి రామునితో ఇట్లనియెను

"దేవదేవా! జగన్నాధా! పరమాత్మ! దేవతలు ఏకాంతమున నాతో

యిట్లనిరి రాముడు తన సనాతనస్థానమగు వైకుంఠమును, మమ్మ ల్నివదలి నీతో కూడి భూలోకంలో యుంటున్నాడు, తల్లీ! నీవు మొదట వైకుంఠానికి వచ్చేది ఆయన ఆ తర్వాత వైకుంఠమునకు వచ్చును మాకు రక్షణ కలుగుతుంది, అప్పుడు రాముడు 'దేవీ! అంతయునాకు తెలుసు లోకాపవాదమను నెపముతో నిన్ను వాల్మీకి ఆశ్రమమునకు పంపెదను అచట నీకు ఇద్దరు కుమారులు జన్మించగలరు నీవుమరల నావద్దకు వచ్చి లోకులకు నమ్మకము కలుగుటకై శబథముచేసి భూపంద్రము ద్వారా వైకుంఠమునకుచేరుము తర్వాత నేను కూడ వచ్చెదను ''అని ఆమెకుచెప్పెను ఒకనాడు సభామధ్యమున లోకులు తనను గూర్చి యేమనుకోనుచున్నారో తెలుసుకోవలసినదిగా విజయుడను వాని నడిగెను వాడిట్లుచెప్పెను 'ప్రభూ! లోకులిట్లనుకొనుచున్నారు శ్రీరాముడు ఇతరులు చేయలేని పనులను చేసినాడు, కాని దుష్టుడగు రావణునిచె హరించబడిన సీతను ఇంటి యుందుంచుకొని సంకోచము లేకుండావున్నాడు" అదివిని రాముడు లక్ష్మణునిపిలిచి సీతవల్ల నాకు గొప్ప అపకీర్తి కల్గినది నీవు ప్రాతః కాలముననే సీతను రథముపై తీసుకొనిపోయి వాల్మీకాశ్రమమున విడిచిపెట్టి వేంటనేరమ్ము" అనిచెప్పె ను లక్ష్మణుడుఅటులే ఆమెను వాల్మీకాశ్రమ సమీపమున వదలి అమ్మా! రామాజ్ఞ చేయిట్ల చేయవల సివచ్చినదని విన్నవించుకొనేను, సీత దుఃఖ మునకు మేరయేలేదు వాల్మీకి తన దివ్య దృష్టితో, భవిష్యత్ జ్ఞాన ము కలవాడై, సీతను పిలుచుకొని వచ్చి పూజించి, మునివనితల కప్పగించెను వారును ఆమెను సేవించుచుండిరి

శ్రీరామచంద్రుడు సీత వియోగముతో సమస్త బోగములను పరిత్యజించి వైరాగ్యముతో నుండెను రాజర్షివలె దినచర్యలు చేయు చుండెను ప్రాచీన రాజర్షుల చరిత్రలను చెప్పుచుండెను ఒకనాడు లక్ష్మణుడు సాధన చతుష్టయ సంపదతో కూడిన వాడై శ్రీరాముని ఏకాంతమున కలుసుకొని భక్తితో నమస్కరించి యిట్లు ప్రశ్నించెను

# శ్రీరామ గీతోపదేశములు

## (ఉత్తర కాండ – 5 వ సర్గ)

త్వం శుద్ధ బుద్ధోఽసిః సర్వదేహినా మాత్మాఽస్యధీశోఽసి
నిరాకృతిస్స్వయమ్
ప్రతీయసే జ్ఞాన దృశాంమహామతే వేదాబ్జ భృంగాహిత
సంగ సంగినామ్ 4

అహం ప్రపన్నోఽస్మి పదాంబుజంప్రభో।
భవాప వర్గం తవయోగి భావితమ్
యథాఽఞ్జసాజ్ఞానమ పారవారిదిం సుఖంతరిష్యామి
తథానుశాదిమామ్ 5

శ్రుత్వాథ సౌమిత్రి వచోఽఖిలంతదా ప్రాహప్రపన్నార్తి హరః
ప్రసన్నదీః
విజ్ఞాన మజ్ఞాన డమోప శాంతయే శ్రుతి ప్రపన్నంక్షితి
పాల భూషణః 6

సర్వజ్ఞుడా! నివు అనవిచ్ఛిన్నమైన చైతన్యమవు సమస్తజీవులకు ను ఆత్మవు నియామకుడవు ఆశరీరివి పాదకమలములందు తుమ్మెద వలె చేయబడిన ఆసక్తి గల భక్తులకు జ్ఞాన దృష్టిగల వారలకు తెలియబడెదవు స్వామీ! సంసారని వృత్తి కలిగించునదియు, యోగులచే ధ్యానింపబడునదియు యగు నీపాదకమలముల శరణుజొచ్చితిని ఎట్లు అజ్ఞానమను అపార సాగరమును అంజసా = శీఘ్రముగా సుఖముగాదాటెదనో అట్లు నన్నాజ్ఞాపింపుము అప్పుడు సౌమిత్రి మాటలను విని ప్రపన్నార్తిహరుడు, అనుగ్రహపరమైన బుద్ధి కలవాడు, రాజులకు భూషణుడైన రాముడు చీకటి వంటి అజ్ఞానమును పోగొట్టుటకై వేదముల వల్ల తెలియబడిన విజ్ఞానమును = ఆత్మతత్త్వమును ఇట్లుచెప్పెను –

అహౌస్వవర్ణా శ్రమ వర్ణితాః క్రియాః
కృత్వా సమాసాదిత శుద్ధమానసః
సమాప్యతత్పూర్వము పాత్త సాదన
స్సమాశ్రయేత్సద్గురు మాత్మ లబ్ధయే 7

మొదట మనుష్యుడు తనవర్ణాశ్రమములకు విదింపబడిన క్రియలను చేసి దాని వల్ల అంతఃకరణ శుద్ధి పొంది పొంద బడిన వివేక సాదనము లు గలవాడై, పూర్వం = మొదట = సాధన చతుష్టయము పొందిన వెనుక) ఆ కర్మనంతయు సన్న్యసించి ఆత్మజ్ఞానము కొరకు సద్గురువు నాశ్రయింప వలెనూ,

క్రియా శరీరరోద్భవ హేతు రాదృతా ప్రియా
ప్రియౌతౌ బవత స్సురాగిణః
ధర్మేతరౌ తత్ర పునశ్శరీరకం పునః
క్రియా చక్ర వదీర్యతే బవః 8

కర్మము దేహోత్పత్తి కి హేతువు అని చెప్పబడినది అదేహమందను రాగము కల వానికి ప్రియా ప్రియములు కలుగును అందువల్ల ధర్మాదర్మములు కలుగును దానిచే మరల శరీరము కలుగును ఇట్లు సంసారము చక్రము వలె తిరుగు చుండును

అజ్ఞానమే వాస్యహి మూలకారణం
తద్ధాన మే వాత్ర విదౌ విదీయతే
విద్యైవ తన్నాశ విదౌ పటియసీ నకర్మ
తజ్జం సవిరోధ మీరితమ్ 9

అస్య = ఈ చక్ర రూప సంసారము నకు మొదటి కారణం అజ్ఞానమే కదా! అందుచే అత్ర = ఈ విదౌ = సంసార నివృత్తి ప్రాప్తి రూప కార్యమందు తద్ధానమేవ = ఆ అజ్ఞానము విడుచుటయె విదీయతే = ఉపదేశింప బడుచున్నది ఆ అజ్ఞానమును నాశము చేయుటకు జ్ఞానమె సమర్థము

ఆ అజ్ఞానము వలన పుట్టిన కర్మము అజ్ఞానమును వృద్ధి చేయునేకాని అజ్ఞానమునకు విరోధికాదు, కాన కర్మమువల్ల అజ్ఞానము నశింపదు -

నాజ్ఞానహానిస్న చ రాగ సంక్షయో భవేత్తతః

కర్మసదోష ముద్భవేత్।

తతః పునస్సంసృతి రప్యవారితాతస్మాద్బుధో జ్ఞాన

విచారవాన్భవేత్ 10

తతః = కర్మములవలన అజ్ఞాననాశము కలుగదు రాగము కూడా క్షయము గాదు దోషముతో కూడిన (పుణ్యపాప దోషములు) కర్మమే పుట్టును కావున మరల సంసార నివృత్తి కూడ కలుగదు అందుచే బుధుడు ఆత్మజ్ఞానము కొఱకు విచారము చేయవలయును

నను క్రియా వేదముఖేన చోదితా యథైవ

విద్యా పురుషార్థసాధనమ్

కర్తవ్యతా ప్రాణభృతః ప్రచోదితా విద్యా సహాయత్వ

ముపైతి సా పునః 11

నను = అయ్యా విద్యా = జ్ఞానము, యదో = ఎట్లో అట్లే కర్మముకూడ వేదముఖముగా మోక్షమునకు సమాధానముగా, చోదితా = చెప్పబడినది జీవించియుండు వానికి అవశ్యము చేయదగినది యనుట విదింపబడినది సా = అకర్మము మరియుజ్ఞానమునకు సహాయ కారియగుటయు ఉపైతి = పొందుచున్నది (ఇది పూర్వ పక్షవాదము)

కర్మాకృతౌ దోషమపి శ్రుతిర్జగౌ తస్మాత్సదా

కార్య మిదంముముక్షుణా।

నను స్వతంత్రాధ్రువ కార్యకారిణీ విద్యా

నకించిన్మనసాఽప్యపేక్షతే 12

కర్మము చేయకుండుట యందు వేదము దోషమును కూడా చెప్పెను = జగౌ, అందుచే మోక్షగామి చేత ఈకర్మము సదాచెయతగినది (సిద్ధాంతి

చెప్పుచున్నాడు అయ్యా! లోకమున కొన్ని కారణములకు కార్యము పుట్టించుటకు సహకారములు కావలసి యుండును కానీ, జ్ఞానమునకట్లు కాదు జ్ఞానము ఒక్కటె శాశ్వత మైన మోక్షము ను నిచ్చునది విద్యా = జ్ఞానము, స్వతంత్రా = స్వతంత్రమై ధ్రువకార్యకారిణీ స్థిరమైన కార్య మును చేయునది మనసాఽపి = మనస్సుచేతకూడ కించిత్, దేనినీ నాపెక్షతే = కోరదు

నసత్యకార్యోఽపి హి యద్వ దధ్వరః
ప్రకాంక్షతేఽన్యానపి కారకాదికాన్
తథైవ విద్యా విధితః ప్రకాశితై ర్విశిష్యతే
కర్మభి రేవ ముక్తయే 13

(పూర్వపక్ష పరిహారము చెప్పు చున్నాడు) న = కాదు ఎట్లు అస్థిరమైన కార్యము కలదైనను, యాగము ఇతర ఉపకారికములైన అంగిములు మున్నగు వానిని కోరుచున్నదో అట్లె జ్ఞానము మోక్షము వేదవిధివలన తెలుప బడిన కర్మలతో విశిష్టమగు చున్నది శాశ్వత పలము నిచ్చునదైనను జ్ఞానము కూడ అగ్ని హోత్రాది విదిబలమున అవస్యకర్తవ్య ములుగా ప్రాప్తించిన కర్మలతో కూడినదై మోక్షమును కలిగించును

కెచిద్వతన్తీతి వితర్క వాదిన స్తదప్య ద్దృష్ట విరోధ కారణాత్
దేహాబిమానాదభివర్ధతేక్రియా విద్యాగతాహం కృతితః ప్రసిద్ధ్యతి14

(జ్ఞానసము చ్చయ వాదము ననుసరించి చెప్పబడు చున్నది) ఇతి = అని వితర్కవాదులు, కొందరు, చెప్పుచున్నారు అదియును చూడబడిన విరోదము అను కారణముచే సరికాదు, కర్మము దేహాబిమానము వల్ల అబివృద్ధి పొందుచున్నది జ్ఞానము, అహంకారము పోయినవానికి, సిద్ధించుచున్నది జ్ఞానమును కర్మమును ప్రత్యక్షవిరోదము గలవి, ఎట్లనగా దేహమునందు అహంకారము చేయబడుచున్నది ఆఅహంకారము నశించినగానీ జ్ఞానము కలుగదు ఇట్లు కర్మమునకు అహంకారము కారణము అది వుండు వరకు జ్ఞానము కలుగదు

విశుద్ధ విజ్ఞాన విరోచనాంచితా విద్యాత్మ వృత్తిశ్చరమేతి భణ్యతే
ఉదేతికర్మాఖిల కారకాదిభిర్నిహన్తి విద్యాఖిల కారకాదికమ్ 15

పరిశుద్ధాంతః కరణముతో విజ్ఞానము యొక్క, విరోచనా = విచారము తో అంచితా ఒప్పిన చరమ = కడపటిదైన, ఆత్మ కారణమైన అంతః కరణము కారణమని చెప్పబడు చున్నది కర్మమో సమస్తమైన కర్తృకర్మకారకములైన వానిచేత పుట్టుచున్నది విద్యా= విజ్ఞానము, సమస్తమైన కారకములను నాశనము చెయుచున్నది అందుచేత చిత్తశుద్ధియగు పర్యంతము కర్మములు చెయువలెనుగాని, అటుపిమ్మట ముముక్షువునకు కర్మము పరిత్యజ్యము

తస్మాత్త్యజేత్కార్యమశేషతస్సు దీర్విద్యా విరోధన్న
సముచ్చయో భవేత్
ఆత్మాను సంధాన పరాయణ స్సదా నివృత్త
సర్వేంద్రియ వృత్తిగోచరః 16

అందుచే జ్ఞానముతో కర్మమునకు ప్రత్యక్ష విరోధము కలుగుట వలన నీరెంటికినీ సముచ్చయము సంభవింపదు పరిశుద్ధాంతః కరణము కలిగి ముముక్షువగువాడు సమస్త కర్మలను విడిచి, ఇంద్రియములను శబ్దాదులనుండి మరల్చి ఆత్మాను సంధాయన పరాయణుడై యుండవలెను,

యావచ్ఛరీరాదిషు మాయయాఽఽత్మధీః
స్తావద్విధియో విధివాద కర్మణామ్
నేతీతి వాక్యై రఖిలం నిషిధ్యతత్
జ్ఞాత్వాపరాత్మాన మథత్య జేత్క్రియాః 17

ఎంతవరకు అవిద్యచేత దేహములందు తాననే బుద్ధి యుండునో అంత వరకు విధివాదములచే ప్రాప్తమైన కర్మములకు లోబడిన వాడగును అథ = ఆదేహాదులందాత్మ బుద్ధి పోయిన తర్వాత నేతి నేతి యను వేదవాక్యముల చేత అదేహాదికము సమస్తము నిషేధించి (మిథ్య

యని నిర్ణయించి) పరమాత్మను తెలిసి కర్మల విడుచును

యదా పరాత్మాత్మ విభేదభేదకం విజ్ఞాన
మాత్మన్యవభాతి భాస్వరమ్
తదైవ మాయా ప్రవిలీయతేఽఞ్జసా సకారకారణ
మాత్మ సంసృతేః 18

ఎప్పుడు పరమాత్మకును జీవునకును భేదమును, పోగొట్టునట్టి ప్రకాశించుచున్న బ్రహ్మాకారమైన అఖండ వృత్తి అంతఃకరణమునందు స్ఫురించునో అపుడే జీవునికి సంసారకారణమైన కర్త్రాది కారకములైన అవిద్య అఞ్జసా = వెంటనే లయము పొందును

శ్రుతి ప్రమాణాభి వినాశితా చ।
సా కదం భవిష్యత్యపి కార్యకారిణీ
విజ్ఞానమాత్రా దమలా ద్వితీయ స్తస్మాద
విద్యా నపునర్భవిష్యతి 19

(ఆ అవిద్యమరల వచ్చును కావున కర్మమునకు అవకాశము కలదు అనుశంకకు సమాధానము) వేద ప్రమాణముచే కలిగిన ఆత్మజ్ఞానముచే నశించిన అవిద్య మరలఎట్లు కర్త్రాది కారకములను పుట్టించి కర్మము చేయించును అది అసంభవము మరియును ఈజ్ఞాని, జ్ఞానస్వరూపము అద్వితీయమగు బ్రహ్మమేఅయి ఉన్నాడు, తస్మాత్ = ఆపరమాత్మవలన అజ్ఞానము మరల పుట్ట జాలదు

యదిస్మ నష్టా నపునః ప్రసూయతే కర్మాఅహమస్యేతి
మతిః కదం భవేత్
తస్మాత్స్వతంత్రానకిమప్యపేక్షతే
విద్యావిమోక్షాయ విభాతి కేవలా 20

నశించినది అవిద్య మరల పుట్టింపజాలనిచో-నేను ఈ కార్యమును చేయువాడను అనిబుద్ధి ఎట్లు కలుగును? జ్ఞానము సహాయము లేనిది మోక్షము కొరకు దేనినీ కోరదు, ఒకటి యై ప్రకాశించును, (చనిపోయిన స్త్రీ బిడ్డల్ని కనలేదు కదా! అట్లే నశించిన అవిద్య మరల ఎట్లు కర్తృత్వాది బుద్ధిని కలిగించును?

అందుచే విద్య ఇతర రసాయములకొరదు. తానొక్కటియే అద్వితీయమై ప్రకాశించుచూ మోక్షము నొసంగును ?

సాత్తైత్తిరియ శ్రుతిరాహసాదరం।
న్యాసం ప్రశస్తాఖిల కర్మణాంస్ఫుటమ్
ఏతావదిత్యాహచ వాజినాం శ్రుతి ర్జ్ఞానం
విమోక్షాయ న కర్మ సాధనమ్ 21

అర్థవాదములు ప్రశంసించిన ఈ సమస్త కర్మములను విడుచుట చేతనే మోక్షము కలుగును కాని, కర్మము మొదలగు వాని చే కలుగదని తైత్తిరీయ శ్రుతి స్పష్టముగా కరుణతో ఉపదేశించుచున్నది మరియు వాజసనేయ శ్రుతి ముక్తికిజ్ఞానమే కారణముకానీ కర్మము కాదని చెప్పుచున్నది (నకర్మణా నప్రజయాధనేన త్యాగేనైకె అమృతత్వ మానశుః, ఏతావదరే ఖల్వమమృతత్వం)

విద్యాసమత్వే నతు దర్శితస్త్వయాక్రతుర్న
దృష్టాంత ఉదాహృతస్సమః
ఫలైః పృథక్త్వాద్బహుకారకైః క్రతుస్సం
సాధ్యతే జ్ఞానమతో విపర్యయమ్ 22

(పూర్వపక్షిచేత) జ్ఞానముత్యాగము చేత సరియగుటచే చూపబడినది కానీ ఎలంలో సామ్యంతే నందున తగిన దృష్టాంతాన్ని చూపించలేదు యజ్ఞము పెక్కులైన కర్త్రాదికారకములచే సాదింపబడినది జ్ఞానము దీని కన్నవిపరీతము

నప్రత్యవాయోహ్యహమిత్య నాత్మదీ రజ్జు
ప్రసిద్ధా నతు తత్త్వదర్శినః
తస్మాద్బుధైః స్త్యాజ్యమపి క్రియాత్మభిర్విధానతః
కర్మవిధి ప్రకాశితమ్ 23

నేను ప్రత్యవాయముతో కూడిన వాడను (వేదము చెప్పినట్లు చేయ

లేక పోయి తప్పించుచేశానే అనే బుద్ధి) అని అనాత్మ బుద్ధికలవాడు మాత్రమే, తత్త్వజ్ఞానము లేని వాడి యందే కనబడుతుంది అందువల్ల కర్మము నందు మనస్సు కలవారి చేత అనుష్టానవల్ల విడిచే తెలుపబడినను కర్మము పండితులచే విడువతగినది

శ్రద్ధాన్విత స్తత్త్వమసీతి వాక్యతో గురోః
ప్రసాదాదపి శుద్ధమానసః
విజ్ఞాయ చైకాత్మ్యమదా త్మజీవయోస్సుఖీ
భవేన్మేరురివా ప్రకంపనః 24

పరిశుద్ధ మనస్కుడు శ్రద్ధాన్వితుడు, అగు గురువు యొక్క అనుగ్రహము ను పొంది తత్త్వమస్యాదిమహావాక్యము విచారించి జీవేశ్వరుల ●భేదము తెలినవాడై అపిమ్మట మేరు పర్వతము వలె చలింపక సుఖమును పొందవలెను

ఆదౌ పదార్థాపగతిర్హి కారణం వాక్యార్ధ విజ్ఞాన విదౌ విదానతః
తత్త్వం పదార్థౌ పరమాత్మ జీవకావసీతి చైకాత్మ్య
మథాన యోర్భవేత్ 25

వాక్యార్థము మొదట అవాక్యము నందలి పదముల అర్ధము తెలిసినగానీ చక్కగా తెలియ నలవికాదు కావునతత్త్వమసివాక్యము నందలి పదముల అర్థము చెప్పబడుచున్నది తత్ = పరమాత్మ, త్వం జీవుడు (నీవు) అసి అనగా అయివున్నావని అర్ధము -

ప్రత్యక్ పరోక్షాది విరోదమాత్మనో ర్విహాయ
సంగృహ్యతశ్చిదాత్మ తామ్
సంశోదితాం లక్షణయాచ లక్షితాంజ్ఞాత్వా
స్వమాత్మాన మదాద్వయో భవేత్ 26

ఐక్యమెలాగు? అని అంటె జీవపరమాత్మలకు ప్రత్యక్ష విరోదము పరోక్ష విరోధమున్నూవిడచి, జీవ ఆత్మల యొక్క వేదంత వాక్యాల చేత విమర్శించబడిన భాగత్యాగమనే లక్షణచే చెప్పబడిన చైతన్య

రూపమును గ్రహించి తన స్వరూపమును తెలుసుకొని, అతర్వాత రెండవ వస్తువులేని బ్రహ్మముగా భావించాలి -

ఏకాత్మ కత్వాజ్జహతీన సంభవే తదాజహల్లక్షణతా విరోదతః
సోయంపదార్ధావివభాగ లక్షణాయుజ్యేతతత్త్వం
పద్యయోరదోషతః 27

జీవ పరమ్మాలలో ఉన్న చైతన్యం ఒక్కటె అందువల్ల జహతీ లక్షణంపరిపొదు ఒకే విధంగావుండుటవల్ల అజహల్ల క్షణకూడపరిపోదు ఎలాగైతే కాశిలో కనబడిన వాడే వీడని రెండు చోట్ల చూచి గ్రహిస్తారో తత్త్వం అను పదాలకు భాగ లక్షణ అనగా ఒక భాగం వదలి మరొ భాగాన్ని గ్రహించడం జహదహజలక్షణతేన భాగత్యాగ లక్షణ దొష ముండ నందున నరిపోతుంది ,–

రసాది పంచీకృత భూత సంభవం భోగాలయందుఃఖసుఖాది కార్మణామ్
శరీరమాద్యన్త వదాది కర్మ జం, మాయామయం స్థూల
ముపాధి ఆత్మనః 28

భూమి నిరు, అగ్ని, గాలి, ఆకాశం వీటి పంచీకరణం వల్ల ఈ శరీరం పుట్టినది సుఖదుఃఖములకు కారణమైనది యును,కర్మములకు భొగాల యమును, జననమరణములు కలిగినదియు, పూర్వజన్మ కృతమైన కర్మలు కలదియును మాయామయమైనదియు (మిధ్యాభూత మైన దియు) ఈ స్థూల దేహము జీవుడికి స్థూల ఉపాదిగా యున్నది

సూక్ష్మం మనోబుద్ధి దశేంద్రియైర్యుతం ప్రాణైర
పంచీ కృత భూత సంభవం
భోక్తు స్సుఖాదేరను సాదనం భవేచ్ఛరిర
మన్యద్విదురాత్మ నోబుదాః 29

మనస్సు బుద్ధి, జ్ఞానేంద్రియము లు ఐదు, కర్మేంద్రియములు ఐదు పంచ ప్రాణములు మొత్తంపదిహేడు పంచికృతములు కాని సూక్ష్మభూతా లైనశబ్దస్పర్శ రూపరసగంధము లు వీటిచే పుట్టిన సుఖమైన బోగము లకు సాధనమైనదియు జీవుడికి సూక్ష్మ శరీరము ఉపాదియగును –

అనాద్యనిర్వాచ్య మపీహకారణం మాయా ప్రధానంతు
పరం శరీరకమ్
ఉపాది బేదాత్తుయతః పృదక్ స్థితం స్వాత్మాన మాత్మన్యవ
ధారయేత్ క్రమాత్ 30

అనాదియు అనిర్వాచ్యమునకు అజ్ఞానము కారణ శరీర మగును మాయ యనియు ప్రధానమనియు, కారణ శరీరమును జీవునకు ఇతర మైన దేహముఁగా తెలిసికొనిరి ఇట్లు చైతన్యమొకచే అయిననూ, ఉపాధి భేదము వలన బిన్నమువలె తోచుచుండును కావున మహా వాక్యార్థ విచారముచే ఆత్మైకత్వమును విచారించి (నిదిధ్యాసముచే) దానిని దృఢ పరచు కోవలయును –

కోశేష్వయంతేషుతు తత్తదాకృతి ర్విభాతి సంగాత్స్ఫటి
కోపలో యథా
అసంగరూపోఽయరుజోఽమృతోఽద్వయో విజ్ఞాయతేఽస్మిన్పరితో
విచారితే 31
బుద్ధేస్త్రిదావృత్తి రపీహదృశ్యతే స్వప్నాది బేదేన
గుణత్రయాత్మనః
అన్యోన్యతోఽస్మిన్వ్యబిచారితో మృషానిత్యే పరేబ్రహ్మణి
కేవలేశివే 32

ఈ జీవుడు ఆ శరీరత్రయ రూపపంచ కొశము లందు మాత్రము సంబంధము వలన స్ఫటికశిలవలె ఆ ఆకారములు గలవాడై తోచు చున్నాడు. ఇతడు చక్కగా విచారము చేసినచో ఆత్మ అసంగుడును, అజుడును, అమృతుడును, అద్వయుడును అని తెలియబడుచున్నాడు.

మరియు నీ యాత్మయందు యీ యవస్థలు చు కనబడుచున్నవి అవి యును గుణత్రయమ్ము వలన బుట్టినవి కావున గుణత్రయాత్మకమైన అంతః కరణమునకె గాని నిర్గుణుడగు ఆత్మకు కావు ఇదియునుగాక ఆ అవస్థలు ఒక దానితో నొకటి వ్యభిచారము కలవు ఈ అవస్థలు మిథ్య ఆత్మయొ నిత్యుడు సత్యుడు, అద్వితీయు పరబ్రహ్మమే

దేహేంద్రియ ప్రాణమనశ్చిదాత్మనాం సంఘాదజస్రం
పరివర్తతేదియః
వృత్తిస్తమోమూలతయాజ్ఞ లక్షణా యావద్భవేత్తావద
సౌభవేద్భవః 33

దేహేంద్రియము లు ప్రాణములు, అంతఃకరణము లు చిదాభాసుడు కూటస్థుడు వీనియొక్క సమూహముచే తమోగుణమూలముగా గలద గుటవే అజ్ఞత్వమును తెలుపునట్టి అంతఃకరణము యొక్క వృత్తి ఎల్లప్పుడును ఎంతవరకు, ప్రవర్తించుచుండునో అంతవరకు ఈ సంసారము ఉండును,

నేతిప్రమాణేన నిరాకృతాఖిలో హృదా
సమాస్వాదితచిద్ఘనామృతః
త్యజేదశేషంజగదాత్త సద్రసం పీత్వాయథాంభః
ప్రజహాతి తత్ఫలమ్ 34

అదాఆదేశో = నేతినేతి అను ప్రమాణముచే విడువబడిన సమస్తము కల వాడును అంతఃకరణముచేత త్రాగబడిన పరమాత్మయను అమృతము కలవాడును—పురుషుడెట్లు(ఆత్త తద్రసం) = పొందబడిన అదిక మాధుర్యమును గల రసాన్ని త్రాగిఆ పండును విడిచునో = అట్లు సమస్తమైన ప్రపంచమును విడుచును

కదాచిదాత్మా నమృతో నజాయతె నక్షీయతే
నాపివిర్ధతేఽనవః

నిరస్త సర్వాతి శయసుఖాత్మక స్స్వయం
ప్రభస్సర్వగతోఽయమద్వయః 35

ఆత్మ ఎప్పుడును చావడు పుట్టడు, క్షీణించడు వృద్ధిపొందడు అనవః = క్రొత్త వాడు కాదు ఈ ఆత్మ సమస్తమునకు అధికుడు, ఆనంద స్వరూపుడు అంతటా వ్యాపించినవాడు అవ్యయుడు

ఏవం విదెజ్ఞానమయే సుఖాత్మకే కదం భవో దుఃఖమయః
ప్రతీయతే
అజ్ఞానతోఽధ్యాసవశాత్ప్రకాశతే జ్ఞానెవిలీయేత విరోధతః
క్షణాత్ 36

(లక్ష్మణుడు ప్రశ్నించుచున్నాడు) జ్ఞాన స్వరూపుడును, ఆనంద స్వరూపుడగు ఇట్టి ఆత్మ యందు దుఃఖస్వరూపమయిన సంసారమెట్లు కలుగుచున్నది? ఇవి ఎట్లు నశించును, (సమాధానం) తెలివి కలుగగానే విరోధము వల్ల (ప్రకాశముచే చీకటి తొలగినట్లు) అజ్ఞానము నశించును అజ్ఞాన కారణమయిన భ్రాంతి చేత కలిగిన సంసారమంతయు నశించును.

యదన్యదన్యత్ర విభావ్యతే భ్రమా దధ్యాస మిత్యాహురముం
విపశ్చితః
అసర్పభూతేహి విభావనం యదారజ్వాదికెతద్వదపీశ్వరే
జగత్ 37

అధ్యాసమనగా = ఒక వస్తువును ఇంకో వస్తువుగా భ్రాంతి చేత తలచుటే అని పండితులంటారు సర్పము కాని దాని మీద సర్పమని అనుకొనుట అధ్యాస అలాగె బ్రహ్మమునందు జగత్తును కల్పించుకొనుట అధ్యాస ఇదియే భ్రాంతి జ్ఞానము -

వికల్పమాయారహితే చిదాత్మకెఽహంకార ఏషప్రథమం
ప్రకల్పితః

అద్వ్యయ ఏవాత్మని సర్వకారణేనిరామయే బ్రహ్మణి
కేవలేపరే 38

వికల్పములకు కారణమయిన మాయచే విడువబడినవాడును, జ్ఞాన స్వరూపుడును, సమస్తమునకు వివర్త ఉపాదాన కారణమైనవాడును, నిరామయుడును, అద్వితీయుడును దృశ్యప్రపంచమునకు విలక్షణుడును అగు బ్రహ్మమయిన ఆత్మయందు అహంకార ఏవం, నేను అను అహంకారమే మొట్టమొదట కల్పింపబడినది

ఇచ్ఛాదిరాగాది సుఖాది ధర్మికాస్సదాదియస్సంసృతిహేతవఃపరే
యస్మాత్ప్రసుప్తౌతదభావతః పరస్సుఖస్వరూపేణ
విభావ్యతే హినః 39

ఎల్లప్పుడును ఇచ్ఛా, రాగము మొదలగు ధర్మములు కల అంతఃకరణ వృత్తులు ఆత్మయందు సంసారమునకు కారణములు ఎందుకనగా, సుషుప్తియందు ఆ అంతః కరణవృత్తులు లేమి వలన ఆత్మ మనకు సుఖరూపమున తెలియబడుచున్నాడు కదా,

అనాద్య విద్యోద్భవ బుద్ధి బింబితోజీవః ప్రకాశోఽయ
మితీర్యతే చితః
ఆత్మాదియస్సాక్షితయా పృథక్స్థితో బుద్ధ్యాఽపరిచ్ఛిన్న
పరస్స ఏవహి. 40

అనాది అయిన అవిద్యవల్ల పుట్టిన అంతఃకరణమునందు ప్రతిబింబితమగు చైతన్యము జీవుడని చెప్పబడును ఆ అంతఃకరణమునకు సాక్షియై బింబభూతుడై అంతఃకరణముచే పరిచ్ఛిన్నుడు కానివాడు కూటస్థుడు అతడే త్వం పదమునకు లక్ష్యార్థము అతడే పరమాత్మ

చిద్బింబ సాక్షాత్మదియాం ప్రసంగతస్త్వేకత్రవాసాదనలాక్త
లోహవత్

అన్యోన్యమధ్యాసవశాత్ ప్రతీయతే జడాజడత్వంచ చిదాత్మ
చేతసోః 41

ఆత్మ ప్రతిబింబము = చిదాభాసుడు + ఇంద్రియములతో కూడిన అంతః కరణవృత్తులు వీనియొక్క ఏకత్ర = ఒకచోట ఉండుటవల్ల మిక్కిలి సంబంధము వలన నిప్పుచే కాల్చబడిన ఇనుపగుండు వలె ఒండొంటిని ఆరోపించుట యొక్క ఆధీనతవలన చిదాభాసునకును, అంతఃకరణము నకును జడత్వమును జ్ఞాతృత్వమును తోచుచున్నది (ఇనుపగుండు మండుచున్నది అగ్ని గుండ్రముగా వుంది అగ్ని దహ్యము ఇనుమున కును, ఇనుము యొక్క ఆకారము అగ్నికిని ఆరోపింపబడుచున్నది )

గురోస్సకాశాదపి వేదవాక్యతస్సంజాతవిద్యానుభవో నిరీక్ష్యతమ్
స్వాత్మానమాత్మస్థముపాధివర్జితం
త్యజేదశేషం జడమాత్మ గోచరమ్ 42

పురుషుడు గురువుయొక్క సమీపము వల్లను, వేదవాక్యము వల్లను, అపరోక్ష జ్ఞానము కలవాడై అంతఃకరణమందున్నవాడగు ఉపాధివర్జితు డు నగు ఆ ప్రత్యగాత్మను చూచి ఆత్మయందు కనబడుచున్న సమస్త మయిన ప్రపంచమును విడుచును

ప్రకాశరూపోఽహమజోఽహ మద్వయో సకృద్విభాతోఽహమతీ
వ నిర్మలః
విశుద్ధ విజ్ఞానఘనో నిరామయ స్సంపూర్ణ
ఆనన్ద మయోఽహమక్రియః 43

నేను స్వప్రకాశుడను అజుడను, అద్వయుడను, ఎప్పుడూ ప్రకాశించు వాడును నిర్మలుడను నిర్విశేషజ్ఞాన రూపుడను నాశ రహితుడను పరి పూర్ణుడను ఆనంద రూపుడను క్రియాశూన్యుడను

సదైవముక్తోఽహమచిన్త్యశక్తిమానతీంద్రియజ్ఞానమవిక్రియాత్మకః
అనన్తపారోఽహమహర్నిశంబుధై ర్విభావితోహం
హృదివేద వాదిభిః 44

నేను సదాముక్తుడను, ఎనలేని మాయావిని ఇంద్రియములకు విషయము కానిజ్ఞానమైన వాడను వికారములు లేని స్వరూపము కలవాడను నేను వేద వాదరతులైన పండితులచే హృదయ మందెల్లప్పుడు ధ్యానింపబడువాడను తుదిలేని అవతల గట్టుకలవాడును

ఏవం సదాత్మాన మఖండితాత్మనా విచారమాణస్య
విశుద్ధభావనా
హన్యాద విద్యామచిరేణ కారకై రసాయనం
యద్వదు పాసితం రుజః 45

ఈ విధముగా బుద్ధినితర విషయముల పైపోనీయక అవిచ్ఛిన్నముగా ఆత్మానుసంధానము చేయుచున్న ఎడల శీఘ్రముగా బ్రహ్మాత్మైక్యజ్ఞానముదయించి రసాయనము రోగమును పోగొట్టునటుల అవిద్యను అవిద్యా కల్పిత సమ్మస్త కర్మల నశింప వేయును

వివిక్త ఆసీన ఉపాంతేంద్రియో వినిర్జితాత్మా విమలాన్త రాశయః
విభావయేదేక మనన్యసాధనో విజ్ఞాదృకేకేవల ఆత్మసంస్థితః 46

ఏకాంతమందు కూర్చొని ఉపశమించిన ఇంద్రియములు కలవాడవై మనస్సును జయించి, పరిశుద్ధాంతఃకరణుడవై, జ్ఞానము కన్నముక్తికి మరే సాధనము లేదను భావముతో, జ్ఞానమందె దృష్టికలవాడవై (త్రిపుటి లేక) అసంగుడవై ఆత్మయందే యున్నవాడవై ఆత్మను అనుసంధించునది

విశ్వంయదేతత్పరమాత్మ దర్శనం విలాపయేదాత్మని సర్వకారణే
పూర్ణశ్చిదానందమయోఽవతిష్ఠతే నవేద బాహ్యం
నచకించి దాన్తరమ్ 47

పరమాత్మయే ప్రకాశముగాల ఈవిశ్వము ఏదికలదో దానిసమస్తమునకు కారణమైన ఆత్మయందులయ మొందించుము అతడంతటా నిండిన వాడైజ్ఞానానంద రూపుడై నిలచును కొంచమైనను వెలుపలి,

లోపలి ప్రపంచములనెరుగడు (తాను బ్రహ్మమే అయి ప్రపంచ స్ఫూర్తిలేని వాడగును

పూర్వం సమాదేంఖిలం విచిన్త యేదోంకార మాత్రం
సచరా చరం జగత్
తదేవ వాచ్యం ప్రణవోహివాచకో విభావ్యతేఽజ్ఞాన వశాన్న
బోధతః 48

సమాదికన్నను ముందు చరాచరములతో కూడిన ప్రపంచమంతయు ఓకారముగా ద్యానింప వలెను ఆ ప్రపంమే అర్థముగాను ఓంకార మే వాచకముదాను శబ్దముగాను అజ్ఞానము యొక్క అదీనతవల్ల తెలియబడుచున్నది జ్ఞానోదయము తర్వాత అలా తెలియబడదు, (సమాదిని సాధించు విదము చెప్పబడినది)

శ్లో॥ అకారసంజ్ఞః పురుషోహి విశ్వకో హ్యుకారస్తై జస
ఈర్యతే క్రమాత్
ప్రాజ్ఞో మకారః పరిపఠ్యతేఽఖిలై స్సమాధి పూర్వం
నతు తత్త్వతో భవేత్ 49

తా॥ వరుసక్రమంలో విశ్వుడును జీవుడు అకారమను పేరు కలవారు కదా! సూక్ష్మ శరీభిరామాని ఉకారమను పేరుకలవాడు కదా! ప్రాజ్ఞుడు కారణ శరీరాబిమాని, అఖిల వేదములచేత మకారమను పేరుకలవాడు ఇతడే ఈశ్వరుడు ఇతడు కారణశరీరాబిమాని సమాదికలుగకముందు పరమార్థముగా వాస్తవముగా!రాదు(వ్యష్టిస్థూలాబిమానివిశ్వుడు, సమష్టి స్థూలాబిమాని విరాట్ "అ" వ్యష్టి స్థూలాబి మానితైజసుడు సమష్టి సూక్ష్మభిమానిహిరణ్య గర్భుడు 'ఉ' వ్యష్టికారణా బిమాని ప్రాజ్ఞుడుసమష్టి కారణాబిమాని మాయతో కూడిన ఈశ్వరుడు "మ" కారమ వ్యష్టి సమష్టులకు వాచ్యవాచకములకు అబేదము = (ఈముగ్గురూ కల్పితములే- కావున ఇదియే నిజమని శిష్యుడు భ్రమించరాదు)

శ్లో॥ విశ్వంత్వకారం పురుషం విలాప యేదు కారమధ్యే
బహుదా వ్యవస్థితమ్
తతోమకారే ప్రవిలావ్య తైజసం ద్వితీయ వర్ణం
ప్రణ వస్యచాన్తి మే 50

తా॥ నానా విధములుగా యున్నటి విశ్వుడను పురుషుని అకారమును, "ఉ" కారము నడుమ (తైజసునిలో)లయమొందించవలెను అటు పిమ్మట ఓంకారముయొక్క రెండవ వర్ణమైన "ఉ" కారమును తైజ సుని కడపటి వర్ణమైన 'మ' కారము నందు లయమొందించి చింతింప వలెను

శ్లో॥ మకారమప్యాత్మన చిద్ఘనే పరే విలాపయె
ప్రాజ్ఞ మపీహ కారణమ్
సోఽహం తరం బ్రహ్మ సదా విముక్తిమ।
ద్విజ్ఞాన దృఙ్ముక్త ఉపాధితోఽమలః 51

తా॥ఇపుడు మకారము ను కూడ కారణ శరీరాభిమానియగు ప్రాజ్ఞుని కూడ 'అ'మాత్రయందును జీవసాక్షియగు కూటస్థుని యందును జ్ఞాన ఘనమైన ఈశ్వరసాక్షియందును లయింపవలయును తర్వాత అ'నేను "అహం" ఎల్లప్పుడు మోక్షము కలదియగు పరబ్రహ్మమును జ్ఞానదృక్కు ను(జ్ఞానరూపుడై చూచువాడను) ఏ ఉపాధులు లేని వాడును నిర్మలు డను (అను అనుభవము కలుగును)

శ్లో॥ ఏవం సదాజాత పరాత్మ భావన స్స్వానంద తుష్టః
పరివిస్మృతాఖిలః
ఆస్తేన నిత్యాత్మసుఖ ప్రకాశకస్సాక్షా ద్విముక్తోఽచలవారి
సిన్ధువత్ 52

తా॥ ఇట్లు ఎల్లప్పుడును పరాత్మాను భవం కలిగినవాడును, ఆత్మానంద ముతో తృప్తిపొందిన వాడును, మఱవబడిన సమస్త ప్రపంచము గల

వాడును నిత్యుడైన ఆత్మయును ఆనంద స్వరూపుడును ప్రకాశ స్వరూపుడును, సాక్షాజ్జీవన్ముక్తుడును నిశ్చల సముద్రము వలెయుండును

ఏవం సదాఽభ్యస్త సమాధియోగినో నివృత్త సర్వేంద్రియ
గోచరస్యహి
వినిర్జితా శేషరిపోరహం సదాదృశ్యోభవేయం
జితషడ్గుణాత్మనః 53

ఇట్లు సమాధియోగము కలవాడును, ఇంద్రియములను నిగ్రహించిన వాడును, కామక్రోధాది అరిషడ్వర్గముల జయించినవాడును జయింపబడిన ఐశ్వర్యము వీర్యము యశస్సు శ్రీ, జ్ఞానము వైరాగ్యమను ఆరుగుణములు గల ఈశ్వరుని జయించిన వాడును (బ్రహ్మైక్యమును పొందిన వాడును)-ఎల్లప్పుడు జ్ఞాన విషయము కలవాడునగు అపవమ పురుషుడగు చున్నాను

ధ్యాత్వైవ మాత్మాన మహర్నిశమ్మునిః
స్తిష్ఠేత్సదాముక్త సమస్త బంధనః
ప్రారబ్ధమశ్నన్నభిమాన వర్జితో మయ్యేవ
సాక్షాత్ప్రవిలీయతే తతః 54

ముని ఇట్లు పరబ్రహ్మమును రేయింబవళ్లు ధ్యానించి, ఎల్లప్పుడును విడువబడిన సమస్త బంధములు గలవాడై, ప్రారబ్ధ కర్మచే వచ్చిన దానిని భుజించుచుండును ఆ తర్వాత సాక్షాత్పరబ్రహ్మమైన నాయందే లయము నొందును

శ్లో॥ ఆదౌచమధ్యేచ తథైవచాన్తతో। భవం విదిత్వా భయశోక కారణమ్
హిత్వాసమస్తం విధివాదచోదితం। భజేత్స్వమాత్మాన
మథాఖిలాత్మనామ్ 55

తా॥ ఆదిలోను, మధ్యలోనూ, అంతమందునా, సంసారము భయ, శోకములకు కారణముగాతెలిసి, విధివాదముచే విధింపబడిన సమస్త

కర్మమును విడిచి, అంత సర్వజీవులకును ఆత్మయగు తనను పొంద వలెను

శ్లో॥ ఆత్మన్యభేదేన విభావయన్నిదం। భవేత్యభేదేన
మయాఽఽత్మనాతథా।
యథాజలం వారిని దౌయథాపయః॥ క్షీరేవియద్వ్యోమ్న్యనిలే
యథానిలః 56

తా॥ సర్వాధిష్ఠానమగు తనయాత్మయందు ఈదృశ్యమాన ప్రపంచమును అభేదము చేత భావించుచు, అప్పుడు సముద్రము నందుజలమువలెను పాలయందు పాలవలెను ఆకాశమంతు ఆకాశమువలెను, వాయువు నందు వాయువువలెను అదిష్ఠానమైన నాతో ఐక్యముతో వున్నాడు

శ్లో॥ ఇత్థంయదీక్షేతహి లోకసంస్థితో। జగన్మృషైవేతి విభావయన్మునిః
నిరాకృతత్వాచ్ఛ్రుతియుక్తిమానతో। యదేన్దు భేదోదిశి
దిగ్భ్రమాదయః 57

తా॥ మునియైనవాడు ప్రపంచమున నున్నవాడైనను వేదములవల్లను అనుమానాది ప్రమాణములవల్లను నిషేధింపబడుటవల్ల ప్రపంచము మిథ్యయేయని భావించుచు తెలియునేని చంద్రుడొక్కడేయను జ్ఞానం బున ఇద్దరు చంద్రులను భ్రాంతియు, తూర్పునందు పడమరయను భ్రాంతియు నశించును

శ్లో॥ యావన్న పశ్యేదఖిలం మదాత్మకం తావన్మదారాధన
తత్పరో భవత్
శ్రద్ధాలు రత్యూర్జిత భక్తిలక్షణో। యస్తస్యదృశ్యోఽహ
మహర్నిశంహృది 58

తా॥ ఎంతవరకు సమస్త ప్రపంచమును లయముచేసి, దాని కధిష్ఠాన మైన నన్ను తెలియజాలడో, అంతవరకూ నన్నారాదింప-వలెను ఎవడు

శ్రద్ధాళువు మిక్కిలి అధిక భక్తి గురుతుగా గలవాడో, అతనికి రేయిం బవళ్లు ప్రత్యక్షమైయుండును.

శ్లో॥ రహస్యమేతచ్ఛ్రుతిసార సంగ్రహం। మయా వినిశ్చిత్యతవోదితమ్ ప్రియ।
యస్త్వేతదాలోచయ తీహ బుద్ధిమా। న్సముచ్యతే పాతకరాశిభిః క్షణాత్। 59

తా॥ లక్ష్మణా! ఇది మహారహస్యము వేగము లందలి సారమంతయు నిశ్చయించి, సంగ్రహముగా నీకు ప్రియుడగుటవలన చెప్పితిని దీనినె వడు చక్కగా విచారించునో అతడు అంతఃకరణ శుద్ధి కలవాడై, సమస్త పాపముల చేతను విడువబడును.

శ్లో॥ భ్రాతర్యదీదం పరిదృశ్యతే జగన్మాయైవ సర్వం పరిహృత్యచేతసా।
మద్భావనాభావిత శుద్ధమానస స్సుఖీభవానన్దమయో నిరామయః 60

తా॥ తమ్ముడా! ఈ పరిదృశ్యమాన ప్రపంచమంతయు మిథ్యయని నిశ్చ యించి, మనస్సుచే విడిచి, నాధ్యానముచే భావితమై శుద్ధమానసుడ వై, దుఃఖములు లేనివాడవై, సుఖుడవై, ఆనంద స్వరూపుడవుకమ్ము

శ్లో॥ యస్సేవతే మామగుణం గుణాత్పరం హృదాకదావా యదివా గుణాత్మకమ్
సోఽహం స్వపాదాఞ్చత రేణుభి స్స్వ్పృశన్పునాతి లోకత్రితయం యథారవిః 61

తా॥ ఏవడైనను, ఎప్పుడైనను, నిర్మల మనస్సుతో నన్ను నిర్గుణుడు గను సగుణేశ్వరుని కన్న అతీతముగను తెలుసుకొని, ఉపాసింతురో అతడు నాతో ఐక్యము నొందును (సగుణోపాసకుడు కూడ చిత్త శుద్ధ్యా దులబొంది నా ఐక్యమును పొందును) కావున వారి పాదధూళి సూర్యకిరణములవలె ముల్లోకములను పవిత్రముచేయును

శ్లో॥ విజ్ఞానమేతదఖిలం శ్రుతి సాగర మేకం వేదాన్తవేద్య
చరణేనమయైవ గీతమ్
యశ్శ్రద్ధయావరి పఠేగ్గురు భక్తియుక్తో మద్రూపమేతి
యది మద్వచనేషు భక్తిః 62

తా॥ వేదాంతములన్నియు ఎవనిని బోధించుటయే ప్రయోజనములు గాగలవో, అట్టి నాచేతనే సమస్త వేదముల ముఖ్యమైన సార మంతయు, సంగ్రహించి చెప్పబడిన ఈ రామగీత నెవ్వడు శ్రద్ధతో గురూపదేశముగా, గురుభక్తిగల వాడై, నమ్మకముచే చదువునో, నా వాక్యములందు శ్రద్ధకలిగి పారాయణముచేయునో. అతడు నా ఐక్య మును పొందును

లవణుడను రాక్షసుడు యమునా తీరమందలి మునులను బాధించుచుండెను వారు రాముని వద్దకు వచ్చి రాక్షస బాధల నుంచీ రక్షించవలసినదిగా ప్రార్థించారు శత్రుఘ్నుడు తానే వానిని వధింతు నని రామునితో చెప్పెను రాఘుడు తమ్మునికి కొక దివ్యబాణము నిచ్చి పంపెను మధుపుత్రుని కొడుకగు లవణాసురుని వధించి, మధువన మున మధురానగరమును నిర్మించెను

అక్కడ వాల్మీకి ఆశ్రమమున సీతాదేవి ఇద్దరు కొడుకులను కనెను వాల్మీకి వారికి కుశలవులని నామకరణం చేసెను. వారికి విద్య లను బోధించుటయే గాక రామాయణ కావ్య మంతటినీ చెప్పెను వారిది శ్రావ్యమైన కంఠము వారు రామాయణమును మునులముందు గానము చేయుచుండిరి

రాముడు బంగారు సీతను చేయించి అశ్వమేధాది యాగాలను చేశాడు ఆయాగాలను చూడటానికి మహర్షులు, రాజర్షులు వచ్చేవారు వాల్మీకి కుశలవులను వేంటబెట్టుకొని ఆమునుల వద్దకు పోయెను ఏకాంతంగావున్న వాల్మీకిని కుశుడు జ్ఞానశాస్త్రాన్నిగురించి ప్రశ్నించాడు

వాల్మీకి కుశునికి చెసిన ఉపదేశము ,-

(ఉత్తరకాంత 6వ సర్గ)

వాల్మీకి రపి సంగృహ్యాగాయం తౌ తౌ కుశలవౌ
జగామ ఋషివాటస్య సమీపం ముని పుంగవం 36
తత్రై కాంతెస్థితం శాంతం సమాది వింమే మునిమ్
కుశః ప్రపచ్ఛ వాల్మీకిం జ్ఞాన శాస్త్రం కదాన్తరే 37
భగవన్ శ్రోతు మిచ్ఛామి సంక్షేపాద్భవతోఽఖిలమ్
దేహిన స్సంసృతి ర్బంధః కథము త్పద్యతే దృఢః 38
కథం విముచ్యతే దేహీ దృఢ బంధాద్భవాభిధాత్
వక్తు మర్హసి సర్వజ్ఞ మహ్యం శిష్యాయతేమునే 39

(శ్లో॥ 36 నుండి 39 వరకు తాత్పర్యము)

తా॥ ముని పుంగవుడగు వాల్మీకి ఆ కుశలవులను తీసుకొని మునుల విడిది సమీపమునకు బోయెను, అచట సమాదితర్వాత, ఒంటరిగా నున్న వాడును శాంతుడునగు వాల్మీకిని మాటల ప్రస్తాపంబున జ్ఞానశాస్త్రము ను గురించి కుశుడు ఇట్లు ప్రశ్నించెను "భగవన్! నీవల్ల సంక్షేపము గా సమస్త రహస్యములను తెలియగోరుచున్నాను, జీవునకు ధృడమైన సంసార బంధమెట్లు పుట్టు చున్నది? మహామునీ! జీవుడు సంసారమను పేరుగలయీ దృడబంధమునుండి ఎట్లు విముక్తుడగును? సర్వజ్ఞా! శిష్యుడనగు నాకు చెప్పుము"

వాల్మీకి ఉవాచ —

శ్లో॥ శ్రుణు వక్ష్యామితే సర్వం సంక్షేపాద్బంధమోక్షయోః
స్వరూపం సాధనం చాపి మత్తశ్శృత్వాయథోదితమ్ 40

తా॥ వినుము, నీకు బంధ మోక్షముల స్వరూపంబును, సాధనంబును సంక్షేపముగా చెప్పెదను, నావలనవిని ఎట్లుచెప్పబడినదో

శ్లో॥ తద్దైవాచర భద్రంతే జీవన్ముక్తో భవిష్యసి
దేహఏవ మహా గేహ మదేహస్య చిదాత్మనః 41

తా॥ అట్లే ఆచరింపుము, నీకు మంగళమగును జీవన్ముక్తుడవు కాగల
వు దేహరహితుడగు జ్ఞాన స్వరూపుడగు ఆత్మకు దేహమే పెద్దగృహము

శ్లో॥ తస్యాహంకార ఏవాస్మిన్మంత్రీ తేనైవ కల్పితః
దేహగేహాభిమానం స్వం సమారోప్య చిదాత్మని 42

తా॥ అయాత్మకి దోవామునందు "అహంకారమే 'మంత్రి ఆ అహంకా
రము ఆత్మ చేతనే కల్పింపబడినది ఆ అహంకారము దేహరూపమైన
గృహమందు తనయభిమానమును (నాదిఅనుట) ఆత్మయందా రోపించి

శ్లో॥ తేనతాదాత్మ్య మాపన్నః స్వచేష్టిత మశేషతః
విదదాతి చిదానందె తద్వాసిత వపుస్స్వయమ్ 43

తా॥ ఆయాత్మతో అబేదమును పొంది యుండును, కావున తనకార్య
మును సమస్తమూను ఆత్మయందు చేయుచున్నది తాను జడమైనను
ఈ అహంకారము ఆత్మచే ప్రకాశింపచేయ బడిన రూపముగలది

శ్లో॥ తేన సంకల్పితోదేహీ సంకల్ప నిగళావృతః
పుత్ర దారగృహాదీని సంకల్ప యాతి చానిశమ్ 44

తా॥ ఆ అహంకారవశమున సంకల్పములు గలవాడై జీవుడు సంకల్ప
మను సంకెల చే చుట్టబడి ఎల్లప్పుడు, భార్యాబిడ్డలు ఇండ్లు మొదల
గు వానిని కోరుకొనుచుండును

సంకల్ప యన్ స్వయందేహీ పరిశోచతి సర్వదా
త్రయస్తస్యాఽహమో దేహా అధమోత్తమ మధ్యమా 45

ఇట్లు జీవుడు సంకల్పములు చేయుచూ తానెల్లప్పుడూ దుఃఖించు
చుండును అహంకారము తో తాదాత్మ్యము నొందియున్న జీవునకు
అధమము మధ్యమము, ఉత్తమము (సత్త్వరజస్తమో గుణములు)
మూడు దేహములు కలవు

తమస్సత్త్వ రజస్సంజ్ఞా జగతః కారణం తేః స్థితేః
తమో రూపాది సంకల్పాన్నిత్యం తామ సచేష్టయా 46

ఈ రజస్సత్త్వతమో గుణములే ప్రపంచ స్థితికి కారణము అందుతమో గుణ ప్రధానమైన సంకల్పము వలన ఎల్లప్పుడు తామస కార్యములు కలవాడై

అత్యంతతామసోభూత్వా కృమి కీటత్వ మాప్నుయాత్
సత్త్వరూపోహి సంకల్పో ధర్మజ్ఞాన పరాయణః 47

మిక్కిలి తామసుడై క్రిమి కీట జన్మముల నొందును సంకల్పము సత్త్వగుణ ప్రధానమైనచో దర్మజ్ఞానములందాసక్తి కలవాడై

అదూర మోక్ష సామ్రాజ్యః సుఖరూపో హితిష్ఠతి
రజోరూపోహి సంకల్పోలోకే సవ్యవహారవాన్ 48

సమీపముననే మోక్షసామ్రాజ్యము కలవాడై సుఖరూపుడై యుండును ఆసంకల్పము రజోగుణ ప్రధానము కలిగినదైనచో లోకమందు వ్యవహారము కలవాడై

పరితిష్ఠంతి సంసారే పుత్రదారాను రంజితః
త్రివిధంతు పరిత్యజ్య రూపమేతన్మహా మతే 49

పుత్రదారాదులచే సంతోషింప బడినవాడై సంసారమందుండును ఓమహామతీ ఎవని సంకల్పము ఈ మూడు విధములైన రూపములను విడిచి

సంకల్పః పరమాప్నోతి పదమాత్మ పరిక్షయే
దృష్టీస్సర్వాన్ పరిత్యజ్య నియమ్య మనసామనః 50

ఉపశాంతుడగునో, అతడు సంకల్ప స్వరూపముల విడుచుటచేసి పరమ పదము నొందును అందువల్ల నీవు ఇంద్రియవిషయముల నన్నింటినీ విడిచి మనస్సు చేమనస్సును నిగ్రహించి

సబాహ్యాఽభ్యంతరార్థస్య సంకల్పస్యక్షయంకురు
యది వర్ష సహస్రాణి తపశ్చరసి దారుణమ్ 51

బాహ్యాభ్యంతరములగు వస్తువులతో కూడిన సంకల్పము ను నాశము చేయుము నీవు వేల కొలది సంవత్సరములు దారుణ తపస్సుచేసినను

పాతళస్తస్యభూస్తస్య స్వర్గ స్తస్యాపితేఽనఘ
నాన్యత్కశ్చిదు పాయోఽస్తి సంకల్పోపశమాదృతే (శ్రే) 52

పాతాళమునయున్ననూ భూలోకము న యున్ననూ స్వర్గమున యున్ననూ సంకల్ప వినాశము తప్ప - తప మైన ఉపాయములు మోక్షమునకు లేదు

అనాబాదేఽవికారాస్వే సుఖే పరమ పావనే
సంకల్పోపశమే యత్నం పౌరు షేణ పరం కురు 53

అందువల్ల బాధారహితమును వికారరహితమును ఆత్మ సుఖమునిచ్చునదియు పరమ పవిత్రమగు సంకల్పనాశమునందు పురుషకారముచే పరమప్రయత్నము చేయుము

సంకల్పతంతౌ నిఖిలా భావాః ప్రోక్తాఃఖిలానఘ
చిన్నేతంతౌ నజానీమః క్వయాంతి విభవాః 54

అనఘా! సంకల్పమనుదారమందే కదా సమస్త విషయము లును కూర్చబడియున్నవి ఆదారము తెగినచో ఆ ఉత్తమ విషయములన్నియు ఎచటికి పోవునో మనకు తెలియదు

నిస్సంకల్పో యదాప్రాప్త వ్యవహార పరోభవ
క్షయేసంకల్ప జాలస్యజీవోబ్రహ్మత్వమాప్నుయాత్ 55

అందువల్ల నీవు నిస్సంకల్పుడవై పారబ్ధవశమున లభించిన వరకు వ్యవహారమందాసక్తుడవగుము సంకల్పసమూహమునశించినచో జీవుడు బ్రహ్మత్వము నొందును

అధిగత పరమార్థతాము పేత్యప్రసభమపాస్య వికల్ప జాలముచ్చైః
అధిగమయ పదం తదద్వితీయం వితత సుఖాయ సుషుప్త చిత్త
వృత్తిః 56

అట్లుగుడవలన నిప్బ్రహ్మతత్త్వమును బాగా విచారించి తెలిసికొని సంకల్పములన్నింటినీ విడచి మనోనాశము పొందిన వాడవై సకల వేదాంత

బోధితమైన సచ్చిదానంద అద్వితీయ బ్రహ్మభావము నొంది మోక్షరూప పరమ సుఖము నొందుము

వాల్మీకోపదేశముతో కుశుని అజ్ఞానము పోయినది కుశలవులు అయోధ్యా నగరమున రామాయణ గానము చేయుచుండిరి శ్రీరాముడు గొప్ప సమావేశము ఏర్పాటు చెసి కుశలవులను పిలిపించి వారిచె గానం చెయించెను శ్రీరామచంద్రుడు పరమానంద భరితుడై, భరతుని పిలి పించి ఆ బాలురకు పదివేల బంగారు నాణెముల నిమ్మనెను "కంద మూలము లాహారముగాగల మాకు బంగారుతో ఏమి పని?" అని ఆ బహు మానమును స్వీకరింపక వాల్మీకి వద్దకు వెళ్లిరి.

ఆ బాలురు సీతా కుమారులని రాముడు తెలుసుకొనెను శత్రుఘ్నుని హనుమంతుని, విభీషణుని, అంగదుని పిలిపించి వారితో "వాల్మీకిని, సీతను పిలుచుకొని రండు సీత సభామధ్యమున అందరికి నమ్మకము కలుగునట్లు శపథము చేయవలయును" అని చెప్పెను వారు పోయి వాల్మీకికి చెప్పిరి వాల్మీకి సీతతోను, కుశలవులతోనూ అయోధ్య కు వచ్చెను సభలో, "ఈమె ఉత్తమ వ్రతములు గల నీ ధర్మపత్ని పాపరహితురాలు వీరిద్దరూ నీ బిడ్డలే నేనసత్యమాడను. నేను చెప్పి నది అసత్యమైతే, నాతపస్సంతయూ వృధాయగుగాక!" అని వాల్మీకి చెప్పెను రాముడు ''ఓ బ్రహ్మర్షీ! నా కంతయు తెలుసు, లోకభయా నికి జడిసి పతివ్రత అయిన సీతను నేను విడిచి పెట్టితిని లోకుల ఎదుట సీత పరిశుద్ధురాలనీ, ఆమెపై నాకుతొల్లిటి ప్రేమ కలగాలనీ నా అభి మతం" అని పలికెను సీతాదేవి నేలను చూస్తూ ఉత్తర దిక్కుకు తిరిగి, చేతులు జోడించి, వినయ విధేయతలతో

"రామాదన్యం యథాఽహంవై మనసాఽపి న చిన్తయే
తథామే ధరణీదేవీ వివరం దాతుమర్హసి"

"రాముని తప్ప ఇతర పురుషుని మనస్సులోనైనా తలపకున్న పక్షమున భూదేవి నాకు క్రిందికి పోవడానికి రంధ్రమివ్వాలి" అని శపథము చేసి నది. వెంటనే తేజోరూపులయిన నాగులు ఒక దివ్య సింహాసనాన్ని

మోసుకొని వచ్చారు అందుండి భూదేవి తన రెండు చేతులతో సీతా దేవిని, కౌగిలించుకొని ఆమెను సింహాసనములో కూర్చుండ బెట్టుకొని పాతాళానికి పోయింది దేవతలు పుష్పవర్షాన్ని కురిపించారు

ఆనాటినుండి రాముడు సర్వదా విరక్తుడై, ఆత్మధ్యాన పరుడై ఏకాంత ములోనే వుండుచుండెను ఒకనాడు రాముడు ధ్యాననిమగ్నుడై యుం డగా కౌసల్య రాముని సాక్షాన్నారాయణుడిగా ఎఱిగి అతనివద్దకు చేరి భక్తితో ఇట్లు పలికెను

శ్రీరాముడు కౌసల్యకు బోధించిన సంసారతరణోపాయము

(ఉత్తరకాండ 7 వసర్గ)

'రామా! నీవులోకమునకు ఆదికారణమువు ఆదిమధ్యాంత రహితుడవు పరమాత్మవు పరమానందరూపుడవు సర్వవ్యాపుడవు పురుషుడగు ఈశ్వ రుడవు పుణ్యాతిశయమున నాదర్భరూపమైన గృహ మందు పుట్టితివి రఘువరా! నాకిప్పుడు అవసానసమయమయ్యెను ఇప్పటికినీ అజ్ఞానము వల్ల కలిగిన సంసార బంధమ్ము నివర్తిల్లకున్నది స్వామీ! ఇప్పుడైనను నాకు సంసారబంధము విడిపించు నట్టిజ్ఞాన మెట్లు కలుగునో దానిని సంక్షేపముగా భోదించుము ఇట్లు వైరాగ్యముతో పలుకునట్టియు, ముసలితనముచే జీర్ణమైనదియు పుణ్యవతియు యగు తల్లియందు ప్రీతికలవాడై దయాళువు ధర్మాత్ముడైన రాముడిట్లు బోదించెను –

మార్గాస్త్రయోమ యాప్రోక్తాః పురామోక్షాప్తిసాదకాః
కర్మయోగో, జ్ఞానయోగో, భక్తియోగశ్చ శాశ్వతః 59

మోక్షసాదనములైన మూడు మార్గములను పూర్వము నేను నుపదేశించితిని అవి కర్మయోగము, జ్ఞానయోగము, శాశ్వతమైన భక్తి యోగము

భక్తిర్ద్విబిధ్యతే మాతస్త్రి విధా గుణబేదతః
స్వభావోయస్య యస్తేన తస్యభక్తి ర్ద్విబిద్యతే 60

తల్లి! సత్త్వరజస్తమోగుణముల భేదము వల్ల భక్తిమూడు విదములుగా యున్నది ఎవనికే గుణము స్వభావమో వాని భక్తి ఆ గుణముచే బేదము నొందును,

యస్తు హింసాం సముద్దిశ్య దంభం మాత్సర్యమేవవా
బేద దృష్టిశ్చ సంరంబీ భక్తోతామసస్స్మృతః 61

ఎవడు పరహింసాపరుడై దంబము కలిగి పరుల సుగుణాలను ఓర్వజాలడో శత్రువు మిత్రుడు అను బేద దృష్టి కలిగి తనుచేసేపనే సరియైన దంటుంటాడో వాడు తామసబక్తుడు –

పలాబి సందిర్భోగార్దీ దన కామో యశస్తథా
అర్చాదౌ బేదబుద్ధ్యామాం పూజయేత్సతు రాజసః 62

ఫలాలను కోరేవాడూ, బోగాలను కోరేవాడు, కీర్తికాముడు, నా పూజే గొప్పది ఇతరులది హీనమైనదనే వాడూ–రాజసభక్తుడు

పరస్మిన్నర్పితం యస్తు కర్మ నిర్హరణాయవా
కర్తవ్యమితివా కుర్యాత్ బేదబుద్ధ్యా ససాత్త్వికః 63

తన పాపము పోవుటకై కర్మపలాన్ని బగవదర్పితంచేయు చున్నాను భగవంతుడు ప్రసాదించిన కర్మలను భగవదర్పితముగా భేదబుద్ధితో సగుణారాధనతో) చేయునో అదిసాత్త్విక బక్తి –

మద్గుణాశ్రయణాదేవ మయ్యనంత గుణాలయే .
అవిచ్ఛిన్నామనో వృత్తిర్యథా గంగాంబునో అంబుదౌ 64

నా గుణము లనన్నింటినీ అను సందానముచేసి అవితన యందుండునవిగా భావించి, నాకును తనకును అత్యంత అబ్జేదబుద్ధితో సముద్రంలో గంగాజలంవలె తనమనోవృత్తి, అబేదబుద్ధి అవిచ్ఛిన్నమై ఎడతెగక యుంటుందో,–

తదేవ భక్తి యోగస్య లక్షణం నిర్గుణస్యహి
అహైతుక్య వ్యవహితాయ భక్తిర్మయి జాయతే 65

అదే నిర్గుణభక్తి యోగానికి లక్షణం నా యందు నిష్కారణము భేదబుద్ధి లేని భక్తి ఏదికలుగునో

సామేసాలోక్య సామీప్యసార్ష్టి సాయుజ్యమేవవా
దదాత్యపి నగృహ్ణంతి భక్తామత్సేవనం వినా 66

అదినాయొక్క సాలోక్య, సామీప్య, సాయుజ్యసార్ష్టిముక్తులని పిస్తుంది అమ్మా! నా భక్తులు ఈ నాలుగు ముక్తులను కోరక నా సేవనే కోరుకొనెదరు

సఏవాత్యంతి యోగో భక్తి మార్గస్యభామిని
ముద్భావం ప్రాప్నుయాత్తేన అతిక్రమ్య గుణత్రయమ్ 67

అదియే భక్తి యొక్క సంపూర్ణయోగము తల్లీ ఆ సంపూర్ణయోగముచే గుణాతీతుడై మాద్భావమును పొందుము –

మహతా కామహీనేన స్వధర్మాచరణేనచ గొప్పదియు ఫలకామన లేని స్వధర్మానుష్ఠానము చేతను

కర్మయోగేన శస్తేన వర్జితేన విహింసనం
మద్దర్శన స్తుతి మహాపూజాభి స్మృతి వందనైః 68

అనుప్రశస్తమైన కర్మ యోగము చేతను, హింసను విడుచుట చేతనునన్ను దర్శించుట, స్తుతించుట, పూజించుట నన్నేతలంచుట, నాకే మొక్కుటచేతను,

భూతేషుమద్భావనయా సజ్జేనాసత్యావర్జనై
బహుమానేన మహతాం దుఃఖానామను కంపయా 69

సర్వభూతములందు నన్ను భావించుట చేతను విషయము లందనాసక్తియు, అనిత్యములందు విరక్తియు పూజ్యులను గౌరవించుటచేతను అర్తుల యందు కరుణ

స్వసమానేషు మైత్ర్యాచ యమాదీనాం నిషేవయా
వేదాంత వాక్య శ్రవణాన్మమ నామాను కీర్తినాత్ 70

తనసమానులతో మైత్రి యమనియమాది అష్టాంగ యోగముచే వేదాతం వాక్య శ్రవణము చేతను నానామముల కీర్తించుట వేతను

సత్సంగే నార్జవేనైవ హ్యగహమ పరివర్జనాత్
కాంక్షయా మమధర్మస్య పరిశుద్ధాంతరో జనః 71

సత్పురుషుల సహవానము నిష్కపటము, అహంకార రాహిత్యము, నాధర్మమైన సచ్చిదానందమంగు ఆసక్తి పరిశుద్ధ మనస్సు కలవాడు-

మద్గుణశ్రవణా దేవ యాతి మామంజసాజనః
యచావాయు వశార్గంద స్వాశ్రయాద్ఘ్రాణ మావిశేత్ 72

నాగుణములను వేదాంతవాక్య శ్రవణము వల్లను నను శ్రీఘ్రముగా పొందును ఏట్లుగంధము వాయువుచె ము క్కునకు చేరుకొనునో-

యోగాభ్యాసరతం చిత్త మేవ మాత్మాన మావిశేత్
సర్వేషు ప్రాణి జాతేషు హ్యహమాత్మా వ్యవస్థితః 73

అట్లు యెగాభ్యాసము వలన, మనస్సు ఆత్మను పొందును సమస్త ప్రాణులందు నేను అత్మయై యున్నాను

తమజ్ఞాత్వా విమూఢాత్మా కురుతే కేవలం బహిః
ప్రియోత్పన్నై రైనేక బేధై ర్ద్రవ్యైర్మే నాంబతోషణమ్ 74

అట్టి నన్ను తెలియక మూఢులు బైటనున్నానని (ప్రతిమాదులందు) పూజించుచున్నారు. అమ్మా గంధ పుష్పదీప ధూపానులచే నాకు సంతోషముకలుగదు

భూతావమాననార్చాయ మర్చితోఽహం నపూజితః
తావన్మామ మర్చయద్దేవం ప్రతిశూయో స్వకర్మభిః 75

సమస్త భూతముల నవమానించువాని చేత ప్రతిమ యందు పూజింప బడిన వాడనయ్యు నేను వాస్తవముగా పూజింపబడను,

యావత్సర్వేషు భూతేషు స్థితం చాత్మని నస్మరేత్
ఎంత వరకు సమస్త భూతముల యందునునన్నున్న వానిగా తలంపడో ఎవడు తనకును పరమాత్మయగునాకున్నూ భేదముచూచునో

భిన్న దృష్టేద్భయం మృత్యుస్తస్య కుర్యాన్న సంశయః
మామతస్సర్వభూతేషు పరిచ్ఛిన్నేషు సంస్థితాన్ 76

భిన్నబుద్ధికలవానికి మృత్యువు భయమును కలిగించును అందుచే పరిచ్ఛిన్నములైన సర్వభూతములందును ఒకడైయున్న నన్ను

ఏకంజ్ఞానేన మానేన మైత్ర్యా చార్చే దభిన్నధీః
చేతసైవానిశం సర్వ భూతాని ప్రణమేత్సుధీః 77

జ్ఞానముచేతను, సమ్మానముచేతను, మైత్రిచేతను, పూజింపవలెను

జ్ఞాత్వామాం చేతసం శుద్ధం జీవరూపేణ సంస్థితమ్
తస్మాత్కదాచిన్నేక్షేత్రభేద మీశ్వర జీవయోః 78

శుద్ధుడను, సర్వరూప జీవుడను అని ఎరిగి పండితుడైనవాడు మనస్సులోనే సమస్తప్రాణులకు మనస్సులోనే నమస్కరించవలెను అందు చేత జీవునకును, ఈశ్వరుడగు నాకును ఒకప్పుడును భేదము చూడరాదు,

భక్తియోగో జ్ఞానయోగో మయామాత రుదీరితః
ఆలంబ్యైకతరం వాపి పురుషశ్శమ మృచ్ఛతి 79

తల్లీ ఇట్లుభక్తి యోగ జ్ఞాన యోగములు నాచే చెప్పబడినవి ఇందొక్కటి అవలంబించినను పురుషులు శాంతిని బొందెదరు

తతోమాం భక్తి యోగేన మాతస్సర్వహృది స్థితిమ్
పుత్రరూపేణవా నిత్యం స్మృత్వా శాంతి మవాప్స్యసి 80

అందువల్ల తల్లీ! నీవు భక్తి యోగమున సర్వహృదయాంతర్యామినైన నన్ను ఆరాదింపుము లేక నన్ను పుత్రునిగానే ధ్యానించినసూ శాంతిని పొందగలవు -

రాముని వాక్యములు విని కౌసల్య ఆనందించి ఎల్లప్పుడు రాముని ధ్యానించి సంసారబంధ ముక్తురాలై మూడుగతులను (అర్చిరాది సాత్త్వికగతి 2 ధూమాది తామసగతి 3 జననమరణాది రాజసగతి) దాటి పరమగతి రూపమైన మోక్షము ను పొందెను –

పూర్వము రాముడు తనకు చిత్రకూటంలో ఉపదేశించిన తత్త్వము ను గ్రహించి కైకేయియూ సుమిత్రయూ కూడ రాముని యందు భక్తితో, పరమ పదమును బొందిరి

భరతుడు రామాను మతితో తనమేన మామయగు యుదాజిత్తు వద్దకుపోయి అచ్చట మూడుకోట్ల గంధర్వులను హతమార్చెను, భరతుడు పుష్కరావతి తక్షశిల యనురెండునగరాలను నిర్మించి తనకుమారులైన పుష్కరుని సుతక్షులను రాజులుగాజేసి, తిరిగి రాముని వద్దకు చేరుకున్నాడు లక్ష్మణుని పశ్చిమదిశకు రాముడు పంపాడు అక్కడున్న క్రూరులగు బిల్లులను జయించి, లక్ష్మణుడు తనకుమారులైన అంగద చిత్రకేతువులకు రెండు నగరాలను నిర్మించి యిచ్చి వారలను రాజులుగా చేసి తిరిగి అయోధ్య చేరి రామ సేవాతత్పరుడాయెను

కొంత కాలము గడచి పోయినది కాలపురుషుడు ముని వేషము తో రాముని వద్దకు వచ్చి కొన్ని ఏకాంత విషయములను మాట్లాడ వల యునని చెప్పెను రాముడు లక్ష్మణుని ద్వారము చెంత ఉండవలసిన దనియూ ఎవరినీ లోనికి రానియ వద్దనియూ, అటుల ఎవరైనా లోనికి

రావటానికి ప్రయత్నిస్తేవానిని కటారుతో తెగటార్చుమని చెప్పాడు కాల పురుషుడు రామునితో, "రామప్రభూ! నన్ను బ్రహ్మ నీదగ్గరకు పంపాడు ఆయన నీతో ఇట్లు చెప్పమనినాడు ఓ రామా! నివు సాక్షాత్తు విష్ణు స్వరూపుడవు రావణ వధార్థము భూలోకమున అవతరించితివి ని కోరిక తీరినది ఆ గడువూ తీరి పోయింది ఒక వేళ నీకు ఇంకా మనుష్యలోకంలో వుండాలని వుంటె నిన్ను శాసించు వారెవ్వరూ లేరు దేవలోకానికి పోతే దేవతలకు వియోగ బాధపోతుంది " కాలపురుషుని మాటలువిని రాము డానందించాడు వారు మాటలాడు చున్నుండగా దూర్వాసుడు రాముని దర్శనార్థము ద్వారము కడకు వచ్చి లోనికి పోనీయ వలసిందిగా కోరాడు లక్ష్మణుడు 'రాము డేదియో కార్యములో నిమగ్నమై యున్నాడు, కొంత సేపు ఓపిక పట్టవలసినదిగా చెప్పెను కాని దూర్వాసుడు కోపంతో "రాముని చూపించక పోతే ఈ రాజ్యాన్నీ, నీవంశాన్నీ భస్మం చేస్తాను తిరుగులేదు" అని చెప్పగా లక్ష్మణుడు రామునికి దూర్వాసుని అగమనము తెలిపెను

రాముడు కాలపుషుని పంపివేశాడు అత్రికుమారుడైన దూర్వాస మునీంద్రునికి సాదరంగా నమస్కరించి అతనిఅభిలాషను తెలుసుకొనినాడు "రామా' నేను వెయ్యేండ్లు పవాస వ్రతము చేసి ముగించాను సిద్ధాన్నము ను పెట్టవలసింది అని కోరాడు అమృత తుల్యమగు సిద్ధాన్నమును మునికి వడ్డించి ఆయనకు సంతృప్తి పరచి ఆశ్రమము నకు పంపివేసెను

రామాజ్ఞకు బిన్నముగా తానులోనికి వచ్చినందులకు తనను వధింపుమని లక్ష్మణుడు వేడుకొనెను రాముడు ధర్మమును సంరక్షించు నిమిత్తము లక్ష్మణునితో, "నీకిష్టమయిన చోటికి పొమ్ము అని చెప్పెను లక్ష్మణుడు సరయూనదీ తీరమునకు పోయి ప్రాయోపవేశము చేసి పరబ్రహ్మమును ధ్యానించెను దేవతలు పుష్పవర్షము కురిపించిరి

దేవేంద్రుడు లక్ష్మణుని వైకుంఠమునకు తీసుకొనిపోయెను. అచట ఆతడు ఆదిశేషుని రూపము దాల్చెను రాముడు భరతునికి రాజ్యాధిపత్యమిచ్చి తానును లక్ష్మణుని వలె భూలోకమును విడి పోవలయునని తెలుపగా భరతుడు తనకు రాజ్యమక్కరలేదు రామసాన్నిధ్యమే తనకు కావలయునని చెప్పాడు శత్రుఘ్నుడు కూడ అదే విధముగా పలికెను వానరులు రాక్షసులు కూడా రామసాన్నిధ్యమునే ఆకాంక్షించిరి రాముడు కుశ లవులకు కోసల రాజ్యాన్నిచ్చి విభీషణుని రాక్షస రాజ్యాన్నేలు కోవలసిందిగా ఆజ్ఞాపించి, ఆంజనేయునితో చిరకాలము జీవించి యుండవలసిందని చెప్పెను జాంబవంతుని 'ఇచ్చటే యుండుము అనెను మిగిలిన వానర, రాక్షసులనందరినీ తన వెంట వచ్చులాగున ఆదేశించెను

మరునాడు ప్రాతఃకాలమున రాముని మహాప్రస్థానము జరిగెను పౌరులు, భరత, శత్రుఘ్నులు, సుగ్రీవుడు, సర్వులు రాముని అనుగమించిరి

రాముడు లేని అయోధ్య శూన్యమాయెను రాముడు సరయూ నదీతీరమునకు చేరెను రాముడానంద సంయుక్తుడై తన విరాడ్రూపమును స్మరించెను బ్రహ్మాండ మంతయు, తన హృదయము నందే యున్న దానినిగ జూచెను అచ్చటికి బ్రహ్మ దేవతలు, ఋషులు, సిద్ధులు వచ్చిరి ఆకాశమంతయు దేవ విమానములతో నిండిపోయెను పుష్పవృష్టి కురిసెను, దేవతలు మృదంగములు వాయించిరి విద్యాధర కిన్నరులు గానం చేసిరి

రాముడు సరయూనదిని స్పృశించి, నదిలోనికి నడచిపోయెను, ఆక్లే వానరులు, రాక్షసులు, ఇతరులు నదీజలము జొచ్చిరి

అప్పుడు బ్రహ్మ రాముని విధంగా స్తుతించెను రామా! నీవు సాక్షాత్ పరమాత్మవు సదానందమయుడివి, నేను నీదాసుడను, వైకుంఠానికి

రమ్మని నేను చేసిన ప్రార్థనను నెంవేర్చితివి నేను తప్ప ఇతరు లెవ్వరూనిన్ను తేలునుకోనలేరు, నీకుసహస్రనమస్కారములు" బ్రహ్మ దేవుని ప్రార్ధనవిని దేవతలందరు చూచు చుండిగా మాహాప్రకాశతొ చతుర్భుజుడయ్యాడు శంఖ చక్ర గదా, నందకాలు నాల్గు చేతులల్లో ప్రకాశించాయి లక్ష్మణుడు ఆదిశేషుని రూపమున స్వామికి పానుప య్యాడు భరతుడు పాంచజన్యమనె శంఖముగా మారాడు శత్రుఘ్నుడు సుదర్శన చక్రమయ్యాడు సీతాదేవి ముందుగనే లక్ష్మిదేవి రూపాన్ని దాల్చినది,

పురాణపురుషుడగు విష్ణువును బ్రహ్మేంద్రా దులందరు స్తుతించిరి అపుడు విష్ణువు బ్రహ్మతో "వీరందరు నా భక్తులు నా యందును రక్తి కలవారు వీరు నర వానర, భల్లూక, పక్షి, పశువు లయినా పుణ్యవంతులు, వారందరిపీ వైకుంఠానికి రప్పించు " అని అన్నాడు బ్రహ్మ వారందరినీ సత్యలోకం పైన వుండే ''సాంతానిక" మనే పేరు గల లోకానికి పొందింప చేశాడు రాముని వెంట వచ్చిన వారందరూ నదిలో మునిగి శరీరాలను త్యజించారు సుగ్రీవుడు సూర్యు నిలో చేరాడు దైవాంశ సంభూతులయిన వారందరూ నారివారి దేవతల ను చేరుకొనినారు అందరూ "సాంతానిక" లోకానికి పోయారు

ఈ విదముగ శ్రీ శంకరుడు పార్వతీ దేవికి శ్రీరామ చరిత్రను చెప్పి విరమించెను

ఓం

ఎవరీ అధ్యాత్మ రామాయణంలోని ఒక్క శ్లోకంలోని ఒక పాదభావాన్నయిననూ చదువుదురో, వారియొక్క వేయి జన్మముల పాపముల నుండి విముక్తులయ్యేదరు ప్రతిదినమూ అనేక పాపముల చేసేవారయినా భక్తితో ఈ గ్రంథంలోని ఒక్క శ్లోక తాత్పర్యాన్ని పఠించినా, వారు సర్వ పాతకముల నుండి విముక్తులయి, ఇతరులకు లభించనట్టి రాముని సాలోకాన్ని పొందెదరు పూర్వం శ్రీరాముడు తన చరిత్రాన్ని వ్రాయవలసినదిగా మహాదేవునితో చెప్పెను ఇది భవిష్యద్విషయంగల ఉత్తరకాండతో చేరి వుంది ఈ రఘునాయకుడగు రామ చరితను రామ సాన్నిధ్యంలో చదివిన ఎడల రాముడు మిక్కిలి ఆనందించును, ఈ రామాయణ కావ్యం మహాపుణ్యప్రదం దీనిని శంకరుడు భవానీ దేవికి ఉపదేశించెను దీనిని భక్తితో చదివిననూ, వినిననూ' వారు నూరు జన్మలలో చేసిన పాపములనుండి విముక్తులయ్యేదరు

భక్తితో నిత్యం ఈ అధ్యాత్మ రామాయణమును విన్నవారికి వ్రాసినవారికీ, రాముడతనియందను గ్రహము కలవాడై, సీతా దేవిని ప్రక్కనే యుంచుకొని, సకల సంపదల నిచ్చును అతడు త్రికరణ (మనో, వాక్, కాయ) శుద్ధిగల వాడై విష్ణుపదమును బొందును

హరిః ఓమ్ తత్ సత్

## శ్రీ మదధ్యాత్మ రామాయణము సమాప్తము



ఓం

# శ్రీరామతత్త్వ సుధానిధి

ఉమామహేశ్వర సంవాద రూపమగు అధ్యాత్మ రామాయణము బ్రహ్మాండ పురాణాంతర్భాగము అది కర్మ భక్తి జ్ఞానములకు నిధి ప్రత్యగాత్మ స్థితియె అధ్యాత్మము దేహమందలి ప్రత్యగాత్మయే కడపట పరమ సత్యమగు బ్రహ్మముతో ఏకత్వ మందుచున్నదన్న పరమ సత్యమును అధ్యాత్మ రామాయణము సంపూర్ణముగా స్థాపించుచున్నది

అధ్యాత్మ రామాయాణమున శ్రీరాముడు జగద్గురువు అతని జీవన చర్య, బోధ ఏకత్వము ను బొందినవి అధ్యాత్మ రామాయణము వేదముల తత్త్వ విజ్ఞానముపై భాష్యము కౌసల్యా స్తుతి ఉపనిషద్విజ్ఞాన యుక్తమగు అద్వైత భక్తితో సంపూర్ణమై యున్నది ఇందు ఉపనిషత్ గీతా బాగవతాదుల యందలి శరణాగతి భావము, ఐక్యజ్ఞానము సమ్మిళితమైనవి

కథాగమనమున సర్వత్ర శ్రీరాముని దివ్యత్వము పరిస్ఫుటముగా నిరూపింప బడినది దివ్య జ్ఞాన మాతనియందు మూర్తిగొన్నది అతడు వేదాది శాస్త్రములలో వర్ణింపబడియున్న ఒక ఋషి, జీవన్ముక్తుడు స్థితప్రజ్ఞుడు యోగీశ్వరుడు యోగేశ్వరుడు

మానుషత్వ, దివ్యత్వభావములు శ్రీరాముని యందు కాన్పించును మానుష బావమున నున్నను రాముని యందు సర్వాతీత స్వభావము నిస్త్రైగుణ్యస్థితి నిరంతరము భాసించును ఈ రెండు తత్త్వములును అధ్యాత్మ రామాయణము అద్భుత కౌశలముతో మేళవించినది కర్మ జ్ఞాన భక్తి యోగములు సూక్ష్మముగా, సుందరముగా మోక్షసాధనములుగా ఉపదేశింపబడి యున్ననూ, భక్తిప్రవత్తులందు ప్రాధాన్యము వహించినవి.

శ్రీరామోపదేశము సప్త కాండములయందంతటను వ్యాపించి యున్నను, ఉత్తరకాండ యందలి శ్రీరామ గీత రాముని సారబోధమునకు నిధానమైయున్నది అధ్యాత్మ రామాయణము పరమాత్మస్పష్టబోధ·

అద్వైతసిద్ధి (తత్త్వమసి. అధ్యాత్మ రామాయణమును శ్రీరామోప షత్తు అని కూడా వ్యవహరిస్తారు ఈ రామాయణంలో కథ పేరుకు మాత్రమే సీతారామ తత్త్వం ఇందులోని ప్రధాన విషయం. వాల్మీకి రామాయణంలో కద ప్రధానం ఆధ్యాత్మిక విషయం గౌణం. సంస్కృత రామాయణాలలో వాల్మీకం తర్వాత ప్రసిద్ధి కెక్కినది అధ్యాత్మ రామాయణమే వాల్మీకి రామాయణంలో గోప్యంగా నుంచబడిన శ్రీరాముని పరబ్రహ్మస్వరూప, తత్త్వాలను వేదవ్యాస మహర్షి ఈ అధ్యాత్మరామాయణంలో మృదుమదుర శైలిలో వెలువరించాడు

"సకృదేవ ప్రపన్నాయ తవాస్మీ తి చ యాచతే
అభయం సర్వ భూతేభ్యోదదామ్యే తద్వ్రతం మమ ॥

ఈ శాశ్వతాభయ ప్రదానం చేసిన శ్రీరాముని కృపవినా మోక్షసిద్ధి లేదు

అధ్యాత్మ రామాయణము సర్వసమన్వయ దర్శనముగా మానవులకు దివ్య జీవన పథమును నిరూపించుచున్నది ఈ పథము ననుసరించినచో ఇచ్చటనే-ఇహైవ-మనము శ్రీరామ రాజ్యమున నివసించగలము అధ్యాత్మరామాయణము వలన మానవుడు విశ్వపౌరుడై, జీవన్ముక్తుడు కాగలడు

సుందర కాండను నియమ నిష్ఠలతో పారాయణ చేసి, శ్రీరాముని కృపతో ఈ మహోత్కృష్ట గ్రంథాన్ని సరళ భాషలో అనువదించిన శ్రీపవని వేణుగోపాల్ గారి కృషి అభినందనీయము వారికి ఆ అయోధ్య రాముడు ఆయురారోగ్యైశ్వర్యములనిచ్చుగాక- "రామో విగ్రహవాన్ ధర్మః" అన్నది మినహా ఏమీ తెలియని నన్ను ఈగ్రంథముపై అభిప్రాయం వ్రాయమనడం నా అదృష్టంగా భావించి వ్రాశాను వారికి నా కృతజ్ఞతాబి వందనములు

హరిః ఓమ్

4-6-28.
రిజర్వాయరు కాలని, తిరుపతి.

— ఎ యస్ జ్ఞానప్రసూనాంబ

# అధ్యాత్మము

శ్రీరామ రామ రామ అని మూడుసార్లు స్మరిస్తే చాలు వెయ్యి నామాలతో ధ్యానించుటకు సమానమని శంకరుడు భవానికి రామ మంత్రాన్ని ఉపదేశించాడు పరమేశ్వరుడే పార్వతికి రామతత్త్వాన్ని, రామ నామ మహిమను అధ్యాత్మ రామాయణంగా విశదీకరించాడు ఇందులో రామహృదయం, రామగీతలు మంత్రపూతమైన స్తోత్రములున్నవి, శ్రీరాముడు దాశరదియే కాదు కరుణాపయోనిది, సర్వకళానిధి అన్నింటిక మీచికైవల్యనిది అందు వల్లనే కంచెర్ల గోపన్న "ఆర్త జనబాంధవుడైన రామమూర్తికి రెండవ సాటి దైవమికలేదని రామదాసుగా డంకా మ్రోగించి ప్రకటించాడు "త్యాగయ్య రామనామమే చాలు" అనీ, కబీరు నుంచి విశ్వనాథ వారి వరకూ ఆందరూ అధ్యాత్మరామాయణాన్ని ఆము రామతత్త్వ బోదలకు ఆదర్శంగా గ్రహించారు

అధ్యాత్మ రామాయణంలోని ప్రతి స్తోత్రమూ ఒక మాలా మంత్రము ఇది ఒక దర్శన గ్రంధము కేవలము రామకద, సీత చరితము రావణ వదయేకాదు ఇది రామోపనిషత్తు

దీనిని మా "వేణయ్య" ప్రచురించుట వలన మాకూ ఆపుణ్యంలో భాగం వుంది దీనిని పారాయణ చేసే మీకూ అన్ని సంశయాలు తీరిపోగలవు ఆపదలు తొలగి సర్వసంపదలూ కలుగును

అట్టి లోకాభిరాముడైన శ్రీరామునికి
భూయోభూయో నమామ్యహం

ఇట్లు
సుబ్బరత్నమ్మ

# పరిచయము

నా మిత్రుడు పవని వేణుగోపాల్ ఆధ్యాత్మరామాయణరామతత్త్వార్థ సుధానిధిని వ్రాసాడు అతడు భావుకుడు ఒకప్పుడు నాస్తికుడు, నాస్తికుడు అస్తికుడయితే వచ్చే ప్రమాదమే రామతత్త్వార్థ సుధానిధి! కానీ మా వేణుగోపాల్ అనే నావ, రామపాదరజోయుక్తమై అపర సరస్వతిఅయి, తన ప్రతిభతో మెల్లమెల్లగా మనలను, అధ్యాత్మ గంగా వీచికలపై, రామసాగరమునకు తీసుకొని వెళ్ళగలదని నా విశ్వాసం ఈ ప్రశంస అతి పేలంగా వుందని మీకు అనిపిస్తే నేను క్షంతవ్యుణ్ణి.

బొంబాయి 92 విశాఖ
2 ఆగష్టు 1997 (యం వి.బి యస్. శర్మ)

# హృదయోల్లాసం

విశ్వసాహిత్యము నందు ఆదికావ్యమై ఆవిష్కరించినది రామాయణం ఇది ఆదికవి వాల్మీకి గీర్వాణ వాణి, వాల్మీకితన రామాయణము నందు శ్రీరాముని భగవద్విభూతిని ప్రచ్ఛన్నము గావించి ఆయన నొక సర్వసద్గుణములుగల ఆదర్శప్రాయుడగు మూర్తిని సాక్షాత్కరింప జేయుట అది లోక 'హితైకమగు ఆకాంక్ష జనులా విధముగా నడుచు కొనవలెను అప్పుడే సమాజమున నైతిక ధార్మిక, సౌశీల్య బావ కుసుమములు వికసించి శాంతి సౌఖ్య సౌరభములు ప్రసరించగలవు ఈ కారణముననే రామాయణ కావ్యమందు అడుగడుగున, శ్రీరాముడు ఒక

మానవమాత్రుడుగా ఆదర్శ గుణశోభితుడుగా, ధర్మస్వరూపుడుగా మనకు గోచరిస్తాడు అయితే రావణవధానంతరం సీతాదేవి అగ్ని ప్రవేశం చేస్తున్నప్పుడు దాన్ని నివారించడానికై వచ్చిన ఈశ్వరుడు, బ్రహ్మ దిక్పాలకులు శ్రీరాము నితో 'సర్వేశ్వరుడవైన నీవే ఈ ఘోరాన్ని ఎలా జరుగనిస్తున్నావు" అని అంటారు అప్పుడు కూడా శ్రీరాముడు వారితో

ఆత్మానం మానుషం మన్యే
రామం దశరథాత్మజం

అని తన మానవ జన్మనే ప్రస్తావించి వారి సంబోధన తనకు అర్థం కాలేదంటాడు అందుకు బ్రహ్మ అంటాడు

భవన్నారాయణోదేవః, అజితః ఖడ్గధృద్విష్ణు, సహస్రచరణః శతశీర్షసహస్రదృక్ అని విరాడ్రూపాన్ని కీర్తిస్తారు

వాల్మీకి రామాయణం ఆధారంగా శ్రీరామావతార అంతరార్థ ఆధ్యాత్మిక తత్త్వాన్నిజనులకు సంపూర్ణంగా బోధించుటకై భక్తిభావాలను పెంపొందించుటకై కాలక్రమేణా ఎన్నో రామాయణాలు సంస్కృతంలోను వివిధ భాషలలోను ఉద్భవించాయి వీటిలో ప్రధానమైనది, అధ్యాత్మ రామాయణం వాల్మీకి రామాయణ మాద్యంతలలోనే గాక మధ్య భాగాలలో కూడా రాముడుప్రాకృత మానవుడు కాడని సాక్షాత్తూ పరమాత్మనని తెలుస్తుంది

అధ్యాత్మరామాయణం సంపూర్ణంగా శ్రీరాముని సచ్చిదానంద స్వరూపాన్ని వివరిస్తుంది పార్వతీదేవి శ్రీరాముని మహత్తును గూర్చి వివరించమని కోరగా పరమేశ్వరుడు ప్రసన్నుడై ఆ పరబ్రహ్మ తత్త్వాన్ని ఆమెకు బోధిస్తాడు ఆ సతీపతుల సంవాదాన్నే అధ్యాత్మరామాయణంగా వ్యాసుల వారు బ్రహ్మాండ పురాణంలో సందానం గావించారు శ్రీరామోపనిషత్తుగా అది ప్రసిద్ధి చెందింది, ఇందు శ్రీరాముడె ఆదిమధ్యాంత రహితుడైన అది దేవుడని పరబ్రహ్మమని, రామనామం సర్వపాపవినాశినియని, మోక్షప్రదాయినియని తెలుపుతూ శ్రీరాముని విశుద్ధ బ్రహ్మ

తత్త్వాన్ని ప్రస్ఫుటంచేసి ప్రజలలో రామభక్తిని పెంపొందింప జేసినది అందుకే శ్రీరాముడు అదృశ్యమానవుడేకాక, దేవుడై ఇంటింటా, పల్లెపల్లె లోనూ, వివిధదేశాలలోనూ ఆరాధ్యుడైనాడు

సంస్కృతంలోని ఈ అధ్యాత్మరామాయణాన్ని శ్రీ పవని. వేణుగోపాల్ గారు (మూలంతో పాటు) తెలుగు అనువాదంతో ప్రకటించడం ముదావహం శ్రీ వేణుగోపాల్ గారు స్వాతంత్ర్య సమర యోధులు ఆధ్యాత్మిక తత్త్వ విశారదులు లలితా సహస్రనామ వ్యాఖ్యాది గ్రంథ కర్తలు ఏవిషయాన్నైనా భౌతిక, ఆధ్యాత్మిక దృష్టితో పరిశీలించి సత్యాన్ని గ్రహించడం వీరి ప్రత్యేకత వీరి శైలి సరళమై, మూల భావార్థ సుబోధకమై చదువు వారికి సౌలభ్యాన్ని కలిగిస్తుంది ఈ అనువాదంలో వీరు ఆయా సందర్భాలలో వచ్చు స్తోత్రాలను కూడా చేర్చడం భక్తులకు లాభదాయకం శ్రీరామావతారతత్త్వాన్ని ప్రజలకు అందించు వీరికృషి సర్వజనామోదమును పొందగలదనుట నిస్సంశయం వయో వృద్ధులైనను భక్తాదులకై వీరింకను ఇట్టి ఆధ్యాత్మిక గ్రంథములను మనకు అందించ గలరని అందులకై వారికి శ్రీరామానుగ్రహం అక్షయముగా లభించగలదని ఆశించుచున్నాను

తిరుపతి
20-9-97

ఇట్లు
బుధజన విధేయుడు
నైనారు. అప్పాస్వామి



ఆపదోద్ధారక శ్రీరామమంత్రము

'ఆపదామపహర్తారం దాతారం సర్వసమ్పదామ్
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్॥

(ఈ మహామంత్రము అమోఘమైన మహిమ గలది. ప్రతిదినము 108 సార్లు జపించిన యెడల సర్వాభీష్టములు పొందగలరు.)

ప్రతులకు : శ్రీమతి A.G. ప్రసూన, *M.A., B.Ed.,*
స్థితప్రజ్ఞ
4-6-28, రిజర్వాయర్ కాలనీ, తిరుపతి.

**Rs. 35/-**